సమావేశము - IV
వాల్యూము - I
నెం. 4

వెల : రూ. 110-00
16 సెప్టెంబరు, 2019
సోమవారము,
(శక సం. 1941,
భాద్రపదం బ. 2)

తెలంగాణ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

విషయ సూచిక

1	ప్రశ్నోత్తరాలు	...	1
2.	వాయిదా ప్రతిపాదన	...	19
3.	ప్రభుత్వ తీర్మానం – నల్లమల అడవులలో యురేనియం తవ్వకాలను వ్యతిరేకిస్తూ సభ తీర్మానం	...	19
4.	జీరో అవర్	...	20
5.	2019-2020 సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెట్): క్రింద పేర్కొన్న గ్రాంట్ల మంజూరు కొరకు	...	33

1. గృహ నిర్మాణం ...
2. సాంఘిక సంక్షేమం ...
3. అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం
4. గిరిజన సంక్షేమం
5. మహిళా, శిశు మరియు వికలాంగుల సంక్షేమం
6. వెనుకబడిన తరగతుల సంక్షేమం

J-131

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి శ్రీ బి. కమలాకర్ శ్రీ ఇ. సంజీవరావు శ్రీమతి బి. ప్రమీల శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ డి. శ్రీనివాసులు
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ కె. భాస్కర శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(నాలుగవ సమావేశము - నాలుగవ రోజు)

సోమవారం, సెప్టెంబరు, 16, 2019

(సభ ఉదయం 10.00 గంటలకు. ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అవర్ ప్రారంభం కంటే ముందు గౌరవ సభ్యులకు నా ప్రత్యేక విజ్ఞప్తి. మనం ప్రతినిత్యం పది క్వశ్చన్స్‌ను పూర్తి చేసుకోవాలనుకుంటే, గౌరవ మంత్రిగారు సమాధానం చెప్పిన తరువాత గౌరవ సభ్యులు క్వశ్చన్ రూపంలో అడగాలి గాని, దానిని ఉపన్యాస రూపంలో తీసుకెళితే క్వశ్చన్స్ పూర్తి కావడం లేదు. మీరు క్వశ్చన్ రూపంలో అడిగితే గౌరవ మంత్రులు కూడా సమాధానం స్పెసిఫిక్‌గా ఇస్తారు. అందరూ దీనిని దృష్టిలో పెట్టుకోవలసిందిగా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు ఒకవేళ ఉపన్యాసాలు చెప్పదలచుకుంటే డిమాండ్స్ పైన మాట్లాడుకోవచ్చు, దాని గురించి వివరంగా చర్చించుకోవచ్చు. దయచేసి క్వశ్చన్స్ మాత్రమే స్పెసిఫిక్‌గా అడగవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పుడు క్వశ్చన్ అవర్ మొదలవుతుంది. ప్రశ్న నెం.86.

ప్రశ్న నెం.86(21)

సర్వశ్రీ బాల్క సుమన్, గాదరి కిశోర్‌కుమార్, శ్రీమతి హరిప్రియ బానోత్:- గౌరవనీయులైన షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) తెలంగాణ రాష్ట్రంలో అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యానిధి పథకం క్రింద విదేశీ విశ్వవిద్యాలయాలలో ఉన్నత చదువులను అభ్యసించడానికి ఆర్థిక సహాయాన్ని పొందిన విద్యార్థుల సంఖ్య ఎంత;

ఆ) ఈ పథకం క్రింద ఇచ్చిన ఉపకార వేతనాల పరిమాణం మొత్తం ఎంత;

ఇ)ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కొప్పుల ఈశ్వర్):-

అ) మొత్తం 459 మంది విద్యార్థులు ఆర్థిక సహాయాన్ని పొందారు.

ఆ)రూ.7251.00 లక్షలు.

ఇ)

ఆర్థిక సంవత్సరం	విద్యార్థుల సంఖ్య	వ్యయం (రూ.లక్షలలో)
2014-15	78	590.00
2015-16	133	1139.00
2016-17	78	1138.00
2017-18	59	1990.00
2018-19	101	1961.00
2019-20 (2019,ఆగష్టు వరకు)	10	433.00
మొత్తం:	459	7251.00

శ్రీ బాల్క సుమన్:- ధన్యవాదాలు అధ్యక్షా. ఇది ఒక గొప్ప పథకం. దళిత వర్గాలకు చెందిన పిల్లలు ఇతర

దేశాలకు వెళ్లి చదువుకోవడానికి గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారు ఇస్తున్నటువంటి పథకం ద్వారా ఇప్పటి వరకు 459 మంది విద్యార్థులు లబ్ధి పొందారు. నేను కూడా దళిత వర్గాల నుండి వచ్చిన బిడ్డగా, సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, గౌరవ మంత్రి గారిని తమరి ద్వారా మూడు ప్రశ్నలు అడగదలచుకున్నాను. ఈ పథకం వల్ల విద్యార్థులకు లబ్ధి చేకూరినప్పటికీ, దళిత వర్గాల వారికి ఉన్న డిమాండ్‌లను మీ ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

1. గతంలో ఈ పథకం క్రింద ఆదాయ పరిమితి సంవత్సరానికి రూ.2.00 లక్షలు ఉంటే, దానిని రూ.5.00 లక్షలకు పెంచడం జరిగింది. ఇంకా ఆదాయ పరిమితిని కొద్దిగా పెంచాలని దళిత వర్గాల నుండి డిమాండ్ ఉన్నది. ఆ విషయంలో ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తున్నదా? దాని గురించి గౌరవ మంత్రిగారు సమాధానమిస్తే బాగుంటుంది.

2. అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, న్యూజిలాండ్, జపాన్, ఫ్రాన్స్, దక్షిణ కొరియా వంటి కొన్ని ఎంపిక చేయబడిన దేశాలు మాత్రమే దీంట్లో ఉన్నాయి. ఇటలీ, స్విట్జర్లాండ్, నార్వే వంటి ఇతర దేశాలలో మంచి పేరున్న విశ్వవిద్యాలయాలు చాలా ఉన్నాయి. అటువంటి దేశాలకు వెళ్లి చదువుకోవడానికి మా దళిత వర్గాల పిల్లలకు ఈ పథకం వర్తించదు. పరిమితి లేకుండా ఏ దేశానికైనా వెళ్లి, అక్కడ మంచి పేరున్న విశ్వ విద్యాలయంలో చదువుకునే విధంగా ప్రభుత్వం పరిశీలిస్తే బాగుంటుందనేది వాళ్ల డిమాండ్. కాబట్టి దాని గురించి ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తున్నదనేది చెప్పవలసిందిగా కోరుతున్నాను.

3. కేవలం పోస్ట్ గ్రాడ్యుయేషన్ మరియు పి.హెచ్.డి. కోర్సులకు సంబంధించి మాత్రమే ఈ పథకం వర్తింపజేస్తున్నారు. తమరి ద్వారా నేను మంత్రిగారికి తెలియజేసేదేమంటే, అది గ్రాడ్యుయేషన్ కోర్సు అయినప్పటికి ఎం.బి.బి.ఎస్‌కి సంబంధించి డిమాండ్ బాగా ఉంది. బయటి కొన్ని దేశాలలో ఉన్న విశ్వవిద్యాలయాలు మంచివి కావని, అటువంటి వాటికి కూడా అప్లై చేసుకుంటే, మనం ఇవ్వాల్సిన పరిస్థితి వస్తుందని అధికారులు చెబుతున్నారు. గడిచిన కొన్ని రోజుల నుండి మేము అడుగుతున్నాం. మంచి కాలేజీలు ఉండి, ఎం.బి.బి.ఎస్. ఆఫర్ చేసే దేశాలకు పిల్లలు ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే, అటువంటి దేశాలలో ఆ కోర్సును చదివే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది. ఇటువంటి ఆలోచన ప్రభుత్వం దగ్గర ఏమైన ఉన్నదా? దయచేసి ఈ మూడు ప్రశ్నలకు సమాధానం చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ గాదరి కిషోర్ కుమార్:– అధ్యక్షా, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌కు సంబంధించి సోదరులు బాల్కసుమన్ గారు అడిగిన విషయాలకు కొనసాగింపుగా నేను కూడా ఒక విషయాన్ని చెప్పదలచుకున్నాను. ఒక కుటుంబంలో ఒక వ్యక్తికి మాత్రమే ఈ పథకాన్ని వర్తింపజేసే విధంగా ఒక రూల్ ఉంది. కాబట్టి అటువంటి రూల్ లేకుండా ఒక కుటుంబంలో చదువుకుంటున్న పిల్లలు ఎంతమంది ఉంటే అంత మందికి ఈ పథకాన్ని అమలు చేసే విధంగా ప్రభుత్వం పరిశీలిస్తే బాగుంటుందని మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

SMT. BANOTH HARI PRIYA:- Respected Hon'ble Speaker Sir, I thank you for giving me first time this opportunity to speak under the able administration of our dynamic and visionary Hon'ble Chief Minister. Our State is developing in leaps and bounds. Our beloved Chief Minister garu has been introducing many innovative welfare schemes for our State which have become an inspiration for other States as they are appreciating and copying our schemes also. This Overseas Vidya Nidhi Scheme was meant only for SCs & STs before the Telangana State formed and 10 lakhs was given previously. But, for the first time, in India, one and only our Hon'ble CM garu and Telangana Government gave the opportunities to the economically poor and minorities, backward classes and forward classes students to avail financial assistance for pursuing higher studies in foreign universities and also increased the amount from Rs. 10.00 lakhs to Rs. 20.00 lakhs. So, this scholarship has made it possible for students from backward classes to go to prestigious universities in America, Brittan and other Countries for pursuing their Post Graduations and Ph.Ds. We proudly say that many students for the first time availed this scholarship offered by the Telangana Government. So, it gives a golden opportunity for the students from backward classes to achieve their potential.

It is also because of our foresight and vision of our Hon'ble CM garu. Because of this scheme I proudly say that our CM is the best CM of our Country and he has only one thing in mind i.e., how to improve the condition of the poor in the State and how to make our State No.1 in development. So, I want to ask Hon'ble Minister garu that most people in the rural areas do not know about the scheme. So, I request the Government to publicise the scheme through print media or electronic media so that the benefits of the scheme can be availed by the students of rural areas and 10,000 Overseas Scholarships are reserved for students of Humanities, Economics, Accounts, Arts and Laws. I request that is there any possibility to increase the percentage so that many students of these branches could be benefitted. My one more question is that the students are required to compulsorily submit income tax assessment receipt to avail the scholarship. 99% to 100% of students of rural background are not paying income-tax. It makes them ineligible for this scholarship. So, I request, is there any chance from the Government to relax the condition for the students of rural villages, especially the students whose parents are poor farmers. Thank you so much Sir.

10.10 ఉ. **శ్రీ కొప్పుల ఈశ్వర్:–** అధ్యక్షా, ఎస్సీ విద్యార్థులు ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లడానికి 'అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి' పథకాన్ని 2013-14వ సంవత్సరంలో ప్రవేశ పెట్టినప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి కే.సీ.ఆర్.గారు 'అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి' పథకాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్ది, ఆ పథకంలో ఉన్న లోపాలను సవరించి, అప్ గ్రేడ్ చేసి విద్యార్థులకు గొప్పగా అందించడం జరుగుతుంది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడకముందు 'అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి' పథకం ద్వారా ఉన్నత చదువులకు విదేశాలకు వెళ్లడానికి ఐదు దేశాలకు మాత్రమే అవకాశం ఉండేది. దానిని ప్రస్తుతం పది దేశాలకు పెంచడం జరిగింది. అందులో ప్రధానంగా USA, UK, Canada, Australia, Singapore, Germany, Japan, New Zealand, South Korea, France దేశాలకు మన రాష్ట్ర విద్యార్థులు వెళ్లడం జరుగుతోంది. ఇంకా కొన్ని దేశాలకు డిమాండ్ ఉన్న మాట వాస్తవం, వాటికి సంబంధించి పరిశీలించి తప్పకుండా నిర్ణయం తీసుకుంటామని తమరి ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

'అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి' పథకం ద్వారా గత ప్రభుత్వ హయాంలో పది లక్షల రూపాయలుగా ఉన్న దానిని తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత పది లక్షల రూపాయలు సరిపోవని దానిని ఇరవై లక్షల రూపాయలకు పెంచి విద్యార్థులకు అందించడం జరుగుతోంది.

అంతేకాకుండా కుటుంబ వార్షిక ఆదాయం గతంలో రెండు లక్షల రూపాయలుగా ఉన్న దానిని తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత 2017వ సంవత్సరంలో 3లక్షలకు పెంచి, అదే సంవత్సరం చివర్లో కుటుంబ వార్షిక ఆదాయాన్ని ఐదు లక్షలకు పెంచడమైనది.

ప్రభుత్వం ఐదు వందల మంది ఎస్సీ విద్యారులకు 'అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి' పథకం ఇవ్వాలని కేటాయించింది. అందులో 499మంది ఈ పథకాన్ని ఉపయోగించి విదేశాలకు వెళ్లడం జరిగింది. ఇంకా ప్రత్యేక కేసులు ఏమైన ఉంటే సడలింపు ఇచ్చి వారిని తప్పకుండా పంపించే ప్రయత్నం జరుగుతుందని తమరి ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

'అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి' పథకానికి అరవై శాతం మార్కులు పొందిన విద్యార్థులు మాత్రమే అర్హులని మనం క్రైటీరియా పెట్టుకోవడం జరిగింది. దానికి అనుగుణంగా ఎవరైనా ఉన్నట్లైతే వారిని కన్సర్న్ చేయడం జరుగుతుందని సభాముఖంగా తెలియజేస్తున్నాను. అదేవిధంగా స్కాలర్‌షిప్ ఇచ్చి ఊరుకోకుండా వీసా చార్జీలతోపాటు, వన్ సైడ్ రవాణా చార్జీలను కూడా ఇవ్వడం జరుగుతోంది. Engineering, Management, Agriculture, Medical and Science, Nursing, School of Services, Humanities, PG and Research Courses లలో చాలా మంది విద్యార్థులు విదేశాలకు వెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నారు. వాటికి కూడా అరవై శాతం మార్కులు అర్హత పెట్టడం జరిగింది. అర్హత గల విద్యార్థులను ఎంపిక చేయడానికి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖా కమిషనర్, సాంకేతిక విద్యా కమిషనర్, జెఎన్‌టీయు వైస్ ఛాన్సలర్ మరియు ఇతర సభ్యులతో కూడిన సెలక్షన్ కమిటీ ద్వారా సరైన విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుంది. గౌరవ సభ్యులు కొంత మంది MBBS కోర్సును కూడా 'అంబేద్కర్ ఓవర్సీస్

విద్యానిధి' పథకంలో చేర్చితే బాగుంటుందని అడగడం జరిగింది. ఇప్పటివరకైతే ఇది కేవలం పీజీ కోర్సుల కోసమే ప్రవేశ పెట్టిన పథకం కావున, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని కూడా పరిశీలన చేస్తామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. వార్షిక ఆదాయాన్ని 2017-18వ సంవత్సరంలో అయిదు లక్షలకు పెంచుకున్నాము కావునా, దానిలో కోటా కూడా పూర్తి చేయలేకపోతున్నావు. తరువాత ఈ పథకం ఎస్సీ వారికే కాకుండా బీసీ, మైనార్టీ వారికి కూడా తెలంగాణ ప్రభుత్వం వెసులుబాటు కల్పించడం జరిగింది. కేటాయించిన దాంట్లో ఇంకా యాభై మంది విద్యార్థులకు అవకాశం ఉంది. కోటా పూర్తిగా నిండే ప్రయత్నం చేద్దాం. డిమాండ్ పెరిగినట్లైతే గౌరవ సభ్యులు బాల్కసుమన్‌గారు ప్రత్యేకంగా అడిగిన విషయాన్ని పరిశీలనలోకి తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, గౌరవ సభ్యురాలు బానోతు హరిప్రియ గారు ఈ పథకం గ్రామీణ ప్రాంతాల్లో ప్రచారంలో లేదని, గ్రామీణ విద్యార్థులకు తెలిసే విధంగా మీడియా మాధ్యమాల ద్వారా ప్రచారం చేస్తే బాగుంటుందని, ఇన్‌కమ్ ట్యాక్స్ రిలాక్సేషన్ గురించి చెప్పడం జరిగింది. ఈ పథకం యొక్క ఉద్దేశమే గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు కావున, వారికి ఆదాయ ధృవీకరణ పత్రం పెట్టే అవకాశం కూడా ఉండదు కాబట్టి, దానిని తప్పకుండా పరిశీలిస్తావుని వారికి తెలియజేయడం జరుగుతుంది. అంతేకాకుండా ఈ పథకానికి సంబంధించి 2013-14వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం నలభై ఏడు మందిని ఎంపిక చేస్తే, కేవలం 18 మంది విద్యార్థులకు మాత్రమే స్కాలర్‌షిప్ ఇవ్వడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత మిగిలిన 26మందికి కూడా ఇచ్చి ఆ పథకాన్ని విజయవంతంగా ముందుకు తీసుకుపోవడం జరుగుతోందని తెలియజేస్తున్నాను. విదేశీ విద్యకు వెళ్లే విద్యార్థులకు ఇది ఒక మంచి వెసులుబాటు, వారు దీనిని ఎంత గొప్పగా వినియోగించుకుంటే అంత గొప్పగా వారి యొక్క భవిష్యత్తు బాగుంటుందని మన గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధతో తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదట అమలు చేసిన పథకంగా మేము భావిస్తున్నాము.

10.20 ఉ. **శ్రీ గాదరి కిషోర్ కుమార్**:- అధ్యక్షా, నేను మంత్రిగారిని ఒకటే అడిగాను, కానీ మంత్రిగారు దాని మీద స్పష్టత ఇవ్వలేదు. అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యానిధి పథకం క్రింద కుటుంబంలో ఒక్కరికే అవకాశం ఉంటుందని చెప్పారు. ఒకరి కంటె ఎక్కువ అవకాశం లేదా? చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కొప్పుల ఈశ్వర్:- అధ్యక్షా, కుటుంబంలో ఒకరికే అవకాశం ఉందా అని గౌరవ సభ్యులు అడిగారు. వాస్తవానికి అటువంటి సందర్భం ఇప్పటి వరకు రాలేదు. వాస్తవానికి ఒక కుటుంబం నుంచి ఇద్దరికి అవకాశం ఇవ్వాలని, ఆవిధంగా అడిగితే రెజెక్ట్ చేసిన సందర్భం రాలేదు. ఒకవేళ వస్తే దాన్ని స్పెషల్ కేసు క్రింద కన్సిడర్ చేసే ప్రయత్నం చేస్తాం. కుటుంబంలో ఒక్కరికే అవకాశం ఉంటుందనే కండిషన్ జీ.ఓ.లో ఉంది. కానీ ఒకరికంటె ఎక్కువ కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించే సందర్భం రాలేదు. ఇంకా ఎక్కువ చేసుకునే అవకాశం ఉంది కాబట్టి గౌరవ సభ్యులు ప్రతిపాదించిన విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి, ఇటువంటి కేసు ఏదైనా ప్రత్యేకంగా వస్తే, దాన్ని కన్సిడర్ చేసే ప్రయత్నం చేస్తాం.

శ్రీ బాల్కసుమన్:- అధ్యక్షా, మంత్రిగారు తన సమాధానంలో ఏమి చెప్పారంటే, ఐదు వందల మందికి గాను అందులో కొన్ని మిగిలాయని చెప్పారు. నా రిక్వెస్ట్ ఏమంటే ఎం.బి.బి.యస్. గ్రాడ్యుయేషన్ కోర్సు అయినప్పటికీ చాలా డిమాండు ఉంది. నియోజకవర్గాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఎమ్మెల్యేలను అడుగుతున్నారు. మీరు రూల్స్, రెగ్యులేషన్స్, గైడ్‌లైన్స్ ఆల్‌రెడీ ఫ్రేమ్ చేసుకొని ఉంటారు. ఏది పడితే అది, ఏ కాలేజికంటే ఆ కాలేజీకి ఇవ్వరు, అది మాకు కూడా తెలుసు. పేరున్న మంచి కాలేజీలకే ఇవ్వండి ఎం.బి.బి.యస్. గ్రాడ్యుయేషన్ కోర్సు అయినప్పటికీ, as a special case, ఈ కోర్సును కూడా అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యానిధి క్రింద కన్సిడర్ చేస్తే బాగుంటుందని మంత్రిగారిని కోరుతున్నాను. ప్రభుత్వం దీని మీద సానుకూలంగా ఆలోచన చేయాలని మా బలహీన వర్గాల ఎమ్మెల్యేల తరఫున నా విజ్ఞప్తి.

శ్రీ కొప్పుల ఈశ్వర్:- ఎం.బి.బి.యస్. గ్రాడ్యుయేషన్ కోర్సు అయినందున, ఎక్కడా దీన్ని ఈ స్కీము క్రింద కన్సిడర్ చేయడం లేదని నిబంధనల్లో స్పష్టంగా చెప్పడం జరిగింది. అయితే ఈ స్కీమును ఎం.బి.బి.యస్.కు కూడా వర్తింపజేస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. తప్పకుండా గౌరవ ముఖ్యమంత్రి గారితో ఒకసారి దీనిపై చర్చించి, ఈ విషయాన్ని పరిశీలించే ప్రయత్నం చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ప్రశ్న నెం .23 (22)

సర్వశ్రీ రవిశంకర్ సుంకె, బొల్లల మల్లయ్య యాదవ్, బానోత్ శంకర్ నాయక్:-గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, వినియోగదారు వ్యవహారాలు ,ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ నైవాసిక పాఠశాలలు, హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అత్యంత మేలురకపు బియ్యాన్ని (సన్న బియ్యం)అందిస్తున్న విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే , నెలవారీగా సరఫరా చేస్తున్న బియ్యం పరిమాణం ఎంత , వర్తింపు అయిన విద్యార్థుల సంఖ్య ఎంత;

ఇ) ఇందు నిమిత్తం ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం ఎంత ?

ఈ) ఆ వివరాలు ఏమిటి ?

వెనుకబడిన తరగతుల సంక్షేమం, వినియోగదారు వ్యవహారాలు ,ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి (శ్రీ గంగుల కమలాకర్):-అ) అవునండి.

ఆ) 9.01 లక్షల విద్యార్థులు కలిగిన 4020 హాస్టళ్లు,22.73 లక్షల విద్యార్థులు కలిగిన 27,408 పాఠశాలలకు వర్తింప చేస్తూ 98803.415 ఎంటిల (హాస్టళ్ల కోసం 654,02 ఎం.టిలు, పాఠశాలల కోసం 28149.395 ఎం.టిలు) పరిమాణం అత్యంత మేలైన నాణ్యత కలిగిన బియ్యాని (సన్నబియ్యాన్ని) సరఫరాచేయడమైంది.

ఇ) 2019-20 సంవత్సరానికి 07.09.2019 తేది వరకు రూ .306.62 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమైంది. 2019-20 సంవత్సరానికి 2019 ఏప్రిల్ నుండి 2019 సెప్టెంబర్ వరకు బియ్యం పై సబ్సిడి నిమిత్తం , పౌర సరఫరాల శాఖకు మొత్తం బడ్జెట్లు కేటాయింపు రూ. 1372.2167 కోట్లు .దీనిలో సన్నబియ్యం పథకపు వ్యయం చేరివుంది .

ఈ) ఎం.డి.ఎం. పథకం క్రింద హాస్టళ్లు/పాఠశాలల సరఫరా కోసం 2018-19 కె.ఎం.ఎస్. క్రింద కొనుగోలు చేసిన సన్నబియ్యం (స్టీమ్డ్/ముడి) వివరాలు క్రింది విధంగా వున్నాయి.

సన్న బియ్యం	2018-19 సంవత్సరానికి లక్ష్యం	కొనుగోలు రేటు (ఎం.టి. ఒక్కింటికి రూ.)	కొనుగోలు చేసిన పరిమాణం ఎం.టిలలో	విలువ (కోట్లలో)
స్టీమ్డ్ బియ్యం	36000	33000	31822	105.01
ముడి బియ్యం	84000	32500	62033	201.61
మొత్తం:	120000	65500	93855	306.82

టెండర్ల ద్వారా అవసరమైన సన్న బియ్యాన్ని సేకరించడానికి చర్యను తీసుకోవడమవుతున్నది.

శ్రీ సుంకె రవిశంకర్: అధ్యక్షా, తొలిసారి అసెంబ్లీలో మాట్లాడే అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సామాన్య కార్యకర్తనైన నాకు గౌరవ ముఖ్యమంత్రి గారు దైవ సమానులు. చొప్పదండిలో అవకాశం ఇస్తే, అక్కడ ఉన్నటువంటి ప్రజలు నన్ను దీవించి, ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించినందుకు వారికి ఈ సభ ద్వారా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఈరోజు విద్యార్థులకు సన్న బియ్యంతో మంచి భోజనం పెట్టడానికి ఉద్దేశించిన ఈ పథకం దేశంలోనే గర్వించదగ్గ గొప్ప పథకం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లో 2015, జనవరి ఒకటి నుంచి ఈ పథకాన్ని ప్రారంభించుకోవడం జరిగింది. నేనొక దళిత బిడ్డగా, నేను కూడా హాస్టల్‌లో ఉండి చదువుకున్నాను. ఆనాడు మేము దొడ్డు బియ్యం, పురుగులు పడిన అన్నం, నీళ్ల చారుతో తిన్నాం. ముఖ్యమంత్రి గారి దయ వల్ల ఈరోజు యావత్ మా దళిత, బడుగు బలహీన వర్గాల, మైనారిటీ పిల్లలు

J-131-2

అందరూ కూడా సన్నబియ్యం తినే అదృష్టానికి నోచుకున్నారు. నేను ఎమ్మెల్యేగా హాస్టల్ విజిట్‌కి వెళ్లినపుడు, అక్కడి పిల్లలు ఏమి చెబుతున్నారంటే, సెలవుల్లో కూడా మేము ఇక్కడే ఉంటున్నాం, మాకు చాలా చక్కటి పౌష్టికాహారం సన్నబియ్యంతో పెడుతున్నారని సంతోషంగా చెప్పారు. మాకు ఆరోజుల్లో ఒక కప్పు అన్నం పెడితే దాంతోటే సరిపుచ్చుకునే పరిస్థితి ఉండేది. చాలీచాలని భోజనం, అర్ధాకలితో చదువులు మానేసే దుస్థితి ఉండేది. గౌరవ ముఖ్యమంత్రి గారి కృషి, ఆలోచన విధానంతో ఈరోజు అర్ధాకలి లేకుండా ప్రభుత్వ హాస్టళ్లలో నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నందుకు ఈ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వం ద్వారా ప్రభుత్వ హాస్టళ్లకు సరఫరా చేస్తున్న ఈ సన్నబియ్యం పరిమాణం ఎంత, ఎంత మంది విద్యార్థులకు దీన్ని వర్తింపజేస్తున్నారు, అందుకోసం ప్రభుత్వం ఎన్ని నిధులు ఖర్చు చేస్తున్నదో చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్:– అధ్యక్షా, ముక్కిన బియ్యంతో, ఉడికీ ఉడకని అన్నంతో నీళ్ల చారుతో గత ప్రభుత్వ హయాంలో విద్యార్థులు అవస్థలు పడిన సందర్భాలు, సంఘటనలు చాలా ఉన్నాయి. విద్యార్థులకు సరైన తిండి లేక రోడ్ల మీదకు వచ్చి మాకు సరైన భోజనం పెట్టమని ఆర్తనాదాలు చేసిన సందర్భాల నుంచి ఈరోజు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేలబాట నుంచి బడి బాటకు విద్యార్థులు నడిచే పరిస్థితి ఏర్పడింది. ఒకప్పుడు తమ పిల్లలను హాస్టళ్లకు పంపించాలంటే తల్లిదండ్రులు భయపడేవాళ్లు. ఎక్కడ ఆ అన్నం తిని ఇబ్బందిపడి, ఆసుపత్రుల పాలై, కన్నబిడ్డలను పోగొట్టుకునే పరిస్థితి వస్తుందేమోననే ఆందోళనతో, విద్యార్థులకు చదువుకోవాలనే ఆలోచన ఉన్నప్పటికీ, హాస్టళ్లలో చేర్పించాలనే పరిస్థితి ఉండేది కాదు. కానీ ఈరోజు పరిస్థితి వేరు. బందు మిత్రులకు ఏవిధమైన భోజనం పెడతామో ఆరకమైన భోజనం వసతి హాస్టల్ విద్యార్థులకు ఏర్పడిందని గ్రామస్తులకు, తల్లిదండ్రులకు, చదువుకునే విద్యార్థులకు అర్థమైపోయింది. ఇటువంటి పరిస్థితుల్లో ఇంకా హాస్టళ్లను మెరుగుపరిచే విధానంలో కొంత చొరవ తీసుకోవాలని, సాంఘిక సంక్షేమ హాస్టళ్ల మాదిరిగా ఇంకా బలహీన వర్గాల హాస్టళ్లను విస్తరించడానికి కొంత ప్రయత్నం ప్రయత్నం జరగాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బానోత్ శంకర్ నాయక్:– సభకు నమస్కారం. ఈరోజు భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన ప్రియతమ నాయకులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారు తీసుకున్న చర్యల మూలంగా, దొరలు, ఎమ్మెల్యేల ఇళ్లల్లో ఏమి తింటారో అంతకంటె బాగా బిసి, ఎస్సీ ,ఎస్టీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో పిల్లలు భోజనం తింటున్నారు. మంచి ఆహారం తీసుకుంటూ మంచిగా చదువుకుంటున్నారు. ప్రతిరోజు సన్న బియ్యంతో అన్నం, గుడ్లు, పాలు, పెరుగుతో భోజనం చేస్తున్నారు. నేను కూడా చిన్నపుడు ఎస్టీ హాస్టల్‌లో ఉండి చదువుకున్నాను. దొడ్డు బియ్యంతో అన్నం, అందులో పురుగులు, నీళ్ల చారుతో తినేవాళ్లం . అలా ఉన్నా, చదువుకోవాలనే దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లడం జరిగింది. అసలు ఎలా బతికామా అనిపిస్తుంది. ఈరోజు కె.సి.ఆర్. గారి దయవల్ల మా ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనారిటీ పిల్లలు అద్భుతంగా చదువుకుంటున్నారు, మంచి భోజనం చేస్తున్నారు. మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. మా మానుకోట నియోజకవర్గం డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్. పి.జి. మరియు జూనియర్ కాలేజీలలో ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాలకు చెందిన పేద పిల్లలు ఎక్కువగా ఉంటారు.

10.10 ఉ. మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే మధ్యాహ్న భోజన పథకాన్ని వాళ్లకు కూడా అమలు చేయాలి. అలాగే జిల్లా హెడ్ క్వార్టర్‌లో ఒక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ గంగుల కమలాకర్:– అధ్యక్షా, గౌరవ సభ్యులు రవి శంకర్ గారు, మలయ్య యాదవ్ గారు, శంకర్ నాయక్ గార్లు బడుగు, బలహీన వర్గాలకు చెందినవారు. నేను కూడా బలహీన వర్గాలకు చెందిన బిడ్డనే. నిన్న శాసన మండలిలో కూడా బలహీన వర్గాలకు చెందిన వారి ఎడ్యుకేషన్‌కు సంబంధించి మాట్లాడుతుంటే నా కళ్లలో ఆనంద భాష్పాలు వచ్చాయి. స్వాతంత్ర్యం వచ్చి 72

సంవత్సరాలు పూర్తయినా కూడా మా బడుగు, బలహీన వర్గాల పిల్లలకు గత ప్రభుత్వాలు సరైన ఎడ్యుకేషన్ సౌకర్యం కల్పించలేదు. ఇందాక గౌరవ సభ్యుడు చెప్పినట్లుగా పిల్లలను పాఠశాలలకు పంపితే సదరు పాఠశాలలో పెట్టే తిండి తిని అనారోగ్యం పాలవుతారని పాఠశాలలకు పంపించేవారు కాదు.

గౌరవ ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ గారు ప్రమాణస్వీకారం చేసిన ఆరు మాసాలలోనే బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల గురించి ఆలోచించి తన మనవడు ఎలాంటి సన్న బియ్యంతో భోజనం చేస్తున్నాడో అవే బియ్యంతో సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులు భోజనం చేయాలని అన్ని సంక్షేమ హాస్టళ్లకు సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం మొదలు పెట్టారు. దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని ఈ పథకాన్ని మన తెలంగాణ రాష్ట్రంలోనే ప్రారంభించడం జరిగింది. బాబా సాహెబ్ అంబేద్కర్ గారు, బాబూ జగ్జీవన్ గార్లు కన్న కలలను ఇప్పుడు కేసీఆర్ గారు నిజం చేస్తున్నారు. గతంలో సంక్షేమ హాస్టళ్లలో దొడ్డు బియ్యంతో కేవలం వంద గ్రాముల భోజనం పెట్టడం వలన విద్యార్థులు ఆ అన్నం తినలేక అర్ధాకలితో ఉండటం వలన రక్త హీనత, విటమిన్ లోపాలు వంటివి ఉండి విద్యార్థులు చదువులో రాణించలేకపోయారు. కేసీఆర్ గారు ముఖ్యమంత్రి అయిన తరువాత సంక్షేమ హాస్టళ్లలో సన్న బియ్యంతో భోజనం పెట్టడమే కాకుండా ఎవరు ఎంత తినగలిగితే అంత తినే వీలు కల్పించిన ఘనత ఈ ప్రభుత్వానిది. అందువల్ల ఇప్పుడువిద్యార్థుల డ్రాపవుట్స్ లేకుండా ఉన్నత వర్గాలకు చెందిన వారికి ధీటుగా బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చదువుతున్నారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు మంచి ప్రొటీన్ ఫుడ్ అందిస్తున్నందుకు అసలు ఆదివారం రాకుండా ఉంటే బాగుండేదని విద్యార్థులు భావిస్తున్నారంటే ఇది మా తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని తెలియజేస్తున్నాను. అంబేద్కర్ గారు చెప్పారు. Education was the necessary precondition for the reconstruction of the society. ప్రతి మండల్ లెవల్ స్టాక్ పాయింట్స్ నుంచి హాస్టళ్లకు కావలసిన వస్తువులను సరఫరా చేస్తున్నారు. గతంలో ఒక పాఠశాలకు వంద క్వింటాళ్ల బియ్యం మంజూరైతే అందులో సగం బియ్యం మాత్రమే విద్యార్థులకు అందించి మిగతావి మధ్య దళారులకు అమ్ముకునేవారు. మన గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకుంటున్న చర్యల వలన, చేపట్టిన సంస్కరణల వలన బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు కడుపునిండా అన్నం తిని మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఐఏఎస్, ఐపిఎస్‌లు కావడమే కాకుండా మా విద్యార్థులకు కడపునిండా తిండి పెడుతున్న గౌరవ ముఖ్యమంత్రి గారు నిండు నూరేళ్లు బ్రతకాలని మా చిన్నారులు ఆశిస్తున్నారు. రెండవ దఫాలో ఈ ప్రభుత్వం 88 సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి రావడానికి కారణం మా చిన్నారుల మరియు వారి తల్లిదండ్రుల దీవెనలని చెబుతూ ముగిస్తున్నాను.

ప్రశ్న నెం 20 (23)

సర్వశ్రీ కె.పి. వివేకానంద్, బాల్క సుమన్, బిగాల గణేష్:-బ గౌరవనీయులైన పురపాలక మరియు పట్టణాభివృద్ధి, పరిశ్రమలు , సమాచార సాంకేతిక మరియు ప్రసార శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది విషయములు తెలియజేస్తారా:

అ) కొత్త అలోచనతో మొదలు పెట్టిన టి-హబ్ విజయవంతమైనందున ప్రభుత్వం టి-హబ్ -2ను ఏర్పాటు చేయాలనుకుంటున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయినచో, ఆ వివరములెవ్వి;

ఇ)టి-హబ్ క్రింద ఎన్ని అంకుర పరిశ్రమలను స్థాపించారు, వాటి వివరములెవ్వి;

ఇప్పటివరకు కల్పించిన ఉపాధి మరియు టి -హబ్ సాధించిన ప్రగతి వివరములెవ్వి;

ఈ) టి - హబ్ -2కు నిర్ణయించిన లక్ష్యాలెవ్వి?

పురపాలక మరియు పట్టణాభివృద్ధి, పరిశ్రమలు, సమాచార సాంకేతిక మరియు ప్రసార శాఖ మంత్రి (శ్రీ కే. తారక రామారావు) :–అ) అవునండీ.

ఆ) తెలంగాణ ప్రభుత్వం 2015, నవంబర్‌లో ప్రారంభించిన సాంకేతిక పరిజ్ఞాన ఇంక్యుబేటర్, టి-హబ్ గణనీయమైన విజయాన్ని సాధించింది. ఈ విజయోత్సాహంతో ప్రభుత్వం 4,000 మంది కోసం 3,50,000 చదరపు

అడుగుల చోటును కల్పించేందుకు టి -హబ్ ఫేజ్-11 ను ఏర్పాటు చేయడమవుతున్నది .

ఇ) టి-హబ్ లో 500కు పైగా అంకుర పరిశ్రమలు ఏర్పడి, 2000 మందికి పైగా ఉపాధి కల్పించాయి .

ఈ) 2020, మార్చి నాటికి టి-హబ్ నిర్వహణలోకి వస్తుంది. ఇచ్చిన సమయంలోపే 1000కి పైగా అంకుర పరిశ్రమలు ఏర్పాడతాయి.

శ్రీ కె. పి. వివేకానంద:- అధ్యక్షా, హైదరాబాదు అంటే గతంలో చార్మినార్ ముఖ చిత్రమే కనిపించేది. గడచిన అయిదు సంవత్సరాలలో గౌరవ ఐ.టి శాఖా మంత్రి కేటీఆర్ గారు హైటెక్ సిటీ, టిహబ్‌లను ఏర్పాటు చేయడం తెలంగాణ ప్రజలందరికీ గర్వకారణం. ఇందుకు సంబంధించి రెండు, మూడు ప్రశ్నలతోబాటు రెండు, మూడు సందేహాలు కూడా అడుగుతాను. స్టార్టప్ పరిశ్రమలు టి హబ్ ఐలో ఉన్న వాటి అనుభవాలతో టి హబ్ ఐఐలో తీసుకున్న జాగ్రత్తలేమిటో చెప్పాల్సిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. మంత్రిగారిచ్చిన సమాధానం ప్రకారం అక్కడ 500 అంకుర పరిశ్రమలుంటే స్టార్టప్ ఐఐలో నాలుగింతలు ఎక్కువతో ఏర్పాటు చేయడం జరిగింది. కొంత మంది విద్యార్థులు ఇంజనీరింగ్ పూర్తి చేసి అక్కడితోనే ఆగిపోతున్నారు. ఈ అంకుర పరిశ్రమలు ఎంతవరకు ఉపయోగపడుతున్నాయి? కొన్ని మధ్యలోనే వచ్చి మధ్యలోనే పోతున్నాయా? అలాగైతే వాటికి కారణాలేమిటి, వాటిని నిలదొక్కుకోవడానికి తగిన అనుకూల పరిస్థితులు కల్పించడానికి మనం ఎలాంటి చర్యలు తీసుకుంటామ్నాము? టి హబ్ ఐలో వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఏమున్నది? అదే విధంగా కొంతమంది అంకుర పరిశ్రమలు ప్రారంభించిన తరువాత పెట్టుబడులు పెట్టలేక కొన్ని మార్కెటింగ్ లేక కొన్ని ఇబ్బందులు పడుతున్నాయి. ఐ.టి ఇంటర్నెట్ మార్కెటింగ్ సౌకర్యానికి సంబంధించిన అంకురాలు కూడా ఉన్నాయి. పరిశ్రమ అంటేనే సహజంగా కోట్ల రూపాయల ఖర్చుతో కూడుకున్నది. కాబట్టి ఈ పరిశ్రమలకు ప్రభుత్వం నుంచి ఏమైనా రుణ సహాయం గానీ సబ్సిడీ గానీ లేదంటే ప్రత్యేక నిధిలాంటిది ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం దగ్గర ప్రణాళిక ఉన్నదా? టి హబ్ ప్రారంభించిన మొదట్లో మన మంత్రివర్యులు కే.టీ.ఆర్. గారు ఇచ్చిన ఒక నినాదమేమంటే వినూత్న ఆలోచనలతో రండి, విజయాలను ఆవిష్కరించండి. ఈ నినాదం సార్థకం కావాలంటే ప్రభుత్వం కూడా ఎప్పటికప్పుడు వివిధ MNCs ప్రతినిధులతో ఒక కమిటీ ఏర్పాటు చేసి వారిని ప్రోత్సహించే విధంగా ఉండాలని కోరుతున్నాను.

10.40 ఉ. టిహబ్-2ను అభివృద్ధి చేసి ఇతర రాష్ట్రాలకు సాంకేతిక సహకారం అందించే ఆలోచన ఏమైనా ఉందా, మన రాష్ట్రంలో ఉన్నటువంటి వనరులను వినూత్నంగా అభివృద్ధి చేసే అవకాశం ఏమైనా ఉన్నదా తెలపాలని కోరుతున్నాను. ఉదాహరణకి Agri-Tech, C-Tech, Mineral Tech. టిహబ్-2ను India Gatewayగా మార్చడానికి మన ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తుందా? ఎందుకంటే గౌరవ ఐటి మంత్రి వర్యులు వివిధ దేశాల పర్యటనలు చేసి అనేక సంస్థలను తీసుకువచ్చి స్థాపించడంలో కీలక పాత్ర పోషించారు. కాబట్టి, దీనిని India Gatewayగా మార్చడానికి ప్రయత్నం చేయాలని కోరుకుంటున్నాను.

అంకుర పరిశ్రమ ఔత్సాహికుల సగటు సాధారణ వయసు 28 సంవత్సరాలు ఉంది. మన రాష్ట్రంలో నైపుణ్యం కలిగినటువంటి విద్యార్థి/విద్యార్థినులు ఎంతోమంది ఉన్నారు. వారిని దృష్టిలో పెట్టుకొని ఇతర జిల్లాలలో టిహబ్‌లు ప్రారంభించే అవకాశాలు ఏమైనా ఉన్నాయా? తెలుపాలని గౌరవ మంత్రివర్యులను మీద్వారా కోరుతున్నాను.

శ్రీ బాల్కసుమన్:- అధ్యక్షా, టిహబ్ అనేది గతంలో గౌరవ మంత్రివర్యుల నేతృత్వంలో ఒక విజయవంతమైన ప్రాజెక్టుగా పేరు తెచ్చుకుంది.ఇది భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా మన తెలంగాణకి, హైదరాబాద్‌కి మంచి పేరు తీసుకువచ్చినటువంటి ప్రాజెక్టు. దానిని శ్రీ రతన్ టాటా గారు గానీ, శ్రీ సత్య నాదెండ్ల గారు గానీ, అప్పటి కేంద్ర ఐటి మంత్రివర్యులు శ్రీ రవిశంకర్ ప్రసాద్ గారు గానీ, దివంగతులు అప్పటి డిఫెన్స్ మినిస్టర్ మనోహర్ పారికర్ గారు సందర్శించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఐటి ఎగుమతులను రెట్టింపు చేసుకొని గొప్పగా ముందుకు పోతున్న తరుణంలో గూగుల్, అమెజాన్, ఆపిల్ లాంటి ఇతరత్రా అనేక కంపెనీల డెస్టినేషన్ హైదరాబాద్ అవుతున్న తరుణంలో హైదరాబాద్, తెలంగాణ ఇమేజ్ గ్లోబల్‌గా మారుతున్నటువంటి ఈ తరుణంలో

భారతదేశమంతా టిహబ్‌ను ఒక Game Changerగా చూడడం జరిగింది.

అలాగే గతంలో మన ప్రభుత్వం టిహబ్-2కు శంఖుస్థాపన చేయడం జరిగింది. టిహబ్-1 ద్వారా వచ్చిన అనుభవాలతో పరిశ్రమలు స్థాపించడానికి ఎన్ని స్టార్టప్ కంపెనీలు ముందుకు వచ్చాయి, అందులో ఎన్నింటిని ప్రభుత్వం ప్రోత్సహించింది, వాటి ఫలితాలు ఏరకంగా ఉన్నాయనేది తెలపాలని కోరుతున్నాను. అలాగే టిహబ్-2 ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి కళాశాలలను టిహబ్-2కి లింక్ చేస్తూ, విద్యార్థులను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం ఏమైనా ప్రయత్నం చేస్తుందా తెలపాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను అడుగుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ కె.పి. వివేకనంద గారు, శ్రీ బాల్కసుమన్ గారు మాట్లాడినట్లుగా టిహబ్-1 విజయవంతమైన ఒక మంచి Incubatorగా దేశంలోనూ, అంతర్జాతీయంగా కూడా మన రాష్ట్రానికి మరియు మన ప్రభుత్వానికి కూడా మంచిపేరు తెచ్చింది. టిహబ్ ప్రారంభానికి పూర్వం హైదరాబాద్ నగరంలో రెండు Incubation Centers ఉండేటివి. ఒకటి Triple ITలో, మరొకటి ISBలో ఉండేటివి. ఆనాడు ఈరెండు Incubatorsలో మొత్తం కలిపి 200 స్టార్టప్స్ ఉండేటివి. కానీ, ఈ టిహబ్ వచ్చిన తరువాత మొత్తం ఒక Eco System Create అయి, ఈరోజు రాష్ట్రంలో, హైదరాబాద్ నగరంతో కలిపి దాదాపుగా 55 Incubations వచ్చాయి, co-working spaces వచ్చాయి. నిన్నగాక మొన్న కూడా కేంద్ర ప్రభుత్వం ఒక రిపోర్టు విడుదల చేయగా అందులో కూడా మన హైదరాబాద్ నగరానికి సమున్నతమైన స్థానం కూడా కల్పించడం జరిగింది.

టిహబ్ మొదటి దశ విజయవంతం అయింది కాబట్టి, టిహబ్ రెండవ దశ పూర్తయిన తరువాత మార్చి, 2020లో ప్రపంచంలోనే అతిపెద్ద Incubatorగా T-HUB2 ఉండబోతుందన్న విషయాన్ని కూడా తెలియజేస్తున్నాను. దీనివల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా ఏమి లాభం ఉంటుందంటే - ప్రత్యక్షంగా ఉపాధి కల్పనలకి, నవీన ఆవిష్కరణలకి, ముఖ్యంగా యువతకి పెద్దపీట వేసినట్లు అవుతుంది. అందుకే, పెద్దఎత్తున Mentorship గానీ, Funding Support గానీ అదేరకంగా వారికి Incorporationలో కూడా వెసులుబాటు కల్పిస్తూ innovate, incubate, incorporate అనే నినాదంతో ముందుకు పోతున్నాము.

ఇప్పటికే టిహబ్ ద్వారా ఎంత గణనీయమైన పురోగతి వచ్చిందంటే, ఇతర రాష్ట్రాలైన గోవా గానీ, అస్సాం గానీ, ఢిల్లీ గానీ ఈ మూడు రాష్ట్రాలు కూడా మన దగ్గరకు వచ్చి మేము కూడా టిహబ్ లాంటి ఇన్‌క్యూబేటర్ పెట్టాలని అనుకుంటున్నాము, మాకు నాలెడ్జి, టెక్నాలజీ పార్ట్‌నర్‌గా ఉండాలని మనతో టైఅప్ చేసుకోవడం జరిగింది. దాంతో మనం వారికి కూడా సాంకేతిక సహకారం అందిస్తున్నాము. టిహబ్ ద్వారా Corporate Innovation Programmes గానీ, కొత్త స్టార్టప్స్‌నం గానీ చాలా పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నాము. Facebook, Boeing, United Technologies, USE Global, Black and Ducker లాంటి పెద్ద పెద్ద సంస్థలు, BDL లాంటి పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్ కూడా టిహబ్‌తో కలిసి పనిచేస్తూ రకరకాల innovation కార్యక్రమాలు చేస్తున్నారు.

మన దగ్గరకు 11 రాష్ట్రాల నుండి ప్రతినిధి బృందాలు, అదేరకంగా వివిధ దేశాలకు సంబంధించినటువంటి Diplomats, Ambassadors, Counsel Generals అదేరకంగా సత్య నాదెండ్ల, శంకర్ నారాయణ లాంటి ప్రముఖమైన అంతర్జాతీయ కంపెనీల సిఇఒలు, Venture Capital Founders-Vinod Kosla, Kanwal Rekki లాంటి వాళ్లందరు కూడా వస్తున్నారు. ఈమధ్యనే నీతి ఆయోగ్ కూడా తెలంగాణ స్టార్టప్ పాలసీని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకోవాలని చెప్పింది. అదేరకంగా సాంకేతికంగా ఈ ఆవిష్కరణలు పెంచడానికి దేశవ్యాప్తంగా ఫిన్‌టెక్‌లో ఎలాంటి ప్రయోగాలు చేయాలని చెప్పినప్పుడు, తెలంగాణ స్టార్టప్ మాడల్‌ని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పి ఇతర రాష్ట్రాలకు కూడా ఆర్‌బిఐ సూచించిందనే విషయాన్ని తమరిద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

టిహబ్ రెండవ దశ ద్వారా మనం ఊహిస్తున్నది, ఆశిస్తున్నది ఏమంటే, ప్రపంచంలోనే అతిపెద్ద incubator కావడంతోపాటుగా రెండువేల స్టార్టప్స్ అంటే దాదాపు నాలుగువేల పైచిలుకు పిల్లలకి ఉద్యోగ అవకాశాలు, ఉపాధి అవకాశాలు కల్పించడం. వారిలో కొత్త ఆలోచనలను ప్రోత్సహిస్తూ, వినూత్న ఆలోచనలతో

I-131-3

రండి–విజయాలతో వెళ్లండి అంటే, "Walk in with an idea – walk out with a product" అనే ఒక ఆలోచనతో ముందుకు పోతున్నాము. గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లల కొరకు ఏమి చేస్తున్నారని సోదరులు వివేక్ మరియు సుమన్ గారు అడగడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో నవీన ఆవిష్కరణలు ప్రోత్సహించేందుకు కేవలం టిహబ్ మాత్రమే కాకుండా Telangana State Innovation Cell అనే ఇంకొక దానిని ఏర్పాటు చేశాం. దీనికి CEOగా RED BUS అనే కంపెనీని ప్రారంభించిన, నిజామాబాద్‌కు సంబంధించిన శ్రీ సామా ఫణీంద్ర అనే ఒక యువకుడిని నియమించడం జరిగింది. వారు తెలంగాణ కళాశాలలన్నింటిని కూడా పర్యటిస్తూ 33 జిల్లా కేంద్రాల్లో 15, ఆగస్టు సందర్భంగా ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ పర్యటనలో భాగంగా ఇంటింటా ఇన్నొవేటర్ అనే కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. చాలామంది గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఊతమిచ్చే విధంగా Telangana State Innovation Cell కూడా పని చేస్తుంది.

దీనికి అనుసంధానంగా Research and Innovation Circle of Hyderabad (RICH) పేరిట మరొక సంస్థను కూడా ఏర్పాటు చేసి హైదరాబాద్ మహానగరంలో ఉండేటువంటి CCMB గానీ, NIN లాంటి ఇంకా ఇతర ప్రముఖ సంస్థలు ఏవైతే ఉన్నాయో వాటిలో జరిగే పరిశోధనలకు కూడా మార్కెట్‌కు/సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలనే ప్రయత్నం చేస్తున్నాము. దీంతోపాటు T-Works అనే పేరిట ఇంకొక కార్యక్రమం కూడా తీసుకున్నాం, దానిని కూడా ప్రారంభించబోతున్నాం. తద్వారా హార్డ్‌వేర్ రంగంలో కూడా వస్తున్న మార్పులకు అనుగుణంగా పిల్లల్లో ఉత్సాహం రావాలనే ఉద్దేశంతో ఈ ప్రయత్నం కూడా చేస్తున్నాము.

మిత్రులు మాట్లాడుతూ, హైదరాబాద్ కేంద్రంగా కాకుండా ద్వితీయ శ్రేణి పట్టణాలకు, గ్రామీణ ప్రాంతాలకు కూడా పెద్దపీట వేయాలని కోరారు. దానికి అనుగుణంగానే కరీంనగర్ పట్టణంలో ఈ అక్టోబర్ మాసంలోనే దాదాపు రూ.33.50కోట్లతో ప్రారంభించబోతున్నాం. అందులో టాస్క్ కార్యాలయం, టిహబ్ ఉంటుంది. అదేరకంగా ఖమ్మం, నిజామాబాద్, వరంగల్, మహబూబ్‌నగర్‌లో కూడా ఇవి వివిధ దశల్లో ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలు, ద్వితీయ శ్రేణి పట్టణాలకు ఐటి రంగాన్ని తీసుకువెళ్లే ప్రయత్నంలో ప్రభుత్వం నిమగ్నమై ఉంది.

అసలు విజయవంతం అవుతున్నవి ఎన్ని అని ఒక ముఖ్యమైన ప్రశ్న అడిగారు. ఇది ఒక ప్రయోగాత్మకమైన ఫీల్డ్. ఇలాంటి ఫీల్డ్‌లో దాదాపు తొంబై శాతం ఈ కొత్త తరహా ఆలోచనలు విజయవంతం కావు. కానీ, మా డిపార్ట్‌మెంట్ తరపున గానీ, ప్రముఖమైన ఎంటర్‌ప్రెన్యూర్స్‌ని గమనించినట్లయితే వారు ఏమి చెబుతారంటే, Celebration of failure is also important. అంటే ఫెయిల్ అయినా కూడా నిరాశా పడకుండా, నిరుత్సాహ పడకుండా ముందుకు పోవాలని చెబుతున్నారు. అది విజయానికి మెట్లు అవుతాయనే ఒక ఆలోచనతో టిహబ్‌లో ఆ కార్యక్రమం కూడా చేస్తున్నాము. ఎవరైనా ఒక యువకుడు లేదా ఒక యువతి ఒక స్టార్టప్‌ను ఏర్పాటు చేసి రెండేళ్లు పనిచేసి ఒకవేళ వారు ఫెయిల్ అయినా కూడా వారికి Entrepreneur Residence అనే ఒక సర్టిఫికెట్ కూడా ఇస్తున్నాము. తద్వారా వారు భవిష్యత్తులో ఏదైనా ఉద్యోగం చేసుకోవాలన్నా, వ్యాపారం వైపు మళ్లాలని అనుకున్నా వారికి ఇబ్బంది కాకుండా ఆ సమయం వృథా కాకుండా చూసుకునే ప్రయత్నంలో ప్రభుత్వం అన్ని రకాల ఆలోచనలతో ముందుకు పోతుంది. ఇందులో IIIT-Hyderabad, Indian School of Business, NALSAR University మన పార్ట్‌నర్స్‌గా ఉన్నారు. ఇలా అన్ని కోణాల నుండి ఆలోచించి మన యువతకి, ఇతరులకి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రోత్సహించే ప్రయత్నాన్ని ప్రభుత్వం చేస్తుందని చెప్పి గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ప్రశ్న నెం. 24(39)

సర్వశ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ, ముంతాజ్ అహ్మద్‌ఖాన్, మహ్మద్ మోజాం ఖాన్, జాఫర్ హుస్సేన్, సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ, అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, కౌసర్ మొహియుద్దీన్ :- గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) సాధారణంగా తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అన్ని ఆహార సంస్థలను పర్యవేక్షించే ఆహార భద్రతా అధికారులు సరిపడా లేరన్న విషయం వాస్తవమేనా ;

ఆ) ఈ శాఖలో సిబ్బంది కొరత ఎక్కువగా ఉన్నందున మరియు సరిపడా ప్రయోగశాలల సదుపాయాలు లేనందున ఆహార పదార్థాల తనిఖీ క్రమంగా జరగడం లేదన్న విషయం కూడా వాస్తవమేనా ;

ఇ) అయితే, ఈ సమస్యలను పరిష్కరించడానికి తీసుకుంటున్న చర్యలేమిటి ;

ఈ) తెలంగాణ రాష్ట్రంలో అందుబాటులో ఉన్న ఆహార నమూనాల పరీక్ష ప్రయోగశాలల సంఖ్య ఎంత?

గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు) అ)అవునండీ.

ఆ – ఇ) లేదండీ. అందుబాటులో ఉన్న సిబ్బంది మరియు ప్రస్తుతమున్న ప్రయోగశాలల సదుపాయాలతో ఆహార సంస్థలను తనిఖీ చేసి ఆహార నమూనాలను క్రమం తప్పకుండా విశ్లేషించడానికి అవసరమైన చర్యలన్నింటిని తీసుకోవడమవుతున్నది. అంతేకాక, హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషను ద్వారా జిహెచ్ఎంసిలో 26 ఆహార ఇన్‌స్పెక్టర్ల పదవులను భర్తీ చేయడానికి ప్రభుత్వం ఉత్తరువులను జారీ చేసింది. రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పురోగతిలో ఉన్నది.

ఈ) హైదరాబాద్, నాచారంలో ఒక రాష్ట్ర ఆహార ప్రయోగశాల మాత్రమే పనిచేస్తున్నది.

جناب کوثر محی الدین(JANAB KAUSAR MOHIUDDIN, KARWAN CONSTITUENCY):

اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہ رہا ہوں کہ جی ایچ ایم سی کے حدود میں 2015ء میں فوڈ انسپکٹرس کی تعداد 7 تھی۔ اس کے بعد ان کی تعداد گھٹ کر 5 ہوگئی، اور اب فی الحال صرف 3 فوڈ انسپکٹرس ہیں۔ فوڈ انسپکٹرس کا کام یہ ہوتا ہے کہ وہ ہوٹلس کے پکوان میں ملاوٹ وغیرہ کا جائزہ لیں۔ تلنگانہ ہو کہ شہر حیدرآباد، جو بھی وی آئی پیز، چاہے وہ سی ایم یا صدر جمہوریہ یا نائب صدر جمہوریہ یا گورنر وغیرہ ہی کیوں نہ ہوں، ان تین فوڈ انسپکٹرس کے ذمہ پروٹوکال دیکھنا ضروری ہوتا ہے۔ آج ہمارا گریٹر حیدرآباد میری لنگم پلی سے شروع ہو کر چارم تک پھیل گیا جہاں پر کئی ہوٹلس وغیرہ موجود ہیں۔ آپ دیکھتے ہوں گے کہ آج ہر چیز میں ملاوٹ ہو رہی ہے چاہے وہ دودھ یا کھانے پینے کی دوسری چیزیں ہی کیوں نہ ہوں۔ ہمارے شہر حیدرآباد میں اب حد تو یہ ہوگئی ہے کہ پکوان کی جو چیزیں ہوتی ہیں، چاہے وہ زیرہ، گھی، ادرک لہسن وغیرہ ہوں، ان میں موزے چھلکا ڈال کر ان کو سپلائی کیا جا رہا ہے۔ ایسے میں یہ فوڈ انسپکٹرس کیس بک کر کے خاطیوں کو کورٹ بھیج دیتے ہیں، مگر صرف ایسا کرنے سے یہ مسئلہ حل نہیں ہوگا۔ خاطیوں کو ایسی سخت سزا دی جائے کہ دوسرا کوئی شخص اس طرح کی حرکت کرنے کی جراءت نہ کرے۔ کیا حکومت کے پاس ایسا کوئی قانون ہے؟ یہ میں حکومت سے پوچھنا چاہ رہا ہوں۔

جناب جعفر حسین(JANAB JAFFAR HUSSAIN, NAMPALLY CONSTITUENCY):

بہت بہت شکریہ اسپیکر صاحب! آج کا یہ سوال انتہائی اہم ہے۔ آج شہر حیدرآباد میں غذا میں ملاوٹ کی وجہ سے کئی بیماریاں پھیل رہی ہیں۔ ہماری ریاست تلنگانہ میں تین کروڑ سے زیادہ لوگ آباد ہیں۔ جہاں تک ہمیں معلوم ہے، سارے تلنگانہ میں صرف 11 اور شہر حیدرآباد میں صرف 3 فوڈ انسپکٹرس ہیں۔ اگر میں غلط ہوں تو منسٹر صاحب میری اصلاح کر سکتے ہیں۔ فوڈ انسپکٹرس کا کام یہ ہوتا ہے کہ وہ ہر جگہ غذا اور غذائی اجناس کو چیک کریں چاہے وہ سوپر مارکٹس یا صنعتیں ہی کیوں نہ ہوں۔ یہاں پر spices بنتے ہیں یا دودھ وغیرہ جیسی کوئی اور چیزیں ہوتی ہیں۔ شہر حیدرآباد کا رقبہ 700 مربع کلومیٹر سے زیادہ پھیلا ہوا ہے اور فوڈ انسپکٹرس کی تعداد نہیں کے برابر ہے۔ وہ کتنا بھی کام کر لیں، کافی نہیں ہوتا۔ اس کے علاوہ اگر کوئی کیس ہوتا ہے تو ان لوگوں کو سارا دن کورٹ میں رہنا پڑتا ہے اور وہ اپنا کام صحیح طریقہ سے نہیں کر پاتے۔ آج ایک جواب میں کہا گیا ہے کہ نا چارم میں صرف ایک لیاب ہے جو شہر حیدرآباد کے لئے کافی نہیں ہے۔ لیابس کی تعداد میں بھی اضافہ کی ضرورت ہے۔ غذا میں ملاوٹ کی وجہ سے بچے بھی بیماریوں کا شکار ہو کر پریشان ہیں۔ میں منسٹر صاحب سے گزارش کروں گا کہ فوڈ انسپکٹرس کی تعداد میں اضافہ کر کے اس مسئلہ کا ازالہ کریں۔ بہت بہت شکریہ۔

శ్రీ కె. తారక రామారావు:– అధ్యక్షా, గౌరవ సభ్యుల ఆందోళనతో నేను కూడా ఏకీభవిస్తూనే, వారివారి పరిధిలో ఉన్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు బాగా పని చేస్తున్నారని నేను చెబుతున్నాను. ఎందుకంటే ఇప్పటివరకు 26 ఖాళీలు భర్తీ చేయవలసి ఉన్నప్పటికీ, మనం కేవలం జిహెచ్ఎంసి పరిధిలో చూసినట్లయితే ఈ సంవత్సరం జనవరి నుండి నెలకు సగటున 150 తనిఖీలను నిర్వహించడం జరిగింది. మొత్తం 2985 ఇప్పటివరకు చేపట్టడం జరిగింది. మొత్తం 978 నోటీసులను కూడా సంబంధిత సంస్థలకు జారీచేయడం జరిగింది. దానితోపాటుగా 145 సివిల్ కేసులు, 23 క్రిమినల్ కేసులు కూడా బుక్ చేశాము. ఒక 15 కన్విక్షన్లు కూడా సాధించాము. పెద్ద ఎత్తున జరిమానాలు కూడా వసూలుచేస్తున్నాము. అంటే పనిచేసే విషయంలో ఎక్కడా, ఎలాంటి ఇబ్బంది లేదు. ఖాళీలు ఉన్నమాట వాస్తవం. వాటి భర్తీ కొరకు 2017 మే నెలలో జిఓ కూడా జారీ చేయడం జరిగింది. ఇంకా 26 ఖాళీలు ఉన్నాయి. వాటి రిక్రూట్‌మెంట్ ప్రక్రియ జరుగుతున్నది. దాన్ని వేగవంతం చేసే ప్రయత్నం చేశాము.

గౌరవ సభ్యులు నాచారంలో ఉన్న ఒక్క ల్యాబ్ సరిపోతుందా అని అడిగారు. నాచారంలో ఉన్న ల్యాబ్ గురించి చెప్పాలంటే రాష్ట్రం మొత్తానికి సరిపడేంత పెద్దది. కొత్తగా మొబైల్ టెస్టింగ్ ల్యాబ్ కూడా తీసుకువచ్చాము. దీని ద్వారా దాదాపు 54 రకాల పరీక్షలు ఒకటేసారి చేసే అవకాశం ఉంది. ఇది రాష్ట్రమంతా తిరుగుతూ ఉంటుంది. అందులో ఒక ఫుడ్ ఇన్‌స్పెక్టర్, ఒక టెక్నీషియన్ ఉంటారు. వారు ఎక్కడికక్కడ శాంపిల్స్ కలెక్ట్ చేసి, పరీక్షలు జరుపుతారు. ఇటీవల గణేష్ పండుగ మరియు మొహర్రం పండుగల సందర్భంగా హైదరాబాద్ నగరంలో దాదాపు మూడు జోన్లలో కేవలం వారం రోజుల వ్యవధిలో ఒక 600 శాంపిల్స్ కలెక్ట్ చేశాము. దానికి సంబంధించి ఎక్కడికక్కడ జాగ్రత్తలు తీసుకున్నామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. దానితో పాటు వారు చెప్పిన మరొక మాట కూడా వాస్తవం. ఇంకా బాగా చెయ్యాలి, ఎందుకంటే food is extremely important. అందులో ఆహార కల్తీ కూడా జరుగుతున్నదని వారు చెప్పిన మాట కూడా వాస్తవం. నేను ఇంతకు ముందే మా అధికారులకు ఆదేశాలిచ్చాను. ప్రస్తుతం ఉన్న పెనాల్టీలు కూడా చాలా తక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న Food Adultration Act అనేది కేంద్రం తయారు చేసిన చట్టం. అది మనది కాదు. ఈ చట్టంలో ఉన్న పెనాల్టీలు చాలా తక్కువగా ఉన్నాయి. ఈ Food Safety Act చాలా పాతది, పెనాల్టీలు కూడా తక్కువగా ఉన్నాయి కాబట్టి, మనం ఈ పెనాల్టీలతో వారిని నియంత్రించే పరిస్థితి కూడా లేదు కాబట్టి, ఆ పెనాల్టీలను పదిరెట్లు చేయమని మా జిహెచ్ఎంసి కమీషనర్‌ని ఆదేశించాను. అవసరమైతే క్యాబినెట్ ఆమోదంతో, కేంద్ర చట్టానికి అనుబంధంగా, కొత్త చట్టాన్ని తీసుకువచ్చే ఆలోచన ప్రభుత్వం చేస్తుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తూ, ఉన్న పరిమితుల్లో, తక్కువ సిబ్బంది ఉన్నా, ఒక్కొక్క ఫుడ్ ఇన్‌స్పెక్టర్ దాదాపు 150 పైచిలుకు శాంపిల్స్ కలెక్ట్ చేసి, ప్రజారోగ్యాన్ని కాపాడే ప్రయత్నంలో, ముఖ్యంగా ఈ ఔట్‌లెట్స్‌ని నియంత్రించే పనిలో ఉన్నాము. ఎక్కడైనా, ఏవైనా స్పెసిఫిక్ కంప్లైయింట్స్ ఉంటే వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకుని రండి, తప్పకుండా వాటిని సవరించి, అవసరమైతే క్రిమినల్ కేసులు పెట్టడానికి కూడా వెనుకాడమని కూడా గౌరవ సభ్యులిద్దరికీ తెలియజేస్తున్నాను.

ప్రశ్న నెం. 4 (25)

సర్వశ్రీ పై. అంజయ్య, సి.హెచ్. క్రాంతి కిరణ్, కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, పెద్ది సుదర్శన్ రెడ్డి:– గౌరవనీయులైన మద్య నిషేధ, అబ్కారీ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రాన్ని గుడుంబా రహితంగా చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి;

ఆ) గుడుంబా తయారీని వదిలి వేసిన కుటుంబాలకు ప్రభుత్వం పునరావాసం, ఆర్థిక సహాయం లేదా ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తున్నదన్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ) గుర్తించిన అటువంటి కుటుంబాల సంఖ్య ఎంత; పునరావాసం, ఆర్థిక సహాయం లేదా ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించబడిన కుటుంబాల సంఖ్య ఎంత;

ఈ) రంగారెడ్డి జిల్లా, కేశంపేట మండలం, కొండారెడ్డిపల్లి గ్రామంలో గుడుంబా నిషేధించినందువల్ల ప్రభావితమైన ఆరె కటిక కుటుంబాలకు ఆర్థిక సహాయం/ పునరావాసాన్ని సమకూర్చడమైందా;

ఉ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన మద్యనిషేధ, అబ్కారీ శాఖ మంత్రి (శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్):–అ) రాష్ట్రాన్ని గుడుంబా రహితంగా చేయడానికి శాఖ ఈ క్రింది చర్యల్ని తీసుకున్నది.

* గుడుంబాను తాగినందువల్ల వచ్చే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించడం.

* గౌరవ ముఖ్యమంత్రి గారి మార్గదర్శకత్వంలో అబ్కారి, పోలీస్, రెవెన్యూ శాఖలు మరియు ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామస్థాయిలో ర్యాలీలు, బహిరంగ సమావేశాలు నిర్వహించడం, కళాజాతరలతో ప్రమేయపరచడం ద్వారా స్థానిక సంస్థలు స్వయం సహాయ బృందాల సహకారంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం.

* గ్రామం వారీగా గుడుంబా తయారు చేస్తున్న, అమ్ముతున్న, రవాణా చేస్తున్న అపరాధులను గుర్తించడమైంది. వారి సత్ప్రవర్తనను దృష్టిలో ఉంచుకొని సి.ఆర్.పి.సి. లోని 1019/110 సెక్షన్ కింద అపరాధులను బైండోవర్ చేయడమవుతున్నది.

* కరుడు కట్టిన అపరాధులను పి.డి. చట్టం క్రింద నిర్బంధించడానికి చర్యలు తీసుకోవడమయింది.

* ఐ.టి. ప్రభావిత ప్రాంతాల్లో దాడులను ఇంకా కొనసాగిస్తూ తనిఖీలు/అకస్మిక దాడులను నిర్వహించడం.

ఆ) అవునండీ.

ఇ) రాష్ట్రంలో 6323 కుటుంబాలను గుర్తించి ,మంజూరు చేయడమైంది ఈ తేదీ నాటికి బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ సంక్షేమ శాఖలు వంటి వివిధ సంక్షేమ శాఖల ద్వారా ఎటువంటి బ్యాంకు లింకేజి లేకుండా లబ్దిదారుకు రూ .2.00 లక్షల ఆస్తితో ఒక పథకల క్రింద రాష్ట్రంలో 6299 గుడుంబా ప్రభావిత కుటుంబాలకు పునరావాసం కల్పించడమైంది.

ఈ) అవునండీ.

ఉ) రంగారెడ్డి జిల్లా, కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో కిషన్‌జీ కుమారుడైన కర్నేకోట యాదవ్‌జి అనే ఒక అరె కటిక వ్యక్తికి పునరావాసం కల్పించడమైంది.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:- అధ్యక్షా, గతంలో గుడుంబా తయారీ అనేది చెట్లనుండి వచ్చే విప్పపూతను ఉడకబెట్టి, సారా తయారుచేసేవాళ్లు. రానురాను ఈ చెట్లు కనుమరుగు కావడం, అనేక అక్రమ పద్ధతుల ద్వారా యూరియా పిండితో, బెల్లంతో రకరకాల అక్రమ పద్ధతుల ద్వారా సారా తయారుచేస్తూ, కొన్ని వేల మంది ప్రాణాలు కోల్పోవడం జరిగిది. అందుకే మన ముఖ్యమంత్రిగారు ప్రజల ఆరోగ్యం ముఖ్యం కనుక, కచ్చితంగా ఈ సారాను నిషేధించి, అమలు చేయాలని అనేకకార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. దాదాపు నూటికినూరు శాతం ఈ సారాను అరికట్టడం జరిగింది. ప్రభుత్వం తరపున అనేక రకాల చర్యలను చేపట్టడం జరిగింది. సారా తాగడం వల్ల కలిగే దుష్ప్రభావాలను ప్రజలకు చేరవేయడం జరిగింది. వారికి అవగాహన కల్పించడం జరిగింది. ఒక్కఎక్సైజ్ డిపార్టుమెంటే కాకుండా, పోలీసు మరియు ఇతర శాఖల సహకారంతో ర్యాలీలు నిర్వహించడం జరిగింది. కళాజాతర కార్యక్రమాలు కూడా ఏర్పాటుచేశాము. స్థానిక సంస్థలు, మహిళా గ్రూపుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాము. గుడుంబా ఎవరెవరు తయారుచేస్తున్నారు, దాన్ని ఎవరెవరు అమ్ముతున్నారు అనేటటువంటి జాబితాను కూడా తయారుచేసి, వారి ప్రవర్తనను కనిపెడుతూ, సిఆర్‌పిసి 109, 110 సెక్షన్ల క్రింద చాలామందిని బైండోవర్ చేయడం జరిగింది. అప్పటికీ కూడా వారి పద్ధతులలో మార్పు రాకపోతే, కొంతమందిపైన పి.డి. చట్టం ప్రయోగించి, జైలుకు పంపించడం జరిగింది. ఆయా ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలు చేయడం, వారిపైన చర్యలు తీసుకోవడం, ప్రజలలో అవగాహన కల్పించడం వంటి చర్యలు కూడా చేపట్టడం జరిగింది.

11.00 ఉ. అధ్యక్షా, రాష్ట్రంలో గుడుంబా అమ్మాలన్నా, తాగాలన్నా దొరికే పరిస్థితి లేకుండా సమర్థవంతంగా అధికారులు పని చేయడం జరిగింది. వంశపారంపర్య వృత్తుల్లో ఉపాధి అవకాశాలు కోల్పోయిన వారికి కూడా ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగింది. ఈ రాష్ట్రంలోని 6,323 కుటుంబాలను గుర్తించి, బ్యాంకు లింకేజ్ లేకుండా నేరుగా ఆర్థిక సహాయం అందించడం జరిగింది. చాలా మందికి వంద శాతం సబ్సిడీతో ఆటోలు, బర్రెలు అందించి పునరావాసం కూడా కల్పించడం జరిగింది. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో కిషన్‌జీ కుమారుడైన యాదవ్‌జీ అనే అరె కటిక వ్యక్తికి పునరావాసం కల్పించడం జరిగింది. గతంలో సారా అమ్ముకునే యాదవ్‌జీకి బర్రెలు ఇప్పించడం వలన ప్రస్తుతం పాలు అమ్ముకుంటున్నాడు.

శ్రీ వై. అంజయ్య :- అధ్యక్షా, గుడుంబా మరియు నాటు సారా వలన సమాజం ఎన్నో అనర్థాలకు గుర్రై, రోగాల బారిన పడి చాలా మంది చనిపోయారు. మేము గ్రామాలను పర్యటించే సమయంలో స్త్రీలు వచ్చి గుడుంబా బంద్ చేయండి, మా కుటుంబాలు నాశనం అవుతున్నాయి, మేము చెబుతుంటే మా భర్తలు వినడంలేదు, మేము పొద్దున్నుంచీ కష్టం చేసి వస్తే మామీద పంచాయతి పెట్టుకుంటున్నారని చెప్పి మమ్మల్ని వేడుకునేవారు. వీటికి బానిసై చాలా మంది యువకులు చనిపోయారు. తాగిన మైకంలో కుటుంబంలో చిన్న కలహాలు వచ్చినట్లైతే విషం తాగి చనిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయి.

నందిగామలోని పెద్దకుంట తండాలో బైపాస్ రోడ్డు పక్కన ఒక పెద్ద మనిషి, ఇద్దరు యువకులు మాత్రమే ఉన్నారు. మిగిలినవాళ్లందరూ చనిపోయారు. ఎన్నికేసులు బనాయించినా ఎంత చేసినా వీళ్లు బంద్ చేయడంలేదనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రిగారు ఎన్నో సమావేశాలు ఏర్పాటు చేసి, వాళ్లకు ఆటోలు, బళ్లు ఇవ్వడం, కిరాణా షాపులు పెట్టించడం వంటి పునరావాస కార్యక్రమాలను కల్పించి వారికి చైతన్యం కల్పించారు.

I-131-4

చాలా రోజుల వరకు ఎవరో ఒకరు ఉరి వేసుకున్నారనో, విషం తాగి చనిపోయారనో వార్తలు వచ్చేవి. చాలా మంది యువతులు వితంతువులు అయ్యేవారు. కానీ, ఇప్పుడు ఆ విధంగా లేదు.

కొండారెడ్డిపల్లెలో 50 కుటుంబాలు ఉండేవి. గతంలో విప్ప పువ్వుతో సారా అక్కడే తయారయ్యేది. ఇప్పుడు ఆ కుటుంబాలన్నీ బజారున పడ్డాయి. ప్రభుత్వం ఇన్ని విధాలుగా సహాయం చేస్తూ, పునరావాసం కోసం రూ.2లక్షలు అందజేస్తుంది. కాబట్టి, బజారున పడిన కుటుంబాలను కూడా ఆదుకుంటే బాగుంటుంది. వారికి ప్రత్యామ్నాయ బతుకుతెరువు లేదు కాబట్టి, ఒకవేళ వీలు కాకపోతే బి.సి. కార్పోరేషన్ ద్వారానైనా, మరేవిధంగానైనా వారిని ఆదుకుంటే బాగుంటుంది.

శ్రీ సి.హెచ్. క్రాంతి కిరణ్:– అధ్యక్షా, గుడుంబా నిర్మూలన మరియు పునరావాసం గురించి మంత్రిగారు సమాధానం చెప్పినందుకు చాలా సంతోషం. కేసీఆర్ గారు అధికారం చేపట్టిన తర్వాత హైదరాబాదు నగరంలో పేకఆటను ఏ విధంగా నిషేధించారో, అదే విధంగా పేదల జీవితాలను నాశనం చేస్తున్న గుడుంబాను కూడా నిర్మూలించాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. జనవరి 2015 నుండి సెప్టెంబర్ 2016 వరకు అంటే, సంవత్సరం తొమ్మిది నెలల లోపల గుడుంబా అమ్ముతూ పట్టుబడి అరెస్ట్ అయిన వారికి గుడుంబా ఎఫెక్టెడ్ పర్సన్స్ రిహాబిటేషన్ స్కీముని అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. అప్పుడు గుడుంబా అమ్మేవాళ్లు మాత్రమే పట్టుబడ్డారు. కానీ, ఎస్టీ తండాలలో గాని, దూల్‌పేట్‌లో గాని గుడుంబా తయారు చేసే వాళ్లు మాత్రం పట్టుబడకుండా ఉన్నారు. ఆ విధంగా గుడుంబా తయారు చేస్తూ, పట్టుబడకుండా ఉన్న వారికి ప్రభుత్వం ఒక అవకాశాన్ని కల్పించడం ద్వారా పునరావాసం లభిస్తుందని తెలియజేస్తున్నాను.

హైదరాబాదు నగరంలోని ధూల్‌పేట అంటేనే గుడుంబా తయారీకి ప్రత్యేకత ఉండేది. నేను జర్నలిస్ట్‌గా పని చేసినప్పుడు కూడా అధికారులు దాడులకు వెళ్లినప్పుడు తిరిగి వారిమీదే దాడులు చేసే పరిస్థితి ఉండేది. కానీ, కేసీఆర్ గారి ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి స్థాయిలో గుడుంబా నివారణ జరిగింది. గుడుంబా అమ్మే ప్రతి వారికి రూ.2లక్షల రూపాయలు ఇవ్వడం, కిరాణా షాపులు పెట్టించడం వంటి కార్యక్రమాలు చేయడం వలన సత్ఫలితాలు వస్తున్నాయి. రూ.2లక్షల రూపాయలు అందని వారికి కూడా అందజేసినట్లైతే ఇంకా బాగుంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్: – అధ్యక్షా, గౌరవ సభ్యులు అంజయ్య గారు, క్రాంతి కిరణ్ గారు మాట్లాడిన ప్రకారం గుడుంబా అమ్మే వారు అధికారులకు పట్టుబడి రూ.2లక్షల లబ్ధి పొందని వారికి మరలా అందిస్తామని తెలియజేస్తున్నాను. ఈ వృత్తి ఒక కులము, మతము వారు చేసేది కాదు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనుబడి, ఈ వృత్తికి అలవాటు పడి అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించుకోడానికి, తెలిసో తెలియకో, గుడుంబా అమ్మకం వల్ల ఇన్ని దుష్ప్రభావాలు ఉంటాయని తెలియక కొంత మంది గిరిజన ప్రాంతాల్లో ఉన్న వారు గుడుంబా అమ్మకాలు చేశారు. ఈనాడు పునరావాసం కల్పించిన తర్వాత వాళ్లందరూ చాలా సంతోషంగా ఉంటూ ఇతర కార్యక్రమాల మీద దృష్టి సారించడం జరుగుతోంది.

గుడుంబా అమ్మే వారికి, తయారు చేసే వారికి ప్రభుత్వం ఉపాధి కల్పిస్తుందని తెలిసి అమ్మని వాళ్లు కూడా మేము అమ్ముతున్నామని, తయారు చేస్తున్నామని చెప్పి లబ్ధి పొందడానికి వస్తారు. గుడుంబా అమ్ముతున్నారని, తయారు చేస్తున్నారని నిర్ధారించడానికి వారి మీద ఒక కేసైనా ఉండాలి లేక గతంలో పట్టుబడైనా ఉండాలి. గుడుంబా తయారు చేస్తున్నారనడానికి ఒక ప్రాతిపదిక ఉండాలి.

గౌరవ సభ్యులు అంజయ్య గారు ఒక కుటుంబం గురించి చెప్పారు. ఆ కుటుంబం మొత్తం ఈ వృత్తి మీదే ఆధారపడి జీవించడంలేదు. కేసులున్న వారికి కొంత మందికి లబ్ధి చేకూర్చడం జరిగింది. ఇంకా ఎవరైనా మిస్ అయినవారు ఉంటే వారి పేర్ల లిస్ట్‌ను మాకు అందజేస్తే పరిశీలిస్తాము. బిసీ,ఎస్సీ, ఎస్టీ కార్పోరేషన్ల ద్వారా గతంలో డబ్బులు ఇప్పించడం జరిగింది. కేశంపేట మండలంలో దాదాపు 15 పథకాలను మంజూరు చేశాము. దాదాపు 109 మందికి పునరావసం కల్పించడం జరిగింది. మిగిలిన వాళ్లెవరైనా ఉంటే వాళ్లకు కూడా కచ్చితంగా అవకాశం కల్పిస్తాము.

10.10 ఉ.

ప్రశ్న నెం.82 (26)

సర్వశ్రీ తోట్కంటి ప్రకాష్ గౌడ్, ఆరూరి రమేష్, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి:– గౌరవనీయులైన మద్యనిషేధ, ఆబ్కారీ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని కల్లుగీత కార్మికులకు మల్టీ ట్రీ, క్లైంబింగ్ డివైసులను అందించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా;

ఆ)అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) రాష్ట్రంలోని కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలేమిటి?

మద్యనిషేధ, ఆబ్కారీ శాఖమంత్రి గారు (శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్):- అ) అవునండీ.

ఆ) దాదాపు కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగింది. వందల సంవత్సరాల నుంచి ఈ వృత్తి ఉన్నది. లక్షలాది మంది ఈ వృత్తిపై ఆధారపడి బ్రతుకుతున్నారు. సుమారు 500 సంవత్సరాల క్రితం ఏవిధంగా అయితే చెట్టు ఎక్కి కల్లు తీసేవారో ఈరోజు కూడా అదే పద్ధతి కొనసాగుతున్నది. గత ప్రభుత్వాలు ఈ వృత్తినే నిషేధించే ఉద్దేశ్యంతో హైదరాబాదులో కల్లు దుకాణాలను మూసివేయించడం జరిగింది. ఈత చెట్లను పెంచాలి, వృత్తిని కాపాడుకోవాలని, దీని ద్వారా వచ్చే పోషక విలువలు గురించి ప్రచారం చేయాలనే ఆలోచన గత ప్రభుత్వాలకు లేకుండెను. క్రిమిసంహారక మందులు ఉన్న అనేక కూల్‌డ్రింక్స్‌లను ప్రమోట్ చేశారు కానీ, ఆరోగ్య లక్షణాలున్న కల్లును చీప్ డ్రింక్‌గా తయారు చేసి వృత్తి మీద ఆధారపడే కుటుంబాలను కూడా ఎలాంటి సహాయసహకారాలు అందజేయని పరిస్థితి మనం గతంలో చూశాము. గౌరవ ముఖ్యమంత్రిగారు అధ్యయనం చేయడానికి కోటి రూపాయలు నిధులు కేటాయించి ఐఐటి హైదరాబాద్, జెఎన్‌టీయూ హైదరాబాద్, ఉస్మానియా విశ్వవిద్యాలయం, అగ్రికల్చరల్ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్, ఉద్యానవన విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ వీళ్లందరికి కూడా లెటర్లు రాయడం జరిగింది. అన్ని విశ్వవిద్యాలయాల వాళ్లందరూ అధ్యయనం చేశారు. పెద్ద తాటి చెట్టును ఎక్కడానికి ఈ మిషన్లు పని చేయవు, దీని వల్ల ప్రమాదం ఉన్నది ప్రత్యామ్నాయంగా మేము అధ్యయనం చేస్తామని చెప్పారు. ఇతర దేశాల్లో, ఇతర రాష్ట్రాల్లో దీనికి సంబంధించిన మిషన్లు ఉన్నాయి. ఈ వృత్తిని కాపాడటానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నది. గత ప్రభుత్వంలో నిషేధించిన దుకాణాలను తెరిపించి వృత్తిని కాపాడమని ఈ ప్రభుత్వం చెబుతున్నది. వీలైనంత త్వరగా ప్రత్యామ్నాయ మార్గాలను కొనసాగించడానికి ప్రయత్నం చేస్తాము.

ఇ) కల్లుగీత కార్మికులు చాలా మంది చనిపోతున్నారు. ముఖ్యంగా నల్గొండ, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో ఎక్కువగా చనిపోతున్నారు. గతంలో ఇతర ప్రాంతాల్లో కొబ్బరి చెట్లు పడిపోతే ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు కానీ, గీత కార్మికులు చనిపోయినా కూడా ఎవ్వరూ పలకరించలేదు. ప్రభుత్వం మరణాల విషయంలో ఎక్స్‌గ్రేషియాను 2.00లక్షల నుండి 5.00 లక్షలకు పెంచడం జరిగింది. శాశ్వత వైకల్యం కలిగిన వారికి రూ. 50,000 నుండి రూ.5లక్షలకు పెంచడం జరుగుతున్నది. ఆసరా పింఛన్లకు ఎక్స్‌గ్రేషియాను వర్తింపు చేయడం జరిగింది. టిఎఫ్‌టి లైసెన్సును టిసిఎస్‌లుగా మార్చడానికి ప్రభుత్వం అనుమతించింది. గతంలో సంవత్సరానికి లైసెన్స్ రెన్యువల్స్ చేయించేవారు. లైసెన్స్ కాలాన్ని 5 సంవత్సరాల నుండి 10 సంవత్సరాలకు పొడగించింది. గతంలో చెట్టు పన్ను ఉండేది. సంవత్సరానికి కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉండేది. చెట్టు పన్నును పూర్తిగా రద్దు చేయడం జరిగింది. ప్రభుత్వం సంవత్సరానికి రూ.16కోట్ల తాటి చెట్ల అద్దెను మాఫీ చేసింది మరియు రూ.7.99 కోట్ల తాటి చెట్ల బకాయిలను మాఫీ చేసింది. స్వేచ్ఛగా కల్లును అమ్ముకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది.

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారు వివరంగా సమాధానం చెప్పారు కాబట్టి, here after only single supplementary.

శ్రీ టి. ప్రకాష్ గౌడ్ :- అధ్యక్షా, గత పది సంవత్సరాల నుంచి మూసివేయబడ్డ కల్లు దుకాణాలను తెరిపించిన ఘనత గౌరవ ముఖ్యమంత్రిగారికి దక్కింది. కల్లు దుకాణాలను తెరిచిన తర్వాత గౌడ కులస్తులు సంతోషంగా బ్రతుకుతున్నారు. ప్రతి కల్లు దుకాణాల్లో 5 నుంచి 10 మందికి జీవనోపాధి లభించింది. సుమారు 5 లక్షల మందికి సొసైటీ ద్వారా జీవనోపాధి లభించింది. ముఖ్యమంత్రిగారు ఆలోచించి మూసివేసిన దుకాణాలను తిరిగి తెరిపించినందుకు ధన్యవాదాలు. ముఖ్యమంత్రిగారు 5కోట్ల చెట్లను నాటాలని ఆలోచన చేశారు. 5కోట్ల చెట్లు మొలచిన తర్వాత ఆ కల్లును నీరాగా చేసి హైదరాబాద్ మొత్తం సరఫరా చేయాలన్న ఆలోచన ప్రభుత్వంలో ఉన్నది. థమ్సప్ లాంటి కూల్‌డ్రింక్స్‌ను చిన్నచిన్న పిల్లలు తాగి అనారోగ్యానికి గురి అవుతున్నారు. నీరా ఆరోగ్యానికి చాలా మంచిది. దాని వల్ల ఎటువంటి హాని జరగదు. దాన్ని ప్రతిపాదించి ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లాలని కోరాము.

మంత్రిగారు చెప్పినట్లు కల్లు కార్మికులు చెట్లు ఎక్కడానికి చేతకాక ఇబ్బందిపడుతున్నారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో

ఉన్న కల్లు తీసే మిషన్లను అధికారులు వెళ్లి చూసివచ్చారు. ఈ విషయంలో ఏ మార్గం సరైనదో చూసి ఆలోచన చేయాలి. గతంలో కల్లు దుకాణాల వద్ద కల్లు తాగి జనాలు చనిపోయారని అనే వారు. ఆ జనాలు ఏ విధంగా చనిపోయారో నేను చెబుతాను. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కల్లు దుకాణాల వద్ద ఎందుకు ఈ విధంగా అవుతుందని ఎక్సైజ్ అధికారులతో ముఖ్యమంత్రిగారు సమావేశాన్ని ఏర్పాటు చేసినప్పుడు, కల్లు తాగడం వల్ల ప్రజలు చనిపోవడం లేదు, గుడుంబా తాగి చనిపోతున్నారని ఆ అధికారులు నివేదికను ఇచ్చారు. గుడుంబాను నియంత్రించిన తర్వాత తెలంగాణలో కల్లు కాంపౌండ్ మీద ఎటువంటి కేసులు లేవు. గతంలో గుడుంబా తాగి చనిపోయినా కల్లు దుకాణాల మీద కేసు పెట్టి దుకాణాలన్నీ మూసివేసేవారు.

కల్లు తీసే కార్మికుడు చెట్టుపై నుంచి పడిపోయినా, కాలు, చెయ్యిని కోల్పోయినా లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలనే ఆలోచనతో ముఖ్యమంత్రిగారు ఉన్నారు. నీరాను సరఫరా చేసినట్లయితే గౌడ కులస్తులంతా లబ్ధి పొందుతారు.

శ్రీ వి.శ్రీనివాస్‌గౌడ్:- అధ్యక్షా, ప్రకాష్ గౌడ్ గారు చెప్పినట్లు కచ్చితంగా చెట్లను పెంచుతాము. గత 70సంవత్సరాల్లో చెట్లను పెంచిన దాఖలాలు ఎక్కడా లేవు. ముఖ్యమంత్రిగారికి వాటి విలువ తెలుసు, కార్మికుల కష్టాలు తెలుసు కాబట్టి అన్ని కులవృత్తులను కాపాడుతున్నారు. అన్ని కుల వృత్తులతోపాటు గౌడ కులస్తుల వృత్తిని కాపాడాలని వారి వృత్తి కొనసాగాలంటే చెట్లు ఉండాలన్న ఉద్దేశంతో ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌తో అనుసంధానం చేసి నర్సరీలను ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో సుమారు లక్షన్నర నుంచి రెండున్నర లక్షల మొక్కలను పెట్టడం జరిగింది. ఈ సంవత్సరం మూడు కోట్ల చెట్లను పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు. దాదాపు 60శాతం మొక్కలను పెట్టడం జరిగింది. ఇంకా చెట్లు పెంచి వాటికి డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. తప్పకుండా అది కూడా చేస్తాము.

నీరా గురించి సభ్యులు మాట్లాడడం జరిగింది. ముఖ్యమంత్రిగారు గత ఎన్నికల మేనిఫెస్టోలో ఈ విషయాన్ని పెట్టారు. నీరాను ఖచ్చితంగా ఉత్పత్తి చేయాలనే ఆలోచన ఉన్నది. మా పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌గారిని గతంలో గౌడ సోదరులు కలిశారు. నా నియోజకవర్గంలో నలభైవేల చెట్లను పెట్టడం జరిగింది. అన్ని నియోజకవర్గాల్లో ఖచ్చితంగా నీరాను ఉత్పత్తి చేస్తామని గౌడసంఘనాయకులకు మా నాయకుడు మాట ఇవ్వడం జరిగింది. మేము కూడా అధ్యయనం చేస్తున్నాము. అచ్చంపేట నియోజకవర్గం చారకొండ మండలంలో దాదాపు 30వేల చెట్లు ఉన్నాయి. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల్లో కూడా చాలా చెట్లు ఉన్నాయి. అతి త్వరలోనే ముఖ్యమంత్రిగారితో మాట్లాడి ఆ విషయం గురించి చర్యలు తీసుకుంటాము.

గత ప్రభుత్వాలు దురుద్దేశంతో ఎక్కడ ఏ మరణం జరిగినా కక్ష్యసాధింపులో భాగంగా కల్లు దుకాణాలపై అభియోగం మోపి రకరకాల ఇబ్బందులు పెట్టేవారు. రోడ్ల మీద ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్ల మీద ఎవ్వరూ తిరగవద్దని వెనుకటికి ఎవరో చెప్పినట్లు, ఈ కల్లునే నిషేదించాలన్న కుట్ర గతంలో జరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదు. అన్ని కుల వృత్తులను తెలంగాణ ప్రభుత్వం కాపాడుతున్నది. వ్యవసాయ రంగంతోపాటు అన్ని కుల వృత్తుల వారికి తెలంగాణ రాష్ట్రంలో మంచి అవకాశాలు ఉంటాయి. ముఖ్యమంత్రిగారు త్వరలోనే ఎమ్ఎల్ఏలను, కొంత మంది గౌడ కులసంఘ నాయకులను తీసుకెళ్లి అధ్యయనం చేయడానికి ఇతర రాష్ట్రాలకు వెళ్లమని చెప్పారు. త్వరలోనే వారిని తీసుకెళ్లి కేరళ, మహారాష్ట్ర రాష్ట్రాలతోపాటు శ్రీలంక, కాంబోడియా దేశాలకు వెళ్లి కల్లు, నీరా మాత్రమే కాకుండా అనేక రకాల ఉప ఉత్పత్తులు, షుగర్ వ్యాధి ఉన్న వారు షుగర్ వేసుకోకుండా దీని నుంచి ఉత్పత్తి అయిన బెల్లం వాడడం, ఈ చెట్లకు సంబంధించిన పండ్లు తియ్యగా ఉన్నా కూడా షుగర్ వ్యాధిని తగ్గిస్తుందని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రీషియన్ వాళ్లు చెప్పడం జరిగింది. ఈ అంశంపై వేరే ఫామ్‌లో మాట్లాడి వీళ్లకు సమాధానం చెప్తాను.

ప్రశ్న నెం.97(27)

11.20 ఉ. సర్వశ్రీ కె.పి. వివేకానంద, దుర్గం చిన్నయ్య, నరేందర్ నన్నపునేని:-గౌరవనీయులైన కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో రవాణ, రవాణేతర వాహనాల డ్రైవర్లు, వర్కింగ్ జర్నలిస్టులు మరియు హోంగార్డులకు ప్రభుత్వం ఉచితంగా యాక్సిండెంటల్ బీమాను కల్పిస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఇప్పటి వరకు ఈ పథకం క్రింద ప్రయోజనం పొందిన వారి సంఖ్య ఎంత?

ఇ)ఆ వివరాలు తెలుపగలరా?

గౌరవనీయులైన కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి (శ్రీ సి. మల్లా రెడ్డి):– అ) అవునండీ.

ఆ &ఇ) తెలంగాణ రాష్ట్రంలో రవాణా, రవాణేతర ఆటో డ్రైవర్లు/ హోంగార్డులు/ వర్కింగ్ జర్నలిస్టులకు సామాజిక భద్రత పథకం క్రింద 5 లక్షల రూపాయల ప్రమాదవశాత్తు మరణ బీమాను కల్పిస్తున్నది. ఈ పథకం క్రింద 11,69,813 మంది రవాణా, రవాణేతర, ఆటో డ్రైవర్లు, 19,739 మంది జర్నలిస్టులు, 18,095 మంది హోంగార్డులు 21-09-2018 నుంచి 20-09-2019 వరకు ఒక సంవత్సరానికై లబ్ధిదారులుగా వర్తింపయ్యారు.

శ్రీ కె.పి. వివేకానంద:– అధ్యక్షా, ఇప్పటి వరకు ఈ పథకం క్రింద లబ్ధి పొందిన వారు ఎంతమంది ఉన్నారనే ప్రశ్నకు, సువారు 11,69,813 మంది రవాణా, రవాణేతర ఆటోడ్రైవర్లు, 19,739 మంది జర్నలిస్టులు, 18,095 మంది హోంగార్డులు ఉచిత ప్రమాద బీమా పథకం క్రింద లబ్ధి పొందారని గౌరవ మంత్రిగారు సమాధానం చెప్పారు. అయితే ఇప్పటివరకు ప్రమాదవశాత్తు చనిపోయిన వారు ఎంతమంది? 21-09-2018 నుండి 20-09-2019 వరకు లబ్ధిదారుల గురించి సమాధానంలో చెప్పడం జరిగింది. ఈ బీమా ప్రీమియం క్రింద ఎంత చెల్లిస్తున్నారు? ఈ పథకం రవాణా, రవాణేతర డ్రైవర్లు, వర్కింగ్ జర్నలిస్టులు మరియు హోంగార్డులకు వర్తిస్తుందన్నారు. అయితే, ఈ వర్కింగ్ జర్నలిస్టులను ఏ ప్రాతిపదికన గుర్తిస్తున్నాము?

రవాణా, రవాణేతర డ్రైవర్లు పదకొండు లేదా పన్నెండు లక్షల మంది మాత్రమే కాకుండా, అన్ అఫిషియల్‌గా పనిచేస్తున్న వారు చాలా మంది ఉన్నారు. అలాంటి వారిని ఏ రకంగా ఆర్‌టిఏ ద్వారా ప్రభుత్వం పరిగణనలోనికి తీసుకుంటున్నది? ఈ యొక్క ఇన్సూరెన్స్ కంపెనీల ఎంపిక ఎలా జరుగుతున్నది? ఈ పథకం గురించి ప్రభుత్వం ఏమైన ప్రచారం చేస్తున్నదా? లబ్ధిదారులు ఎవరికి దరఖాస్తు చేసుకోవాలి? ఇది చాలా సీరియస్ సబ్జెక్ట్, ఎందుకంటే ఒక్కో ఆటోలో 22 మంది ప్రయాణికులను ఎక్కించుకున్న సందర్భాలు మనం ఈ మధ్య సోషల్ మీడియాలో చూశాం. ప్రమాదాలు జరిగినప్పుడు ఎంత పెద్ద ఎత్తున ప్రాణ నష్టం జరుగుతుందో మనం చూస్తున్నాం. ఈ మధ్య హైదరాబాద్ నగరంలో క్యాబ్‌లు ఎక్కువైపోయాయి. మన రాష్ట్రంలోని ఇతర పట్టణాలలో ఆటోలపైన ప్రయాణికులు ఆధారపడతారు. ఇంతకు ముందు ఆర్‌టిఏ మరియు కార్మిక శాఖ సమన్వయంతో ట్యాక్సీ డ్రైవర్లకు టోకెన్స్ ఇచ్చే పద్ధతి ఉండేది. అఫిషియల్‌గా వాళ్లే వ్యవహారం నడిపించాలి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. 10వ తరగతి ఫెయిలైన విద్యార్థిని తీసుకొచ్చి ఆటో ఇచ్చి, రోడ్డు మీద వదిలిపెడుతున్నారు. కాబట్టి దీనిపైన మంత్రిగారు ఇతర శాఖలతో సమన్వయపరచుకోవాలి.

రెండవ ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఈనాడు జీడిమెట్ల, గాంధీనగర్, బాలానగర్, చర్లపల్లి వంటి ఇండస్ట్రీ ఏరియాలలో పనిచేసే హమాలీలు రోడ్లపైన అడ్డా పెట్టుకుంటున్నారు. వీరు అనేక కంపెనీలలో హమాలీలుగా పని చేస్తున్నారు. వారికి కూడా ప్రభుత్వం టోకెన్స్ ఇవ్వాలి. వారు రోడ్లపైన అడ్డా పెట్టుకుని, కూలీలుగా పని చేస్తున్నారు. ఇండస్ట్రీ ఏరియాలలో ఒక ఎస్టేట్‌లో వాళ్లకు ఒక షెడ్ ఏర్పాటు చేసి, క్లీనింగ్ రూమ్, వాష్‌రూమ్‌ల వంటి అన్ని సదుపాయాలను కల్పించవలసిన బాధ్యత కార్మికశాఖపైన ఉంది. అయితే అసంఘటిత కార్మికులకు సంబంధించిన హమాలీలు వేరు, సంఘటిత కార్మికులకు సంబంధించిన హమాలీలు వేరు. దీనిపైన మంత్రిగారు వివరంగా సమాధానం ఇవ్వవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. మల్లారెడ్డి:– అధ్యక్షా, 2018-2019 సంవత్సరంలో ఉచిత ప్రమాద బీమా క్రింద 12,07,647 మంది లబ్ధి పొందారు. అలాగే ఒక్కొక్కరికి రూ.39/-ల ప్రీమియం కూడా చెల్లించడం జరుగుతోంది. ఉచిత ప్రమాద బీమా మొత్తం రూ.4,70,98,233/-లు. భారతదేశంలో ట్రాన్స్‌పోర్ట్, నాన్ ట్రాన్స్‌పోర్ట్, వర్కింగ్ జర్నలిస్టులు మరియు హోంగార్డులకు ప్రభుత్వం ఉచితంగా యాక్సిడెంటల్ బీమాను కల్పిస్తున్నది. ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో ఈ పథకాన్ని మొట్టమొదటిసారి ప్రవేశపెట్టిన ఘనత మన ముఖ్యమంత్రి గారికి దక్కుతుందని నేను గర్వంగా చెప్పదలచుకున్నాను. అదేవిధంగా

J-131-5

ఓపెన్ టెండర్ల ద్వారా ప్రభుత్వం ఇన్సూరెన్స్ కంపెనీలను ఎంపిక చేయడం జరుగుతుంది. ఈసారి బజాజ్ ఇన్సూరెన్స్ కంపెనీకి ఇవ్వడం వచ్చింది. ఈ పథకం ద్వారా హోంగార్డులకు ఇన్‌స్పెక్టర్ జనరల్, వర్కింగ్ జర్నలిస్టులకు సమాచార పౌర సంబంధాల శాఖ వారు శిక్షణ ఇస్తారు. అలాగే అసంఘటిత కార్మికుల కోసం సంక్షేమ బోర్డును కూడా ఏర్పాటు చేశాం. కేంద్ర ప్రభుత్వం నుండి ఆదేశాలు అందిన వెంటనే ఆ కార్యక్రమం చేపడతాం. టోకెన్స్ ఇచ్చే పద్ధతిని అమలు చేసే విధంగా సంబంధిత శాఖకు ఆదేశాలు జారీ చేయడం జరుగుతుంది.

ప్రశ్న నెం.78(28)

సర్వశ్రీ బాల్క సుమన్, చల్లా ధర్మారెడ్డి, క్రాంతి కిరణ్ చంటి:- గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో త్రవ్వకం రాబడిలో చెప్పుకోదగ్గ పెరుగుదల ఉన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, సదరు రాబడిలో చెప్పుకోదగ్గ పెరుగుదలకు దారి తీసేందుకు ప్రభుత్వం తీసుకున్న సంస్కరణలు ఏమిటి;

ఇ)

వరుస సంఖ్య	సంవత్సరం	వసూలు చేసిన ఖనిజాల రెవిన్యూ (రూ.కోట్లలో)
1	2014-15	1968.26
2	2015-16	2369.71
3	2016-17	3169.70
4	2017-18	3431.16
5	2018-19	4848.85
6	(2019 ఆగష్టు వరకు) 2019-20	876.74

శ్రీ చల్లా ధర్మారెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రం ఏర్పడిన తరువాత గనుల శాఖ ద్వారా గత పది సంవత్సరాల కంటే, ఈ నాలుగు సంవత్సరాలలో అత్యధికమొత్తంలో ప్రభుత్వానికి రాయల్టీ రూపేణ రావడం జరిగింది. నిజానికి ఇది అభినందించాల్సిన విషయం. గత పరిపాలనలో మైనింగ్ మీద, మైనింగ్ మాఫియా మీద అక్రమాలు జరిగిన సందర్భాలు కోకొల్లలు చూశాం. రాష్ట్రం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఒక వినూత్నమైన పాలసీ తీసుకువచ్చి, ఆ పాలసీ ద్వారా ప్రభుత్వమే టిఎస్ ఎండిసి ద్వారా కొనుగోలు చేసుకుంటే బాగుంటుందని ఒక ప్రణాళిక తయారుచేయడం జరిగింది. ఇంతకుముందు మంత్రివర్యులు చెప్పినట్లు, ఈ గనుల వెలికితీత కార్యక్రమంలో ప్రతి సంవత్సరం ప్రభుత్వానికి బ్రహ్మాండంగా ఆదాయం రావడం జరుగుతున్నది. దీంట్లో నేను ఒక సూచన చేయదలచుకున్నాను. ఈనాడు ప్రైవేటు క్వారీస్‌లలో కూడా ఇసుకని సరఫరా చేస్తున్నాం. ఉమ్మడి జిల్లాలలో గాని, లేదా జిల్లా వారీగా స్యాండ్ స్టాక్ స్టోరేజీ యార్డ్స్ గనుక ఏర్పాటు చేసినట్లయితే, ఆ ప్రాంత ప్రజలకు ఇసుక ఉపయోగపడుతుందని మీ ద్వారా మంత్రిగారికి సూచన ఇస్తున్నాను.

మా ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి, కలెక్టర్ గారు ఒక సూచన చేశారు. ఆత్మకూరు కేంద్రంలో ఒక మంచి స్థలంలో స్టాక్‌యార్డ్ గనుక ఏర్పాటు చేసుకున్నట్లయితే ఆ జిల్లా మొత్తం అక్కడి నుండి ఇసుకను సరఫరా చేసుకోవడానికి సౌకర్యంగా ఉంటుందని వారు సలహా ఇచ్చారు. కాబట్టి మంత్రిగారు మా కలెక్టర్ గారికి ఆదేశాలు ఇస్తే బాగుంటుంది. ఇంకో విషయం ఏమంటే, మా నియోజకవర్గంలో 12 గ్రానైట్ క్వారీస్, 26 క్రషర్ స్టోన్ క్వారీస్‌లు ఉన్నాయి. దాంట్లో డిఎంఎఫ్‌టి ఏదైతే ఉందో, గత ప్రభుత్వంలో చేసిన పాత పద్ధతిలోనే కొనసాగుతోంది. కాబట్టి అందులో కూడా మార్పు చేసినట్లయితే బాగుంటుందని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ డిఎంఎఫ్‌టి విషయంలో, స్థానికంగా లభించే గ్రానైట్ వంటి ఖనిజాలను సేకరించి, వాటిని ఖమ్మం లేదా కరీంనగర్ జిల్లాలలో కటింగ్ చేసి, డిఎంఎఫ్‌టిని ఆయా ప్రాంతాలలో చెల్లిస్తున్నారు. ఆ విధంగా మా జిల్లాకు, మండలానికి లేదా మా గ్రామానికి రావలసిన రాయల్టీని నష్టపోవాల్సి వస్తోంది. అది పక్క జిల్లాలకు వెళుతుంది. అందులో దుర్వినియోగం కూడా జరుగుతోంది. ఎలా అంటే, ప్రభుత్వం అనుమతి ఇచ్చిన దానికంటే ఎక్కువ లోడ్‌ను ట్రాలీలలో తీసుకుని వెళుతున్నారు. ఇక్కడ అనుమతులు గుడ్డిగా ఇస్తున్నారు. నేను కూడా రెండు, మూడు సార్లు వెరిఫై చేస్తే, లారీలల్లో పరిమితికి మించి, ఎక్కువ లోడ్‌ని తీసుకుని వెళుతున్నారు. ఆ విధంగా జరగకుండా ప్రభుత్వం వెంటనే అడ్డుకోవాలి. ఇక్కడే రాయల్టీ కట్టినట్లయితే, పూర్తి

స్థాయిలో ప్రభుత్వానికి అధికంగా నిధులు వచ్చే అవకాశముంటుంది. ఇకపోతే క్రషర్ల మైనింగ్ మీద వచ్చే రాయల్టీ మా జిల్లాకే లభిస్తుందన్నారు. నేను ఇప్పటివరకు మా జిల్లా కలెక్టర్ గారిని రెండు, మూడుసార్లు అడిగాను. కానీ, క్రషర్లపై రాయల్టీ మరియు డిఎంఎఫ్‌టి రూపంలో వచ్చే ఆదాయంతో మా నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలను చేయడం లేదు. కాబట్టి ఆ విషయంలో కూడా మంత్రిగారు మా కలెక్టర్‌గారికి ఆదేశాలివ్వాలని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ధన్యవాదాలు.

11.30 ఉ. **శ్రీ కె. తారక రామారావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు ధర్మారెడ్డిగారు లేవనెత్తిన అంశాలపైన రెండు మూడు విషయాలు చెప్పాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వం తీసుకున్న విధానాల వల్ల మైనింగ్ ఆదాయం గణనీయంగా పెరిగిన మాట వాస్తవం. గణనీయంగా అని ఎందుకంటున్నానంటే మినరల్, మైనింగ్ ఆదాయం 2008–09 నుండి 2014 వరకు, అంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు చూసినట్లైతే రాష్ట్ర వ్యాప్తంగా ఆనాడు 7,376 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014 నుండి ఆగస్టు 2019 వరకు చూసినట్లైతే 16,937కోట్ల రూపాయలు రెట్టింపు ఆదాయం వచ్చిందని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. 130శాతం పురోగతి 2.3సార్లు మనం పెంచుకున్నాం. ఇది ఎలా సాధ్యమైందంటే అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట వేశాము. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు Non Working Leaseలు 965 ఉండేది. వాటన్నింటిని సమీక్షించి Dead rent చెల్లించని 622 క్వారీలను రద్దు చేశాము. మిగిలిన వాటి మీద చర్యలు తీసుకుంటున్నాము. దీనితోపాటు ఇసుక మీద గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 2007–08 నుంచి 2013–14వ సంవత్సరం వరకు సంవత్సరానికి కనీసం నాలుగు కోట్ల రూపాయల ఆదాయం కూడా రాలేదు. మొత్తం 39 కోట్ల 66లక్షల రూపాయలు వచ్చింది. కానీ 2014–15వ సంవత్సరం నుంచి ఆగస్టు 2019వ సంవత్సరం వరకు 7 వేల శాతం వృద్ధి రేటు సాధించి, 2,842 కోట్ల రూపాయల ఆదాయాన్ని ఇసుక ద్వారా సమకూర్చుకున్నాము. గతంలో ఈ ఆదాయం ఎక్కడికి పోయిందో వారే ఆలోచించుకోవాలి. నేను దాని మీద రాజకీయ విమర్శ చేయను. మైనింగ్ పద్దుల సందర్భంగా వారు శాసన సభాపక్షం తరుపున ఎవరు మాట్లాడిన మేము సమాధానం చెబుతాం. ఈ సందర్భంగా ఇంకొకమాట చెబుతున్నాను. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత గడచిన నాలుగు సంవత్సరాల్లోనే సంవత్సరానికి దాదాపుగా 850 కోట్ల రూపాయలు వచ్చాయంటే, దాదాపు 71 రేట్లు ఆదాయం పెరిగిందంటే గతంలో ఈ ఆదాయం ఎక్కడ పోయిందో వారే ఆత్మవిమర్శ చేసుకోవాలని తమరి ద్వారా నేను కోరుతున్నాను.

గత ప్రభుత్వ హయాంలో ఇసుక సొసైటీలను ట్రైబల్ పేరు మీద పెట్టి, నాన్ ట్రైబల్ వేసుకొని ఇష్టం వచ్చినట్టు ఇసుకను తీసుకుపోయే సాంప్రదాయం ఉండేది. మేము దానిని అడ్డుకట్ట వేశాము. తద్వారా 33 ట్రైబల్ కో–ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేశాము. రాష్ట్రం మొత్తంలో మీరు పదేళ్లలో 40కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు ఇవ్వకపోతే, మేము కేవలం అయిదు సంవత్సరాలలో గౌరవ సభ్యురాలైన ములుగు నియోజకవర్గంలోనే 11,032 కుటుంబాలకు 83 కోట్ల 63లక్షల రూపాయలను ఇచ్చిన ఘనత కేసీఆర్ గారి ప్రభుత్వానికి దక్కుతుందని సభ్యులకు తమరి ద్వారా తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యులు ఏం మాట్లాడాలనుకున్నా నిరభ్యంతరంగా మైక్ ఇవ్వండి. మీ అనుమతితో వారికి సమాధానం చెప్పడానికి, సంపూర్ణమైన చర్చకు మేము సిద్ధంగా ఉన్నాము. ఇంకొక విషయం నేను ఈ సందర్భంగా చెప్పాలి. ములుగు, భద్రాచలం, భూపాలపల్లిలో మా గిరిజన, ఆదివాసిలు, కోయ సోదర, సోదరిమణులున్న ప్రాంతాల్లోని సొసైటీల ద్వారా 11వేల కుటుంబాలకు లాభం చేకూర్చామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా గౌరవ సభ్యులు ధర్మారెడ్డి గారు మాట్లాడుతూ, వరంగల్‌లో ఇసుక స్టాక్ మార్కెట్‌లు కొత్తగా పెట్టమని కోరారు. ప్రభుత్వం పెట్టడానికి సిద్ధంగా ఉంది. అవసరమైతే కలెక్టర్ గారితో మాట్లాడి అక్కడ ఉండే అవసరాన్ని చూసుకొని ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాను. హైదరాబాద్‌లో మూడు, మెదక్, గద్వాల, ఖమ్మం, సిద్ధిపేటలో ఒక్కొక్కటి చొప్పున మొత్తం ఏడు ఇసుకస్టాక్ యార్డులు ఇప్పటికే పెట్టాము. ఎక్కడైతే ఇసుకలభ్యత తక్కువగా ఉందని భావించామో, ఎక్కడైతే గృహ నిర్మాణాలు జరుగుతున్నాయో వాటి కోసం ఇసుక

డిపోలు ఏర్పాటు చేశాము. దీనితోపాటు గౌరవ సభ్యులు DMF గురించి ప్రస్తావించారు. District Mineral Fund అనేది మనం తెచ్చిన చట్టం కాదు. ఒక విధంగా చెప్పాలంటే ఇది పరోక్షంగా Corporate Social Responsibility లాంటిదే. ఎవరైతే మైనింగ్ చేస్తారో వారు Corporate Social Responsibilityలో భాగంగా రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా ఎక్కడైతే మైనింగ్ జరుగుతుందో ఆ ప్రాంతాలు బాగుపడాలన్న ఉద్దేశంతో తెచ్చిన కార్యక్రమం DMF. దానిని రద్దు చేయడం కుదరదు. ఎందుకంటే అది కేంద్ర ప్రభుత్వం చట్టం. ఎక్కడైతే డియమ్ఎఫ్ వసూలు చేస్తున్నామో ఆయా జిల్లాలకే ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు సిస్టమ్ డెవలప్ చేస్తున్నాం. డియమ్ఎఫ్‌ను అన్ని క్లస్టర్ల దగ్గర వసూలు చేయాలని గౌరవ సభ్యులు చెప్పిన విధంగా తప్పకుండా చేస్తాం. తేది. 31.08.2019 వరకు 2,625 కోట్ల రూపాయల 95 లక్షల డియమ్ఎఫ్ వసూలు చేశాం. వసూలు చేసిన డియమ్ఎఫ్‌ను ఏ ప్రాంతాల్లో ఎఫెక్ట్ అయ్యిందో ఆ ప్రాంతాలకే ఖర్చు చేస్తామని గౌరవ సభ్యులకు తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Remaining questions are postponed. Now, question hour is over.

వాయిదా ప్రతిపాదన

మిస్టర్ స్పీకర్:– రాష్ట్రంలో యూరియా కొరత వలన రైతులు పడుతున్న ఇబ్బందులపై చర్చించాలని కోరుతూ గౌరవ సభ్యులు మల్లు భట్టి విక్రమార్క గారు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

గౌరవ మంత్రిగారు యురేనియం గురించి ప్రభుత్వ తీర్మానంపై మాట్లాడవలసిందిగా కోరుతున్నాను.

ప్రభుత్వ తీర్మానం

తెలంగాణ ప్రాంత నల్లమల అడవులలో యురేనియం తవ్వకాలను వ్యతిరేకిస్తూ సభ తీర్మానం

శ్రీ కె.తారక రామారావు:– అధ్యక్షా, నిన్న జరిగిన బడ్జెట్‌పై చర్చ సందర్భంగా గౌరవ కాంగ్రెస్ శాసన సభాపక్ష నాయకులు మల్లు భట్టి విక్రమార్కగారు కోరిన విధంగా, గౌరవ ముఖ్యమంత్రిగారు స్పందించి, అచ్చంపేట గౌరవ శాసన సభ్యులు గువ్వల బాలరాజుగారు గౌరవ ముఖ్యమంత్రిగారికి, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన మేరకు, రాష్ట్ర శాసన సభలో ఈ రోజు అధికారికంగా అధికార తీర్మానాన్ని ప్రవేశ పెడుతున్నాను.

పర్యావరణానికి, జీవావరణానికి, ప్రకృతి రమణీయతకు నెలవైన సువిశాల నల్లమల అడవుల్లో యురేనియం నిక్షేపాలను వెలికి తీయడం కోసం తవ్వకాలు జరపాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని తెలంగాణ శాసన సభ కోరుతున్నది. పెద్ద పులులు, చిరుతపులులు, చుక్క జింకలు, దుప్పులు, ఎలుగుబంట్లు, నీల్గాయితో సహా అనేక జాతులకు చెందిన జంతుజాలం ఈ నల్లమల అడవిని ఆధారంగా చేసుకుని మనుగడ సాగిస్తున్నది. అరుదైన ఔషధ మొక్కలతో పాటు లక్షలాది రకాల వృక్షజాలం ఆ అడవిలో ఉంది. అనాదిగా అడవినే ఆధారం చేసుకుని జీవించే చెంచులు తదితర జాతుల ప్రజలున్నారు. ఇదే అడవిలోని ఎత్తైన కొండలు, గుట్టల ద్వారా పారే జలపాతాలే కృష్ణా నదికి పరివాహక ప్రాంతంగా ఉన్నాయి. మొత్తంగా జీవవైవిధ్యానికి నెలవైన నల్లమల అటవీ ప్రాంతంలో యురేనియం కోసం తవ్వకాలు జరపడం వల్ల పర్యావరణ సమతుల్యం దెబ్బతినే ప్రమాదం ఉంది. మానవాళితో పాటు సమస్త ప్రాణకోటి మనుగడకు ముప్పుగా పరిణమించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. యురేనియం నుంచి వెలువడే అణు ధార్మికత వల్ల పంటలు పండే భూమి, పీల్చే గాలి, తాగే నీరు కాలుష్యం అయి మనిషి జీవితం నరక ప్రాయం అవుతుంది. అభివృద్ధి చెందిన దేశాల్లో జరిపిన యురేనియం తవ్వకాలు అనుభవాలు కూడా చేదుగానే ఉన్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రాంతంలోని నల్లమలలో యురేనియం తవ్వకాలు జరపడానికి యావన్మంది ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

తెలంగాణ రాష్ట్ర శాసనసభ కూడా ప్రజల భయాందోళనతో ఏకీభవిస్తున్నది. నల్లమలలో యురేనియం తవ్వకాలు జరపాలనే ఆలోచన విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నది. ఇందుకు సంబంధించి ఈ క్రింది తీర్మానాన్ని సభ ముందుంచుతున్నాను. ఏకగ్రీవంగా ఆమోదించాల్సిందిగా సభ్యులందరినీ కోరుతున్నాను.

SRI K. TARAKA RAMA RAO:- Speaker Sir, I beg to move:

" That this House unanimously resolves to request the Government of India not to permit or allow the mining operations of Uranium in Nallamalla forest area of Telangana State."

MR.SPEAKER:- Resolution moved. The question is:

" That this House unanimously resolves to request the Government of India not to permit or allow the mining operations of Uranium in Nallamalla forest area of Telangana State."

(PAUSE)

The Resolution was adopted nem con.

11.40 ఉ. **శ్రీ మల్లు భట్టి విక్రమార్క** :- (మైకు లేదు) సార్, ఒక్క నల్లమల అడవుల్లోనే కాదు, మొత్తం తెలంగాణ ప్రాంతంలో ఇటువంటి కార్యకలాపాలు జరగకుండా ఉండాలని తీర్మానం చేద్దాం. ప్రభుత్వ తీర్మానంపై అర్థవంతమైన చర్చ జరిగితే బాగుంటుంది.

శ్రీ కె.తారక రామారావు:- అధ్యక్షా, నిన్న గౌరవనీయులు భట్టి విక్రమార్కగారు సూచించినప్పుడే గౌరవ ముఖ్యమంత్రి గారు స్పందిస్తూ మనం తీర్మానం చేద్దామని చాలా ఉదారంగా ప్రభుత్వమే ముందుకు వచ్చింది. వారు చేసిన సూచన మేరకే తీర్మానం ప్రవేశపెట్టిన తర్వాత ఏకగ్రీవంగా ఆమోదించాలి, మీరు ఔదార్యంతో వ్యవహరించాలి కానీ చర్చ కోసం చర్చ కాదు. వారి ఆందోళనతో ఏకీభవిస్తూనే ప్రభుత్వం ముందుకు వచ్చింది. అలాంటపుడు ఇక చర్చించడానికి ఏముంది?

(ఈ దశలో కొంత మంది కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

MR. SPEAKER:- Already Resolution is adopted. There is no more discussion. నిన్న మీరిచ్చిన సలహా ప్రకారమే రెజల్యూషన్ అడాప్ట్ అయిపోయింది.

(అంతరాయం)

Vikramarka garu, Please, hear me. Resolution is already adopted as per your suggestion only. What more do you want?

జీరో అవర్

శ్రీ సోలిపేట రామలింగారెడ్డి :- అధ్యక్షా, మా దుబ్బాక నియోజకవర్గంలో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. నిన్న మొన్నటి వరకు కత్తెర పురుగు సమస్యను ఎదుర్కొన్నారు. శాస్త్రజ్ఞుల సలహాలు, ప్రభుత్వ సహాయంతో క్రిమిసంహారక మందుల ద్వారా కత్తెర పురుగు సమస్యను అధిగమించిన తర్వాత ఇప్పుడు మిడతల దండు సమస్యను ఎదుర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతాలలో మొక్కజొన్న పంటపై ప్రధానంగా మిడతల దండు పెద్ద ఎత్తున దాడి చేస్తోంది. తొగూట మండలంలోని గోవర్ధనగిరి, గుడికందుల, కన్‌గల్, వరదాయపల్లి మొదలైన గ్రామాలలో మొక్కజొన్న పంటను తినేస్తున్నాయి. మొక్కజొన్న పంటను తిన్న తర్వాత ఇవి వరి చేళ్లపై దాడి చేసే ప్రమాదం ఉంది. ప్రభుత్వపరంగా దీన్ని సీరియస్‌గా ఆలోచించి, ఒక శాస్త్రవేత్తల బృందాన్ని అక్కడికి పంపించి మిడతల దండును నివారించేలా కార్యక్రమం చేపట్టాలి. మనిషి వెళ్లగానే మిడతలు ఎగిరిపోతాయి, క్రిమిసంహారక మందులు వాడలేకపోతున్నారు కాబట్టి మిడతల దాడిలో పంటలు నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని మా విజ్ఞప్తి.

శ్రీ వి.శ్రీనివాస్‌గౌడ్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం, దాన్ని సంబంధిత శాఖకు పంపిస్తాం.

శ్రీ కె.పి.వివేకానంద:- అధ్యక్షా, ఇది రెవెన్యూ శాఖకు సంబంధించిన అంశం. గతంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఎంతో పెద్ద మనసుతో 120 గజాల లోపున్న పేద ప్రజలకు జీ.ఓ.నెం.58 క్రింద, అదే విధంగా 125 నుంచి 150 గజాల పైన ఉండే వారికి జీ.ఓ.నెం.59ను వర్తింపజేస్తూ వారి ఇళ్లను రెగ్యులరైజ్ చేయడం వల్ల కొన్ని వేల మందికి లబ్ధి చేకూరింది. అయితే మా కుత్బుల్లాపూర్‌నియోజకవర్గంలోని సూరారంలో సర్వే నెం. 170, గాజుల రామారంలో సర్వే నెం. 49లో, కుత్బుల్లాపూర్ విలేజ్‌కి సంబంధించి సర్వే నెం. 91/171లో, అదే విధంగా 189 సర్వే నెంబర్లో, అలాగే డి.పోచంపల్లిలో సర్వే నెం.168లో ఇళ్లు కట్టుకున్న వారి సమస్య పరిష్కారం కాకుండా అలాగే పెండింగులో పడిపోయింది. ఎప్పుడో 30, 40 ఏళ్ల క్రితం కట్టుకున్న ఇళ్లు అవి. అప్పుడు పర్మిషన్స్ తీసుకొని, మున్సిపల్ మరియు పంచాయతీ ట్యాక్సులు కట్టుకుంటూ వచ్చారు. ఇప్పటికీ వాళ్లకు రిజిస్ట్రేషన్ చేయకుండా బ్యాన్ చేస్తున్నారు. ఇది నాన్ ఫైనాన్షియల్ ఇష్యూ. అక్కడ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. తమ సొంత పిల్లలకు పార్టిషన్ చేద్దామంటే రిజిస్ట్రేషన్ ఆఫీసులో

J-131-6

బ్యాన్ ఉంది. ఎవరికైనా ఇబ్బంది వచ్చి ఇళ్లు అమ్ముకుందామంటే అమ్ముకోలేకపోతున్నారు.

హైదరాబాదు నగరం చుట్టుప్రక్కన ఉన్న ప్రాంతాలలో ఈ సమస్య ఉంది. 40 సంవత్సరాల క్రితం చెరువులో నీళ్లు లేకపోతే గుడిసెలు వేసుకున్నారు. చెరువన్నది ఎప్పుడో 40 సంవత్సరాల క్రితమే పోయింది. అప్పట్లో వాళ్లకు పట్టాలు వచ్చాయి, అయితే ఇప్పుడు వాటికి రిజిస్ట్రేషన్స్ లేవు. కొత్త పట్టాలు మనం ఇవ్వలేదు. హైదరాబాదు నగర పరిసర ప్రాంతాలైన కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి, రాజేందర్‌నగర్, ఉప్పల్, మల్కాజిగిరి, ఎల్‌బినగర్ తదితర ప్రాంతాలలో ఈ సమస్య ఉంది. ఇది చాలా సీరియస్ ఇష్యూ. ఈ సమస్య తీవ్రతను దృష్టిలో పెట్టుకొని, ఈ అసెంబ్లీ సమావేశాలు జరిగే సమయంలోనే గ్రేటర్ హైదరాబాదు పరిధిలో ఉండే రెవెన్యూ అధికారులను పిలిపించుకొని, దీన్ని శాశ్వతంగా పరిష్కరించాలని కోరుతున్నాను. ప్రాపర్టీ వాళ్ల పేరు మీద ఉన్నా ఏమీ చేయలేకపోతున్నారు. ఇది చాలా సీరియస్ ఇష్యూ. నిజాంపేట్, గండిమైసమ్మ, గాగ్లాపూర్‌లో సర్వే నెం.214, డి. పోచంపల్లిలో సర్వే నెం120లో కూడా ఈ సమస్య ఉంది. ఈ సర్వే నెంబర్లన్నీ నాకు నోటికి వచ్చేస్తున్నాయి. మంత్రివర్యులు ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేయాలని కోరుతున్నాను. ఇప్పుడు హోం శాఖామాత్యులుగా ఉన్న మహమ్మద్ మహమూద్ అలీ గారి దగ్గర ఆనాడు రెవెన్యూ శాఖ ఉండేది, వారు మరియు ఇప్పుడున్న పురపాలక శాఖామంత్రిగారు ఇద్దరూ కలిసి, ప్రిన్సిపల్ సెక్రటరీ గారితో కూర్చొని, మన నగరం కార్యక్రమంలో భాగంగా గతంలో ఎల్.బి నగర్‌లో ప్రాంతంలో ఉన్న ఇటువంటి సమస్యను పరిష్కరించి ఒక దిశను చూపించారు. కానీ అది అక్కడితోటే ఆగిపోయింది. ఏమీ చేయలేకపోతున్నారు, మేము కూడా నిస్సహాయత వ్యక్తం చేయవలసి వస్తోంది. రెవెన్యూ అధికారులు దీన్ని ఆసరాగా చేసుకొని చాలా ఇబ్బందులు పెడుతున్నారు. రిజిస్ట్రేషన్ కోసం పోతే యుఎల్‌సి అని, ఎన్‌ఓసి తెమ్మని ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. ఇప్పటికే గడచిన నాలుగైదు సంవత్సరాల నుంచి ఈ రెవెన్యూ అధికారులతో ఇబ్బందులు పడుతున్నాం. దీనికి ఫుల్‌స్టాప్ పెట్టవలసిన అవసరం వుందని మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్:- గౌరవ సభ్యులు వివేకానంద గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాం. ఈ సమస్యను పరిష్కరించడానికి వీలైనంత త్వరగా ఒక మీటింగ్ కాల్ ఫర్ చేస్తున్నాం. ఎందుకంటే గ్రేటర్ హైదరాబాదు పరిధిలోని అనేక నియోజకవర్గాలలో ఈ సమస్యలు ఉన్నాయి. ఉన్నతాధికారులతో ఒక మీటింగు ఏర్పాటు చేసి, మిమ్మల్ని కూడా పిలిచి సమస్యను పరిష్కరించాలని ఆల్‌రెడీ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

శ్రీ జి. విఠల్ రెడ్డి:- అధ్యక్షా, బాసరలో రేక్ పాయింట్ ఏర్పాటు గురించి నేను జీరో అవర్లో ప్రస్తావించదలచుకున్నాను. మా నిర్మల్ జిల్లాలోని ముథోల్‌లో కానీ, ఖానాపూర్‌లో గానీ రైతులు చాలా మంది ఉన్నారు. వారికి ఫెర్టిలైజర్ త్వరగా దొరకక చాలా ఇబ్బంది పడుతున్నారు. కాకినాడ మరియు ఇతర ప్రాంతాల నుంచి యూరియా వచ్చినపుడు నిజామాబాదు, మంచిర్యాల, ఆదిలాబాదు రైల్వే స్టేషన్లలో డంప్ చేస్తున్నారు. అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు త్వరగా రానీయకుండా అక్కడి నుంచి అక్కడే తీసుకుపోతున్నారు. అందువల్ల మా బాసర రైల్వే స్టేషన్లో ఒక రేక్ పాయింట్ ఏర్పాటు చేస్తే మాకు సులభంగా ఉంటుంది. వ్యవసాయదారులు యూరియాను అక్కడి నుంచి తీసుకుపోవడానికి ఇబ్బంది పడరు, త్వరగా తీసుకుంటారు. ప్రభుత్వం యూరియాను సరఫరా చేస్తున్నా సకాలంలో దొరకక పోవడం వల్ల మాప్రాంత రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు.అందువల్ల రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను. దయచేసి బాసరరైల్వే స్టేషన్లోరేక్ పాయింట్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాం. యూరియా త్వరగా రైతులకు చేరేలా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఇంకా స్పీడప్ చేసి, బాసర రైల్వే స్టేషన్‌లో రేక్ పాయింట్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులకు విజ్ఞప్తి. ఇది జీరో అవర్. స్పీచ్‌ల మాదిరిగా కాకుండా సమస్యలను క్లుప్తంగా చెప్పండి, మంత్రులు నోట్ చేసుకుంటారు.

శ్రీ ఒడితెల సతీష్ కుమార్:- అధ్యక్షా, ఇది హుస్నాబాద్ హాస్పిటల్‌కు సంబంధించిన అంశం. ఇక్కడ ఉన్న 20 పడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రి చేయాలని కోరితే గౌరవ ముఖ్యమంత్రిగారు శాంక్షన్ చేశారు. మాజీ హెల్త్ మినిస్టర్ లక్ష్మారెడ్డి

గారు వచ్చి ఈ 50 పడకల ఆసుపత్రిని ఇనాగురేట్ చేయడం జరిగింది. 50 పడకల ఆసుపత్రిగా మారిన తర్వాత అది వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలోకి వెళ్లాలని చెప్పడం జరిగింది. కానీ ఇప్పటి వరకు దానికి సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కానీ డాక్టర్స్ మాత్రం అలాట్ అయ్యారు. అది ఇంకా డిఎంహెచ్ఓ కంట్రోల్‌లో నడుస్తున్నందున అక్కడ కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కాబట్టి వెంటనే హుస్నాబాదులోని 50 పడకల ఆసుపత్రిని వైద్య విధాన పరిషత్ పరిధిలోకి తీసుకోవాలని కోరుతున్నాను. ఇటువంటి ఆసుపత్రులు రాష్ట్రంలో ఇంకా ఉన్నాయి కాబట్టి వాటన్నింటినీ కూడా తప్పకుండా వైద్య విధాన పరిషత్ పరిధిలోకి చేర్చాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గంగుల కమలాకర్:– అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అప్‌గ్రెడేషన్ ఆఫ్ హాస్పిటల్ గురించి సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి, త్వరలో వారికి సమాధానం పంపిస్తాం.

11.50 ఉ. **శ్రీ చల్లా ధర్మారెడ్డి:–** అధ్యక్షా, ఇది రెవెన్యూ శాఖకు సంబంధించిన అంశం. వాస్తవంగా గౌరవ ముఖ్యమంత్రి కే.సీ.ఆర్. గారు భూ రికార్డుల ప్రక్షాళన చేయించడం ఒక అద్భుతమైన పని. గడచిన 60, 70 సంవత్సరాల నుంచి ఆధారపడుతున్న సాదా బైనామా కాగితాలకు బదులుగా రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వడం వలన వారికి రైతు బంధు, రైతు బీమా పథకం ద్వారా రైతులకు లబ్ధి చేకూరుతున్నది. ఇందులో ఉన్న సమస్య ఏమిటంటే మునిసిపల్ పరిధిలో ఉన్న అలాగే "కుడా" పరిధిలో ఉన్న భూములకు సాదా బైనామాలున్న వారికి పట్టా పాస్‌పుస్తకాలు ఇవ్వడం లేదు. నా నియోజకవర్గంలోని 12 గ్రామాలు వరంగల్ మునిసిపల్ కార్పోరేషన్‌లో విలీనమయ్యాయి. ఆ పన్నెండు గ్రామాలు కూడా వ్యవసాయం మీద ఆధారపడి బ్రతుకుతున్న కుటుంబాలు. ఆ పన్నెండు గ్రామాల ప్రజలకు వరంగల్ మునిసిపల్ కార్పోరేషన్‌లో ఉన్న ఫీలింగ్స్ ఏ మాత్రం లేదు. కాబట్టి వారి సాదా బైనామాల కాగితాలను తీసుకొని పట్టా పాస్‌పుస్తకాలు ఇవ్వడానికి ప్రభుత్వం ఒక స్టిప్యులేటెడ్ టైమ్‌ను ఫిక్స్ చేయాలని కోరుతున్నాను. అలాగే కుడా పరిధిలో ఉన్న వాటికి కూడా పట్టా పాస్‌పుస్తకాలు ఇవ్వాలని కోరుతున్నాను. పట్టా పాస్‌పుస్తకాలు లేనందున వారికి రైతుబంధు, బీమా వర్తించపోవడంతో ఆ రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి వెంటనే ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– అధ్యక్షా, సభ్యులు ధర్మారెడ్డి గారు ప్రస్తావించన అంశాన్ని నోట్ చేసుకున్నాము. సంబంధిత మంత్రిగారికి విన్నవించడం జరుగుతుంది.

శ్రీ రసమయి బాలకిషన్:– అధ్యక్షా, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మిడ్‌మానేరు నుంచి మనం కలలు కంటున్నటువంటి కాళేశ్వరం ప్రాజెక్టు యొక్క నీళ్ల ద్వారా మా రైతన్న కాళ్లు కడిగే మొదటి అవకాశం ఇచ్చినటువంటి ముఖ్యమంత్రి గారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మాకు మిడ్ మానేరు, లోయర్ మానేరు అలాగే తోటపల్లి రిజర్వాయర్ అంతా మా మానకొండూరు నియోజకవర్గ పరిధిలోకే వస్తుంది. మిడ్‌మానేరులోని నీళ్లతో తోటపల్లి వరకు నీటిని తరలించుకొని దిగువ భాగంలోని కొన్ని చెరువులను కూడా నింపడం జరిగింది. అక్కడ 30వేల ఎకరాలకు సాగునీరు అందించే గొప్ప అవకాశాన్ని కాంట్రాక్టరు నిర్లక్ష్యం వలన మేం కోల్పోయినందుకు మాకు చాలా బాధాకరంగా ఉన్నది. కాంట్రాక్టరు సకాలంలో పనులు పూర్తి చేసి ఉంటే ఈ సీజన్‌లోనే 30వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం లభించేది. సదరు కాంట్రాక్టరు ఇటీవలి కాలంలోనే ఆ పనులన్నింటిని రద్దు చేసుకొని వెళ్లినట్లుగా తెలుస్తున్నది. కాబట్టి ప్రభుత్వం సదరు కాంట్రాక్టరు పట్ల చర్యలు తీసుకొని కొత్త కాంట్రాక్టరు కోసం టెండర్లు పిలిచినట్లైతే బాగుంటుంది. ఎందుకుంటే కేవలం 30 శాతం పనులు మాత్రమే ఆగిపోయాయి. నిన్న ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా రెండు, మూడు మాసాలలో మాకు అనంతగిరి ప్రాజెక్టు పూర్తవుతుంది. అలాగే ఇల్లంతుకుంట, తిమ్మాపూర్, మానకొండూరు, కేశవపట్నం గ్రామాలకు ఉన్న గొప్ప సౌకర్యమేమంటే ఎస్సారెస్పీ ద్వారా మానకొండూరు దిగువ ప్రాంతం, కేశవపట్నం అంతా నీళ్లు ఉన్నాయి గానీ ఎగువ ప్రాంతమైన తిమ్మాపూర్, కేశవపట్నం, మానకొండూరు అలాగే బెజ్జంకి గ్రామాలకు సాగునీరు వచ్చే అవకాశమున్నందున సత్వరమే కొత్త కాంట్రాక్టరును నియమించి పనులు పూర్తి చేయించాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:- అధ్యక్షా, సభ్యులు రసమయి బాలకిషన్ గారు చెప్పింది చాలా ప్రధానమైన అంశం. కాబట్టి సదరు అంశాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది.

శ్రీ రమావత్ రవీంద్ర కుమార్:- అధ్యక్షా, ఇది దేవరకొండ నియోజకవర్గంలోని ప్రభుత్వాసుపత్రికి సంబంధించిన అంశం. దేవరకొండ నియోజకవర్గం నల్లగొండ జిల్లాకు గానీ హైదరాబాదు నగరానికి గానీ చాలా దూరంలో ఉన్నది. అక్కడ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పేరుతో 50 పడకల ఆసుపత్రి పని చేస్తున్నది. నల్లమడ ప్రాంతంలో ఉండే చందంపేట గానీ పెద్దచర్లపల్లి గానీ గుండ్లపల్లి మండలం గానీ సుధూరం నుంచి వచ్చే రోగులు అక్కడ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో స్పెషలిస్టు డాక్టర్లు లేకపోవడం వలన చాలా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను వంద పడకల ఆసుపత్రిగా మారుస్తూ ఒక జి.ఓను విడుదల చేశారు తప్ప డాక్టర్ల పోస్టులు మంజూరు చేయనందుకు అక్కడికి వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి వెంటనే సంబంధిత మంత్రిగారు దయతో వంద పడకల ఆసుపత్రికి సంబంధించిన పోస్టులను మంజూరు చేసి గిరిజన రోగులను ఆదుకోవడానికి సహకరించాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:- అధ్యక్షా, సభ్యులు రవీంద్ర కుమార్ రమావత్ గారు చెప్పింది చాలా ప్రధానమైన అంశం. కాబట్టి సదరు అంశాన్ని ఆరోగ్య శాఖామంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది.

శ్రీ దుర్గం చిన్నయ్య:- అధ్యక్షా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పది నియోజకవర్గాలలో రెండు జిల్లాలు ఒకవైపు, మరొక రెండు జిల్లాలు ఇంకొకవైపు అన్నట్లుగా నాలుగు జిల్లాలుగా విభజించడం జరిగింది. ఆదిలాబాద్, నిర్మల్ ప్రజలకు రిమ్స్ ఆసుపత్రి ఉన్నది. కానీ మంచిర్యాల జిల్లా, ఆసిఫాబాద్ జిల్లాలకు పెద్ద ఆసుపత్రి లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కళాశాలను ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తున్న సందర్భంలో ఈ రెండు జిల్లాలలకు మధ్యలో బెల్లంపల్లి నియోజకవర్గం ఉన్నందున బెల్లంపల్లి నియోజకవర్గంలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసినట్లైతే బాగుంటుంది. 20 సంవత్సరాల క్రితం బెల్లంపల్లికి మెడికల్ కళాశాల మంజూరైనప్పటికీ అక్కడున్న నక్సలైట్ల ప్రభావం వలన భవన నిర్మాణ పనులు పూర్తయిన తరువాత మెడికల్ కళాశాలను రద్దు చేశారు. ఇప్పుడు కూడా ఆ భవనం అలాగే ఉంది. అక్కడ ప్రభుత్వ భూమి వెయ్యి ఎకరాలు ఉన్నది. అలాగే సింగరేణి సంస్థకు సంబంధించిన 500 పడకల ఆసుపత్రి అందుబాటులో ఉన్నది. అక్కడ మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ భవనం కూడా అందుబాటులో ఉన్నందున ప్రభుత్వం మెడికల్ కళాశాలను మా నియోజకవర్గానికి మంజూరు చేస్తే చుట్టుపక్కల నాలుగు నియోజకవర్గాలకు అందుబాటులో ఉంటుందని తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చిన్నయ్య గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. సదరు అంశాన్ని సంబంధిత శాఖకు పంపించడం జరుగుతుంది.

శ్రీ కోరుకంటి చందర్:- అధ్యక్షా, రామగుండం నియోజకవర్గ మున్సిపల్ కార్పోరేషన్‌లో సింగరేణి సంస్థ స్థలాలకు సంబంధించిన క్రమబద్ధీకరణకు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు జి.ఓ.నెం.76 విడుదల చేసిన సందర్భంగా వారికి హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. 2008 సంవత్సరంలో ఈ స్థలాల క్రమబద్ధీకరణ కోసం ఎన్నో పోరాటాలు చేశాము. ఆనాడు పోరాటాలు చేసిన సందర్భంలో 450 ఎకరాలను అంటే సింగరేణి సంస్థకు సంబంధించిన 22వేల పట్టాలు ఇవ్వడానికి అప్పుడు ఒక నిర్ణయం తీసుకున్నారు. వాస్తవానికి జి.ఓ.నెం.76 ద్వారా యాజమాన్యపు హక్కు రాలేదు. ఆనాటి ప్రభుత్వానికి ఈరోజు కేసీఆర్ గారు మా ప్రాంత కార్మికుల మీద ఉన్నటువంటి అభిమానానికి ఇదే నిదర్శనం. జి.ఓ.నెం.76 ద్వారా యాజమాన్యపు హక్కులు పూర్తి స్థాయిలో అంటే సింగరేణి స్థలాలలో నిర్మాణాలు చేసుకున్నటువంటి ప్రతి ఒక్కరికీ అమ్మే హక్కు కొనే హక్కుతోబాటు బ్యాంకులో ఋణం తీసుకునే హక్కు కూడా కల్పించినందుకు ప్రత్యేకంగా మా నియోజకవర్గ ప్రజల పక్షాన హృదయపూర్వకంగా కేసీఆర్ గారికి శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

12.00 మ. అదే విధంగా 2014 వరకు ఇండ్లు నిర్మాణం చేసుకున్న వారికే అందులో అవకాశాలను కల్పించడం జరిగింది. 2014వ సంవత్సరం వరకు ఇండ్ల నిర్మాణం చేసుకున్న వారికే కాకుండా 2018వ సంవత్సరం వరకు ఇండ్ల నిర్మాణం చేసుకున్న వారికి కూడా అవకాశం కల్పించాలని మీద్వారా సంబంధిత మంత్రివర్యులను కోరుతున్నాను.

అదేవిధంగా రామగుండం కార్పొరేషన్ క్రింద ఉన్నటువంటి 1, 2, 49, 50 డివిజన్‌లలో జెన్‌కోకు సంబంధించిన భూములున్నాయి. ఆయా డివిజన్ల ప్రాంతాల్లో దాదాపు రెండు వేల మంది ఇండ్లు నిర్మించుకొని గత నలభై ఏండ్లుగా నివాసముంటున్నారు. కాబట్టి, రెవెన్యూ శాఖకు సంబంధించిన భూములను ఏవిధంగానైతే క్రమబద్ధీకరణ చేశారో, అదేవిధంగా జెన్‌కో భూముల్లో ఇండ్ల నిర్మాణం చేసుకున్న వారందరినీ కూడా ఇదే విధమైన క్రమబద్ధీకరణ జీ.ఓ.లో పొందుపరచాల్సిందిగా ఈ సందర్భంగా మీద్వారా సంబంధిత మంత్రివర్యులకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

అదే విధంగా రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖని ప్రాంతంలోని సింగరేణి ప్రాంతంలో ఇండ్ల నిర్మాణం చేసుకున్న ప్రతి ఒక్కరికీ కూడా ఈయొక్క అవకాశం కల్పించాలని కోరుతున్నాను. ఇదే ప్రాంతంలో గతంలో 26వేల మందికి పట్టాలు ఇవ్వడం జరిగింది. వారికి పట్టాలిచ్చినప్పటికీ, వాటిని ఆన్‌లైన్‌లో పొందుపరచబడలేదు. కాబట్టి, వెంటనే ఆ 26వేల మందికి అందజేసిన పట్టాలను వెంటనే ప్రభుత్వ ఆన్‌లైన్‌లో పొందుపరచాలని మీద్వారా సంబంధిత మంత్రివర్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కొప్పుల ఈశ్వర్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రివర్యులకు ఈ విషయాన్ని తెలియజేయడం జరుగుతుంది.

جناب محمد معظم خان (JANAB MOHD.MOAZAM KHAN, BAHADURPURA CONSTITUENCY):

اسپیکر صاحب! میں آپ کے ذریعہ وزیر بلدی نظم ونسق وشہری ترقیات سے یہ کہنا چاہتا ہوں کہ آج شہر حیدرآباد میں چاہے وہ حلقہ کاروان، نامپلی یا بہادرپورہ وغیرہ ہی کیوں نہ ہوں، سارے شہر کے ہر محلہ میں پانی میں آلودگی نظر آرہی ہے۔ اس مسئلہ کو حل کیا جانا بہت ضروری ہے کیونکہ آج عوام میں ایک بے چینی ہے۔ آج بخار اور بیماریوں مثلاً ڈینگو، ملیریا، ٹائیفائڈ وغیرہ کی وبا پھیلی ہوئی ہے۔ پانی میں آلودگی کی وجہ سے عوام میں بہت بے چینی پائی جاتی ہے۔ میں ایک اور چیز آپ کے ذریعہ منسٹر صاحب سے کہنا چاہتا ہوں کہ میرا حلقہ اسمبلی بہادرپورہ شہر حیدرآباد میں واقع ہے، اور حیدرآباد تلنگانہ کا دارالحکومت ہے۔ مجھے افسوس کے ساتھ منسٹر صاحب سے یہ کہنا پڑ رہا ہے کہ کنتال شاہ بابا، نواب صاحب کنٹہ، اچھی ریڈی نگر، فاطمہ نگر، فاروق نگر وغیرہ علاقہ جات میرے حلقہ میں شامل ہیں۔ ان کے تعلق سے گزشتہ پانچ سالوں سے میں واٹر ورکس کے محکمہ سے مسلسل نمائندگی کر رہا ہوں کیونکہ ان علاقوں میں 8/9 دن میں ایک مرتبہ پانی کی سربراہی عمل میں لائی جاتی ہے۔ آپ کو تعجب ہوگا کہ شہر حیدرآباد کے ایک حلقہ اسمبلی میں اس انداز سے پانی سربراہ کیا جا رہا ہے۔ ہم نے ایک جگہ کی نشاندہی کی ہے جہاں دو ہزار گز زمین موجود ہے۔ وہاں پر ایک ذخیرہ آب بنانے کی تجویز ہے۔ واٹر ورکس کا محکمہ یہ کہتا ہے کہ ایس ڈی پی فنڈ کے تحت جیسے ہی فنڈ آئے گا تو فوراً ہی اس ذخیرہ آب کی تعمیر عمل میں لائی جائے گی۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے کہنا چاہتا ہوں کہ حلقہ بہادرپورہ میں عوام کو جو تکلیف ہے، اس تکلیف کو دور کرنے کے لئے آپ فوری ایک ذخیرہ آب بنوایئے تاکہ وہاں کی عوام کا یہ مسئلہ حل ہو سکے۔ شکریہ۔

J-131-7

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు పొల్యూషన్ మరియు వాటర్ సప్లై గురించి తెలియజేయడం జరిగింది.

ان ان علاقوں میں وہ مسائل ہیں ضرورت پڑنے پر ہم وہاں کا دورہ کریں گے اور ان مسائل کو حل کرنے کی کوشش کریں گے۔

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, నేను చెప్పేది నాగార్జునసాగర్ నియోజకవర్గానికి చెందిన చిన్న సమస్య. నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురైన కొంతమంది గిరిజనులు తిరుమలగిరి మండలంలోని కృష్ణపట్నం ఏరియాలోని ప్రభుత్వ భూమిలో 40, 50 సంవత్సరాల నుండి సేద్యం చేసుకుంటున్నారు. వారందరికీ పాస్‌బుక్‌లు అందజేయాలని విన్నవించుకుంటే, గౌరవ ముఖ్యమంత్రిగారు స్పందిస్తూ వారికి వెంటనే పాస్‌బుక్‌లు అందజేయాలని పదే, పదే చెప్పినా కూడా దేవుడు వరమిచ్చినా, పూజారి వరమియ్యనట్లుగా రెవెన్యూ అధికారులు చాలా తాత్సారం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ గారికి అనేకసార్లు ఫిర్యాదు చేసినా కూడా పాస్‌బుక్‌లు మాత్రం అందజేయడం లేదు.

త్రిపుర మండలంలోని నీలాయిగూడెం గ్రామానికి సంబంధించిన దాదాపు 350 ఎకరాల్లో అక్కడి ప్రజలు దాదాపు వారి తండ్రులు, తాతల దగ్గర నుండి సేద్యం చేసుకుంటున్నారు. దానికి కూడా పాస్‌బుక్‌లు అందజేయడం లేదు. కాబట్టి, వారందరికీ వెంటనే పాస్‌బుక్ ఇప్పించేందుకు చర్యలు చేపట్టాలని తమరి ద్వారా సంబంధిత మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళతాను.

శ్రీ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు:- అధ్యక్షా, ఇది అతి ముఖ్యమైన అంశం. కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించడానికి దాదాపు 20లక్షల మంది వచ్చారని నిన్ననే గౌరవ ముఖ్యమంత్రి గారు తెలియజేయడం జరిగింది. మాదగ్గర దాదాపు 33 ఇసుక క్వారీలు నడుస్తున్నాయి. ఆ ఇసుకక్వారీలకు సంబంధించిన రోడ్ల పరిస్థితి బాగాలేదని అనేక సందర్భాల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇసుకక్వారీల కాంట్రాక్టర్ల మాఫియాకు సంబంధించిన వ్యక్తులు ఓవర్ లోడుతో పోతున్న సందర్భాన్ని జిల్లా యంత్రాంగానికి సంబంధించిన కలెక్టర్ గారికి, జాయింట్ కలెక్టర్ గారికి, ఆర్.డి.ఓ

గారికి, ఆర్‌టిఏ డిపార్ట్‌మెంట్ వారికి అలాగే ఓవర్‌లోడ్ అంశంలో పెద్దపల్లి మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు చెందిన సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌లకు తెలియజేయడం జరిగింది. మంథని నుండి పెద్దపల్లి రోడ్, మంథని నుండి కాళేశ్వరం రోడ్ మరియు మంథని నుండి గోదావరిఖని వెళ్లే రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. చాలామంది శాసనసభ్యులు మరియు వారి, వారి నియోజకవర్గాలకు సంబంధించిన కార్యకర్తలను గానీ, మిత్రులను గానీ, ప్రజలను గానీ కాళేశ్వరానికి తీసుకువస్తున్నారు. ఈ వర్షాకాలంలోనైతే ఆ రోడ్లపై అసలు నడిచే పరిస్థితులే లేవు. వర్షాలు పడుతున్న సమయంలో రోడ్లపై నీరు నిలిచి, ఎక్కడ బొందలున్నాయో తెలియదు. ఈ విషయం సంబంధిత డిపార్టుమెంట్ దృష్టికి కూడా తీసుకువచ్చాం. అక్కడ వేలాది కోట్లకు సంబంధించిన ఇసుక వ్యాపారం జరుగుతుంది. ఆయా రోడ్లు పూర్తిగా చెడిపోయాయని అనేక సందర్భాల్లో సంబంధిత రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారి దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగింది. ఈ దారుల్లో ఈమధ్యనే చాలామంది గౌరవ మంత్రివర్యులు కూడా వచ్చారు. ఈ రోడ్ల విషయం వారందికి కూడా తెలుసు. చుట్టుప్రక్కల ప్రజలందరూ ఇబ్బందిపడు తున్నారు. రేపో, మాపో మీరు కూడా కాళేశ్వరం సందర్శించడానికి వస్తారనుకుంటా. అలాగే మా నియోజకవర్గానికి కూడా రావాలని మిమ్మల్ని కోరుతున్నాను. కాబట్టి, తమరి సందర్శన లోగానే తగిన నిధులు కేటాయించి ఈరోడ్ల పరిస్థితిని బాగు చేయాలని ప్రజలందరి తరఫున రోడ్లు, భవనాల శాఖా మంత్రివర్యులను మీద్వారా కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ప్రస్తావించిన అంశాన్ని మేము కాళేశ్వరం ప్రాజెక్ట్ సందర్శించిన సందర్భంలో అక్కడి ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు, జడ్‌పిటిసీలు, జిల్లా పరిషత్ ఛైర్మన్ గారు వీరందరు తెలియజేయడం జరిగింది. కాబట్టి, తొందరలోనే ఆ విషయంలో చర్యలు తీసుకోబడతాయని గౌరవ శాసనసభ్యుడికి మనవి చేస్తున్నాను.

శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్:- అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు శ్రీ కె.తారక రామారావు గారి నియోజకవర్గంలోని కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్యాకేజ్ నెం.9 నుండి నా నియోజకవర్గమైన నిజామాబాద్ రూరల్ ప్రాంతంలోని నాలుగు గ్రామాలైన తాటిపల్లి, చమన్ పల్లి, చింద్యాల్ మరియు పందిమడుగు గ్రామాలకు కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్యాకేజ్ నెం. 21 నుండి రాలేకపోతున్నాయి. కాబట్టి, ఈ నాలుగు గ్రామాలకు సంబంధించిన దాదాపు ఐదారువేల ఎకరాలకు సాగునీరు రాక అక్కడి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నాయి. ఇప్పటికే ఈ నాలుగు గ్రామాలకు సాగునీరు అందేల చర్యలు తీసుకోవాలని వారికి ఇప్పటికే ఒక దరఖాస్తును అందజేయడం జరిగింది. కాబట్టి, దానిమీద సత్వరమే చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఈ అంశాన్ని జీరో అవర్‌లో అభ్యర్థించడమే కాకుండా మొన్ననే ఆ నాలుగు గ్రామాలకు సంబంధించి ఒక దరఖాస్తును వారు లిఖితపూర్వకంగా నాకు అందజేయడం జరిగింది. దానిని ఇప్పటికే సాగునీటి శాఖకు పంపించడం జరిగింది. సాధ్యాసాధ్యాలను పరిశీలించి తప్పకుండా చర్యలు తీసుకుంటామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

12.10 మ. **శ్రీ ఆళ్ల వెంకటేశ్వర రెడ్డి:-** తెలంగాణ రాష్ట్రంలో దాదాపు రూ. 12 వేల కోట్లు రైతు బంధు ద్వారా రైతులకు ఇస్తున్నాము. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనటువంటి కార్యక్రమం ఇది. ఇంత ఆర్థిక మాంద్యం ఉన్నప్పటికీ, ప్రభుత్వం దీని కొరకు నిధులు కేటాయించి, రైతులకు ఇవ్వడం అనేది చాలా గొప్ప విషయం.

ఈ సందర్భంగా నేను కోరేది ఏమిటంటే ఎకరాకు మనం ఐదు వేల రూపాయలు పంటకు, మొత్తం సంవత్సరానికి పదివేల రూపాయలు ఇస్తున్నాము కాబట్టి, ప్రతి రైతు కూడా హరితహారం కార్యక్రమంలో భాగంగా, విధిగా పది చెట్లను నాటి, ఆ పది చెట్లను బతికించే విధంగా నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది. ఎందుకంటే గ్రామాలలో కొన్ని వందల ఎకరాలకు మనం పదివేల రూపాయల చొప్పున ఇస్తున్నాము కాబట్టి, రైతులు పదిచెట్లయినా నాటడం తప్పనిసరి అని ప్రకటిస్తే బాగుంటుందని నా సూచన.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, నోట్ చేసుకున్నాము. అది ఖచ్చితంగా అమలయ్యేటట్లు ప్రయత్నం చేస్తాము.

శ్రీ డి.యస్. రెడ్యా నాయక్:- అధ్యక్షా, తమరి ద్వారా నేను ఇరిగేషన్ శాఖకు సంబంధించిన విషయాన్ని ప్రస్తావిస్తున్నాను.

డోర్నకల్ నియోజక వర్గంలో ఎస్సారెస్పి కాలువలు పూర్తిగా తవ్వడం జరగలేదు. కాలువలు అన్నీ కూడా ఎన్నో గ్యాప్స్‌తో ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు రికార్డు సమయంలో పూర్తయింది. దాని వలన లోయర్ మానేర్ డ్యాంలోకి నీళ్లు వస్తున్నాయి. త్వరలోనే ఎస్సారెస్పి స్టేజ్-2కి కూడా సాగునీరు ఇస్తామని, చెరువులు నింపుతామని గౌరవ మంత్రిగారు చెబుతున్నారు. చాలా సంతోషం. మేము కూడా ఈ విషయంలో పూర్తి విశ్వాసంతో ఉన్నాము. ఈ కాలువలకి సంబంధించి పనులు ఎక్కడైతే పూర్తి కాలేదో అక్కడ వాటిని పూర్తి చేయాలి, గ్యాప్ పనులు కూడా పూర్తి చేయాలి. ముఖ్యంగా మా నియోజక వర్గంలో స్టేజి 2కి సంబంధించి లైనింగ్ పనులు పూర్తి కాలేదు. నాంచారి, మడూర్ మెయిన్ కెనాల్ ఓటి నుండి అటు సూర్యాపేటకు వెళ్లే కెనాల్, అక్కడ నుండి మా మర్రిపెడ మండలం వరకు అటు మెయిన్ కెనాల్‌కు కూడా లైనింగ్ కాలేదు, డిస్ట్రిబ్యూషన్‌కి సంబంధించి కూడా లైనింగ్ కాలేదు. మట్టి కాలువలు తవ్వవలసినవి ఎన్నో ఉన్నాయి. ఆ పనులు పూర్తి కావలసి ఉంది. రేపు ఆ నీళ్లు వస్తే చెరువులను నింపడం కష్టమవుతుంది. అన్ని గ్రామాలకు చెరువుల నుండి నీళ్లు తీసుకుపోవడం కూడా కష్టమవుతుంది.

మా ప్రాంతం అంతా కరువు ప్రాంతం. ఈ సంవత్సరం ఎక్కడ చూసినా నీళ్లు బాగా ఉన్నాయంటున్నారు. కాని మా నియోజక వర్గంలో మాత్రం ఈ స్టేజ్-2 లో భాగంగా చుక్క నీరు కూడా రాలేదు. కనీసం పశువులకు కూడా నీళ్లు తాగించలేని పరిస్థితులు ఉన్నాయి. వేసిన పంటలు కూడా ఎండిపోయే పరిస్థితులు ఉన్నాయి. భూగర్భ జలాల మట్టం కూడా బాగా తగ్గిపోయింది. ఈ నీళ్ల కొరకే రైతులు, ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నారు. సాగు నీరంటే మాకొక అమృతం లాగా అయిపోయింది. నియోజక వర్గంలోని రైతులందరూ మమ్మల్ని నీళ్లు ఎప్పుడు తీసుకువస్తున్నారని అడుగుతున్నారు. తప్పకుండా నీళ్లు వస్తాయి, మన చెరువులు నిండబోతున్నాయి, మన బీడు భూములు తడిసి, మంచి పంటలు పండబోతున్నాయని నేను వారికి విశ్వాసం కల్పిస్తున్నాను.

మేము ముఖ్యమంత్రిగారిని అడిగినప్పుడు వారు దయతో, స్టేజ్-2లో భాగంగా లైనింగ్ చేయడానికి, గ్యాప్ పనులు పూర్తి చేయడానికి రూ.653 కోట్లు మంజూరు చేశారు. మంజూరు చేసి కూడా నాలుగు నెలలు దాటిపోయింది. వారు పరకాల నియోజక వర్గానికి పర్యటనకు వచ్చినప్పుడు వెంటనే టెండర్లు పిలవాలని వారికి చెప్పినప్పుడు, వారు ఇంకా కాలేదా అని మమ్మల్ని ప్రశ్నించడం జరిగింది.

ఈ సందర్భంగా తమరి ద్వారా నేను కోరేది ఏమిటంటే దయచేసి ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి, టెండర్లను పిలిచి, కనీసం వచ్చే వేసవి నాటికి పనులు పూర్తి చేస్తే బాగుంటుంది. ఎస్సారెస్పి కెనాల్‌కి మాదే చివరి ప్రాంతం. మాది ఖమ్మం జిల్లా బార్డరు. దయచేసి టెండర్లను వెంటనే పిలవాలి. ముఖ్యమంత్రిగారు మంజూరు చేసి కూడా నాలుగు నెలలు అవుతున్నది. వచ్చే సీజన్‌కి పనులు పూర్తి చేస్తే మాకు ప్రతి చెరువు నింపుకునే అవకాశం ఉంటుందని తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, సీనియర్ శాసన సభ్యులు ప్రస్తావించిన సమస్యను, ఎస్సారెస్పి ఫేజ్-2 ద్వారా వారి నియోజక వర్గానికి కాళేశ్వరం నీళ్లు తీసుకుపోవాలన్న వారి ఆతృత, ఆవేదనను నోట్ చేసుకోవడం జరిగింది. ముఖ్యమంత్రిగారికి ఈ విషయం విన్నవించడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. క్రాంతి కిరణ్:- అధ్యక్షా, మా ఆంధోల్ నియోజక వర్గంలో తాగునీటి సమస్య చాలా ఎక్కువగా ఉంది. తమకు కూడా ఆ విషయం తెలుసు. మీ ప్రాంతానికి కూడా సింగూర్ నుండి నీళ్లు వచ్చే పరిస్థితి ఉంది. కాని సింగూర్‌లో చుక్క నీరు కూడా లేకపోవడం వలన మా దగ్గర ఈ సమస్య ఏర్పడింది. రోజు విడిచి రోజు నీరు ఇచ్చే పరిస్థితి కూడా లేదు. దీనికి ప్రత్యామ్నాయం ప్రభుత్వం ఆలోచిస్తే బాగుంటుంది. ఎందుకంటే ఉన్న బోర్లు పనిచేయడం లేదు. కొత్త బోర్లు వేయడానికి కూడా ప్రభుత్వం అనుమతించడం లేదు. ఈ పరిస్థితుల్లో వ్యవసాయ బోర్ల నుండి ట్రాక్టర్ల ద్వారా మంచినీటిని తీసుకుని వస్తున్నారు. కాని ట్రిప్పుకు ఇచ్చే రూ.400 కూడా సరిపోవడం లేదని గ్రామ పంచాయతీ

సర్పంచ్ నుండి కంప్లయింట్స్ వస్తున్నాయి. ఈ సమస్య ఒక్క మా నియోజక వర్గానిదే కాదు, నారాయణ్‌ఖేడ్, జహీరాబాద్, సంగారెడ్డి వంటి నియోజక వర్గాలన్నిటిలో కూడా ఈ సమస్య ఉంది. దీనిని పరిష్కరించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

అదే విధంగా మరొక సమస్య కూడా తమరి అనుమతితో ప్రస్తావించదలచుకున్నాను. మా దగ్గర అడవి పందులతో పాటు, కోతులు, నెమళ్లు, జింకల సమస్య చాలా ఎక్కువగా ఉంది. అవి పంటలను నాశనం చేయడం మూలంగా రైతులందరూ పత్తి వైపే మొగ్గు చూపుతున్నారు. దీని వలన ఆహారపంటల ఉత్పత్తిని చేయలేకపోతున్నారు. మా చిన్నతనంలో కందిపప్పు, పెసర పప్పు, మిర్చి, పల్లీ నూనె, కుసుమ నూనెలు బాగా పండించేవారు. ఇప్పుడు ఈ అడవి పందుల మూలంగా వాటి ఉత్పత్తి తగ్గిపోయింది. కాబట్టి ఈ అడవి పందుల సమస్య నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటే బాగుంటుందని నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా మా నియోజక వర్గంలో రోడ్ల సమస్య ఉంది. పది సంవత్సరాలుగా రోడ్లు రెన్యువల్ కాలేదు. మిగతా అందరికీ రెన్యువల్ అయినా కూడా, మా ప్రజాప్రతినిధి నిర్లక్ష్యం మూలంగా రోడ్ల రెన్యువల్ పది సంవత్సరాల నుండి అలాగే ఉండిపోయింది. ఈ రోడ్లు లేక మేము చాలా సమస్యలు ఎదుర్కొంటున్నాము. దయచేసి ప్రయారిటీ బేసిస్‌లో రోడ్ల కొరకు ప్రత్యేక నిధులు కేటాయించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- గౌరవ శాసన సభ్యులు క్రాంతి కిరణ్‌గారు వారి నియోజక వర్గంలో తాగునీటి సమస్య గురించి చెప్పారు. దానిని నోట్ చేసుకున్నాము. అలాగే అడవి పందులు, కోతుల బెడద గురించి ప్రస్తావించారు. అది కూడా నోట్ చేసుకున్నాము. అలాగే నా శాఖకు సంబంధించి రోడ్ల రెన్యువల్ గురించి అడిగారు. ఎక్కడెక్కడైతే రోడ్లు బాగా చెడిపోయి ఉన్నాయో, వాటి గురించి నివేదిక తెప్పించుకుని, తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎన్. నరేందర్:- పద్నాలుగు సంవత్సరాలపాటు, ఎన్నో పోరాటలతో, గౌరవ ముఖ్యమంత్రి కే.సీ.ఆర్. గారి నాయకత్వంలో మనం స్వరాష్ట్ర కలను సాకారం చేసుకున్నాము. ఒక సామాన్య, పేదింటి బిడ్డనైన నాకు శాసన సభ్యుడిగా అవకాశం కల్పించడం, అదే విధంగా నేను స్వరాష్ట్రంలో ఈ శాసన సభలో అడుగుపెట్టడం, తొలిసారి చట్టసభలో మాట్లాడ్డం చాలా సంతోషంగా ఉంది. నాకు ఈ అవకాశం కల్పించినటువంటి ముఖ్యమంత్రి శ్రీ కె సి.ఆర్ గారికి పాదాభివందనాలు తెలుపుకుంటున్నాను.

నా నియోజకవర్గంలో ట్రాన్స్‌జెండర్స్ అధికసంఖ్యలో ఉన్నారు. సమాజంలో ఎవరూ కూడా వారిని ఆదరించకపోవడం, వారు సమాజంలో గౌరవంగా బతకడానికి ఎటువంటి అవకాశాలు కల్పించకపోవడం, వారి జీవనోపాధికి ఎన్నో ఇబ్బందులు పడుతూ, చివరికి వారు అడుక్కుతినే పరిస్థితుల్లో ఉన్నారు.

12.20 మ. తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద రమారమి 58వేల మంది ట్రాన్స్‌జెండర్స్ ఉన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత పెద్దలు కేసీఆర్ గారు ఎన్నో అణగారిన జాతులకు ఎన్నో రకాలుగా అవకాశం కల్పించడం జరిగింది. టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చిన తర్వాత నా నియోజగవర్గంలోని 74 మంది ట్రాన్స్‌జెండర్స్‌కి పట్టాలు ఇవ్వడం జరిగింది. పట్టాలు ఇచ్చిన వారికి పక్కా గృహాలను కూడా ఏర్పాటు చేయాలనేది నా పూర్తి ఆకాంక్ష. వారికి ఫుడ్ సేఫ్టీ కార్డులు, ఆధార్ కార్డులు ఇచ్చిన విధంగానే, ఆరోగ్యశ్రీ కార్డులకు కూడా అందజేయాలని కోరుతున్నాను. ఒంటరి మహిళ లేక వికలాంగుల ఖాతాలో చేర్చి ట్రాన్స్‌జెండర్స్‌కు పింఛను ఇప్పించే అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

హైదరాబాద్ తరువాత ఎక్కువ గుడిసెవాసులు ఉండే ప్రాంతం నా నియోజకవర్గమే. రమారమి 38 ప్రాంతాల్లో గుడిసె వాసులు ఉన్నారు. మన ప్రభుత్వం వచ్చిన తరువాతనే వారికి రోడ్లు, డ్రైనేజి, మిషన్ భగరథ క్రింద పైప్‌లైన్ వేయడం వంటి కార్యక్రమాలు జరిగాయి. ఇప్పుడు వారికి పక్కా పట్టాలిచ్చి వారిని పూర్తి యజమానులుగా చేయాలని కోరుతున్నాను. 2014 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బీడీ కార్మికుల సమస్యలను పట్టించుకోవడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- సభ్యులు ఏదైనా ఒక అంశం మీదనే మాట్లాడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. నరేందర్:- దాదాపు 2000మంది బీడీ కార్మికులు అయి ఉండి కూడా వారికి ప్రావిడెంట్ ఫండ్ కట్ కాకపోవడం వలన పింఛను తీసుకునే అవకాశం కోల్పోయారు. మొదట విడత ప్రావిడెంట్ ఫండ్ కట్ కాని వారికి కూడా పింఛను రావడం జరిగింది. కాబట్టి, మిగిలిన వారికి కూడా పింఛను పొందే అవకాశం కల్పించాలని కోరుతున్నాను. బీద వారి సమస్యలను గురించి అడుగుతున్నాము. కాబట్టి, తమరు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళతారని పూర్తిగా విశ్వసిస్తున్నాము.

శ్రీ వి.శ్రీనివాస్ గౌడ్:- అధ్యక్షా, నోట్ చేసుకున్నాము. సంబంధిత అధికారులకు పంపిస్తాము.

جناب جعفر حسین (JANAB JAFFAR HUSSAIN, NAMPALLY CONSTITUENCY):

محترم اسپیکر صاحب! میرا مسئلہ وزیر تعلیم سے متعلق ہے۔ میں پہلے سبیتا اندرا ریڈی صاحبہ کو منسٹر بنائے جانے پر مبارکباد دیتا ہوں۔ اسی ایوان میں ہمارے فلور لیڈر جناب اکبر الدین اویسی صاحب نے ہمیشہ اردو میڈیم ٹیچرس کے بارے میں بتایا کہ ان کے تقررات ایک زمانہ سے زیر التواء ہیں۔ میں آپ کے ذریعہ میڈم سے کہنا چاہتا ہوں کہ 800 مخلوعہ جائیدادوں میں سے صرف 300 ہی پُر کیے گئے۔ مابقی 500 خالی جائیدادوں کو پُر کرنا اس لئے ضروری ہے کہ آج اردو میڈیم ٹیچرس کی بے انتہا ضرورت ہے۔ اردو میڈیم اسکولس میں تلگو میڈیم کے ٹیچرس کا تقرر کیا جارہا ہے جن کو اردو سے واقفیت نہیں ہوتی۔ میں امید کرتا ہوں کہ آپ اس مسئلہ پر غور کرتے ہوئے جلد سے جلد اس مسئلہ کو حل کریں گے تا کہ اردو کے ساتھ انصاف ہو سکے۔ شکریہ میڈم۔

శ్రీమతి పి.సబిత:- అధ్యక్షా, గౌరవ సభ్యులు లేవనెత్తిన అంశానికి సంబంధించి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయమని నిన్న గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా చెప్పారు. ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు సమావేశాన్ని ఏర్పాటు చేస్తాము.

శ్రీ రాథోడ్ బాపూరావు:- అధ్యక్షా, అదిలాబాద్ జిల్లాలోని బోథ్ నియోజకవర్గంలో 9 మండలాలు ఉంటాయి. 4మండలాలు నిర్మల్ జిల్లాకు అనుబంధమై ఉంటాయి. వెలసిన దైవం అడవి పోచమ్మ అనే మందిరం ఉంది. మా ప్రాంతం నుండి అనేక మంది భక్తులు తరతరాల నుండి అక్కడికి వెళతారు. అది 50కిలో మీటర్ల దూరంలో ఉంది. ఆ గుడికి వెళ్లడానికి దగ్గర దారి ఒకటి ఉంది. ఆ దారి తరతరాల నుండి ఉంది. కానీ, అది అటవీ ప్రాంతంలో ఉంది. మన ప్రభుత్వం వచ్చిన తరువాత మాజీ మంత్రి శ్రీ జోగు రామన్న గారు మరియు ఐ.కె.రెడ్డి గారి ఆధ్వర్యంలో అటవీశాఖ నుండి అనుమతులు లభించాయి. కానీ, ఆర్ అండ్ బి శాఖ వారు మాత్రం రూ.2,36,00,000లను మంజూరు చేయకపోవడం వలన ఆ పనులు ఆగిపోయాయి. అతి త్వరలో ఆ పనులు పూర్తి చేస్తే అక్కడి ప్రజలకు మేలు జరుగుతుంది. కాబట్టి, సంబంధిత ఈ విషయాన్ని సంబంధిత శాఖా మంత్రికి తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు రాథోడ్ బాబురావు గారు చెప్పిన సమస్యను నోట్ చేసుకోవడం జరిగింది. తొందరలోనే సదరు సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోబడతాయి.

శ్రీ ఎస్. రవి శంకర్:- అధ్యక్షా, మాది చొప్పదండి నియోజకవర్గం. మా నియోజకవర్గం మెట్ట మరియు ఎడారి ప్రాంతం. త్రాగడానికి నీళ్లు కూడా లేని పరిస్థితి ఉండేది. చుక్క నీరు లేక, కూలి పని కూడా దొరకక ముంబాయి నగరానికి వలసలు పోయే ప్రాంతమది. ప్రపంచ ప్రఖ్యాతి గాంచే విధంగా ముచ్చటగా మూడు సంవత్సరాల్లో పూర్తి చేసుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మావద్ద ఉన్న గాయత్రి పంప్‌హౌస్, రామ్‌పూర్ పంప్‌హౌస్, మిడ్‌మానేరు జలాశయాల్లోకి నీళ్లు వచ్చాయి. గౌరవ ముఖ్యమంత్రిగారి కృషి వలన 30-40 సంవత్సరాల నుండి నిండని చెరువులు దాదాపు 80శాతం నిండాయి. కానీ, ఇంకొంత ఇబ్బంది ఉన్నది. చొప్పదండి నియోజకవర్గంలోని రామడుగు మండలంలో ఉన్నటువంటి ఇబ్బందులను గౌరవ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తే, మోతె రిజర్వాయరుకు ప్రత్యామ్నాయంగా రూ. 271 కోట్లతో నాలుగు ఓటిలు మంజూరు చేశారు. ఇంకా పనులు ప్రారంభం కాలేదు. త్వరితగతిన పనులు ప్రారంభించాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

కొడిమేర మండలంలోని కొండగట్టు వరకు కాలువ పనులు జరిగాయి. మిగతా ఏడున్నర కిలోమీటర్ల మేర పనులు జరగాల్సి ఉంది. పాత కాంట్రాక్టరు చేతులెత్తేసి వెళ్లిపోయాడు. కొత్తగా టెండర్లను పిలిచి కొత్త కాంట్రాక్టరు ద్వారా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నాను. మా నియోజకవర్గంలోనే గాయత్రి, మిడ్‌మానేరు, రాంపూర్

J-131-8

పంప్‌హౌస్‌లు ఉన్నాయి. ఎటు చూసినా వాకు నీళ్లే కనపడుతున్నాయి. కానీ, మా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు నీళ్లు రాకపోవడం వలన రైతులు కొంత ఇబ్బంది పడుతున్నారు. నారాయణ్‌పూర్ ద్వారా కుడి కాలువ పనులు పూర్తి చేయాలి. గంగవరం దగ్గర ఉన్న ఆరు మండలాలలో అన్ని పనులను పూర్తి చేయాలి. గుములాపూర్, సాంబాయపల్లె, కాట్నాయపల్లి, రేవెల్లె, చిట్యాలపల్లి, మంగళపల్లి గ్రామాలకు సంబంధించి మోతె వాగు ఓ.టి పనులు త్వరితగతిన పూర్తి అయితేనే మా గ్రామాలకు నీళ్లు అందుతాయి.

గతంలో దళిత వర్గాలకు చెందిన వారు మార్కెట్ కమిటీ ఛైర్మన్ కావాలంటే నాయకుల ఇళ్ల చుట్టూ తిరిగేటటువంటి పరిస్థితి ఉండేది. దానికి ఒక చట్టబద్ధత తీసుకువచ్చి, దేశంలోనే ఎక్కడా లేని విధంగా రిజర్వేషన్ విధానం కల్పించారు. నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ అనే కొత్త అంశాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకువచ్చి, 25 మంది దళితులకు మార్కెట్ కమిటీల్లో ఛైర్మన్ పదవులకు అవకాశం కల్పించారు. ఇందుకు దళిత బిడ్డగా నేను చాలా గర్వపడుతున్నాను.

అంతేకాదు, ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్స్‌కి సంబంధించి పొద్దున నేను క్వశ్చన్ అవర్‌లో మంత్రిగారిని అడిగాను. గతంలో కేవలం రూ.10 లక్షలు మాత్రంగానే ఉండేది. ఆ అవకాశం కూడా పరిమితంగా, కొద్ది మందికి మాత్రమే దక్కేది. దాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు రూ.20 లక్షలకు పెంచి, అనుకూల దృక్పథంతో, వీలైనంత ఎక్కువ మందికి అవకాశం ఇవ్వండని చెప్పడం జరిగింది. తద్వారా ఈ రోజు దళిత వర్గాలకు చెందిన బిడ్డలు విదేశాలలో విద్యను అభ్యసించే అవకాశాన్ని ఈ ప్రభుత్వం కల్పిస్తున్నది.

ఇకపోతే పేద వర్గాల్లో ఆడపిల్ల పెళ్లి ఎంత కష్టమో మనందరికి తెలిసిన విషయమే. ఆడపిల్లంటే గుండెల మీద కుంపటిలా భావించేవారు. తమరు కూడా గ్రామీణ ప్రాంతానికి ప్రాతినిథ్యం వహిస్తున్నారు కాబట్టి, తమరు కూడా అలాంటి సంఘటనలు చూసి ఉంటారు. ఈ రోజు దళిత, గిరిజన, ఆదివాసి మరియు బలహీన వర్గాల్లో ఎవరికి కూడా ఆడపిల్ల పెళ్లి భారం కాకూడదని భావించి కళ్యాణ లక్ష్మి అనే మరొక మంచి కార్యక్రమం అమలు చేస్తున్నారు. దాని వల్ల ఈ రోజు ఆడపిల్ల పెళ్లి అనేది తల్లిదండ్రులకు భారం కానటువంటి పరిస్థితి ఏర్పడింది.

అదే విధంగా ఈ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న ఎస్సీల వివరాలు ఒకసారి చూసినట్లయితే, ఆసరా పింఛన్ల ద్వారా 4,66,167 మంది ఎస్సీలు లబ్ధిపొందుతున్నారు. బీడీ కార్మికులకు ఇస్తున్న భృతి వల్ల దాదాపు 27,034 మంది ఎస్సీలు లబ్ధి పొందుతున్నారు. అలాగే రైతు రుణ మాఫీ కార్యక్రమం వలన దాదాపు 6,01,204 మంది ఎస్సీ రైతులకు ప్రయోజనం చేకూరింది. ఫీ రీయింబర్స్‌మెంట్ పథకం వల్ల దాదాపు రెండున్నర లక్షల మంది ఎస్సీ విద్యార్థులకు లబ్ధి చేకూరింది.

పేద ప్రజల ఆకలి తీర్చే మరొక మంచి పథకం. మనిషికి ఆరు కిలోల చొప్పున ఇస్తున్న బియ్యం పథకం. ఇందులో ఎటువంటి పరిమితి పెట్టకుండా ఇంట్లో ఎంతమంది అర్హులైన సభ్యులు ఉంటే అందరికీ ఆరు కిలోల చొప్పున ఇచ్చే కార్యక్రమం ఎక్కువగా దళిత వర్గాలకు లబ్ధి చేకూరుతుందని నేను తెలియజేస్తున్నాను. అదే విధంగా ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా 5,51,747 మంది ఎస్సీలకు ప్రయోజనం కలిగిందని నేను తెలియజేసుకుంటున్నాను. మిషన్ భగీరథ పథకం ద్వారా దాదాపు 1,68,281 ఎస్సీ ఆవాసాలకు పరిశుభ్రమైన మంచినీటి ద్వారా లబ్ధి కలిగిందని చెప్పడానికి నేను సంతోషపడుతున్నాను.

అదే విధంగా రుణాలు అందించే విషయంలోను ప్రభుత్వం ఒక గొప్ప నిర్ణయం తీసుకుని దాని ద్వారా లక్ష రూపాయల రుణం వరకు 80శాతం సబ్సిడీని, 70 శాతం సబ్సిడీతో రెండు లక్షల రూపాయల వరకు రుణం, 60 శాతం సబ్సిడీతో పది లక్షల రూపాయల వరకు రుణాలు ఇవ్వడం వలన చాలామంది ఎస్సీలకు ఈ పథకం ద్వారా లబ్ధి కలుగుతున్నది.

అదే విధంగా ఇంతకుముందు నేను చెప్పినట్లు ఎస్సీల ప్రగతి కోసం మనం ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చి, అందులో పొందుపరచుకున్నట్లు, వారికి కేటాయించిన నిధులు ఈ సంవత్సరం ఖర్చు చేయలేకపోయినా, ఆ నిధులను వచ్చే సంవత్సరానికి బదలాయించే నిబంధనను తీసుకురావడం వల్ల, ఈ వర్గాలు నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పడానికి నేను సంతోషపడుతున్నాను. అలాగే దళిత కుటుంబాలకు మూడు ఎకరాల భూ పంపిణీ అంశం మీద బయట కొంతమంది అనవసరమైన విమర్శలు చేస్తున్నారు. ఈ సందర్భంగా నేను లెక్కల ద్వారా చాలా స్పష్టంగా చెప్పదలచుకున్నాను. 1983వ సంవత్సరం నుండి ఆంధ్రప్రదేశ్‌లో భూ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ముప్పై ఐదేళ్ల కాలంలో కాంగ్రెస్ పార్టీగాని, పదహారు సంవత్సరాల కాలంలో తెలుగు దేశం ప్రభుత్వం గాని ఈ కార్యక్రమం కొరకు కేటాయించిన డబ్బు వివరాలు ఏమిటంటే, కాంగ్రెస్ ప్రభుత్వం 19 సంవత్సరాల్లో కేవలం రూ.2.60 కోట్లు, తెలుగు దేశం ప్రభుత్వం 16 సంవత్సరాల కాలంలో కేవలం రూ.71 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది.

అయితే మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావుగారు ఆగస్టు 15, 2014న గోల్కొండ కోట దగ్గర ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన నాటి నుండి ఈనాటి వరకు రూ. 633.96 కోట్లు వెచ్చించి, 14,618 ఎకరాల భూమిని కొనుగోలు చేసి, 5,759 ఎస్సీ కుటుంబాలకు మూడు ఎకరాల చొప్పున పంచడం జరిగిందని గర్వంగా తెలియజేస్తున్నాను.

2.30 మ. అధ్యక్షా, నేను రెండు పడకల ఇళ్ల నిర్మాణ కార్యక్రమం గురించి ఏ విధంగా చెప్పానో, అదే విధంగా ఈ కార్యక్రమం కూడా టీఆర్ఎస్ ప్రభుత్వం ఎంత వరకు ఉంటుందో అంత వరకు ఈ రెండు పథకాలు కొనసాగుతాయని గతంలో గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. నేను ఈ సభ ద్వారా దళిత వర్గాలకు స్పష్టంగా చెప్పదలుచుకున్నాను. ప్రభుత్వం వద్ద ఏ విధంగా నిధులు సమకూరుతాయో అదే విధంగా నిధులను కేటాయించి, ఈ కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలియజేస్తున్నాను. కాళేశ్వరం ప్రాజెక్టు, పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలు వచ్చిన తర్వాత, మిషన్ కాకతీయ పథకం ద్వారా రాష్ట్రంలోని చెరువులను బాగు చేసుకున్న తర్వాత రాష్ట్రం మొత్తం మీద భూముల రేట్లు విపరీతంగా పెరిగాయి. గతంలో ఎకరానికి రూ.7లక్షల చొప్పును భూమిని కొనుగోలు చేసి వ్యవసాయం మీద ఆధారపడే రైతు కుటుంబాలకు ఇవ్వమని ఆదేశించడం జరిగింది. ఈనాడు రాష్ట్రం మొత్తం మీద నీళ్లు వస్తున్న తరుణంలో, రైతాంగానికి 24గంటల ఉచిత విద్యుత్తును అందజేస్తున్న తరుణంలో భూముల రేట్లు విపరీతంగా పెరిగాయి. గౌరవ ముఖ్యమంత్రిగారితో మాట్లాడి, ప్రస్తుతం ఉన్న రూ.7లక్షలను పెంచి భూమి కొనుగోలు పథకాన్ని, వేగంగా పరుగులు తీసే విధంగా గౌరవ మంత్రిగారు చొరవ తీసుకుంటే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని చదువు పూర్తి చేసుకున్న ఎస్సీ విద్యార్థులకు కూడా నైపుణ్యపరమైన శిక్షణ అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వం ఇప్పటికే పెద్ద ఎత్తున కార్యక్రమాలను ప్రారంభించింది. ఎస్సీ డెవలప్‌మెండ్ డిపార్ట్‌మెంట్ తరఫున ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తోంది. అదే విధంగా నర్సింగ్, హాస్పిటాలిటీ, ఎలక్ట్రికల్, ల్యాండ్ సర్వే, టైలరింగ్, కంప్యూటర్ వంటి అనేక రకాల కోర్సుల్లో శిక్షణను ఇస్తోంది. నేను పెద్దపల్లి పార్లమెంట్ సభ్యునిగా ఉన్నప్పుడు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను గోదావరిఖనికి, పెద్దపల్లికి ఒక్కొక్కటి మంజూరు చేయించుకున్నాము. వాటి టెండర్ల ప్రక్రియ కూడా ముగిసి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. రూ.8కోట్లతో మంచిర్యాలకు, రూ.5కోట్ల చొప్పును మందమర్రి, చెన్నూరుకు కేటాయించుకుని మొత్తం మూడు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేసుకున్నాము. వాటి టెండర్ల ప్రక్రియ కూడా తొందరలోనే పూర్తి అయితే వాటిని కూడా ప్రారంభించుకోవచ్చు.

అదే విధంగా మిగతా ప్రాంతాల్లో కూడా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను పెద్ద ఎత్తున ప్రారంభించి గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీ నిరుద్యోగ యువతకు పరిశ్రమల శాఖతో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను టైఅప్ చేయించి, హైదరాబాదు చుట్టు ప్రక్కల వచ్చే పరిశ్రమల్లో ఏ రకమైన వృత్తి నిపుణులు కావాలో ఆయా కోర్సుల్లో శిక్షణ ఇప్పించి పరిశ్రమల్లో ఉద్యోగాల కల్పనకై ఎస్సీ డెవలప్‌మెంట్ మంత్రి గారు పరిశ్రమల శాఖ మంత్రి గారితో మాట్లాడి చొరవ తీసుకుంటే, జిల్లాల్లో ఉన్న ఎస్సీ యువతకు మేలు జరుగుతుందని తెలియజేస్తున్నాను.

భారతదేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎస్సీ పారిశ్రామికవేత్తలకు కూడా పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు అందిస్తోంది. రాష్ట్రంలోని అన్ని ఇండస్ట్రియల్ పార్కుల్లో ఎస్సీలకు 15.44 శాతం రిజర్వ్ చేసినందుకు గౌరవ పరిశ్రమల శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. "ఫిక్కీ" వారితో సమన్వయం చేసుకుని నూతనంగా వస్తున్న ఎస్సీ యువ పారిశ్రామికవేత్తలను ఎంకరేజ్ చేయాలని చొరవ తీసుకుంటున్నారు. ఎమ్‌టెక్ పూర్తి చేసుకున్న సివిల్ ఇంజనీర్లకు "న్యాక్" ద్వారా శిక్షణనిచ్చి అంబేద్కర్ జయంతి సందర్భంగా వారిని కాంట్రాక్టర్లుగా తీర్చి దిద్దడానికి ప్రభుత్వం గతంలో శ్రీకారం చుట్టింది. చాలా మందికి అందులో భాగంగా ప్రభుత్వం చేపట్టే పనుల్లో 25 నుండి 30శాతం పనులను దళిత కాంట్రాక్టర్లకు ఇస్తున్నారు. టిఎస్‌ప్రైడ్ కార్యక్రమం ద్వారా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా దళిత వర్గాల్లో ఉన్న పేదరికాన్ని అధ్యయనం చేసిన ప్రభుత్వం ఎస్సీలకు 101 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తునందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. తద్వారా చాలా మంది ఎస్సీ కుటుంబాలకు లాభం చేకూరుతోంది.

అంబేద్కర్ విగ్రహాల గురించి చెప్పుకోవాల్సిన అవసరం ఉంది. గతంలో నేను కూడా అంబేద్కర్ విగ్రహాల కమిటీలో మెంబర్‌గా పని చేస్తూ, చైనా మరియు మన దేశంలోని నాలుగు రాష్ట్రాలలో పర్యటించాము. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని హైదరాబాదు నగర నడిబొడ్డున, ట్యాంక్‌బండ్ పక్కన ఏర్పాటు చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. శంఖుస్థాపన కూడా చేయడం జరిగింది. ఇది ఐకానిక్ ప్రాజెక్టు. ఈ విషయంతో తొందరపడి ఆదరాబాదరాగా చేయొద్దు, ప్రపంచంలోని వారందరూ హైదరాబాదు నగరానికి వచ్చి అంబేద్కర్ గారి విగ్రహాన్ని చూసి వెళ్లే విధంగా అంటే, కేవలం తెలంగాణ రాష్ట్రానికే కాకుండా భారత దేశానికే తలమానికంగా ఏర్పాటు చేయాలని మా దళిత ఎమ్మెల్యేలందరం కలిసి ముఖ్యమంత్రిగారిని కోరడం జరిగింది. ఆ విషయంలో ప్రభుత్వం చాలా వేగంగా అడుగులు వేస్తోంది.

గతంలో యూసఫ్‌గూడాలో 1,550 చదరపు అడుగుల స్థలాన్ని సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్‌కి ముఖ్యమంత్రిగారు కేటాయించడం జరిగింది. రూ.21కోట్లు మంజూరు చేసి భవన నిర్మాణాన్ని పూర్తి చేసే బాధ్యతను అప్పజెప్పడం జరిగింది. సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ ద్వారా రాష్ట్రంలోని దళిత వర్గాలకు ఏ రకమైన కార్యక్రమాలు చేపట్టాలి, రాష్ట్రంలోని దళిత కుటుంబాలు దారిద్ర్య రేఖకు ఎగువగా రావాలంటే ఏం చేయాలనే విషయాల్లో ఎప్పటికప్పుడు అధ్యయనం చేసి ప్రభుత్వానికి తగిన సూచనలు చేయాల్సిందిగా గౌరవ ముఖ్యమంత్రిగారు సూచించడం జరిగింది. అది ఈరోజు ప్రారంభానికి సిద్ధంగా ఉంది. మల్లేపల్లి లక్ష్మయ్య గారి నేతృత్వంలో 25 అడుగుల అంబేద్కర్ గారి విగ్రహం ఆవిష్కరించడం కోసం సిద్ధంగా ఉంది. అది యావత్ భారతదేశంలోనే ఎత్తైనదిగా ఉంది. వీటన్నింటి దృష్ట్యా ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని మనం అర్థం చేసుకోవచ్చు. దళిత వర్గాలకు చేయాల్సిన కార్యక్రమాల విషయాల్లో దళిత వర్గాలకు తీసుకురావాల్సిన పథకాల విషయంలో ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో కృషి చేస్తోందో ఈ కార్యక్రమాల ద్వారా అర్థం చేసుకోవచ్చు. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారికి మరియు గౌరవ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, దళితుల సంక్షేమానికి సంబంధించి గౌరవ మంత్రి గారు ప్రతిపాదించిన డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్‌ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి డి. అనసూయ (ములుగు): అధ్యక్షా, నాకు మాట్లాడే అవకాశం ఇచ్చిన మీకు, మా సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈరోజు మనం భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్నటువంటి ఈ భారతదేశంలో అనేక కులాలు, మతాలు, జాతులుగా విభజించబడ్డ ఈ ప్రజల మధ్య సామాజిక, ఆర్థిక, రాజకీయ అంతరాలున్నటువంటి నేపథ్యంలో చాలా కులాలు ఆయా గ్రామాలకు దూరంగా అనేక రకాలుగా అణచివేత, వివక్షతతో పేదరికంలో మగ్గుతున్న పరిస్థితి ఉంది. ఈ సమాజానికి దూరంగానే అనేక తెగలు, జాతులు అటవీ ప్రాంతాల్లో సమాజానికి అందుబాటులో లేని విధంగా జీవిస్తున్న క్రమంలో, ఆనాడు జరిగిన ఉద్యమాలు కావచ్చు, డా.బి.ఆర్.అంబేద్కర్‌గారు కలలు కని ఆయా వర్గాలకు న్యాయం చేయడం కోసం భారత రాజ్యాంగంలో అనేక హక్కులను, అధికారాలను పొందుపరచి ప్రజల యొక్క జీవన ప్రమాణాలను మిగతా సమాజంతో సమానంగా జీవించేందుకు అనేక హక్కులు ఇవ్వబడ్డప్పటికీ, ఇన్నేళ్లు అయినా భారత రాజ్యాంగంలో నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ఈ పేదరికాన్ని, అసమానతలను, అవమానాలను, అంటరానితనాన్ని ఈనాటికీ దూరం చేసుకోలేకపోయాము. డా.బి.ఆర్.అంబేద్కర్‌గారు కన్న కలలను పూర్తిగా నెరవేర్చుకోలేని పరిస్థితి ఉంది.

మనం అనుకున్నట్టుగా పిండి కొద్దీ రొట్టె. అప్పుడు ఉన్నటువంటి ప్రజల జీవన ప్రమాణాలకు, స్థితిగతులకు, అవసరాలకు అనుగుణంగా బడ్జెట్ గాని, సంక్షేమ పథకాలు గాని క్రమంగా వస్తున్నప్పటికీ ఈ ఆధునిక కంప్యూటర్ యుగంలో కూడా ప్రభుత్వాలు ఉన్న పరిస్థితి దేశంలోని మారు మూల ప్రాంతాల ప్రజలకు తెలియదు. ప్రభుత్వ పథకాలు అందని గ్రామాలు, గూడాలు ఎన్నో ఉన్నాయి. ఈ మధ్య కాలంలో మన దగ్గర కులాల పేరు మీద, దళితుల మీద, మైనారిటీల మీద, మహిళల మీద, గిరిజనుల మీద అనేక రకాల దాడులు జరుగుతున్నందున వీటన్నింటిన్నీ గుర్తెరిగి ప్రస్తుత బడ్జెట్‌లో కేటాయింపులు చేసినప్పటికీ, ఆచరణలోకి వచ్చేసరికి సగానికి సగం మాత్రమే ఖర్చు చేసే పరిస్థితి ఏర్పడుతుంది.

నిన్న ముఖ్యమంత్రిగారు ఒక విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. సబ్ ప్లాన్ను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది. తదనంతరం వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఆ పేరును మార్చినప్పటికీ గతంలో జరిగిన లోపాలు ఇప్పటికీ జరుగుతున్నాయని చెప్పడానికి నాకు ఎలాంటి సందేహం లేదు.

2.40 మ. 5 సంత్సవరాల కాలంలో రూ. 56979 కోట్లు కేటాయిస్తే, అందులో 50 శాతం కూడా ప్రభుత్వం ఖర్చు చేయలేదు. ఖర్చు చేయకపోవడానికి కారణాలు ఏమిటి? రాష్ట్రంలో పేదరికం లేదా? ప్రజలకు అవసరాలు లేవా? ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారా? ఎస్సీ, ఎస్టీల జీవన ప్రమాణాలు అద్భుతంగా ఉన్నాయా అంటే అది కూడా లేదు ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు చేయాల్సిన అవసరం ఎంతో ఉందని ముఖ్యమంత్రిగారు నిన్న ఒప్పుకున్న సందర్భాన్ని మనం గుర్తు చేసుకోవాలి. ఎస్సీ, ఎస్టీ సబ్ప్లాన్కు సంబంధించిన నిధులను క్యారీఫార్వర్డ్ చేయాలని చెప్పారు కానీ అది జరగడం లేదు. ఆ ఫండ్ను తదుపరి ఆర్థిక సంవత్సరంలో చూపించడం లేదు. అది సవరించుకోవాల్సిన అవసరు ఉన్నది. చట్ట ప్రకారం ప్రతి సంవత్సరం ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో రెండు సమావేశాలను ఏర్పాటు చేసుకోవాలి అప్పుడు మాత్రమే ఫండ్స్ కరెక్ట్గా వినియోగించబడుతున్నాయా లేదా అనే విషయాన్ని మనం గ్రహించగలిగి, ఇంకా బెటర్గా ఫండ్స్ను ఖర్చుపెట్టగలుగుతాము. దళితుల జీవన ప్రమాణాలు పెరగాలంటే, ప్రభుత్వం ఇచ్చే పథకాల కోసం ఎదురుచూసే పరిస్థితి లేకుండా వారి చేతిలో ఉన్న భూమితో వచ్చే ఆదాయంతో బాగుపడడం కోసం దళితుల భూ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. గతం నుంచి దళితుల భూ పంపిణీ కార్యక్రమం ఉన్నది. టిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యంగా దీనిపైన దృష్టి సారించింది. మా సోదరుడు చెప్పిన విధంగా సుమారు 5వేల పైచిలుకు బడ్జెట్ ఎక్కువగా ఉన్నప్పటికీ, మూడు లక్షల భూమి లేని నిరుపేద ఎస్సీలు ఉన్నారని గుర్తించడం జరిగింది. 5 సంవత్సరాల కాలంలో సుమారు ఆరు లక్షలపై చిలుకు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉన్నది. బడ్జెట్ను పెంచి కేటాయించిన మొత్తం నిధులను ఖర్చుపెట్టాలని కోరుతున్నాను.

ఎస్సీ కార్పోరేషన్ నుంచి రుణాలు మంజూరు చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉన్నది. కానీ, బ్యాంకుల వద్దకు ఎస్సీ, ఎస్టీ ప్రజలు వెళితే వాళ్లకు గ్యారంటీలను ఇవ్వడం లేదు, ఏ లోన్లు తీసుకుందామన్నా ప్రక్కన పెట్టే పరిస్థితి ఉన్నది. చాలా మంది ఎస్సీ, ఎస్టీ ప్రజలు పూరి గుడిసెలలో నివసిస్తున్నారు. వారికి కేటాయించబోయే ఇండ్ల సంఖ్యను పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎస్టీలకు సంబంధించి ఐటిడిఏలు నిధుల లేమితో, కనీస మానిటరింగ్ లేని పరిస్థితుల్లో ఉన్నాయి. ఏజెన్సీ గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ఆనాడు కీర్తిశేషులు ఎస్.ఆర్.శంకరన్ గారి ఆలోచన మేరకు ఐటిడిఏలు, కార్పోరేషన్లు రావడం జరిగింది. ఐటిడిఏలల్లో ఏలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదు. ఏమైనా అడిగితే బడ్జెట్ లేదని చెబుతున్నారు. గతంలో ఎస్టీలకు సంబంధించి ఏ స్కీమ్ వచ్చినా ప్రతి శాఖల ద్వారా ఐటిడిఏలు పూర్తి బాధ్యత వహించే వారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ గారి ఆధ్వర్యంలో సమావేశాలు జరగాలి, కానీ, ఆ సమావేశాలను నిర్వహించడం లేదు. వచ్చిన ఫండ్స్ ఎక్కడకు వెళుతున్నాయో అర్థం కావడం లేదు. జవాబుదారితనం లేకుండా పోతుంది. ఐటిడిఏలను బలోపేతం చేయాలని కోరుతున్నాను.

ఎడ్యుకేషన్కు సంబంధించి, మూడవ తరగతి నుంచి ఏడవతరగతి చదువుకునే పిల్లలకు రోజుకు రూ.31లు, ఎనిమిదవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి చదువుకునే పిల్లలకు రూ.36లు మెస్ ఛార్జీలను ఇస్తున్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని మీ ద్వారా కోరుతున్నాను. గతంలో డిఎస్సీ ద్వారా టీచర్ల నియామకాలు జరపడం వల్ల స్థానిక యువతకు ఉద్యోగాలు వచ్చేవి. నేడు సిఆర్టిల పేరుతో విద్యావ్యవస్థను నడిపిస్తున్నారు. సిఆర్టిలను ఎప్పుడు ఉద్యోగాల నుంచి తొలగిస్తారో తెలియదు. ప్రతి సంవత్సరం కొంత మందిని తొలగించడం వల్ల వారి ఉద్యోగ భద్రతకు ప్రమాదం వాటిల్లుతుంది. సిఆర్టిలకు ఉద్యోగభద్రత కల్పించాలి. వారికి దాదాపు 15 నెలలు నుంచి జీతాలు చెల్లించలేని పరిస్థితి ఉన్నది. రెగ్యులర్గా వారికి జీతాలు చెల్లించే విధంగా

చూడాలని కోరుతున్నాను. కంటిన్‌జెంట్ వర్కర్లు, ఔట్‌సోర్సింగ్ వర్కర్లు వంటలు చేస్తున్నారు. వారు చిన్నచిన్న కూలీ కుటుంబాల వాళ్లు కాబట్టి, వాళ్ల జీతాలు పెండింగ్‌లో ఉన్నందున ఇబ్బందికరమైన పరిస్థితుల్లో ఉన్నారు. పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రాష్ట్ర విభజన సందర్భంగా గిరిజన విశ్వవిద్యాలయం తెలంగాణకు రావడం జరిగింది. ములుగులో ఇస్తామని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఒప్పుకున్నాయి. గత ఎన్నికల సందర్భంలో ఈ సంవత్సరం తరగతులు కూడా నిర్వహిస్తామని చెప్పారు. ఇప్పటి వరకు ఆ ప్రస్తావన లేదు. ఈ విషయం గురించి ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నర్సింగ్ విద్య, మెడికల్, ఇంజనీరింగ్ విద్యను అందుబాటులోకి తేవాలని కోరుతున్నాను. గతంలో ఉన్న యూత్ ట్రైనింగ్ సెంటర్లు నడుస్తున్నాయి కానీ, అవి ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో మానిటరింగ్ చేయబడుతున్నాయి. గిరిజన యువతకు వివిధ వృత్తి నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి కలిగించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

గిరిజన ప్రాంతాల్లో పోడుభూముల సమస్య ఉన్నది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ అయిన అదిలాబాద్ నుంచి ఖమ్మం జిల్లా వరకు గత కొన్ని రోజులుగా అటవీశాఖ అధికారుల దాడులకు ఇబ్బందికి గురవుతున్నారు. వర్షం వస్తే అందరూ పంటలు వేసుకొని సంబరాలు చేసుకుంటే, ఫారెస్ట్ అధికారులు వచ్చి దాడులు చేస్తారేమో అన్న భయంలో గిరిజన ప్రజలు విత్తనాల పండగలు చేసుకోవాల్సింది పోయి, భయంతో పారిపోయే పరిస్థితి వస్తున్నది. నిన్న ముఖ్యమంత్రిగారు కూడా స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇప్పటి వరకు మూడుసార్లు అసెంబ్లీ వేదికగా చెప్పడం జరిగింది. రైతుబంధు, రైతు బీమాను గిరిజనులకు అందించి గిరిజన రైతు వ్యవసాయాన్ని బలోపేతం చేసే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

గిరిజన ప్రాంతాల్లో 5వతరగతి వరకు ఉన్న గురుకుల పాఠశాలను పదవ తరగతి వరకు అప్‌గ్రేడ్ చేయాలి. ఆశ్రమ హైస్కూల్స్‌కు అటాచ్డ్ ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలను డెవలప్ చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. హాస్టళ్లల్లో ఉన్న విద్యార్థులకు వైద్యం అందుబాటులో లేక ఇబ్బంది పడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎఎన్.ఎమ్‌లను నియమించారు. ఈ ప్రభుత్వంలో నియమించలేదు. ఎస్సీ, ఎస్టీ, బిసీ, మైనారిటీ అన్ని హాస్టళ్లల్లో అమ్మాయిల కోసం ప్రత్యేకంగా ఎఎన్.ఎమ్‌లను నియమించి వారికి తగిన పారితోషకం ఇవ్వాలి. లేడీ పి.టీలను నియమించాలి.

గిరిజన యువతకు ఇచ్చే నిత్యావసర వస్తువులు, హాస్టళ్లకు సరఫరా చేసే ఆహార వస్తువులను జి.సి.సి వాళ్లు ఇస్తారు. జి.సి.సి. అంటే గిరిజన ఆర్థిక ఆహార సామాగ్రిని సమకూర్చే వ్యవస్థ. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మూడు జి.సి.సి. పోస్టులు వెళ్లిపోయాయి. తెలంగాణ రాష్ట్రంలో జి.సి.సి.కి సంబంధించి ఆఫీసు కానీ వ్యవస్థకానీ బలోపేతం కాలేదు. అటవీ ప్రాంతంలో గిరిజనులు సేకరిస్తున్న అటవి ఉత్పత్తుల సేకరణ కార్యక్రమం ఉండేది. ఫారెస్ట్ అధికారులు పర్మిట్ ఇవ్వకపోవడంతో మైనర్ అటవీ ఉత్పత్తుల సేకరణ జరగడం లేదు, ఆ విషయంలో కూడా ఇబ్బంది లేకుండా చూడాలని కోరుతున్నాము.

2.50 మ. హాస్టల్స్‌కు సరఫరా చేస్తున్న నిత్యావసర వస్తువుల సమకూరుస్తున్నప్పటికీ వాటి బిల్లుల చెల్లింపులు ఏడెనిమిది నెలలుగా పెండింగ్ ఉండటం వలన ఇబ్బంది పడుతున్నారు. దానికి సంబంధించిన ఆఫీస్ గాని, సేల్స్ డిపోలు గాని, వారికి సంబంధించిన ప్రమోషన్స్ గాని ఇలా అనేక సమస్యలతో జీసిసి ఇబ్బంది పడుతోంది. జీసిసిని బలోపేతం చేసి, మారుమూల గ్రామాలలో గిరిజనులకు ఇవ్వాల్సిన నిత్యావసర వస్తువులు మరియు అక్కడి ప్రజలు సేకరిస్తున్న అటవీ ఉత్పత్తులు, అటవీ అధికారుల నుండి వారికి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అంతకుముందు ట్రైకార్ లోన్స్, హార్టీకల్చర్, ఫిషరీ ఇవన్నీ ఐటిడిఏ ద్వారా గిరిజనులకు అందుబాటులోకి తీసుకొచ్చినవి. ఇప్పుడు అవన్నీ లేనటువంటి పరిస్థితి ఉంది. వాటిని యథావిధిగా కొనసాగించాలని కోరుతున్నాను. అంతేకాదు ఎకనామికల్ సపోర్ట్ స్కీమ్ కూడా లేదు.

ఈసారి మైనారిటీల కోసం కేటాయించిన బడ్జెట్‌లో గాని, మైనారిటీ కార్పొరేషన్ లోన్స్‌కు సంబంధించి గాని ప్రభుత్వం భారీగా కోత విధించింది. వారికిచ్చిన 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. దానికి మీరు కమిటై ఉన్నారా? లేదా వెనక్కి తగ్గారా అనేది తెలియజేయవలసిన అవసరముంది. ఈరోజు లక్ష నుండి రెండు లక్షల రూపాయల వరకు ఉన్న మైనారిటీ లోన్స్ కోసం 84,000 వేల మంది దరఖాస్తు చేసుకుంటే, కేవలం 4,000 మందికి మాత్రమే లబ్ధి చేకూర్చడం జరిగింది. వారికోసం కేటాయించిన బడ్జెట్‌లో 64 శాతం కూడా ఖర్చు పెట్టలేదనే వివరాలు కరీం అన్సార్ అనే మేధావి బయటికి తీసుకురావడం జరిగింది. వాటి గురించి ఆలోచించాల్సిన అవసరం ఉంది. వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన ల్యాండ్ రికార్డ్ రూమ్ దాదాపు 2015వ సంవత్సరంలో సీజ్ చేస్తే, ఇప్పటి వరకు కూడా ఓపెన్ చేయలేదు. మరి ఆ విషయాన్ని కూడా ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను.

మహిళలు మరియు చిన్నారులపై అత్యాచారాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. చిన్న పసిపాప నుంచి 90 ఏళ్ల ముసలమ్మ వరకు భద్రత లేకుండా భయంతో బ్రతకాల్సిన పరిస్థితి వస్తోంది. అందుకోసం 'షీ టీమ్స్'ను జిల్లాలలో కూడా ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్‌లో ఉన్న మాట వాస్తవమే కాని పల్లెల్లోకి ఇంకా అందుబాటులోకి రాలేదు. ఈనాడు వరంగల్ నగర నడి బొడ్డున పోలీస్ స్టేషన్ కూత వేటు దూరంలో తల్లి ఒడిలో ఉన్న పసిపాపనే అత్యాచారం చేసి, హత్య చేయబడిన సంఘటన గురించి మీకు తెలుసు. నేను చెప్పేది ఏమంటే, సత్వర శిక్షలు ఉంటేనే, ఇటువంటి వాటిని నివారించగలుగుతాం. కానీ మేము ఏదైనా లాబీయింగ్ చేసుకోగలుగుతాం లేదా ఇంకో రూపంలోనైనా శిక్ష నుంచి తప్పించుకోగలుగుతామంటే, ఇవి యథేచ్ఛగా పెరుగుతాయి. కాబట్టి వాటిని నివారించవలసిన అవసరముంది. మహిళలకున్న అవసరాలను దృష్టిలో పెట్టుకొని, వృత్తి నైపుణ్య కేంద్రాలు పెట్టి, ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- తొందరగా పూర్తి చేయండి.

శ్రీమతి డి. అనుసూయ:- ఈరోజు అంగన్‌వాడీ కేంద్రాల భవనాలన్ని పాతపడి శిధిలావస్థలో ఉన్నాయి. కొత్త కేంద్రాలు లేవు. పిల్లల్లో పౌష్టికాహార లోపం, గర్భిణీ స్త్రీలలో రక్తహీనత సమస్యలున్న తరుణంలో విస్తృతంగా అంగన్‌వాడీ కేంద్రాలను పెంచడంతోపాటు పాత భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మించాల్సిన అవసరముందని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గతంలో ప్రభుత్వం ముస్లింలకు సంబంధించి హజ్‌యాత్రను ఎలాగైతే చేస్తుందో, అదేవిధంగా క్రిస్టియన్లకు కూడా జెరూసలేం యాత్రకు ఆర్థికసాయం చేస్తామని సిఎంగారు హామీ ఇచ్చారు. మతం మారిన దళిత సోదరులకు ఎస్సీ హోదా కల్పించవలసిన అవసరముంది. చాలా చోట్ల వారి మీద దాడులు జరుగుతున్నాయి. స్మశాన వాటికలు మరియు 3 శాతం రిజర్వేషన్ విషయంలో మీరు హామీలు ఇచ్చారు. మారుమూల గ్రామాలలో ఉన్న ప్రజలకు కలిగే రకరకాల ఇబ్బందులను ప్రభుత్వం అరికట్టాల్సిన అవసరముంది.

బిసి వెల్ఫేర్‌కు సంబంధించి ఎంబిసిలకు బడ్జెట్‌లో రూ.1,000 కోట్లే కేటాయించడం వలన వారికి ఏ మూలకు కూడా సరిపోయే పరిస్థితి లేదు. బిసిలకు కార్పొరేషన్ లోన్స్ విషయంలో కూడా ఇబ్బంది పడుతున్నారు. ఈరోజు రైతు బజారులను విస్తృతపరచడంతోపాటు వారి దగ్గర ఉన్న గొర్రెలు, చేపలకు మార్కెట్ కోసం రైతు బజారులతో అనుసంధానం చేయవలసిందిగా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మహిళలకు సంబంధించి నిన్నటి వరకు మంత్రులు లేరు. ఇప్పటి వరకు కమీషన్ కూడా రాలేదు. వెంటనే మహిళా కమీషన్‌ను ఏర్పాటు చేయవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

నిన్న గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక విషయం గురించి మాట్లాడారు. గ్రామాలలో ఉన్న వారి రిజర్వేషన్‌ల అమలులో రకరకాల అంతరాలు, అపోహలు, అసమానతలున్న నేపథ్యంలో లంబాడ గిరిజన ఆదివాసిలకు సంబంధించిన సమస్య మన రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉంది. దానియొక్క వాస్తవాలను వెలికి తీసి సమస్యలను సామరస్యంగా పరిష్కరించడానికి గాను వెంటనే ఒక కమీషన్‌ను వేసి

అక్కడున్న అంతరాలు, అపోహలను తొలగించి, అందరికీ రిజర్వేషన్ ఫలాలు అందే విధంగా చొరవ తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. నేను ఇప్పటి వరకు అన్నీ ప్రజలకు సంబంధించిన సమస్యల గురించే చెప్పాను. ఎక్కడా కూడా పొలిటికల్ కామెంట్ వారిమీద చేయలేదు. అయినా కూడా మమ్మల్ని పదే పదే కూర్చోమనడం కరెక్ట్ కాదు సార్.

మిస్టర్ స్పీకర్:- ఎంఐఎం పార్టీ సభ్యులకు ఎంత సమయం ఇచ్చానో, అంతకంటే ఎక్కువ సమయం మీకు ఇచ్చాను.

శ్రీమతి డి. అనసూయ:- అధ్యక్షా, పోడు భూములకు సంబంధించి తగిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ఇచ్చిన హామీలు కార్యరూపం దాల్చాలి. మా నియోజకవర్గంలో గాని, ఇటు గోదావరి పరీవాహక ప్రాంతంలో ఉన్న మంథని నుండి అటు ఆదిలాబాద్ వరకు మేము నిత్యం ఇబ్బందులు పడుతున్నాం. అటవీ అధికారులు ఒక బోరు వేయనివ్వడం లేదు. కరెంటు కూడా తీసుకోనివ్వడం లేదు, ప్రభుత్వం అనుమతి ఇచ్చిన ఒక కిలోమీటర్ రోడ్డును కూడా వేయనివ్వకుండా ఆటంకాలు సృష్టిస్తుంటే మరి ఎక్కడికి వెళ్లి చెప్పుకోవాలి? అభివృద్ధి ఎలా జరుగుతుందని ఈ సందర్భంగా మేము ప్రశ్నిస్తున్నాం. ప్రభుత్వం వెనువెంటనే ఈ వర్గాలకు న్యాయం జరిగే విధంగా చొరవ తీసుకోవాలి. ఎస్సీ, ఎస్టీ ఎంఎల్ఏలతో కమిటీ వేసి నిధుల వినియోగంలో జరిగిన లోటుపాట్లను బయటికి తీయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ రమావత్ రవీంద్ర కుమార్:- అధ్యక్షా, ఈరోజు ఎస్టీ వెల్ఫేర్ పద్దుల మీద మాట్లాడే అవకాశం కల్పించిన మీకు ముందుగా ధన్యవాదాలు. తెలంగాణ రాష్ట్రంలో రెండు రకాలైన గిరిజన ప్రాంతాలున్నాయి. ఒకటి మైదాన ప్రాంతంలో నివసించే గిరిజనులు, రెండు ఏజెన్సీ ప్రాంతంలో నివసించే గిరిజనులు. 2011 జనాభా లెక్కల ప్రకారం 31,78,000 మంది ఉన్నట్లుగా మన పద్దులో చూపించారు. 2018వ సంవత్సరం వేసుకుంటే యావరేజ్‌గా 40 లక్షల మంది గిరిజనులు మన తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్నారు. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో గిరిజనుల జనాభా 6.99 శాతం ఉంటే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 9.08 శాతం ఉంది. కాబట్టి రిజర్వేషన్లు పెంచాలని గౌరవ ముఖ్యమంత్రిగారికి, గిరిజన శాసన సభ్యులకు, బయట మా గిరిజన మేధావులందరి దృష్టికి తీసుకెళ్లిన దరిమిలా రాష్ట్ర శాసనసభలో ఒక తీర్మానాన్ని ప్రవేశ పెట్టి కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది. అందుకు కేంద్రప్రభుత్వం రిజర్వేషన్లు పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని చెప్పింది. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం క్యాబినెట్ తీర్మానాన్ని ఆమోదించలేదు.

3.00 మ. గిరిజనులు పెరిగిన జనాభా ప్రాతిపదికన ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో మా రిజర్వేషన్లు కావాలని మన రాష్ట్రంలో చాలా పెద్దఎత్తున విద్యార్థులు, ఉద్యోగులు మరియు మేధావులు అలోచన చేస్తున్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తరఫున కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి పెంచి రిజర్వేషన్ సాధించే విషయాన్ని అలోచించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా, 2019-20 సంవత్సరపు బడ్జెట్‌లో గిరిజన సంక్షేమ శాఖకు 7135,80,00,000 రూపాయలు గిరిజన పద్దు క్రింద కేటాయించడం జరిగింది. 2016-17వ సంవత్సరంలో 6,171 కోట్ల రూపాయలు, 2015-16వ సంవత్సరంలో 5,035 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. అర్థిక మాంద్యం ఉన్నా కూడా గిరిజన బిడ్డలను ఆదుకోవాలి, వారి సంక్షేమానికి కోత పెట్టకూడదనే ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ బడ్జెట్‌లో 7135,80,00,000 రూపాయలు కేటాయించినందుకు వారికి గిరిజనుల తరఫును రాష్ట్ర ప్రభుత్వానికి గౌరవ ముఖ్యమంత్రిగారికి, గిరిజన శాఖమంత్రి వర్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గిరిజనుల వికేంద్రీకరణలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతమున్న 33 జిల్లాల ను విభజించినప్పుడు షెడ్యూల్డ్ ప్రాంత జిల్లాలు 9 ఉన్నాయి. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు గిరిజనుల మొత్తం ఉప తెగలను కలుపుకుంటే దాదాపు 32 ఉప తెగల గిరిజనులు నివసిస్తున్నారు. రకరకాల తెగలతో, వివిధ ప్రాంతాలతో, విభిన్నమైన బాషలతో నివసించే తెలంగాణ రాష్ట్ర గిరిజనులకు మన రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తరువాత నూతనంగా ఆర్థిక మద్దతు ఇచ్చే పథకాలు,

మెరుగైన విద్య, డ్రైవర్ ఎంపవర్‌మెంట్ పథకం, రూరల్ ట్రాన్స్‌పోర్ట్, అదనపు సౌకర్యాల కల్పన, ప్రధానంగా విద్యపై ప్రత్యేకమైన దృష్టిని సారించి గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున కృషి చేస్తోంది.

గిరిజన విద్యార్థులకు పోస్ట్‌మెట్రిక్ ఉపకార వేతనాలతోపాటు, అంబేద్కర్ ఓవర్సీస్ పథకం ద్వారా విదేశాల్లో చదువుకునే ఔత్సాహికులైన గిరిజన విద్యార్థుల ఉన్నత విద్య కొరకు ఒక్కొక్కరికి 20 లక్షల రూపాయలు చొప్పున కేటాయించి వారి అభివృద్ధి కొరకు ప్రభుత్వం పని చేస్తోంది. గిరిజన విద్యాలయాల్లో హాస్టల్స్‌లో గతంలో ముక్కిపోయిన బియ్యంతో, తెల్లని పురుగులు, కనీసం నీళ్ల చారులో పురుగులన్నీ పైకి తేలి భోజనాలు కూడా చేయలేని పరిస్థితి ఉండేది. తద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా లేకుండా చదువుపై శ్రద్ధ లేకుండా చాలా మంది విద్యార్థులు ఇబ్బంది పడేవారు. కానీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు పిల్లల చదువుతోపాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడాలనే ఆలోచనతో అన్ని హాస్టల్స్‌లలో సన్న బియ్యంతో బ్రహ్మాండమైన భోజనాన్ని ఏర్పాటు చేసి గిరిజన విద్యార్థులను ఆదుకుంటున్న విషయాన్ని మనమందరం గమనించాలని.

అదే విధంగా లంబాడి, కోయ, గోండు ఇతర ఉప కులాలకు సంబంధించిన వారందరూ వివిధ సాంప్రదాయాలతో, వివిధ భాషలతో, వివిధ పండుగలతో వారి యొక్క కుల ఆచారాలను చేసుకునే పరిస్థితుల్లో, గిరిజన సంస్కృతిని విస్తృత పరచడానికి గిరిజన మ్యూజియం నిర్మాణాలు చేసి తెలంగాణ రాష్ట్రంలోనే గాక భారతదేశంలో గిరిజనుల యొక్క సంస్కృతిని కూడా గొప్పగా మన ప్రభుత్వం చాటి చెబుతున్నది.

గత అనేక సంవత్సరాలుగా సమైక్య ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పటి నుంచి గిరిజనులందరు తండాలు, గూడాలు, గ్రామ పంచాయతీలు కావాలని, మా తండాల్లో, మా గూడాల్లో మేమే పరిపాలన చేయాలనే పెద్ద నినాదంతో ఉద్యమాలు చేస్తుంటే, గౌరవ ముఖ్యమంత్రిగారు ఎన్నికల ముందు మాట ఇచ్చినట్లుగా తండాలను, గూడాలను గ్రామ పంచాయతీలుగా మార్చారు. ఈ రోజు తండాల్లో గిరిజనులే సర్పంచులుగా గ్రామ పరిపాలన చేస్తూ, రాజకీయ పరంగా ముందుకు పోతున్న విషయాన్ని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి గిరిజనుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఎప్పుడైనా వానా కాలంలో ఏజెన్సీ ప్రాంతాల్లో, గిరిజన తండాల్లో నీటి సమస్యతోపాటు, అకాల వర్షాలతో పాటు, కొండలు గుట్టల నుంచి వచ్చే నీళ్లను తాగి మలేరియా జ్వరాలు, అతిసార వ్యాధులతో ఇబ్బందులు పడే పరిస్థితులు ఉన్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచనలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా 40 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసి "మిషన్ భగీరథ' ద్వారా ప్రతి తండాకు, గూడానికి, ప్రతి ఇంటికి నీళ్లు ఇచ్చి విష జ్వరాలు బారిన పడకుండా మంచి స్వచ్ఛమైన నీళ్లను అత్యధికంగా గిరిజన తండాల్లో, గూడాలలో వాడుకునే గొప్ప అవకాశాన్ని గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కల్పించిన విషయాన్ని మనం గమనించాల్సిన అవసరం ఉంది.

నోడల్ ఏజెన్సీలను ఏర్పాటు చేసి రాష్ట్ర బడ్జెట్‌లో గిరిజన జనాభా 9.8 శాతం ప్రాతిపదికకు అనుగుణంగా గిరిజనులకు ప్రత్యేక అభివృద్ధి నిధి ఏర్పాటు చేసి, విద్య, వైద్యం, వ్యవసాయం అన్ని రంగాల్లో ముందుకు పోవడానికి, కేటాయించిన నిధులను ఆ సంవత్సరమే ఖర్చు కాకపోతే తరువాతి సంవత్సరంలో ఖర్చు చేసే విధంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి తెలంగాణ రాష్ట్ర గిరిజనులంతా కూడా చాలా సంతోషంగా ఆ కార్యక్రమాలను వాడుకుంటున్నారు. అదేవిధంగా గిరిజనులకు సంబంధించిన విద్యా అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటికే అనేక రకాలుగా ఖర్చు చేస్తున్నది. తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ విద్యాభివృద్ధి కొరకు పదవ తరగతి వరకు పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఒక విధంగా, ఇంటర్మీడియెట్, డిప్లొమా కోర్సులు, పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అనేక విధాలుగా ఖర్చు చేస్తోంది.

అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రీ మెట్రిక్ చదువుకు సంబంధించిన పాఠశాలలు 136, పోస్టు మెట్రిక్ కళాశాలలు దాదాపుగా 163 ఉన్నాయి. ఆశ్రమ పాఠశాలలు 326

ఉన్నాయి. అదేవిధంగా కెవివి పాఠశాలలు దాదాపుగా 1426 పాఠశాలలు తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్నాయి. వీటి నిర్వహణ కొరకు మన రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో దాదాపుగా 478 కోట్ల రూపాయలు ఖర్చు కొరకు ప్రతిపాదించడం జరిగింది. గిరిజనుల అవశ్యకతను గుర్తించి గౌరవ ముఖ్యమంత్రిగారు దార్శనికతతో గిరిజన విద్యార్థులు బాగా చదువుకోవాలని గొప్ప నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషం.

3.10 మ. అదే విధంగా తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ విద్యా సంస్థల సొసైటీ ద్వారా ఏవైతే గురుకుల పాఠశాలలను పెద్దఎత్తున మన తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభం చేశామో అందులో దాదాపు 183 పాఠశాలల్లో సుమారుగా 59900 మంది అంటే దాదాపుగా 60 వేల మంది విద్యార్థులు ఒక్క గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విషయాన్ని మన తెలంగాణ విద్యార్థులందరూ గమనించాలి. 24 రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయి. 59 ఇంటర్మీడియట్ కాలేజీలున్నాయి. 22 రెసిడెన్షియల్ డిగ్రి కాలేజీలున్నాయి. 29 మినీ గురుకులాలు, 16 ఏకలవ్య మోడల్ స్కూల్స్ ఉన్నాయి. వివిధ పేర్లతో గురుకుల సొసైటీల ద్వారా గిరిజన పిల్లల విద్యాభివృద్ధి కొరకు మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెటులో దాదాపు రూ. 304 కోట్లు కేటాయించి, విద్య ప్రాధాన్యతను గుర్తించి ముందుకు పోతున్న విషయాన్ని మనం గమనించాలి.

చదువుకున్న విద్యార్థులకు టెక్నికల్‌గా వారి వృత్తి నైపుణ్యాలు పెంచడం కోసం తెలంగాణ రాష్ట్రంలో 18 యూత్ ట్రెయినింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి, అనేక రకాలుగా గిరిజన విద్యార్థులను ముందుకు తీసుకుపోతున్న విషయాన్ని మనందరమూ గమనించాలి. గిరిజనులకు విద్య మాత్రమే కాకుండా వారి సామాజిక భాగస్వామ్యాన్ని పెంచాలనే ఆలోచనతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక గిరిజన మహిళలతో స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేసి, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మహిళలను పెద్ద ఎత్తున రాజకీయంగా చైతన్య పరచడంతోబాటు స్వయం ఉపాధి పథకాలలో ముందుకు తీసుకుపోవడానికి పెద్దఎత్తున పని చేస్తున్న విషయాన్ని మనం గమనించాలి.

ఐటిడిఏ ప్రాంతంలో అమలవుతున్న అనేక పనులను గుర్తు చేసుకోవలసిన అవసరం ఉంది. ఐటిడిఏ/ఏజెన్సీ ప్రాంతంలో ఎవరైతే ఔత్సాహికులైన చిన్న చిన్న కాంట్రాక్టర్లు ఉన్నారో వాళ్లందరికీ ఐటిడిఏల ద్వారా పది లక్షల వరకు నామినేషన్ మీద కాంట్రాక్టులు చేసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది. గిరిజన కాంట్రాక్టర్లను ప్రోత్సహించడం కోసం, వారి ఆర్థిక స్వావలంభన పెంపొందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాన్ని మనం గమనించవలసిన అవసరం ఉంది.

ఈనాడు తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా కళ్యాణలక్ష్మి పథకం ద్వారా మన రాష్ట్రంలోని గిరిజన ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం చేయడం జరుగుతోంది. మన రాష్ట్రంలోని పేద గిరిజనులు ఆడపిల్ల భారం అని భావించే ఈరోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా అత్యధికంగా గిరిజన మహిళలు లబ్ది పొందతున్న అంశాన్ని గమనించాలి. కులాంతర వివాహాలను చేసుకుంటున్న ఎస్సీ, ఎస్టీ, నిమ్న కులాల వారికి ప్రోత్సాహకాలు అందిస్తున్న విషయాన్ని గమనించాలి. ఏజెన్సీ ప్రాంతంలోని జిసిసి ద్వారా గిరిజనులు సేకరించిన అటవీ ఉత్పత్తులు కానీ, వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసి సరైన ధర వచ్చేలా, వారికి న్యాయం జరిగేలా చూస్తూ, ఈ రాష్ట్రంలో గిరిజన రైతాంగాన్ని ఆదుకునే ఒక గొప్ప కార్యక్రమాన్ని మన ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ జిసిసికి సంబంధించి మూడు డివిజన్ ఆఫీసులు, 300 శాశ్వత డిపోలు, 176 సబ్ డిపోల ద్వారా గిరిజనులకు సంబంధించి వ్యవసాయోత్పత్తులతోబాటు అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేయడం, అమ్మడం అన్నది ఒక గొప్ప కార్యక్రమంగా మనం భావించవలసిన అవసరం ఉంది. చదువుకున్న వారికి, నైపుణ్యం గల పేద గిరిజనులను ఆర్థికంగా ఆదుకోవడానికి ట్రైకార్ ద్వారా ఋణాలు అందించే ఒక గొప్ప కార్యక్రమాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది.

గతంలో ఐటిడిఏలు కేవలం ఏజెన్సీ ప్రాంతంలోనే తప్ప మైదాన ప్రాంతంలో లేవు. మైదాన ప్రాంతంలోని గిరిజన ఎమ్మెల్యేలుగా మేము ముఖ్యమంత్రి గారి దగ్గరకి వెళ్లి, మైదాన ప్రాంతంలో కూడా ఐటిడిఏలను ఏర్పాటు చేయాలని

కోరితే, వెంటనే స్పందించి 24 జిల్లాలకు సంబంధించి ఐటిడిఏలను ఏర్పాటుచేసి, బ్రహ్మాండంగా హైదరాబాదులో ఒక ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేసి, గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయాన్ని మనం గమనించవలసిన అవసరం ఉంది. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చాలా చేస్తున్నది. ఇంకా కొన్ని చేయవలసిన అవసరం ఉంది. కావున తమరి ద్వారా కొన్ని సూచనలు రాష్ట్ర ప్రభుత్వానికి చేయడానికి మీముందుకు వచ్చాను.

ఔత్సాహికులైన గిరిజనులలో కొంత మంది ఇండస్ట్రియల్ లోన్స్ పొంది ఉన్నారు. కానీ వాటికి సంబంధించిన మార్జిన్ మనీ, సబ్సిడీ డబ్బులు చాలా రోజుల నుంచి రాకపోవడం వల్ల, బ్యాంకుల్లో అప్పులు తీసుకొచ్చిన వారు కొంత ఇబ్బంది పడుతున్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన మంత్రిగారు దీని మీద ఒక ఆలోచన చేసి, ఎవరైతే గతంలో పరిశ్రమల కోసం లోన్లు పొందారో వారికి మార్జిన్ మనీ, సబ్సిడీ మనీ వెంటనే రిలీజ్ అయ్యేటట్లు అధికారులను ఆదేశించవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను. మైదాన ప్రాంతంలోని ఐటిడిఏలకు అత్యధిక నిధులు కేటాయించి, మైదాన ప్రాంత గిరిజనులను ఆదుకోవలసిన అవసరం ఉందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

వీకర్ సెక్షన్స్ స్టేట్‌గా పిలవబడుతున్న ఈ రాష్ట్రంలో, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలకు సంబంధించిన రాష్ట్రంగా భావించే ఈ రాష్ట్రంలో గిరిజనులకు సంబంధించిన ఔత్సాహికులైన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి ట్రైబల్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఆ కార్పోరేషన్‌లో 75 శాతం వరకు గిరిజనులే ఉద్యోగులుగా ఉండేలా ఏర్పాటు చేస్తే గిరిజనులకు కొంత మేలు జరుగుతుందని తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. మొట్టమొదట తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 18.10.2014 నాడు ట్రైబల్ అడ్వయిజరీ కౌన్సిల్ సమావేశం జరిగిన సందర్భంలో ఈ విషయంపై గౌరవ ముఖ్యమంత్రి గారు మాట ఇచ్చి ఉన్నారు కాబట్టి మంత్రిగారు ఈ విషయాన్ని మళ్లీ గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి, ట్రైబల్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పోరేషన్‌ను ఏర్పాటు చేస్తే చాలా మంది గిరిజనులకు లబ్ధి చేకూరుతుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు మంచి హృదయంతో ఆరోజు హామీ ఇచ్చినందున ట్రైబల్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయాలని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

ఎవరైతే రాష్ట్రంలో ఇండస్ట్రీస్ ఏర్పాటు చేసుకుంటారో వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రియల్ పాలసీ కింద భూములను నామమాత్ర ధరలతో అలాట్ చేస్తుంది. ఔత్సాహికులైన గిరిజనులు ఎవరైనా పరిశ్రమలు పెట్టడానికి ముందుకు వస్తే, వారికి కూడా అదే విధంగా భూములు అలాట్ చేస్తే బాగుంటుందని గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మన రిజర్వేషన్ల పెంపుదల కోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాము. అది ఎప్పటికి వస్తుందో అర్థం కాని పరిస్థితి ఉంది. ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్స్ ఏర్పాటు చేయడానికి మంత్రిగారు గౌరవ ముఖ్యమంత్రి గారితో మాట్లాడి ఆలోచన చేస్తే, దాని ద్వారా గిరిజనులు లబ్ధి పొందడానికి అవకాశం ఉంటుంది.

అన్నిటికంటే ముఖ్యంగా ఈరోజు అన్ని ప్రభుత్వ శాఖలలో బ్యాక్‌లాగ్ పోస్టులు ఉంటున్నాయి. అలాంటి బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి సంబంధించి ఎప్పటికప్పుడు గౌరవ మంత్రివర్యులు అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి, ఏయే డిపార్టుమెంట్లలో ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులున్నాయో రివ్యూ చేసి, వాటన్నింటినీ గిరిజన సోదరులతో భర్తీ చేయాలని సూచిస్తున్నాను. ఈరోజు గురుకుల పాఠశాలలు వచ్చాయి, రెసిడెన్షియల్ స్కూల్స్ వచ్చాయి, మినీ గురుకుల పాఠశాలలు ఉన్నాయి. చాలా పాఠశాలల్లో గిరిజన విద్యార్థులు చదువుకోవడం జరుగుతోంది. అయితే కొన్ని పాఠశాలలకు పక్కా భవనాలు లేవు. రెంటల్ బిల్డింగులలో కొన్ని, కోళ్ల ఫారాలలో కొనసాగుతున్నాయి. దాని వల్ల ఇబ్బందికి గురవుతున్న పరిస్థితుల్లో పిల్లలు ఉన్నారు. కాబట్టి కొత్తగా ఏర్పాటు చేసిన ఈ పాఠశాలలకు పక్కా భవనాల నిర్మాణం కోసం ఆలోచన చేయాలని కోరుతున్నాను.

దేవరకొండ నియోజకవర్గం గురించి గౌరవ మంత్రి వర్యులకు బాగా తెలుసు. అక్కడ మైదాన ప్రాంతానికి

సంబంధించిన గిరిజనులు చాలా రోజులుగా తమ ఆడ శిశువుల అమ్మకాలకు పాల్పడుతున్నారనే ఒక అపవాదు ఉంది. కాబట్టి దేవరకొండ నియోజకవర్గంలో ఈ గిరిజన ఆడపిల్లల అమ్మకాల నిరోధానికి, వాళ్లను కాపాడడానికి మన గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఒక ప్రత్యేక ప్యాకేజీ ఏర్పాటు చేసి, అక్కడ పేదరికంలో ఉండే వారిని ఆదుకోవడానికి మంత్రిగారు ఆలోచన చేయాలని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను.

3.20 మ. దేశమంతటా ఆర్థిక మాంద్యమున్నప్పటికీ గౌరవ ముఖ్యమంత్రిగారు గిరిజనుల మీద ఉన్న ప్రేమతో అటు ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులు, ఇటు మైదాన ప్రాంతంలోని గిరిజనులందరూ అభివృద్ధి చెందాలి, వీరికి విద్య, వైద్యం, వ్యవసాయం వంటి రంగాలలో ఎక్కడా వెనుకబడి ఉండకూడదనే ఉద్దేశంతో గిరిజన సంక్షేమ శాఖకు 7 వేలా 135 కోట్ల 80 లక్షల రూపాయల నిధులను కేటాయించినందుకు తెలంగాణ రాష్ట్ర గిరిజనుల తరఫున గౌరవ మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి నేను మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ రేగా కాంతారావు (పినపాక):- అధ్యక్షా, పద్దులపై జరిగే చర్చలో మాట్లాడేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు ముందుగా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ గిరిజన సంక్షేమంపై మూడు, నాలుగు అంశాలను ఈ సందర్భంగా ప్రస్తావిస్తానని తెలియజేసుకుంటూ గత ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ ఆ పథకాలు ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికి పెద్దగా దోహదపడనందున వెనుకబాటుతనం గానీ పేదరికం గానీ అదే విధంగా కొనసాగుతున్నదని తెలియజేస్తున్నాను. ముఖ్యంగా రిజర్వేషన్‌లకు గానీ చట్టాలకు గానీ అనేక సౌకర్యాలు, నిధులు కేటాయించినప్పటికీ వారి మౌలిక సదుపాయాల కల్పనలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలియజేస్తున్నాను. ఇటువంటి సందర్భంలో ప్రత్యేకంగా ఆదివాసీ గిరిజనులపై ఉన్న ప్రేమతో, అభిమానంతో కేసీఆర్‌గారు ప్రత్యేకంగా ప్రణాళికలు సిద్ధం చేసి వారి అభ్యున్నతికి, సర్వతోముఖాభివృద్ధికి పెద్దఎత్తున తోడ్పడుతున్నందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నాను.

వ్యవసాయానికి సంబంధించి మైక్రో ఇరిగేషన్ అనేది ఒక మంచి పథకం. ప్రధానంగా పోడు భూములు, చెలకలు, మెట్ట ప్రాంతంలో ఉండే రైతాంగాన్ని ఆదుకోవడం కోసం, వారి ఆర్థిక అభివృద్ధికి మైక్రో ఇరిగేషన్, డ్రిప్ ఇరిగేషన్‌లు వ్యవసాయాభివృద్ధికి ఎంతో తోడ్పతున్నాయి. రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవడం కోసం రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టి ఎకరం, రెండెకరాల భూమి కలిగిన వారికి, ఆదివాసీ గిరిజన వాసులకు రైతుబంధు పథకాన్ని అమలు చేయడమే కాకుండా పోడు భూములు సాగు చేసుకునే వారికి కూడా రైతు బీమాను వర్తింపజేసి వారు ధీమాగా బ్రతికే విధంగా కేసీఆర్ గారు ధైర్యం కల్పించినందుకు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

గురుకుల పాఠశాలలకు సంబంధించి గతంలో అంటే పి.వి నర్సింహారావు గారి పాలనలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాయలసీమ, ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలకు కలిపి కేవలం మూడు రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు చేస్తే చాలా గొప్పగా చెప్పుకున్నాము. కానీ మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తరువాత అన్ని వర్గాల వారికి పెద్దపీట వేయాలనే ఉద్దేశంతో ప్రతి నియోజకవర్గానికి గురుకుల పాఠశాలను మంజూరు చేయడమే కాకుండా వాటిల్లో నాణ్యమైన విద్యను అందించడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. ఎందుకంటే గురుకుల పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ప్రపంచంలోనే హిమాలయాల పర్వతాలను అధిరోహించి వారి ఆత్మ స్థైర్యాన్ని పెంచి క్రమశిక్షణతో ముందుకు వెళుతున్న విషయాన్ని మనందరం గమనించాలి. రాష్ట్రంలో 51 రెసిడెన్షియల్ గురుకులాలను ఆదివాసీ గిరిజనులకు కేటాయించి వారి ప్రమాణాలను పెంచడానికి ఈ ప్రభుత్వం పెద్దఎత్తున దోహదపడుతున్నది. వీటితోబాటుగా ఇంకా అదనంగా 21 గురుకులాలను ఏర్పాటుచేసి దాంట్లో బాలికలకు 14, బాలురకు 7 రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలను ప్రారంభిస్తామని ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగులు స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొంది ఉన్నత ఉద్యోగాల కోసం నిర్వహించే పోటీ పరీక్షల్లో పోటీ పడడానికి ఒకే ఒక స్టడీ సర్కిల్ ఉండేది. ఇప్పుడు

J-131-14

తెలంగాణలోని పది జిల్లాలలో స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేసినందుకు గిరిజనులు సదరు స్టడీ సర్కిళ్లలో శిక్షణ పొంది ఉద్యోగావకాశాలు పొందే అవకాశం కల్పించినందుకు ఈ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదే విధంగా ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్పులకు సంబంధించి ఆరోజు బరోడా మహారాజైన సాహో మహారాజ్‌కు ఉన్న గొప్ప మనసుతో అంబేద్కర్ ఉన్నత చదువుల కోసం విదేశీ విద్యను అభ్యసించడం కోసం విదేశానికి వెళ్లన సందర్భంలో వారియొక్క గొప్ప మనసుతో అంబేద్కర్ గారికి ఆర్థిక సహాయం చేసి పంపిన సందర్భాన్ని ఇక్కడ గుర్తు చేసుకోవాల్సిన అవసరమున్నది. ఇప్పుడు ఐఐటి, ఎన్ఐటి వంటి టెక్నికల్ విద్యను అభ్యసించడానికి ఉన్నత వర్గాల వారికే పరిమితమైతున్న పరిస్థితులలో కేసీఆర్ గారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పేద విద్యార్థులకు ఒక్కొక్క విద్యార్థికి రూ.20 లక్షలు అందిస్తున్నందుకు ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

కళ్యాణలక్ష్మికి సంబంధించి గతంలో ఆదివాసీ గూడాలలో కళ్యాణం లేదు, లక్ష్మి లేదు. ఎందుకంటే ఒక అమ్మాయికి వివాహం చేయాలంటే ఎక్కడో అక్కడ జీతం ఉండాల్సిన పరిస్థితి ఉండేది. ఎందుకంటే పతారా ఉంటేనే అప్పు పుట్టే పరిస్థితి. ఆ పతారా లేదు కాబట్టి అప్పులు ఇచ్చే పరిస్థితి లేదు. జీతం ఉండి అమ్మాయి పెళ్లి చేస్తే ఆ అమ్మాయికి పిల్లాడో, పిల్ల పుట్టిన తరువాత కూడా ఆ అప్పు తీరే పరిస్థితి ఉండేది కాదు. ఈ రోజు ఈ కళ్యాణ లక్ష్మి లాంటి పథకాలను ప్రవేశపెట్టి పెద్దఎత్తున పేదలకు ఈ ప్రభుత్వం ఆదుకుంటున్నది. అమ్మాయి పెళ్లి చేయడం కోసం వందల ఎకరాల భూమిని తాకట్టు పెట్టి రోడ్డున పడిన కుటుంబాలు కూడా ఎన్నో ఉన్నాయి. కళ్యాణలక్ష్మి పథకం కింద రూ. 1 లక్షా 16వేలు పేద ప్రజలకు మరియు గిరిజన ఆదివాసీలకు అందించే అవకాశాన్ని కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఎకనామిక్ సపోర్ట్ స్కీంకు సంబంధించి 1970లో చూసుకుంటే ఎటువంటి ఉపాధి లేక చదువుకున్న విద్యార్థులు ఏమీ అర్థం కాని పరిస్థితులలో అసంఘటిత శక్తులుగా మారిపోయి ఉపాధి లేక గందరగోళంలో ఉన్న పరిస్థితులలో వారికి 90 శాతం సబ్సిడీలను గణనీయంగా పెంచి వారి కాళ్ల మీద వారు నిలబడి ఉపాధిని సంపాదించుకునే విధంగా సహకారాన్ని అందిస్తున్నదంటే చాలా గొప్ప విషయంగా భావించాలి.

మిషన్ భగరథకు సంబంధించి గతంలో గ్రామాలకు వెళ్లినప్పుడు మా గూడేలలో, తండాలలో చిన్న బావి ఉండేది. ఆ బావిలో కప్పలు, పాములు, క్రిమి కీటకాలు, వర్షాలకు వచ్చిన వరద అంతా ఆ బావిలోకి వెళ్లేవి. అటువంటి నీటిని తాగి రోగాల బారిన పడి మరణించేవారు.

3.30 మ. గూడేలలో, తండాలలో చిన్న, చిన్న బావులుండేవి. ఆ బావులల్లోకి వర్షానికి కొట్టుకు వచ్చిన వరద, క్రిమికీటకాలు, కప్పలు అంతా చేరేవి. అటువంటి నీటిని త్రాగి ప్రజలు అనేక రోగాల బారినపడేవారు. పూర్వం గత్తర రోగం అనేవారు. అటువంటిది వచ్చినప్పుడు మలేరియా, డయేరియా లాంటి అనేక రోగాల బారిన పడి అనేకమంది ప్రజలు చనిపోయినటువంటి పరిస్థితిని మనం గమనించే ఉంటాం. కానీ, పట్టణాల్లో మినరల్ బాటిల్స్‌లో నీరు అందించినట్లుగా ఈరోజు మిషన్ భగరథ ద్వారా క్లోరినేషన్ చేసినటువంటి పరిశుద్ధమైన నీటిని ఇంటింటికి అందిస్తున్నారంటే రాష్ట్ర ప్రజలు ఇదొక వరంగా భావిస్తున్నారు. దాంతో 50 శాతం రోగాలు తగ్గి ప్రజలందరూ సంతోషంగా ఉంటున్నారు.

గిరిజనుల గూడేలను, తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేస్తామని ఆరోజు ఉద్యమ కాలంలో ఇచ్చినటువంటి మాట ప్రకారం 28 మార్చి, 2018న కొత్తగా చట్టం తీసుకువచ్చి 1,177 కొత్త గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. దాంతోపాటు ఇంతకుముందు ఏజెన్సీల్లో 1,281 గ్రామ పంచాయతీలుండేవి. రాష్ట్రంలో గతంలో ఉన్నటువంటి జనాభా ప్రాతిపదికన 688 గ్రామ పంచాయతీలుండేవి. కానీ, గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,146 మంది ప్రజాప్రతినిధులుగా రావడం జరిగిందని తెలియజేస్తున్నాను.

అలాగే రాష్ట్రంలో ఉన్నటువంటి అనేక యువ పారిశ్రామిక వేత్తలకు 35శాతం సబ్సిడీ కల్పించి, మహిళలకు 40శాతం సబ్సిడీ కల్పించి గిరిజనులు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగే విధంగా నిర్ణయాలు జరుగుతున్నాయని తెలియజేస్తున్నాను. చెల్లప్ప కమీషన్ ద్వారా సామాజిక

స్థితిగతులమీద అధ్యయనం చేసి జనాభా ప్రాతిపదికగా రిజర్వేషన్లు కల్పించాలని గతంలో 6శాతం రిజర్వేషన్ ఉన్నదానిని 10శాతంగా పెంచాలని, రాజ్యాంగబద్ధంగా 9వ షెడ్యూల్‌లో చేర్చాలని శాసనసభలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది.

ఆరోగ్యలక్ష్మి మహా గొప్ప పథకం. ఎందుకంటే, గతంలో పౌష్టికాహార లోపం వల్ల పిల్లలు, తల్లులు చనిపోయే పరిస్థితులు మనం గమనించడం జరిగింది. కానీ, ఈరోజు అంగన్‌వాడీ సెంటర్‌లలో వారికి ఐరన్, కాల్షియం ట్యాబ్లెట్స్ ఇచ్చి శిశు మరణాలను తగ్గించినటువంటి పథకం, గొప్ప పథకమని తెలియజేస్తున్నాను. బడ్జెట్‌లో భాగంగా ప్రవేశపెట్టినటువంటి ఈ పద్దులపై మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ గ్రాంట్స్‌ని సమర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య (నాగార్జున సాగర్):- అధ్యక్షా, బిసి సంక్షేమం గ్రాంట్స్‌పై మాట్లాడడానికి అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నూటికి యాభైమందికి పైనున్నటువంటి బిసిల కోసం 2014 పూర్వం ఎంత ఖర్చు పెట్టారో ఒకసారి బడ్జెట్ లెక్కలు తీసి తెలియజేయాల్సిందిగా ప్రతిపక్ష నాయకులను కోరుతున్నాను. నూటికి యాభైమందికి పైగా ఉన్నటువంటి వారి చేతిలో డబ్బులు ఆడకుండా, వాళ్ల ఉత్పత్తి లేకుండా, వారి వినియోగం లేకుండా నిజంగా కూడా జాతికి సంపద ఉండదు. కాబట్టి, బడ్జెట్‌లో బిసిలకు గతం కంటే చాలా మెరుగైన నిధులు కేటాయించినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

బిసి కులాలల్లో అతి ఎక్కువ మంది గీత కార్మికులు, నేత కార్మికులు, గొర్రెలు కాసేవారు, రజకులు, వడ్డెర కులాల్లోనే ఉన్నారు. గతంలో వీరి ఫెడరేషన్స్ అన్నీ కూడా కాగితాలకే పరిమితమైనవని, ఒక్కటంటే ఒక్కటి కూడా కార్యరూపంలోకి రాలేదని, దానికి అప్పుడు అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వాలే కారణమని తెలియజేస్తున్నాను. గొర్రెలు కాసేవారు చాలా నీతిమంతులని కేసీఆర్ గారు అంటుంటారు. హైదరాబాద్‌లో కల్లు దుకాణాలు ఉంటే మంచిగా ఉండదని అప్పుడున్నటువంటి ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా వాటిని రద్దు చేయడం జరిగింది. కానీ, నేను అధికారంలోకి వస్తే హైదరాబాద్‌లో కల్లు దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి మంజూరు ఇస్తానని చెప్పి, చేతి వృత్తులను రక్షిస్తానని చెప్పిన మాటను నిలబెట్టుకున్న విషయాన్ని ఒకసారి మనం గమనించాల్సిన అవసరం ఉంది. వారందరికి ఆదాయం పెరిగితేనే సామాన్యునికి ఆదాయం పెరుగుతుంది.

ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితులను మనం ఒకసారి గమనిస్తే, మన రాష్ట్రంలో 94,240 మంది బిసి విద్యార్థులు చదువుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 261 సంక్షేమ పాఠశాలలున్నాయి. అందులో 132 పాఠశాలలు బాలురవైతే, 129 బాలికలవి. ఇటువంటివి ఏర్పాటు చేయాలని గతంలో ఏనాడు ఆ ప్రభుత్వాలకి ఆలోచన రాలేదు. ఇలా ఒక్కొక్క విద్యార్థి మీద సాలీనా రూ.1,25,000/- ఖర్చు చేయడం జరుగుతుంది. ఇలా ఈ వర్గాలు పైకి రావాలి, వారిని అన్ని రకాలుగా చైతన్యం కల్పించాలని చేసినటువంటి ప్రభుత్వం ఈ ప్రభుత్వమని తెలియజేస్తున్నాను.

గత టర్మ్‌లో ఉన్నటువంటి బిసి వెల్ఫేర్ మంత్రిగారైన జోగురామన్న గారు నేను అన్ని బిసి రెసిడెన్షియల్ పాఠశాలల వారిని నాగార్జునసాగర్‌కి పిలిచి ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కార్యక్రమంలో బిసి రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల చైతన్యం చూసి చాలా ఆశ్చర్యపోయాను. ఒక ప్రాంతంలో ఒక విద్యార్థి కూర్చుని, మరోపక్క మరో విద్యార్థి కూర్చొని వారిద్దరు కళ్లతో మాట్లాడుకోవడం గమనించడం జరిగింది. తరువాత ఏమి మాట్లాడుకున్నారని వారిని ఎంక్వైరీ చేస్తే భారత రాజ్యాంగ నిర్మాణకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారిని మాట్లాడుకున్నామని తెలియజేయడం జరిగింది. ఇలా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ విద్యార్థులందరినీ పైకి తీసుకురావడం కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందించాల్సిన అవసరముందని తెలియజేస్తున్నాను.

యాదవులకు బర్రెలు ఇస్తున్నారు, గొల్ల, కురుమలకు గొర్రెలు ఇస్తున్నారు. చేపలు పట్టే వారికి చేపలు ఇస్తున్నారు. బీసీ కులాలకు చెందిన వారు అదే పని చేయాలా అని చాలామంది విమర్శిస్తున్నారు. ఇన్ని సంక్షేమ పాఠశాలలు నిర్మించిన చరిత్ర గత పాలకులకు ఉందా అని నేను అడుగుతున్నాను. సుమారు కోటి మంది పిల్లల్ని చదివించడమనే కార్యక్రమం తయారు చేస్తున్నప్పుడు దానికి కావాల్సిన హాస్టల్ భవనాల కోసం, పాఠశాలల భవనాల కోసం సహకరించాలనే ఆలోచన ఉండాలి తప్ప, ప్రతీది

విమర్శించాలనే ధోరణితో కాకుండా పాజిటివ్ ధోరణిలో ఆలోచించాల్సిన అవసరముందని తెలియజేస్తున్నాను. నూటికి యాభైశాతం పైనున్న బిసిలను సమైఖ్య పాలనలో కరివేపాకులాగా చూడడం జరిగింది. బీమా అందించిన 91 శాతం మంది సన్నకారు రైతుల్లో 51శాతం బిసిలే అని చెప్పడం జరిగింది. నేను ఎందుకు చెబుతున్నానంటే, ఈ వర్గాలన్నీ వ్యవసాయంపై, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలపై, చేతివృత్తులపై ఆధారపడి ఉన్నాయన్న విషయాన్ని మనం గమనించాల్సిన అవసరముంది.

దేశమంతా ఆర్థికమాంద్యం వచ్చిందని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నది. కే.సీ.ఆర్. గారు ఇస్తున్నటువంటి రూ. 2,016- గానీ, 3,016/- ఆసరా పింఛన్ ప్రత్యక్షంగా పేదవాడికి పోవడం వల్ల మాత్రమే డబ్బు వినియోగంలోకి వస్తుందన్న మాట వాస్తవం. బిసిలల్లో ఉన్నటువంటి రజకులను అన్ని రకాలుగా ఆదుకోవడం కోసం తీసుకున్నటువంటి సంక్షేమ చర్యలలో కేసీఆర్ గారి ప్రభుత్వం ముందుందని తెలియజేస్తున్నాను. యాదవులకైతే ఈ పెద్దలు NCDCకి కౌంటర్ గ్యారంటీ ఇవ్వకపోవడం వలన గత 60 సంవత్సరాల్లో కేవలం రూ. 12,000 కోట్లు మాత్రమే ఇచ్చారు. కానీ, కేసీఆర్ గారు ముఖ్యమంత్రి అయిన తరువాత 70 లక్షల మంది యాదవుల లబ్ధి కొరకు ప్రత్యేక కార్యక్రమం తీసుకొని అందులో సగం మందికి సుమారుగా రూ.3వేల కోట్ల పైచిలుకు నిధులు అందించడం జరిగింది.

3.40 మ. 2004లో 21 లక్షల గొర్రెలు చనిపోయాయి. ఆ పరిణామం వల్ల బిసిలు ఇబ్బందులకు గురువుతున్నారంటే ఆనాటి ప్రభుత్వం ఏ మాత్రం స్పందించలేదు. వారి గోడును పట్టించుకోలేదు. ఈ రోజు యాదవులు మాట తప్పరు, మడమ తిప్పరు అని పేరు ఉంది. వారికి సంబంధించిన రంగంలో, ఉత్పత్తి సాధించడంలో ముందు నిలుస్తారని అందరూ అంటుంటారు. అది వాస్తవం. మత్స్యకారుల కొరకు ఈనాడు వంద కోట్ల చేపపిల్లలను ప్రభుత్వం చెరువులలో వదలడం ఎవరికోసం? గతంలో అయితే చెరువులను కూడా పట్టించుకునేవారు లేరు. ఈ రోజు ప్రభుత్వమే కార్మికుడిగా, మత్స్యకారులు వ్యాపారులుగా తమ ఉత్పత్తులను అమ్ముకుంటున్న విషయం మనం గమనించవలసి ఉంది.

ఈ రోజు బిసిల కొరకు ప్రతిపాదించిన బడ్జెటు గణనీయంగా ఉంది. అయినా ఇంకా అదనంగా కూడా రావలసి ఉంది. బిసి రెసిడెన్షియల్ పాఠశాలల కొరకుగాని, బిసి హాస్టల్స్ కొరకుగాని, పిల్లలు విద్యకొరకు విదేశాలకు వెళ్లడానికి అదనంగా నిధులు ఇవ్వడం గాని కేసీఆర్‌గారి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. వీటన్నిటిని గుర్తించకుండా బిసిలు వెనుకబడి ఉన్నారంటే, దీనికి కారణం ఎవరు? ఆరు సంవత్సరాల టిఆర్ఎస్ పరిపాలన కాదు కదా? చాలాకాలంగా పాలించిన ఆ పెద్దలే కదా? కాంగ్రెస్, తెలుగుదేశమే కదా? అందులో ఏమన్నా తప్పుందా? అందుకే అంటారు, ఒక వేలు మన వైపు చూపితే, నాలుగు వేళ్లు వారివైపు చూపిస్తున్నాయి. ఆ రోజు మేము అందరికీ రేషన్ కార్డులు కావాలని ఆందోళన చేశాము. గుడిసెలు లేని ఆంధ్రప్రదేశ్ కావాలన్నాము. అయిందా? అందుకే విమర్శించేముందు, మనం ఏమి చేశామని ఆత్మవిమర్శ చేసుకోవాలి. బిసిలకు సంబంధించి, పకడ్బందీగా ఈ బడ్జెట్‌కి సంబంధించి పెట్టిన ప్రతిపాదనలతో నేను ఏకీభవిస్తూ, బిసి,ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను ఒక సంవత్సరంలో మిగిలిపోతే వాటిని మరుసటి సంవత్సరానికి క్యారీఫార్వర్డ్ చేయాలని కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ కె.పి. వివేకానంద్ (కుత్బుల్లాపూర్):- అధ్యక్షా, మొదటగా నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు తమరికి నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఆర్థిక మాంద్యం మన ఆత్మవిశ్వాసానికి సవాలు విసురుతున్నటువంటి తరుణంలో, గౌరవ ముఖ్యమంత్రివర్యులు ధైర్యంగా, వాస్తవాల ఆధారంగా ఈ బడ్జెటుని ప్రవేశపెట్టడం చాలా సంతోషకరం. ఈ గడ్డు పరిస్థితుల్లో కూడా సంక్షేమ రంగానికి సముచిత ప్రాధాన్యం ఇస్తూ, కేటాయించిన నిధులను చూస్తుంటే వారికి కృతజ్ఞతలు చెప్పకతప్పదు. ఆదాయ వృద్ధిలో క్షీణత ఉన్నా, కేంద్ర సహాయంలో కోతలు ఉన్నా, ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలతోపాటు రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకుని రూపొందించిన పథకాలకు ఎలాంటి నిధుల కొరత లేకుండా, వారికి నిధులు కేటాయించినందుకు అందరి తరఫున గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల సంక్షేమానికి మొత్తం కలిపి రూ.23,000 కోట్లు కేటాయించడం ఆ వర్గాల పట్ల వారికి గల చిత్తశుద్ధిని తెలియజేస్తున్నది. ఈ రోజు రాష్ట్రం ఆదాయం తగ్గుతుంది కాబట్టి, కేంద్రం నుండి కూడా ఎలాంటి నిధులు రావడం లేదు కాబట్టి, సంక్షేమ పథకాలకు మేము నిధులు తగ్గిస్తామని చెప్పకుండా, అవసరమైన మేరకు నిధులు కేటాయిస్తూ, అవసరమైతే క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌కు అప్పులైనా చేస్తాం లేదా రాష్ట్ర ఆదాయ వనరులు పెంచుకుంటామని చెప్పడం చాలా మంచి పరిణామం. పేదలకు, రైతులకు ఇచ్చిన హామీల మేరకు నలభైశాతం మేరకు నిధులు ఖర్చుపెడుతున్నారంటే దాన్ని స్వాగతించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

సుమారు 2,400 సంవత్సరాల క్రితమే ఆ కాలంలో చాణక్యుడు గొప్ప ఆర్థికవేత్తగా ఉండడం మనకు తెలుసు. అప్పుడు ఆయన రాజకు ఇచ్చిన సలహా ఏమిటంటే పేదలపై పన్నులు వేయకుండా ఉత్పత్తులను పెంచడం ద్వారానే సంపదను సృష్టించవచ్చునని ఆ రోజున చెప్పిన సంగతిని నేను గుర్తు చేస్తున్నాను. ఆ రోజు చాణక్యుడు చెప్పినట్లే మన గౌరవ ముఖ్యమంత్రిగారు గడచిన ఐదారు సంవత్సరాలలో ప్రజలపై ఎలాంటి పన్నుల భారం మోపకుండా, అన్ని వర్గాలకు మేలు చేస్తున్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలకు చేయూతనిస్తూ, వారిని పైకి తీసుకువస్తున్నారని చెప్పడానికి ప్రస్తుత బడ్జెట్‌లో చేసిన నిధుల కేటాయింపు దానికి నిదర్శనం.

అదే విధంగా ప్రస్తుత కాలంలో ఆర్థికవేత్త శ్రీ జె.పి. ఘోష్‌గారు సంక్షేమం గురించి ఒక మాట చెప్పారు. సంక్షేమ రంగాలకు కేటాయిస్తున్న నిధుల వల్ల సమాజంలోగాని, మొత్తం దేశంలో, రాష్ట్రంలోగాని ఆర్థిక క్రియాశీలత పెరుగుతుందని చెప్పిన మాటను నేను గుర్తు చేస్తున్నాను. దానికి అనుగుణంగానే మన కేసీఆర్‌గారు సంపద పెంచాలి, దానిని ప్రజలకు పంచాలి అని ఎప్పుడూ చెబుతుంటారు. వారి ఆలోచనలు ఎవరి ఊహకు అందవు. 2001నుండి మనకు వారి ఆలోచనలు అనుభవంలోకి వస్తున్నాయి. 2001లో వారు తెలంగాణ రాష్ట్రం వస్తుందని నమ్మకంగా చెప్పారు. కాని మన ఊహకి అందలేదు. నిజంగా వస్తుందా అని అనుమానపడ్డాం. కాని తెలంగాణ రాష్ట్రం వచ్చింది. ఆ తరువాత ఇంటింటికి నల్లా నీళ్లు ఇస్తామని చెప్పినప్పుడు కూడా ఎవరి ఊహకు అందలేదు. అయితే అది కూడా నేడు వాస్తవ రూపం దాల్చింది. ఈ రోజు వరకు అదే విధంగా వారు ఏ మాట అయితే చెబుతారో అందుకు కట్టుబడి, ఆ మాటమీద నిలబడి, ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ వస్తున్నారు.

బిసిల సంక్షేమ విషయానికి వచ్చినట్లయితే ఇంతకు ముందు మాట్లాడిన శ్రీ నోముల నర్సింహయ్యగారు వారికి ఉన్న అపారమైన అనుభవంతో బిసిలకు ప్రభుత్వం ఏ విధంగా చేయూతనందిస్తున్నదో చాలా స్పష్టంగా, చక్కగా చెప్పారు. నేను వివరాల్లోకి పోకుండా, సుమారు కోటి మంది లబ్ధిదారులు గత ఐదేళ్లలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథక ఫలాలు అనుభవిస్తున్నారంటే ఆ ఘనత ముఖ్యమంత్రిగారికి దక్కుతుందనడంలో ఎలాంటి సందేహం అవసరం లేదు. ఈ రకంగా సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే మన రాష్ట్రం మొదటిస్థానంలో నిలిచిందని చెప్పడానికి చాలా సంతోషంగా, గర్వంగా ఉంది. ఈ విధంగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయడం, వారి అభివృద్ధి కొరకు ప్రత్యేక దృష్టిని సారించడంతో పాటు, మరొక పక్క ఆయా వర్గాల ఆర్థిక, సామాజిక మరియు విద్యా ప్రగతికి పునాది వేసినటువంటి మహానాయకుడు మన కేసీఆర్‌గారిని తెలియజేసుకుంటున్నాను. వెనుకబడిన, పేద, మధ్యతరగతికి చెందిన వాళ్లు చాలా మంది ఉన్నారు. వారి వార్షిక ఆదాయ పరిమితిని కూడా పెంచడం జరిగింది. నగరాల్లో, పట్టణాల్లో లక్షరూపాయల ఆదాయం ఉందంటే ఈ రోజుల్లో అది పెద్ద ఆదాయమేమీ కాదు. దాని పరిమితి పెంచుతూ, ఈ రోజు అన్ని వర్గాల ప్రజలందరికీ సంక్షేమ పథకాలు వర్తించే విధంగా చొరవ తీసుకుని, ప్రజలను ముందుకు తీసుకువెళుతున్నారు.

అదే విధంగా వికలాంగులు, వృద్ధులు, వితంతువులు అందరూ నేడు గౌరవప్రద జీవితం పొందగలుగుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ సందర్భంగా ముఖ్యమంత్రిగారితో కలిసి మనందరం తిరిగిన అనుభవాలు ఉన్నాయి. సిరిసిల్ల చేనేత కార్మికుల ఆత్మహత్యలు చేసుకుంటుంటే వారు

J-131-15

స్వయంగా అక్కడికి వెళ్లి, ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దు, నేను మీకు అండగా ఉంటానని, జోలె పట్టి, చందాలు వసూలు చేసి, రూ. 50 లక్షల నిధిని సమకూర్చిన ఘనత కేసీఆర్ గారికే దక్కుతుందని ఈ సందర్భంగా నేను తెలియజేసుకుంటున్నాను. ఆనాడు వారు చేనేత కార్మికులందరికీ అండగా ఉంటాం, మరణాలను ఆపుతాం అని చెప్పిన ప్రకారం చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపారు. ఈరోజు వారికి చేతినిండా పని, కడుపునిండా భోజనం దొరకుతున్నదంటే అది ఖచ్చితంగా మన ముఖ్యమంత్రిగారి ఘనతేనని చెప్పకతప్పదు.

ఈ రోజు యాధృచ్ఛికంగా సోమవారం కావడం, మేము కూడా చేనేత దుస్తులు ధరించడం జరుగుతున్నదంటే అందుకు స్ఫూర్తి సిరిసిల్ల శాసన సభ్యుడిగా శ్రీ కేటీఆర్‌గారు స్వయంగా ప్రతి సోమవారం చేనేత వస్త్రాలు ధరించి, అందరికీ ప్రేరణ కలిగిస్తున్న సంగతి వాస్తవం. మా నియోజక వర్గంలో కూడా చాలా మంది అధికారులు, ప్రజలు చేనేతను ధరిస్తున్నారు. ఈ సందర్భంగా నేను తమరి ద్వారా ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. అధికారులు, శాసన సభ్యులు అందరూ వారంలో ఒక రోజు తప్పనిసరిగా చేనేతను ధరించడం నియమంగా పెట్టుకున్నట్లయితే చేనేత కార్మికులకు మనం చేయూతను అందించి, ముందుకు తీసుకుపోయినవాళ్లమవుతాము. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కూడా ఎంతోమంది నేతన్నలు, పద్మశాలీలు వచ్చి స్థిరపడటం జరిగింది. ప్రతి సోమవారం మరిచిపోకుండా చేనేత ఎలా వేసుకుంటున్నారని నన్ను మంత్రిగారు అడిగారు. దానికి ఒకకారణం ఉంది. నేను నియమంగా చేనేతను ధరిస్తుంటే పద్మశాలీలు తమ సంతోషం వ్యక్తం చేసి, రెండు, మూడు డజన్ల చొక్కాలు తీసుకునివచ్చి నాకు ఇచ్చారు.

3.50 మ. గీత కార్మికుల విషయమై ఉదయమే చర్చ జరిగింది. కల్లు అనేది సహజసిద్ధమైన పదార్థం. ఈ వృత్తి కనుమరుగవుతున్న తరుణంలో, గౌరవ ముఖ్యమంత్రిగారు దూరపు ఆలోచనతో, సహజసిద్ధమైన కల్లు ఉత్పత్తికై మొక్కలు నాటించి తిరిగి జీవం పోశారు. మా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో యాదగిరి అనే ముదిరాజు సొసైటీ అధ్యక్షుడు మొన్నటి సీజన్‌లో మా చెరువు మీద మాకు రూ.10లక్షలు వచ్చాయని చెబుతున్నాడు. ప్రభుత్వం పంపిణీ చేసిన చేప పిల్లల ద్వారా మా గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబం కూడా సంతోషంగా ఉందని ముదిరాజులు, గంగపుత్రులు చెప్పున్నారు. పెట్టిన విత్తనం అతి కొద్ది సమయంలో చెట్టై, వృక్షమై ఫలాలను ఇస్తుందంటే చాలా సంతోషంగా ఉంది.

గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ చేసే విషయంలో దుండిగల్ గ్రామంలో పట్టణీకరణ చెందినప్పటికీ, గ్రామంలోని వాతావరణం మా దగ్గర ఉంది. మా ప్రాంతంలో గొర్రెలు పోతుంటే ఇవి తెలంగాణ గొర్రెలు అని చాలా సంతోషంగా చెప్పుకుంటున్నారు. నాయీ బ్రాహ్మణ సోదరులు, రజక సోదరులు ఎమ్.బి.సిలు గతంలో వెలుగులోకి రాని కులాలు ఎన్నో ఉన్నాయి. వారందరినీ శాసన సభకు పిలిపించుకుని మాట్లాడి వారికి ఉన్న ఇబ్బందులను కనుగొని, వారికి ఏ విధంగా సహాయం చేస్తే వారు అభివృద్ధి చెందుతారనే విషయాలను తెలుసుకుని సంపూర్ణ నమ్మకంతో కేసీఆర్‌గారు తీసుకున్న చర్యలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మంత్రిగా వారిపై ఉంది. కాబట్టి, వాటిని కొనసాగించే విధంగా ప్రయత్నం చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను.

రెండు పడకల ఇండ్ల విషయానికి వస్తే, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోనే సుమారు 13వేల పైచిలుకు ఇండ్లను కడుతున్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో పెద్దఎత్తున ఇండ్లు వస్తున్నాయి. కొల్లాపూర్‌లో సుమారు 16వేల ఇండ్ల నిర్మాణం జరుగుతోంది. మౌలిక సదుపాయాల కల్పన స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులుగా మనందరిపైన ఉంది. మిషన్ భగీరథ నుండి నీళ్లు ఇచ్చారు. అక్కడ డ్రైనేజ్ సిస్టమ్‌లో ఔట్‌లెట్ ఇబ్బందులు వస్తున్నాయి. కాబట్టి, ఈ డ్రైనేజ్ అంతా చెరువుల్లో కలిసే ప్రమాదం ఉంది. లేకపోతే ఓపెన్‌గా వదిలిపెట్టే అవకాశం ఉంటుంది. కాబట్టి, ట్రీట్‌మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఈ రకంగా సబ్బండ వర్గాలకు, పేదవారందరికీ చేయూతనందిస్తూ ముందుకు తీసుకెళ్తున్న సందర్భాలు కనపడుతున్నాయి. మన రాష్ట్రంలో అమలు చేస్తున్న సంచార వైద్యశాలల పథకాలను దేశ వ్యాప్తంగా అమలు చేయాలని కేంద్ర పశుసంవర్ధక శాఖ మంత్రి గారు కొనియాడి వెళ్లారు.

గౌరవ ముఖ్యమంత్రిగారు ఏ కార్యక్రమం చేపట్టినా అద్భుతాలన్నింటినీ ఆవిష్కరించి అద్భుతం చేయ బోతున్నారు. 23వేల హాబిటేషన్లకు మిషన్ భగీరథ ద్వారా నీళ్లు అందించి, 44 లక్షల మంది పేదలకు పింఛను ఇవ్వడం, 46వేల చెరువులను మిషన్ భగీరథ ద్వారా బాగు చేయడం, 2,72,000 రెండు పడక గదుల ఇండ్లను కట్టించడం, అంతర్జాతీయ ప్రమాణాలతో రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడడానికి పోలీస్ కమాండ్ కంట్రోల్ చేయడం, 3,58,000 గొల్ల, కురుమ కుటుంబాలకు 70,00,000 గొర్రెలను ఇవ్వడం వాటికి 50లక్షల గొర్రె పిల్లలు పుట్టడం, 50లక్షల మంది రైతులకు రైతుబంధు ద్వారా పెట్టుబడి సహాయం అందించడం, మొత్తం మీద 900పైచిలుకు గురుకులాల్లో లక్షల మంది విద్యార్థినీ, విద్యార్థులు చదువుకోవడం, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా 5లక్షల పైచిలుకు మంది లబ్ది పొందడం, 7,778 మెగావాట్ల నుండి 25వేల పైచిలుకు విద్యుత్తు సామర్థ్యం పెంచి 24గంటల ఉచిత విద్యుత్తును రైతాంగానికి అందించడం, కోటి యాభై లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించి యాభై లక్షల మందికి కంటి అద్దాలు ఇవ్వడం, కేసీఆర్ కిట్స్ పంపిణి, యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణం చేపట్టడం వంటివన్నీ అద్భుతం, మహా అద్భుతం. ఆ భగవంతుని అనుగ్రహం, పేద ప్రజల ఆశీర్వాదం గౌరవ ముఖ్యమంత్రి కే.సీ.ఆర్. పట్ల ఉంది. వారు ఉన్నంతకాలం తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ముందుకు వెళుతుంది.

చాలా మాటలు వింటూ ఉంటే కొంత బాధ అనిపిస్తుంది. శిలాఫలకాల మీద పేర్ల గురించో, ఫోటోల గురించో తప్పుగా ప్రచారం చేస్తున్నారు. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలోని చిన్న పిల్లవాడి నుండి ముసలివాళ్ల వరకు మూడున్నర కోట్ల ప్రజల గుండెల్లో స్థిరమైన స్థానం సంపాదించుకున్న నాయకుడు మన కేసీఆర్ గారని చెప్పక తప్పదు. ప్రజలు ఎప్పుడూ ఎన్నికల్లో తీర్పు ఇస్తూనే ఉన్నారు. కానీ, తప్పుడు ప్రచారాలు చేసి నాయకులను ఇబ్బంది పెట్టే స్టేట్‌మెంట్లు చూస్తుంటే మనసుకు ఇబ్బందిగా ఉంది. ఈ వేదిక ద్వారా వారందరికీ ఒక విషయాన్ని తెలియజేస్తున్నాను. ప్రజాక్షేత్రంలో ప్రజల యొక్క నిర్ణయమే శిరోధార్యం. ప్రజాక్షేత్రంలో ఏ ఎన్నికలు జరిగినా ప్రజల తీర్పు ఎప్పుడూ కే.సీ.ఆర్.గారి నాయకత్వంలో టిఆర్ఎస్ పార్టీకే ఉంది. కాబట్టి, వారి నాయకత్వంలో ముందుకు పోదాము. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, హౌసింగ్ అంశాల పద్దులపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

అధ్యక్షా, హౌసింగ్ మంత్రిగారికి ఒక విజ్ఞప్తి. ఆదర్శనగర్‌లోని 50గజాల హౌసింగ్ స్థలంలో ఉన్న హనుమంతుని విగ్రహం విషయంలో హౌసింగ్ వారు కాలనీ వారి మీద ఒక కేసు పెట్టారు. ఈ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి కేసు లేకుండా చూడాలని హౌసింగ్ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి గొంగిడి సునీత (ఆలేరు):- అధ్యక్షా, పద్దుల మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా మహిళా శాసన సభ్యురాలిగా మహిళల పట్ల, శిశు సంక్షేమం పట్ల ఈ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల విషయంలో నేను గర్విస్తూ, అదే పద్దు మీద మాట్లాడాలని ఈ అవకాశాన్ని తీసుకున్నాను. మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు 2014సంవత్సరం నుండి అనేక సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారు. భారతదేశంలోని ఏ రాష్ట్రానికి వెళ్లినా, మహిళలు రాణించడానికి, వారికి మంచి గుర్తింపు రావడానికి, గౌరవం రావడానికి, వారి కష్టాలు తీర్చడానికి, బాధలు తీర్చడానికి, ఆడపిల్లల విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ చూపుతూ, ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. గౌరవ ముఖ్యమంత్రిగారు, కే.సీ.ఆర్. గారి హయాంలో నేను కూడా మహిళా సభ్యురాలినైనందుకు గర్విస్తున్నాను.

4.00 మ. గ్రామాల్లో తిరుగుతున్నప్పుడు చాలా గర్వంగా ఉంటుంది. ముఖ్యమంత్రిగారు మహిళకు సంరక్షణ, ధైర్యం, ఆడపిల్లలకు గొప్ప భరోసాను కల్పించినందుకు గర్విస్తున్నాను. వారు మాట్లాడుతూ ఒకమాటను చెప్పారు. ఇంకా పది సంవత్సరాలు అయినా నేనే అధికారంలో ఉంటాను. పది సంవత్సరాలు మాత్రమే కాదు మరో 20 సంవత్సరాలు కూడా ముఖ్యమంత్రిగా కే.సీ.ఆర్ గారే ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. మేము ఫీల్డ్‌లో తిరుగుతుంటాము కాబట్టి

ప్రజల అభిప్రాయాలు ఎప్పటికప్పుడు మాకు తెలుస్తాయి. ప్రభుత్వం చేపడుతున్న అనేక కార్యక్రమాల్లో, ప్రపంచంలో ఎక్కడా లేని కార్యక్రమం కళ్యాణలక్ష్మి కార్యక్రమం. గతంలో గర్భంలో ఆడపిల్ల ఉందంటే భ్రూణహత్యలు చేసే పరిస్థితి ఉండేది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులు ధైర్యంగా ఉంటున్నారు. ముఖ్యంగా స్కానింగ్ సెంటర్లను బ్యాన్ చేసి భ్రూణ హత్యలను తగ్గించారు. బ్యాన్ చేసిన స్కానింగ్ సెంటర్లు ఎవరైనా నిర్వహించినా కఠిన శిక్ష విధించి మొత్తానికి మూసివేయడం జరిగింది. గతంలో ఆడపిల్ల పుట్టకముందే చంపివేసే ప్రయత్నం చేసేవారు, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత నూటికి నూరు శాతం దాన్ని నివారించే ప్రయత్నం ప్రభుత్వం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆడపిల్ల పుట్టిందంటే అత్తమామలు ఇంటికి తీసుకెళ్లకుండా, కనీసం, భార్యను చూడటానికి భర్త రాని పరిస్థితి గతంలో ఉండేది. కళ్యాణలక్ష్మి పథకం ద్వారా ఆడపిల్లల తల్లిదండ్రులకు తెలంగాణ ప్రభుత్వం ధైర్యం, భరోసాను కల్పించింది. కళ్యాణలక్ష్మి పథకం ఎస్సీ, ఎస్టీ, బిసీ వర్గాల వారితోపాటు అగ్రవర్ణాల్లో ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు వర్తింపచేస్తున్నారు. ప్రతి పేదింటి ఆడపిల్ల పెండ్లికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే ఇవ్వాలనే నిర్ణయం తీసుకొని ఈ పథకానికి అనేక కోట్ల రూపాయల నిధులు వెచ్చించిన గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

'యత్ర నార్యస్తు పూజ్యతే రమంతే తత్ర దేవతః' అంటే ఎక్కడైతే మహిళలు గౌరవించబడుతారో అక్కడ లక్ష్మీదేవి, సరస్వతి, దేవతలంతా కొలువుతీరి ఉంటారని పురాణాల్లో చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళల పట్ల గౌరవం ఉన్నది కాబట్టి అదే జరగబోతున్నది. ఇరిగేషన్ ప్రాజెక్టులను అనుకున్నదానికంటే త్వరగా పూర్తి చేసుకోగలిగారు. రైతులకు 24గంటల విద్యుత్తు వస్తుందంటే నిండు మనస్సుతో తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డలు దీవిస్తున్నారు కాబట్టే వాటిని సాధించగలిగాము. దేశంలోని రాష్ట్రాల్లో అభివృద్ధిలో అగ్రస్థానంలో తెలంగాణ రాష్ట్రం ఉందని చెప్పుకోవడానికి ఎలాంటి సంకోచం లేదు.

తెలంగాణ రాష్ట్రానికి అనేక రాష్ట్రాల నుంచి ఎంతో మంది ప్రజలు వలస వచ్చి ఇక్కడే నివాసం ఉండి, తెలంగాణ రాష్ట్రం మాది అనే సంస్కృతి ఉన్నది. అనేకమార్లు గంగా, యమున తహజీబ్ అని చెబుతుంటారు. తెలంగాణలో ఉన్న అన్ని కులాలు, మతాల వారికి ఆర్థికంగా వెనుకబడిన పేదింటి ఆడపిల్లలకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా గొప్ప భరోసాను ప్రభుత్వం కల్పిస్తున్నది. గతంలో ఆడపిల్ల పుట్టిందంటే, పెరిగిందంటే భయం, పెళ్లి చేయాలంటే భయం ఉండేది. ఆడ పిల్లలు పెరుగుతున్న కొద్ది గుండెల మీద బండలాగ ఉన్నదని, ఇంటి ముందు ఎవరైనా వస్తే తల్లిదండ్రులు ఆడపిల్లను ఇంట్లోకి వెళ్లు బయట ఎందుకు నిలుబడ్డావని దండించేవారు. ఎందుకంటే పెళ్లి ఎప్పుడు చేస్తున్నావనే ప్రశ్నలు వాళ్లు వేస్తారేమో అన్న భయం గతంలో ఉండేది. ఎంత కష్టం వచ్చినా ఆడపిల్ల పెళ్లికి ఇబ్బంది లేదనే భరోసాను తెలంగాణ ప్రభుత్వం కల్పించింది. గతంలో ఆడ పిల్ల పెళ్లి చేయాలంటే అప్పు చేయాల్సి వచ్చేది, నేడు ఆడపిల్ల పెళ్లి కుదిరిందంటే చాలు, అనేక ఫంక్షన్ హాళ్ల ఓనర్స్ వచ్చి మీ అమ్మాయి పెళ్లి మా ఫంక్షన్ హాల్‌లో చేస్తారా, మంగళ వాయిద్యాలు వాయించేవాళ్లు వచ్చి మీ పెళ్లి ఎప్పుడు పెట్టుకున్నారు మమ్మల్ని ఎప్పుడు రమ్మంటారు అని అడుగుతున్నారు. పేదవాళ్లు అయినా సరే ఆడపిల్ల పెళ్లి చేసే ధైర్యం కళ్యాణలక్ష్మి పథకం ద్వారా వచ్చింది. మొదట్లో రూ.51000లు కళ్యాణలక్ష్మి పథకం క్రింద ఇచ్చినప్పటికి, పెరుగుతున్న వ్యయాన్ని బట్టి ముఖ్యమంత్రిగారు ఎవరూ అడగకా పోయినా తనంతట తానే రూ. 75,116 ఇవ్వాలని, ఆ తర్వాత ఇంకా పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో పెట్టుకొని రూ. 1,00,116లు ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆడపిల్లల తల్లిదండ్రుల నిండు దీవెనలు గౌరవ ముఖ్యమంత్రిగారికి, ప్రభుత్వానికి ఉంటాయని తెలియజేస్తున్నాను.

ఆడపిల్లకు పెళ్లి చేసి పంపినా తల్లిదండ్రులకు దిగులుగానే ఉంటుంది. అమ్మాయి గర్భవతి అయ్యిందని వార్త రాగానే తల్లి ఎంతో సంతోషపడి ఇంటి చుట్టుపక్కల ఉన్న వారికి ఎంతో గొప్పగా చెప్పుకుంటుంది. శుభవార్త విన్న ఇరవై నిమిషాలకు మళ్లీ భయపడుతూనే ఉంటారు. ఎందుకంటే అమ్మాయి మొట్టమొదటి కాన్పుకు మళ్లీ పుట్టినింటికి రావాల్సి ఉంటుంది. తెలంగాణ రాష్ట్రంలో ఇదొక సాంప్రదాయం. ఆ సాంప్రదాయానికి అనుగుణంగా బిడ్డను ప్రసవానికి ఇంటికి తీసుకొని వచ్చి ప్రసూతి ఖర్చులన్నీ

తల్లిదండ్రులే భరించాల్సి ఉంటుంది. బిడ్డ పుట్టిన తర్వాత నామకరణం చేసే ఖర్చును కూడా అమ్మాయి తల్లిదండ్రులే భరిచాలి. ఇవన్నీ భరించాలందే చాలా బాధగా ఉండేది. పేదింటి ఆడపిల్లలకు పని చేస్తే తప్ప పూట గడవని పరిస్థితులు ఉంటాయి. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆడపిల్ల పనికిపోకుండా ఇంట్లోనే ఉంటూ తన కనీస అవసరాలు తీర్చుకునే విధంగా కేసీఆర్ కిట్ పథకాన్ని తీసుకొచ్చారు. అమ్మాయి అత్తవారింట్లో ఉన్నా, తల్లి గారి ఇంట్లో ఉన్నా, అమ్మాయి గర్భం దాల్చినప్పుడు ఆశా వర్కర్ వద్ద పేరు నమోదు చేయించుకుంటే చాలు వారికి దశల వారీగా కేసీఆర్ కిట్ కింద మగ పిల్లలకు రూ. 12000లను దశల వారీగా ఇస్తున్నారు. ఆడపిల్ల పుడితే రూ. 13000లు ఇస్తున్నారు. ప్రసూతి సమయంలో తల్లి, పుట్టిన బిడ్డ పరిశుభ్రంగా ఉండాలనే ఉద్దేశంతో కే.సీ.ఆర్. కిట్‌ను అందిస్తున్నారు. అందులో జాన్సన్ అండ్ జాన్సన్ సబ్బు, నూనె, షాంపు, పుట్టిన బిడ్డ పడుకోవడానికి బెడ్, బెడ్‌షీట్ దోమతెర, తల్లికి కావల్సిన రెండు చీరలు వంటి 16రకాల బ్రాండెడ్ వస్తువులు సమకూర్చడం జరిగింది.

గతంలో పేదవాళ్ల ఇళ్లల్లో ఉన్న గర్భిణీ మహిళలు పనికి వెళ్లి సరైన భోజనం చేయకపోతే రక్తహీనత లోపించడంవంటి ఆరోగ్య సమస్యలు వచ్చేవి. తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా మంచి పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. గతంలో పథకాలు తీసుకొచ్చారు కానీ చిత్తశుద్ధిలేదు. గతంలో నెలలో 16 రోజులు మాత్రమే కోడిగుడ్లను ఇచ్చేవారు, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత నెలలో 30 రోజులు ఉంటే 30 రోజులు, 31 రోజులు ఉంటే 31 రోజులు ప్రతిరోజు కోడిగుడ్డు, 200 మిల్లిలీటర్ల పాలు, మంచి ఆకుకూరలతో, మంచి కూరగాయలతో భోజనాలు పెడుతూ వారిని సంరక్షిస్తున్నారు. గతంలో ఎన్.హెచ్.ఆర్.ఎమ్. (నేషనల్ హెల్త్ రూరల్ మిషన్) స్కీమ్ కింద ఆశా వర్కర్లు గ్రామాల్లో పని చేసేవారు. వారి లక్ష్యం ఏమంటే గ్రామాల్లోని గర్భిణీ స్త్రీలను గుర్తించి వాళ్లు ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చెకప్ చేయించుకునే విధంగా చూసేవారు. ఎన్ని కేసులను వాళ్లు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళితే అన్ని కేసులకు కమీషన్ల రూపంలో జీతాలు ఇచ్చేవారు.

4.10 మ. నేను సర్పంచ్‌గా పనిచేసినప్పుడు నా గ్రామంలో ముగ్గురు ఆశా వర్కర్లు ఉండేవారు. ప్రతి మాసం గర్భం దాల్చిన కేసులు ఎన్ని గుర్తిస్తే అన్ని ఫామ్స్ మీద వారు నాతో సంతకం పెట్టించుకునేవారు. అంటే సర్పంచ్ ద్వారా సంతకం పెట్టించుకుంటేనే వారికి కమీషన్ క్లెయిమ్ చేసుకోవడానికి అవకాశం ఉండేది. నా ఐదేళ్ల సర్పంచ్ కాలంలో నేను చూసింది ఒక్కొక్క ఆశా వర్కర్‌కి నెలంతా కలిపి రూ. 500/- నుండి రూ. 600/- వరకు వచ్చేది. ఆశా వర్కర్స్ నిర్వహిస్తున్న బాధ్యత చాలా గొప్ప బాధ్యత. ఎందుకంటే ఆరోగ్య తెలంగాణ మనం అవ్ చేయాలంటే ఆశా వర్కర్లకి మనం ప్రోత్సాహకాలు ఇవ్వాలని, కమీషన్లు కాదని చెప్పి వారికి నెలకు రూ.6,000/- ఇస్తూ వారి ద్వారా మాతా శిశు సంరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నది.

గతంలో కార్యకర్తలకు కూడా రూ.4,200/- జీతం ఉంటే, ఈరోజు మన ప్రభుత్వం రూ. 10,500/- ఇస్తుంది. అలాగే అంగన్‌వాడి సెంటర్లలో సహాయకులుగా ఉన్నటువంటి మహిళలకు కూడా రూ. 6,000/- వరకు వేతనాలు పెంచడం జరిగింది. మొత్తానికి తల్లీ బిడ్డల సంరక్షణ కొరకు ఈ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలియజేస్తున్నాను.

ఈ ప్రభుత్వం వివాహాలకు, గర్భిణీలకు, బాలింతలకు భరోసా కల్పిస్తుంది. ఇంకా గొప్ప విషయం ఏమిటంటే, గర్భస్థ మహిళ డాక్టర్ దగ్గరకు చెకప్‌కి వెళ్లాలంటే ఆ మహిళా ఏ గూడెంలో ఉన్నా, ఏ తాండాలో ఉన్నా, ఏ మారుమూల ప్రాంతాల్లో ఉన్నా రోడ్డు సౌకర్యం ఉన్నా, లేకపోయినా నెం.102కి ఫోన్ చేస్తే ఆ వాహనం సంబంధిత మహిళ ఇంటికి వెళ్లి ఆసుపత్రిలో చెకప్ చేయించి కావాల్సిన టీకాలు, మందులు ఇప్పించి మళ్లీ ఇంటి దగ్గర వదిలిపెట్టిపోవడం అనేది ఈ ప్రపంచంలో ఏ ప్రభుత్వం, ఏ రాష్ట్రంలో కూడా కల్పించలేదని, ఇలాంటి అవకాశం కల్పించిన ఘనత మన ముఖ్యమంత్రి గారికి దక్కుతుందని తెలియజేస్తున్నాను. ఆ వాహనంలో గర్భం దాల్చిన మహిళ నీరసంగా ఉన్నప్పటికీ అందులో పడుకొనే అవకాశం కల్పిస్తూ సహాయకురాలిగా ఒక మహిళను కూడా తోడుగా ఉంచుతుంది. మొదట 50 వాహనాలతో ప్రారంభమైనప్పటికీ, చాలా

J-131-16

మెరుగైన సేవలందిస్తున్నాయని గుర్తించి అదనంగా 200 వాహనాలు కల్పించి మొత్తంగా 250 వాహనాలకు పెంచుకోవడం జరిగింది.

కళ్యాణలక్ష్మి పథకంలో కూడా ఒక మంచి అర్థం ఉంది. ఆడపిల్లలు 15, 16 సంవత్సరాలకే పెరుగుతున్నారనే ఆలోచనతో వెంటనే తండాలలో, గూడేలలో పెళ్లిల్లు చేయడం ఇప్పటికీ మనం గమనిస్తూ ఉంటాం. కానీ, కళ్యాణలక్ష్మి పథకంలో 18 ఏళ్లకే పెళ్లిల్లు చేయాలనే ఒక నిబంధన పెట్టడం వల్ల, ఆడపిల్లలు శారీరకంగా, మానసికంగా ఎదిగిన తరువాతనే పెళ్లిల్లు చేయడం వల్ల పుట్టే ప్రతి శిశువు ఎటువంటి లోపాలు లేకుండా తల్లీ, బిడ్డలిద్దరూ ఆరోగ్యంగా, క్షేమంగా ఉండడానికి అవకాశం ఉందని తెలియజేస్తున్నాను. పుట్టిన పిల్లలకు ఆరు మాసాలు నిండిన తరువాత మంచి పోషకాహారం ఇవ్వాలని ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది.

ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనివ్వాలనే ఆలోచనతో గర్భం దాల్చిన 6 మాసాల్లో మంచి పోషకాహారం ఇవ్వాలనే ఉద్దేశంతో అంగన్‌వాడీ సెంటర్లలో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో పేదవారి పిల్లలను పాఠశాలలకు పంపించాలంటే అనేకమైన ఇబ్బందులుంటాయనే ఆలోచనతో ప్రభుత్వం వారికోసం అంగన్‌వాడీ ఉపాధ్యాయులకే శిక్షణను ఇప్పించి అంగన్‌వాడీ సెంటర్లలోనే నర్సరీ, ఎల్‌కెజి, యుకెజి పిల్లలకు చదువు చెప్పించడం జరుగుతుంది. పాఠశాలల్లో 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న టీనేజి బాలికల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారికి హైజెనిక్ కిట్స్ అందించడం జరుగుతుంది. ప్రభుత్వానికి ఇంత గొప్ప ఆలోచన రావడమనేది నిజంగా చాలా గొప్ప విషయం.

ఇంట్లో ఆడపిల్లలు పెరుగుతున్నకొద్దీ తల్లిదండ్రులకు ఎక్కడో తెలియని భయం ఉంటుంది. కానీ, ఈరోజు గర్భం దాల్చిన మొదటి మాసం నుండి పిల్లలు పుట్టి, పెద్దగా అయి వారి కాళ్లమీద వారు నిలబడేంతవరకు ప్రతి అవసరానికి ఒక పథకం తీసుకువచ్చి గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదుకుంటున్నారు. విద్యార్థులు విదేశాలకు వెళ్లి చదువుకుంటానంటే కూడా వారికి ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్స్ ఇస్తూ గొప్ప భరోసాను ఇస్తున్నారు.

ఈరోజుల్లో పాఠశాలల్లో గానీ, కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థినిలకు గానీ, ఉద్యోగినులకు గానీ ఈవ్ టీజింగ్ సర్వసాధారణమైపోయింది. వాటిని అరికట్టాలనే ఉద్దేశంతో ' షీ టీమ్స్' తీసుకురావడం జరిగింది. వీటి ద్వారా ఎప్పటికప్పుడు, ఎక్కడికక్కడ ఏ ఫిర్యాదు వచ్చినా కూడా వారిని పట్టుకొని కౌన్సిలింగ్ ఇచ్చి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. నిన్న ప్రశ్నోత్తరాల సమయంలో గౌరవ మంత్రి గారు మాట్లాడుతూ, "Hawk Eye" అనే యాప్‌ను తీసుకువచ్చి పూర్తి భద్రత కల్పిస్తున్నామనే మాట చెప్పడం జరిగింది. ఇలా ఆడపిల్లల కొరకు అనేక కార్యక్రమాలు తీసుకువచ్చిన గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మహిళలు ఏదైనా హింసకు గురైతే వారి కొరకు ప్రత్యేకమైన పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసి కౌన్సిలింగ్ ద్వారా వారికి ధైర్యాన్నిచ్చి వారిని ఇబ్బంది పెడుతున్న వారిపై నిర్భయ చట్టం కింద కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మార్కెట్ యార్డ్స్ లాంటి నామినేటెడ్ పదవులల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కేటాయించినందుకు రాష్ట్ర మహిళామణుల తరపున గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. శాసనసభలో మా మహిళామణులు తక్కువ ఉండవచ్చు. కానీ, లోకల్‌బాడీ ఎన్నికల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్ కల్పించడమనేది కూడా చాలా గొప్ప విషయం. దాంతో రాబోయే కాలంలో శాసనసభలో కూడా మహిళల సంఖ్య పెరుగుతుందనే నాకు పూర్తి భరోసా ఉంది. మహిళలు ఇంటిదగ్గర, బయట పని చేయాల్సి ఉంటుంది. ఎన్ని కష్టాలున్నా ఇంటి దగ్గరకు వచ్చి పొయ్యి దగ్గరికి వెళ్లి వంట చేయాలి. వంట చేయాలంటే గతంలో కట్టెల పొయ్యో, కిరోసిన్ స్టవ్‌లు ఉండేవి. గతంలో దీపం పథకం ఉన్నప్పటికీ అదే దీపం పథకం ద్వారా 45 మాసాల కాలంలో 9,97,000 మందికి దీపం కనెక్షన్స్ మంజూరు చేయడం జరిగింది. Corporate Social Responsibility పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం 20 లక్షల గ్యాస్ కనెక్షన్స్ కేటాయించాలని ఆయిల్ కంపెనీలను సంప్రదించి Kerosene Free State చేయాలనే ఆలోచన తొందరలోనే సాకారం కాబోతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గ్యాస్ కనెక్షన్ల కోసం బడ్జెట్‌లో రూ. 21 కోట్లు కేటాయించడం చాలా గొప్ప విషయంగా పరిగణిస్తున్నాను.

వయసు పెరుగుతున్నకొద్దీ విద్యార్థినులకు రక్తహీనత, ఇతరత్రా లాంటి పౌష్టికాహార లోపం ఉంటుందని అనేక సర్వేల ద్వారా తేలడం వలన వారికి పౌష్టికాహారం అందించాలనే నిర్ణయం తీసుకొని 2019-20 విద్యా సంవత్సరం నుండి మధ్యాహ్న భోజనంలో నెలకు నాలుగుసార్లు చికెన్, రెండుసార్లు మటన్ మరియు వారానికి ఐదుసార్లు కోడిగుడ్లు, ప్రతిరోజు 50 గ్రాముల నెయ్యి అందించడం జరుగుతుంది.

4.20 మ. అదే విధంగా ఆర్థికంగా మెరుగు పడాలనుకునే మహిళా సంఘాలకు స్త్రీ నిధిని ఏర్పాటు చేసి, గతంలో రుణ పరిమితి ఐదు లక్షలుగా ఉంటే, దానిని పది లక్షలుగా పెంచిన ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారిదని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. మన రాష్ట్రంలో నాలుగు లక్షల స్వయం సహాయక గ్రూపులకు, 23లక్షల 58వేల కుటుంబాలకు మేలు జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మహిళల వడ్డీ రాయితీని ప్రభుత్వమే భరిస్తుందని గౌరవ ముఖ్యమంత్రిగారు గతంలో 14 ఆగస్టు 2018 నాడు హామీ ఇచ్చారు. అదే విధంగా నిర్ణీత సమయంలో బ్యాంకులకు రుణాల వాయిదాలు చెల్లించిన 99శాతం సంఘాలన్నిటికి వడ్డీ రాయితీ వర్తించింది. కేంద్రం నుంచి రావాల్సిన 339 కోట్ల రూపాయలు రాకపోయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన వెయ్యి ఆరు వందల కోట్ల రూపాయలు వడ్డీ రాయితీ సొమ్ము ఆయా సంఘాల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని గర్విస్తున్నాను.

అదేవిధంగా మహిళా సంఘాలు నిర్వహిస్తున్న బాధ్యులకు ట్యాబ్లెట్ పీసీలు కూడా ఇవ్వడం జరిగింది. దాని ద్వారా మహిళా సంఘాల లావాదేవీలు, రుణాల కోసం దరఖాస్తులు వెందలైనవన్నీ ట్యాబ్లెట్ పీసీ ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందించడానికి వాటిని ఉపయోగిస్తున్నారు. ఆధార్ ఐరిస్ ఆథంటికేషన్ సౌకర్యాన్ని కూడా ట్యాబ్లెట్ పీసీలో పొందుపరిచారు కాబట్టి, మహిళా సంఘాల వారు ఉన్న చోటు నుంచే రుణ ప్రక్రియ పూర్తి చేసుకోవడానికి అవకాశం కల్పించాలని, అదే విధంగా భవిష్యత్తులో ఆసరా పింఛన్, ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న వారికి చెల్లింపులు ట్యాబ్‌ల ద్వారా కల్పించాలని కోరుతున్నాను. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారిని నూతనంగా బాధ్యతలు చేపట్టిన మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ గారికి అభినందనలు తెలియజేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం మహిళా డ్రైవర్లకు 2015 సెప్టెంబర్ 8న షీ-క్యాబ్స్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. షీ-క్యాబ్స్ కోసం మహిళా డ్రైవర్లు దరఖాస్తు చేసుకుంటే వారికి 30 శాతం సబ్సిడి ద్వారా వాహనాలు అందిస్తూ వారిని ప్రోత్సహిస్తోంది. అదేవిధంగా చిన్నారులు కిడ్నాప్‌కు గురైన లేదా అనాథలైనా, బిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి వారికి ఆశ్రయం కల్పిస్తోంది. అనేక కార్ఖానాల్లో చిన్న పిల్లలను తీసుకువచ్చి పని చేయిస్తుంటారు. చిన్న పిల్లల పట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తుంటారు. అలాంటి కార్ఖానాలను గుర్తించి పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ అనే కార్యక్రమాలను చేపట్టి జనవరి మాసం మొత్తం ఆపరేషన్ స్మైల్ డ్రైవ్ నిర్వహించి, జూలై మాసం మొత్తం ముస్కాన్ డ్రైవ్ పోలీసు శాఖ, శిశు సంక్షేమ శాఖ, మహిళా సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, ఆరోగ్య శాఖలన్నీ కూడా సమన్వయంతో చైల్డ్ డెవలప్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేసుకొని, ఎన్జీవోలను కూడా భాగస్వాములను చేస్తూ, పిల్లలకు భరోసా ఇస్తూ మంచి ఆశ్రయం కల్పిస్తూ, మంచి విద్యాబుద్ధులు నేర్పించి, వారు స్థిరపడేంత వరకు బాధ్యత తీసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తప్పిపోయిన చిన్నారుల జాడ కనిపెట్టేందుకు "దర్పణ్" అనే కార్యక్రమానికి టీయస్ క్యాడ్ టెక్నాలజీని వినియోగిస్తున్నారు. ఈ టెక్నాలజీ ద్వారా ఆయా పోలిస్ స్టేషన్ పరిధిలో మిస్సింగ్ కేసులో చిన్నారుల పోలికలు, వారి వివరాలు ఇస్తున్నారు. 2015 జనవరి 19వ తేది నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 25,116 మంది చిన్నారులను పోలీసులు రక్షించడం జరిగిందంటే నిజంగా ఇది ప్రభుత్వం యొక్క ఘనత అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. వీరిలో 12,283 మంది చిన్నారులను వారి తల్లిదండ్రులకు, సంరక్షకులకు అప్పగించడం జరిగింది. అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తే మహిళా పేరు మీద, ఆసరా పింఛన్ ఇచ్చిన మహిళల పేరు మీద,

కళ్యాణలక్ష్మి చెక్కులు ఇచ్చిన మహిళ పేరు మీద ఇస్తున్నారు. మహిళలకు ఇంత కంటే గొప్ప ఏముంటుంది. ఈ విధంగా మహిళల పట్ల, పిల్లల పట్ల ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాలన్నిటికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ రోజు పద్దుని ప్రవేశ పెడుతున్న గౌరవ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ గారికి ఈ సభ మద్దాతు తెలిపి ఈ డిమాండ్‌ను పాస్ చేయాల్సిందిగా కోరుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా మహిళలను ప్రోత్సహిస్తూ, ముందుకు నడిపిస్తూ తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండే విధంగా ముందుకు వెళ్లాలని భగవంతునికి, లక్ష్మి నరసింహ స్వామి వారిని వేడుకుంటూ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

4.30 మ.

SRI ELVIS STEPHENSON (H.E. GOVERNOR NOMINATED):- Hon'ble Deputy Speaker Sir, thank you for giving me this opportunity to speak on the Minority Welfare Demands. Through you, I would also like to thank our Hon'ble Chief Minister for giving me this opportunity to speak on this Minority Welfare Demands. Being a Nominated M.L.A. speaking on Demands is history. I feel that this is the first time in India that a Nominated MLA speaks on Budget Demands. This is only possible under our great Chief Minster who takes everyone into confidence all along and give everyone a chance to speak. We are thankful and grateful to the Government. This is the only State, which celebrates Christmas so grandly, distributes clothes and food to poor.

I would like to say that many programmes concerning Education, Overseas Education, self employment are all wonderful programmes being extended by the Government for the benefit of poor people. Lately, I have been to a Minority Residential School. On the 4th evening, we have informed the Minority Residential School that we want to come to celebrate "Teachers Day" i.e. Musheerabad Girls Minority Residential School. Within few hours, the next morning, they gave us a great welcome to our Musheerabad MLA and the Minority Commission Deputy Chairman Shanker Luke, has arranged this programme. I can tell you "seeing is believing." At least I was shocked with the reception that they have given us, with the development of the children. It is not only the education, the alround development of the children is amazing. I can say with pride that I don't think any School in our State has given this so far. It is not only the food, the cleanliness, you can see the happiness on the faces of the children and when I was asked to speak, I told the children that I can speak the Hyderabadi Urdu as I don't know Persian Urdu. They said no, no, speak in English. I was shocked. After speaking in English, I can see the glow and happiness in their faces. This is the kind of education that they are giving to the children. There I said it and I will say it here, I have no doubt that our Residential Schools are much better than any Convent Schools, any Missionary School, any National or International School because we are teaching the students with humanity. It is not the Education, it is the alround development of humanity and this is a seed, which we are sowing and giving a lot of benefit to the community. The fragrance of education and its surrounding development will benefit not only to the child but who is surrounding that child will also get benefit from this. We felt happy with the cleanliness and the way they received us with so much enthusiasm.

Then they requested us to have lunch. We had lunch there and there was nothing from outside. It was an ordinary day. It was the same Menu of the Day but still it was a wonderful lunch. The dinning room was so clean with stainless steel tables, the kitchen is also clean and the children are really learning cleanliness and alround development. The credit for this goes to our Hon'ble Chief Minister. The foresight of bringing up the downtrodden, the poor, to cultivate the culture really it is a great job done by our Hon'ble Chief Minister and the Education Department who have taken up this work tirelessly to arrange everything in few hours and nothing was brought from outside – no furniture, nothing. Everything was in-house. That is why I say "seeing is believing".

Fortunately or unfortunately, the Christian Community never reaped the fruits of most of the welfare programmes of the Government because of some selfish people of our own, who don't spread the information of all these programmes for obvious reasons. I worked tirelessly for five years to find out and we could not get a breakthrough. Now, they gave it slowly, but we will take it up now and spread it to nook and corner of the State. I would like to bring to the Minister's notice that we the Christians have some problems with the MROs in the process of issuing white ration cards. Most of our Christians do not have white ration cards. It is becoming very difficult to get Income Certificates and Caste Certificates and I request the Hon'ble Chief Minister to please look into this because MROs are refusing us to give even Aasara Pensions to poor Christians.

4.40 మ. **శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి**:- అధ్యక్షా, ఈరోజు హౌసింగ్ పద్దుపై గౌరవనీయులు పాషా ఖాద్రీ గారు, గౌరవనీయులు అనసూయ గారు, కె.పి. వివేకానంద గారు, బాల్క సుమన్ గారు మాట్లాడుతూ కొన్ని సూచనలు, సలహాలు కూడా ఇచ్చినందుకు వారికి మా ధన్యవాదాలు. అయితే ఇండ్లు లేని పేద ప్రజలు గౌరవప్రదమైన జీవనం సాగించాలని, వారు కూడా ఆత్మ గౌరవంతో బ్రతకాలని మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు వారి కోసం డబల్ బెడ్‌రూం హౌసింగ్ స్కీమును తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభించడం జరిగింది. నాణ్యమైన, విశాలమైన 560 SFT. ప్లింత్ ఏరియాతో విశాలంగా ఇండ్లు నిర్మించాలని ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు. దీంట్లో రెండు పడక గదులు, ఒక హాలు, ఒక కిచెన్, ఒక బాత్‌రూం, ఒక డబ్ల్యూ.సి ఉండడంతోబాటు స్టెయిర్‌కేస్ కూడా ఉండాలని ఫ్యూచర్ ఎక్స్‌ప్యాన్షన్స్ కోసం సెకండ్ జనరేషన్ కోసం ఉపయోగపడే విధంగా పిల్లర్స్‌తో డిజైన్ చేయించి వారు ఎంతో ఇష్టంగా ఈ ప్రోగ్రాంను మొదలుపెట్టి దానికయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరించేటట్లు అంటే లబ్దిదారుడు ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టకుండా ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న విషయం మనకందరికీ తెలుసు. మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు దేశంలోనే ఒక రోల్ మోడల్‌గా ఉన్నారు. ఎందుకంటే వారు తలపెట్టిన ప్రాజెక్టులు రోల్ మోడల్‌గానే ఉన్నాయి, వారు కూడా ఒక రోల్ మోడల్‌గానే నిలిచి ఎందరికో ఆదర్శవంతులుగా ఉన్నారు.

డబల్ బెడ్‌రూం ఇండ్ల కాస్ట్ విషయానికి సంబంధించి గ్రామీణ ప్రాంతంలో రూ.5 లక్షలా 4 వేలు ఒక ఇంటికి ఖర్చు అవుతున్నది. మునిసిపాలిటీలు, పట్టణ ప్రాంతాలలో రూ.5 లక్షలా 30 వేలు. జిహెచ్‌ఎంసి ప్రాంతంలో గ్రౌండ్ ప్లస్ త్రీ ఫ్లోర్ కట్టుకునేందుకు రూ.7 లక్షలు, దాని తరువాత కేటీఆర్ గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని హైదరాబాదు నగరంలో చాలా విగరస్‌గా ఈ ప్రోగ్రాం చేయాలని గ్రౌండ్ ప్లస్ ఫైవ్ ఫ్లోర్స్ కట్టే విధంగా వారే స్వయంగా స్థలాలను వెతికి అమలు చేస్తున్నారు. అలాగే సెల్లార్, స్టిల్స్ ప్లస్ 9 ఫ్లోర్స్ కూడా అధునాతనమైన లిఫ్టులు పెట్టి కట్టే విధంగా గ్రౌండ్ ప్లస్ ఫైవ్‌కేమో రూ. 7 లక్షలు ప్లస్ 75 వేలు, 9 ఫ్లోర్లకేమో రూ. 7 లక్షలు ప్లస్ 90 వేలుగా నిర్ణయించి నిర్మాణాలు జరుగుతున్నాయి.

4.50 మ. ఈ పథకం క్రింద ఇప్పటి వరకు 2.82 లక్షల ఇళ్లు మంజూరు చేయడం జరిగింది. అందులో రెండు లక్షల ఇళ్లకు టెండర్లు కూడా పిలవడం జరిగింది. 1.80 లక్షల ఇళ్లను ప్రారంభించగా, అందులో 96 వేల ఇళ్లు దాదాపు 90 శాతం వరకు పూర్తి కాగా, 34 వేల ఇళ్లు నూరు శాతం పూర్తయి, సిద్ధంగా ఉన్నాయి. అంటే 2.82 లక్షల ఇళ్ల నిర్మాణానికి సుమారు రూ. 18,100 కోట్లు ఖర్చవుతుందని ప్రభుత్వం అంచనా వేసుకుని, అందులో ఇప్పటి వరకు రూ. 6,972 కోట్లు ఇళ్ల నిర్మాణం కోసం ఖర్చు చేయడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో మొదలు పెట్టిన 2 లక్షల ఇళ్లను పూర్తి చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు, ఈ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. ఎంత గొప్పగా ఈ ప్రాజెక్టు ఉన్నదంటే, దీన్ని వాల్యూమ్, సైజ్, దీని వెనకాల ఉన్న స్ఫూర్తిని గమనించి హైదరాబాద్ నగరంలో ఉన్న ప్రైవేట్ బిల్డర్స్ అందరూ ఎన్ని ఇళ్లను అయితే నిర్మిస్తున్నారో, అన్ని ఇళ్లకు సరిసమానంగా మన తెలంగాణ ప్రభుత్వం హౌసింగ్ డిపార్ట్‌మెంట్ నిర్మిస్తున్నది.

(అధికార పార్టీ సభ్యుల హర్షధ్వానాలు)

ఈ మూడు సంవత్సరాల కాలంలో హైదరాబాద్‌లో ఉన్న ప్రైవేట్ బిల్డర్స్ అందరూ కలిపి 6 నుండి 8 కోట్ల చదరపు గజాల ఇళ్లను నిర్మించారని ఒక అంచనా ఉన్నది. తెలంగాణ ప్రభుత్వం హౌజింగ్ డిపార్ట్‌మెంట్ ఒక హైదరాబాద్‌లోనే రూ.4,200 కోట్లు విడుదల చేయడం జరిగింది. దాదాపు 6 నుండి 7 కోట్ల చదరవు గజాలు ఉన్న ఇళ్లను కట్టడం జరిగింది. ఈ విధంగా ఏ రాష్ట్రంలో జరగలేదు. ఇంకో విషయం ఏమంటే, మన రాష్ట్ర జిడిపిలో కూడా ఈ ప్రాజెక్టు ప్రభావం ఉన్నదని ఒక స్టడీ చెబుతోంది. మన ప్రభుత్వం రూ.7,000 కోట్లు విడుదల చేసిందంటే, దాదాపు రూ. 10,000 కోట్ల పనులు అక్కడ జరిగి ఉంటాయి. బిల్డింగ్ ఇండస్ట్రీ కాబట్టి అన్ని రకాల అనుబంధ పరిశ్రమలు దీనితో ముడిపడి ఉంటాయి. మన రాష్ట్ర జిడిపి పెరుగుదలలో

J-131-17

డబుల్ బెడ్‌రూమ్ స్కీమ్ ఒక భాగమవుతుందని తెలియజేయడానికి నేను చాలా సంతోషిస్తున్నాను.

ఒక స్టడీ ఏంటంటే, మన హైదరాబాద్‌లో డబుల్ బెడ్‌రూమ్ స్కీమ్ ద్వారా ప్రతి సంవత్సరం 50,000 మంది భవన కార్మికులకు ఉపాధి అవకాశం కల్పిస్తున్నది. గ్రామీణ ప్రాంతాలలో కడుతున్న ఇండ్ల మీద 27,000 మంది భవన కార్మికులకు పని దొరుకుతున్నది. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ డబుల్ బెడ్‌రూమ్ స్కీమ్ వల్ల ప్రతి సంవత్సరం దాదాపు 80 వేల మంది భవన కార్మికులు ఉపాధిని పొందుతున్నారు. బిల్డింగ్ ఇండస్ట్రీపై ఆధారపడిన అనేక అనుబంధ పరిశ్రమలైన ఇటుక, సిమెంట్, ఉక్కు వంటి అనేక పరిశ్రమలు ఈ డబుల్ బెడ్‌రూమ్ స్కీమ్ వల్ల లబ్ది పొందడం జరుగుతుందని చెప్పడానికి నేను చాలా సంతోషిస్తున్నాను.

గౌరవ మంత్రి కేటీఆర్ గారి నిరంతర పర్యవేక్షణ వలన పోయినసారి హైదరాబాద్‌లో రెండు మెగా ప్రాజెక్టులు మొదలైనాయి. ఒకటి - కొల్లూరు దగ్గర ఉన్న 124 ఎకరాలలో 17,000 ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. మేము దర్యాప్తు చేస్తే, ఈ మొత్తం ఆసియా ఖండంలోనే అతి పెద్ద గృహ నిర్మాణ ప్రాజెక్టు అయిన డబుల్ బెడ్‌రూమ్ స్కీమ్ హైదరాబాద్‌లో రూపుదిద్దుకుంటోంది. పెద్ద మున్సిపాలిటీ కంటే ఎక్కువ నివాస గృహాలు రూపుదిద్దుకుంటున్నాయి.

కుత్బుల్లాపూర్‌లో 12,000 ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. ఈ విధంగా ఒక ఊహ, కల్పనగా ఒక దగ్గర 17,000 ఇళ్లను నిర్మించడమంటే మామూలు విషయం కాదు. నాకు బిల్డర్‌గా 30 సంవత్సరాల అనుభవం ఉంది. నేను ఒక 400 ఫ్లాట్లను కడుతున్నాను. అందులో మొత్తం 800 ఇళ్లు ఉంటాయి. అవి కట్టడానికి ఒక ప్రైవేట్ ఎంటర్‌ప్రెన్యూర్‌కు 4 సంవత్సరాల సమయం పట్టింది. కొల్లూరు దగ్గర 17,000 ఇళ్లను నిర్మించడానికి దాదాపు రెండు నుండి రెండున్నర సంవత్సరాల సమయం పట్టింది. ఈ ప్రాజెక్టు 90 శాతం పూర్తయింది. ఈ సందర్భంగా మా హౌసింగ్ డిపార్ట్‌మెంట్ ఇంజనీర్లకు, నిర్వాహకులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

నేను ఈ మధ్యనే ఆ ప్రాజెక్టు దగ్గరకి వెళ్లడం జరిగింది. అక్కడ అన్ని వసతులు కల్పించడం జరుగుతున్నది. లిఫ్టులు కూడా పెడుతున్నారు. పనిలో మంచి నాణ్యత ఉండాలని కేటీఆర్ గారు మమ్మల్ని ఆదేశించారని అక్కడ పనిచేసే ఏజెంట్ మాతో చెప్పడం జరిగింది. అక్కడ ఏర్పాటు చేసే లిఫ్టులు కూడా ఉన్నత ప్రమాణాలను కలిగి ఉంటాయి. పేద ప్రజల కోసం కట్టబడుతున్న ప్రాజెక్టులో అటువంటి మంచి లిఫ్టులను ఏర్పాటు చేస్తున్నారు. కలరింగ్ పనులు కూడా మంచి నాణ్యతతో, ఆకర్షణీయంగా ఉండే విధంగా జరుగుతున్నాయి. నేను కూడా ప్రైవేట్ బిల్డర్‌గా అలా చేయలేదు. కేటీఆర్ గారి ఆదేశాల మేరకు, వారి మీద, తెలంగాణ ప్రభుత్వం మీద నమ్మకం ఉంచి అంత గొప్ప ప్రాజెక్టు తయారవుతోంది. ఇంతకుముందు గౌరవ శాసన సభ్యులు పాషాఖాద్రీ గారు మాట్లాడారు.

آپ نے پرانے شہر میں ڈبل بیڈروم مکانات کوجلد مکمل کرنے کے لئے کہا۔ ہمارے پرانے شہر میں 4,132 مکانات کی تعمیر کے لئے منظوری دی گئی تھی جو نو مقامات پر ہیں۔ ان میں سے دو مقامات پر 888 مکانات مکمل ہو چکے ہیں اور سات مقامات پر 3,844 مکانات کا کام جاری ہے۔ مارچ 2020ء تک، یعنی اس مالیاتی سال میں ہم آپ کو وہ مکمل کر کے دیں گے، یہ ہمارا وعدہ ہے۔ آپ نے جی ایچ ایم سی حدود میں بھی ڈبل بیڈروم مکانات کوجلد سے جلد مکمل کرنے کے لئے کہا۔ حکومت تلنگانہ نے جی ایچ ایم سی کے حدود میں ایک لاکھ مکانات تعمیر کرنے کا فیصلہ کیا ہے، جن کی منظوری دی جا چکی ہے جو 117 مقامات پر ہیں۔ وہ جملہ 8,115 کروڑ روپئے کا پراجیکٹ ہے۔ ان میں 7,944 مکانات مکمل ہو چکے ہیں اور 66,273 مکانات کا 90% کام ہو چکا ہے۔ مطلب یہ ہے کہ GHMC حدود میں ایک لاکھ مکانات میں سے 74,223 مکانات کا 90% کام ہو چکا ہے اور وہ جلد سے جلد مکمل ہو جائیں گے۔ جو بچے ہوئے ہیں، یعنی 26,000 مکانات، وہ بھی مختلف مراحل میں ہیں، وہاں پر تعمیراتی کام جاری ہیں، ان کو بھی مارچ 2020ء سے پہلے مکمل کرنے کی ہم کوشش کررہے ہیں۔

5.00 మ. గౌరవ శాసన సభ్యురాలు శ్రీమతి అనసూయగారు, సీతక్కగారు మాట్లాడుతూ అదనంగా మరికొన్ని ఇళ్లు మంజూరు చేయాలని కోరడం జరిగింది. తప్పకుండా రాబోయే రోజుల్లో ఇంకా ఎక్కువ ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ప్రభుత్వం తరఫున వారికి నేను హామీ ఇస్తున్నాను. అధ్యక్షా, తమరి నియోజక వర్గంలో 1398

ఇళ్లు మంజూరు అయితే, 1210 ఇళ్లకు టెండర్లను పిలిచాము, అందులో 1128 ఇళ్లకు పనులు కూడా మొదలుపెట్టాము, దానిలో 302 ఇళ్ల నిర్మాణం కూడా పూర్తయింది. మిగిలిన ఇళ్ల పనుల గురించి పనులు త్వరగా పూర్తి చేయడానికి ఇంజనీర్లను ఆదేశించడం జరుగుతుంది. కొత్త ఇళ్ల మంజూరుకు కూడా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం తరఫున నేను హామీ ఇస్తున్నాను.

అలాగే శ్రీ బాల్క సుమన్‌గారు మాట్లాడుతూ గతంలో 220 ఎస్ఎఫ్‌టి ఇళ్లు ఇచ్చారు, ఇప్పుడు మన ప్రభుత్వం 560 ఎస్ఎఫ్‌టి ఇళ్లను ఇస్తున్నామన్నారు. అది వాస్తవమే. అయితే అప్పుడు ఇంటి ఖర్చును మొత్తం ప్రభుత్వం భరించలేదు. 2003వ సంవత్సరంలో లబ్ధిదారుకు రూ.25వేలు చెల్లించడంతో మొదలుపెట్టి, 2013లో రూ.70వేలు చెల్లించారు. లబ్ధిదారు కూడా అప్పట్లో కొంత డబ్బు పెట్టుకోవలసిన అవసరం ఉండేది. కాని ప్రస్తుత డబుల్ బెడ్‌రూం ఇళ్ల విషయానికి వచ్చినట్లయితే గతంలో ఉన్న 260 ఎస్ఎఫ్‌టిని 560కి పెంచుతూ, దాదాపు ఐదు లక్షల నాలుగువేల రూపాయల నుండి ఏడు లక్షల తొంభై వేల రూపాయలు, వివిధ స్థాయిల్లో ఒక్కో ఇంటి నిర్మాణానికి ఖర్చుపెట్టడం జరుగుతున్నది. అంటే ఈ ప్రభుత్వం కట్టిన ఒక డబుల్ బెడ్ రూం ఇల్లు, ఆనాడు వారు కట్టిన ఏడు ఇళ్లతో సమానం అని చెప్పుకోవచ్చు.

అలాగే గౌరవ శాసన సభ్యులు శ్రీ వివేకానంద్‌గారు మాట్లాడుతూ, వారి నియోజకవర్గమైన కుత్బుల్లాపూర్‌లో కూడా 12,756 ఇళ్ల నిర్మాణంతో ఒక మెగా ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయన్నారు. ఆ ప్రాజెక్టు ఖరీదు రూ.1,095 కోట్లు. మొత్తం 11 ప్రాంతాలలో ఈ ఇళ్ల నిర్మాణం జరుగుతున్నది. ఇప్పటికే 2644 ఇళ్లు పూర్తయినాయి. మిగిలిన 10,092 ఇళ్లు వచ్చే జూన్ నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం టార్గెట్‌గా పెట్టుకున్నది. వారు మరొక ముఖ్యమైన అంశం కూడా లేవనెత్తారు. వేలకు వేల ఇళ్ల నిర్మాణం జరుపుతూ, ఇంత పెద్ద ప్రాజెక్టులను టేకప్ చేస్తున్నాము కాబట్టి, అక్కడ మౌలిక వసతుల కల్పన విషయం గురించి అడిగారు. తాగునీరు సరఫరా చేస్తున్నారా అని అడిగారు. అన్ని ప్రాజెక్టులకు కూడా మిషన్ భగీరథ లింకప్ చేసి, మంచినీటి సరఫరా జరగాలని ముఖ్యమంత్రిగారు ఆదేశించడం జరిగింది. ఆ దిశలో పనులు జరుగుతున్నాయి. అలాగే డ్రైనేజి విషయం గురించి కూడా అడిగారు. ఇటువంటి భారీ నిర్మాణాలు చేపట్టినప్పుడు ఈ డ్రైనేజి, సివరేజి అనేది చాలా కీలకమైన అంశం. దాని విషయంలో మనం సరిగా పనులు చేయకపోతే మొత్తం ప్రాజెక్టు దెబ్బ తింటుంది. హైదరాబాద్‌లో కట్టబడుతున్న అన్ని మెగాప్రాజెక్టులకు ఎస్‌టిపిని కంపల్సరీగా పెట్టి, ఎస్టిమేషన్ టెండర్లలోనే దానిని కూడా చేర్చాలని గౌరవ మంత్రి శ్రీ కేటీఆర్‌గారు చెప్పారు. అది చాలా ముందుచూపు విషయం కాబట్టి, ఈ అంశం గురించి కూడా మేము ప్రత్యేక శ్రద్ధ వహించడం జరిగింది. కుత్బుల్లాపూర్‌తోపాటు, కొల్లూరు ప్రాజెక్టు విషయంలో కూడా ఎస్‌టిపి ఉంటుంది. ఇళ్ల నిర్మాణ పనులతోపాటు, ఎస్‌టిపి పనులు కూడా జరుగుతాయని మనవి చేసుకుంటున్నాను.

ఇంత గొప్ప కార్యక్రమం విషయంలో మరొక అంశం గురించి కూడా చెప్పి, నేను ముగిస్తాను. ఈ డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక విధానం కూడా చాలా ఖచ్చితమైన రీతిలో చేస్తున్నాము. గతంలో ఎన్నడూ, ఏ ముఖ్యమంత్రి, ఏ ప్రభుత్వం కూడా సాహసం చేయనటువంటి ఒక పని చేశారు. లబ్ధిదారుల ఎంపికలో ఎమ్మెల్యేలు, మినిస్టర్లకు అధికారం ఇవ్వలేదు. లబ్ధిదారుల ఎంపిక బాజాప్తా గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు ద్వారా జరుగుతుంది. అసలు మొట్టమొదట ధరఖాస్తు స్వీకరణే ఆ గ్రామంలో, గ్రామ సభను ఏర్పాటు చేసి, అక్కడే వాటిని తీసుకోవడం జరుగుతుంది. ఆ ధరఖాస్తుల ప్రాథమిక పరిశీలన కూడా అక్కడికక్కడే జరగాలి. ఆ తరువాత దానిని తహశీల్దారు దాన్ని విచారించి, జిల్లా స్థాయి కమిటీకి పంపుతారు. ఆ కమిటీకి కలెక్టర్ కన్వీనర్‌గా, మంత్రిగారు ఛైర్మన్‌గా ఉంటారు. గౌరవ శాసన సభ్యులు మెంబర్లుగా ఉంటారు. ఆ కమిటీ రిజర్వేషన్ ప్రక్రియ ప్రకారం ధరఖాస్తులను పరిశీలిస్తుంది. ముఖ్యమంత్రిగారు బలహీన వర్గాలకు ఇళ్లను ఇస్తున్నప్పటికీ, అక్కడ కూడా కులాల వారీగా, మరింత వెనుకబడిన వారిని కూడా కలిపి ఇళ్లు మంజూరు చేయాలనే

ముఖ్య ఉద్దేశ్యంతో గ్రామీణ ప్రాంతాలలో ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం ఇళ్లను కేటాయించడం జరుగుతుంది.

ఆ గ్రామంలో వంద ఇళ్లు నిర్మిస్తే, అందులో 50 ఇళ్లు ఎస్సీ, ఎస్టీలకు కేటాయించబడతాయి. తరువాత మైనారిటీలకు 7 శాతం ఇళ్లు గ్రామీణ ప్రాంతాలలో కేటాయించబడతాయి. పట్టణ ప్రాంతాలలో అయితే ఎస్సీలకు 17 శాతం, ఎస్టీలకు 6 శాతం కేటాయించబడతాయి. గౌరవ సభ్యులు శ్రీ పాషా ఖాద్రీగారు అడిగారు జి.హెచ్.ఎం.సి.లో ముస్లింలకు 12 శాతం కేటాయించాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఇప్పటికే ముస్లిం మైనారిటీ వర్గాలకు 12 శాతం చొప్పున ఇళ్లను కేటాయించాలని నిర్ణయం తీసుకున్నారని మనవి చేస్తున్నాను. ఇందులో కూడా బిలో పావర్టీ లైన్‌లో ఉన్నవారికి కూడా రిజర్వేషన్ కేటాయించాలని గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు. వారికి ఈ సందర్భంగా నా పక్షాన, మా పార్టీ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

జిల్లాస్థాయి కమిటీ మొత్తం దరఖాస్తులను పరిశీలించి, రిజర్వేషన్లను నిర్ణయించి, వాటిని తిరిగి తహశీల్దారుకు పంపించడం జరుగుతుంది. ఆ తరువాత తిరిగి గ్రామ సభ నిర్వహించి, అక్కడ ఈ లిస్టుని గ్రామసభ ముందు ఉంచడం జరుగుతుంది. అంటే జిల్లాస్థాయి కమిటీ నిర్ణయం అక్కడే ఫైనల్ కాదు. అది మళ్లీ గ్రామసభకు వెళ్లి, ఆ గ్రామసభలో లిస్టు ఆమోదం పొందాలి. అలా ఆమోదం పొందిన తరువాత, ఉదాహరణకు ఆ గ్రామంలో లబ్ధిదారులు వందమంది ఉంటే, ఇళ్లు మాత్రం 50 ఉన్నాయనుకుంటే, అప్పుడు ఆ వందమందిలో లాటరీ వేసి, అప్పుడు 50 మందికి కేటాయిస్తారు. అంటే ఇంత పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు విధానం గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయించారు. ఇందులో ఏ మాత్రం పైరవీలకుగాని, అధికార దుర్వినియోగానికి గాని, ఆశ్రిత పక్షపాతానికిగాని తావు లేకుండా, పేదవాళ్లలో మరింత పేదవాళ్లకు మొట్టమొదట ఈ ఇళ్లు దక్కాలనే ఒక ముఖ్య ఉద్దేశంతో ఈ లబ్ధిదారుల ఎంపిక విధానాన్ని నిర్ణయించడం జరిగింది.

5.10 సా. ఇంతకు ముందు నేను చెప్పినట్టు మొదలు పెట్టిన 2 లక్షల ఇళ్లను ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పూర్తి చేయాలనే ధ్యేయంతో ప్రభుత్వం పని చేస్తోంది. పద్దులో రూ.180కోట్లు పెట్టుకున్నాము. రూ. 1,365కోట్లు కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సి ఉంది. ఆ మొత్తాన్ని సమీకరించుకుంటాము. రూ. 2,500 కోట్లు లోన్ హడ్కో నుండి తీసుకునే అంశం ప్రాసెస్‌లో ఉంది. ఆ విధంగా రూ. 4,145 కోట్లు సమీకరించుకుని మొదలు పెట్టిన 2 లక్షల ఇళ్లలో 1,30,000 ఇళ్లు చాలామటుకు పూర్తి అవుతున్నాయి. మిగతా 70,000 ఇళ్లు కూడా, కొన్ని బేస్‌మెంట్ లెవెల్లో, కొన్ని రూఫ్ లెవెల్లో, బ్రిక్ వర్క్ ఆ విధంగా వివిధ రకాల స్టేజెస్‌లో ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2లక్షల ఇళ్లను పూర్తి చేయాలనే టార్గెట్ పెట్టుకున్నామని తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను. పేదలకు పనికి వచ్చే కార్యక్రమం, మంచి నోబుల్ కార్యక్రమం కాబట్టి, ట్రాన్స్‌పెరెంట్‌గా లబ్ధిదారుల ఎంపిక జరుగుతోంది. పేదవాళ్లకు ఇళ్లు అందించబోతున్నాము.కాబట్టి, ఈ పద్దును ఆమోదించాల్సిందిగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. జై తెలంగాణ.

శ్రీ బాల్కసుమన్:- అధ్యక్షా, మంత్రిగారి సమాధానం విన్న తర్వాత ఎస్సీ, ఎస్టీలకు రూరల్ ఏరియాలో 50శాతం ఇళ్ల కేటాయింపు ఉందని చెప్పారు. చాలా సంతోషం. కానీ, పట్టణ ప్రాంతాల్లో మాత్రం చాలా తక్కువగా ఉంది.

SRI VEMULA PRASHANT REDDY :- I referred to GHMC only and not in respect of towns. మున్సిపాలిటీలో సెపరేట్ కాంటెక్స్ట్ ఉంది. కాబట్టి, ఇక్కడ మైనారిటీలకు 12శాతం ఇళ్లను ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

MR. SPEAKER:- I request the Minister for Scheduled Castes Development, Minority Welfare and Senior Citizens Welfare to give Reply on Demand No. XXI (21) – Social Welfare and Demand No. XXIV (24) – Minorities Welfare.

శ్రీ కొప్పుల ఈశ్వర్:- అధ్యక్షా, ఎస్సీల అభివృద్ధి అంశంపై గౌరవ శాసనసభ్యులు శ్రీ పాషాఖాద్రిగారు, శ్రీ బాల్కసుమన్ గారు, శ్రీమతి అనసూయ గారు, సర్వశ్రీ ఆర్. రవీంద్రకుమార్‌గారు, రేగ కాంతారావుగారు, నోముల నరసింహయ్యగారు, కె.పి.వివేకానందగారు, శ్రీమతి గొంగిడి

సునితగారు, శ్రీ స్టీఫెన్‌సన్‌గారు మల్టిపుల్‌గా ప్రస్తావించడం జరిగింది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచనా విధానం మేరకు ఈ రాష్ట్రంలో ఉన్న పేద వర్గాలైన ఎస్సీలను ఆదుకుని, వారిని అన్ని రంగాల్లో ఆర్థికంగా వృద్ధిలోకి తీసుకురావాలనే ఆలోచన చేయడం జరిగింది.

ఏ గ్రామంలో చూసినా, ఏ ప్రాంతంలో చూసినా కడు పేదరికాన్ని అనుభవిస్తున్న వారెవరు అని అడిగితే, తప్పనిసరిగా ఎస్సీలనే చెబుతారు. వాళ్లకు భద్రత, ధైర్యం కల్పించే ప్రయత్నం ఇప్పటికీ జరగలేదు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఎస్సీల అభ్యున్నతి కోసం, సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను రూపొందించి వాటిని ఖచ్చితంగా అమలు చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం పని చేస్తోంది. ఎస్సీ డెవలప్‌మెంట్ ఫండ్‌ని పూర్తి స్థాయిలో వినియోగించడం ద్వారా ఎస్సీలకు పూర్తి స్థాయిలో న్యాయం చేయవచ్చని, వాళ్లు ఆశించిన ఫలితాలను తప్పకుండా వాళ్లకు అందించవచ్చనే ఉద్దేశంతో నూటికి నూరు పాళ్లు ఎస్సీ డెవలప్‌మెంట్ ఫండ్‌ను వినియోగించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా ముందుకు పోతోందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు.

ఎస్సీ డెవలప్‌మెంట్ ఫండ్‌ని గతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు వాడిన చరిత్ర ఉంది. కానీ, ఈనాడు నూటికి నూరు పాళ్లు ఎస్సీల సంక్షేమం కోసమే ఆ నిధులను వాడడం జరుగుతోంది. దీని కోసం ప్రత్యేకంగా ఒక చట్టం చేయడం జరిగింది. ఈ డబ్బు ఇతర డిపార్ట్‌మెంట్లకు డైవర్ట్ అవుతుందనే అనుమానాలు కొన్ని ఉన్నాయని గౌరవ సభ్యులు ప్రస్తావించడం జరిగింది. ఈ ఫండ్ ఎస్సీ కార్యక్రమాలకు ఖర్చు కాకపోతే వచ్చే సంవత్సరానికి క్యారీ ఫార్వార్డ్ కాకపోవడం వలన ఆ మొత్తం వృధా అవుతుందని అనే అనుమానాలను అధిగమించడం కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత పక్కాగా దీనిని అమలు చేయడం కోసం మంచి ప్రయత్నం జరిగిందని తెలియజేస్తున్నాను.

ఈరోజు ఎస్సీల జనాభా ప్రాతిపదికన చూసినట్లైతే 15.45 శాతం ప్రస్తుత బడ్జెట్‌లో నిధులు కేటాయించాల్సి ఉన్నప్పటికీ, ఈ సంవత్సరం బడ్జెట్‌లో 16.48 శాతం ఎక్కువగా బడ్జెట్ పెట్టడం జరిగింది. ఈ విషయాన్ని గౌరవ సభ్యులు చాలా మంది చెప్పడం జరిగింది. దీనికి సందర్భోచితంగా నేను సమాధానం చెప్తున్నాను. 2017-18 సంవత్సరంలో ఖర్చు చేయని మొత్తం రూ. 134 కోట్లు, 2018-19 సంవత్సరంలో రూ. 285.94కోట్లు, ఈ రెండు సంవత్సరాల్లో ఖర్చు చేయని రూ. 772 కోట్లను ప్రస్తుత బడ్జెట్‌లో అదనంగా పెట్టుకోవడం జరిగింది. క్యారీ ఫార్వర్డ్ ఏ విధంగా జరుగుతుందనే విషయంలో నిరూపణ జరుగుతోంది.

ఈ సందర్భంగా నేను ఒక పోలికను చెప్పదలచుకున్నాను. 2010 సంవత్సరం నుండి 2014 సంవత్సరం వరకు ఇదే సబ్ ప్లాన్‌కి సంబంధించిన నిధులు 5సంవత్సరాల్లో రూ. 8,778.57 కోట్లు మాత్రం ఖర్చు చేయడం జరిగింది. కానీ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత 2017-18 సంవత్సరం వరకు చూస్తే, రూ. 33,886.89 కోట్లను ఖర్చు పెట్టడంతోబాటు, ప్రస్తుత సంవత్సరమైన 2019-20 రూ. 37,378.73 కోట్లను స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద ఖర్చు చేయడం జరిగింది. ఈ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలను ఎస్సీలకు అందజేయబోతున్నాము.

చాలామంది గౌరవ సభ్యులు ఒక్కొక్క పథకం గురించి చెప్పడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి మానసపుత్రి అయిన కళ్యాణలక్ష్మి పథకం అనేది చాలా గొప్ప పథకం. ఈ దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇటువంటి పథకం అమలు జరగడంలేదు. మొట్టమొదటగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలైన పేద వర్గాల కోసం ఈ పథకం గురించి రూప కల్పన చేశారు.

5.20 సా. ఈ పథకం పేదవర్గాల కోసం ఆలోచన చేసిన పథకం. ప్రభుత్వానికి గౌరవ ముఖ్యమంత్రిగారికి, పేద వర్గాల ఆడపిల్లల తల్లిదండ్రులకు ఎంతో తృప్తి, ఆనందం, ఈ పథకం ద్వారా కలుగుతున్నది. పేదవర్గాల వారికి ఈ పథకం ఆర్థిక ధైర్యం కలిగిస్తున్నది. ఈ పథకం

ద్వారా లక్షా పద్నాలుగు వేల ఐదు వందల కుటుంబాలకు గానూ, ఏడు వందల ముప్ఫై ఆరు కోట్ల తొంభై నాలుగు లక్షల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది. మొదట ఈ పథకాన్ని రూ. 51,000లతో మొదలు పెట్టినప్పటికీ, దీని వల్ల ప్రజలకు ఎంతో ఫలితం ఉన్నదని ముఖ్యమంత్రిగారు గ్రహించి, ఇంకా ఎక్కువ మొత్తం పెంచాలనేఉద్దేశంతో రూ. 75,116 గానూ, ఆ తర్వాత రూ. 1,00,116లకు పెంచడం జరిగింది.

ప్రధానంగా ఎస్సీలు ఆర్థికంగా వెనుకబడిన వాళ్లు. వారు వ్యవసాయం చేద్దామంటే భూమి ఉండదు. ఉద్యోగం చేయాలనుకుంటే చదువు సరిగా ఉండదు, ఆ ఊబిలో కూరుకుపోతున్న వాళ్లను బయటకు తీసుకొని రావాలంటే విద్యను అందించమే ప్రధానమైన లక్ష్యంగా ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఒక తరం బిడ్డలు చదువుకుని విద్యలో ముందంజ వేస్తే వాళ్ల జీవితాల్లో గుణాత్మకమైన మార్పు వస్తుందనే సంకల్పాన్ని బాబాసాహెబ్ అంబేద్కర్‌గారు తెలిపారు. దాన్ని తు.చ. తప్పకుండా అమలు చేస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.

భూ పంపిణీ కార్యక్రమం మీద విమర్శలు చేసిన చాలా మంది సభలో ఉన్నారు. ఎస్సీ కుటుంబానికి మూడెకరాల భూమి ఉండాలని, వాళ్లు కూడా వ్యవసాయ కుటుంబంగా వుండుకు పోవాలనే ఆలోచనతో ఈ పథకాన్ని తీసుకొచ్చారు. తెలంగాణ రాష్ట్రం కొత్త రాష్ట్రం కాబట్టి అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఈ పథకాన్ని విజయవంతం చేయడం కోసం ఇప్పటికీ నిరంతర ప్రక్రియతో ప్రభుత్వం ముందుకుపోతున్నది. దాదాపు 5798 కుటుంబాలకు దాదాపు ఆరు వందల నలభై కోట్ల పైచిలుకు నిధులు వెచ్చించి 14704ఎకరాల భూమిని పంపిణీ చేయడం జరిగింది. గౌరవ సభ్యులు శ్రీ బాల్కసుమన్ గారు ఈ పథకం విషయంలో వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం జరిగింది. ఎస్సీలకు ఇచ్చే పరిహారాన్ని ఏడు లక్షల రూపాయలు మాత్రమే ఇస్తున్నారు, కొంత పరిహారాన్ని పెంచినట్లయితే పేద ఎస్సీ వర్గాల వారు భూమి కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని వారు చెప్పడం జరిగింది. తప్పకుండా పరిశీలనలోకి తీసుకొని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి గత సంవత్సరం కూడా ఈ సమస్య గురించి సభలో చర్చకు వచ్చింది. దీన్ని న్యాయమైన డిమాండ్‌గా స్వీకరిస్తున్నాను, ఈ విషయంపై ముఖ్యమంత్రిగారు సానుకూలంగా స్పందిస్తారని నేను భావిస్తున్నాను.

విద్యకు సంబంధించి, తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ విద్యార్థులకు ఎంతో గొప్పగా విద్యను అందించడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది. పదమూడు లక్షల తొంభై తొమ్మిది వేల ఏడు వందల ఐదు మంది విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను ఇవ్వడం కోసం దాదాపు మూడు కోట్ల నలభై ఎనిమిది లక్షల రూపాయలను ఖర్చు చేయడం జరుగుతున్నది. ప్రీ మెట్రిక్ విద్యార్థుల కోసం దాదాపు మూడు లక్షల అరవై తొమ్మిది వేల నాలుగు వందల యాభై రెండు మంది విద్యార్థులకు గాను, నూటా తొంభై నాలుగు కోట్ల డెబ్బై లక్షలను ఖర్చు చేయడం జరుగుతున్నది. వాళ్లకు నాణ్యమైన విద్యను అందించాలన్న సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం ఉన్నది. గడచిన 5 సంవత్సరాల్లో ఎస్సీ హాస్టళ్లల్లో ఉన్న మూడు లక్షల యాభై ఐదు వేల ఒక వంద అరవై మూడు మంది విద్యార్థులకు దాదాపు ఒక వెయ్యి మూడు వందల పదిహేను కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి హాస్టళ్లలో దాదాపు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతున్నది. ఎస్.ఎస్.సిలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు వాళ్ల క్వాలిటీ పెంచుకోవడం వల్ల 97.23 ఉత్తీర్ణత శాతం సాధించుకోవడం జరిగింది. దీన్ని బట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న గొప్ప ప్రయత్నం ఏవిధంగా ఉన్నదో మనకు తెలుస్తున్నది.

ఎస్సీ వర్గాల వారు ఇండ్లలో వాడుకునే విద్యుత్తు 101 యూనిట్‌కు మించి తక్కువగా వాడుకుంటే వాళ్లకు ఉచిత విద్యుత్తు ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నాము. రెండు వేల ఏడు వందల అరవై నాలుగు వేల కుటుంబాలకు గాను రెండు వందల తొమ్మిది కోట్ల పదమూడు లక్షల రూపాయలను వెచ్చించడం జరిగింది.

హైదరాబాద్‌లోని స్టడీ సర్కిళ్ల గురించి మాట్లాడుతుంటే నిజంగా బాధ కలుగుతుంది. సమైక్య రాష్ట్రం ఉన్నప్పుడు

హైదరాబాద్‌లో ఒకే ఒక స్టడీ సర్కిల్ ఉండేది. ఆంధ్ర ప్రాంతంలో ఉన్న స్టడీ సర్కిళ్లు మనకు అందుబాటులో ఉండేవి కావు. హైదరాబాద్‌లో ఉన్న స్టడీ సర్కిల్‌లో ఎస్సీ వర్గానికి సంబంధించిన విద్యార్థులు చదువుకోవడానికి అవకాశం లేకుండా ఎప్పుడూ అందని ద్రాక్ష పండ్లులాగ ఉండేది. ఉద్యమ సమయంలో మా తోటి శాసనసభ్యులు, విద్యార్థి నాయకులు మాకు చెబితే మేము అక్కడకు వెళ్లి చూశాము. సుమారు 85శాతం మంది విద్యార్థులు ఇతర ప్రాంతాల వారు ఉన్నారు. తెలంగాణ విద్యార్థులకు అవకాశాలు దొరికినటువంటి పరిస్థితి లేదు. మిత్రులు, ఉద్యమ నాయకుడు బాల్కసుమన్‌గారు కూడా ఆరోజు మాతో ఉన్నారు.

తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ శాఖ హైదరాబాద్ స్టడీ సర్కిల్‌ను గొప్పగా తీర్చిదిద్దడంతోపాటు ప్రతి జిల్లాకు ఒక స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదని తెలియజేస్తున్నాను. ఆ స్టడీ సర్కిళ్లలో లైబ్రరీ, టీచింగ్ ఫ్యాకల్టీ, హాస్టల్ వసతి వంటివి అన్ని రకాలుగా ఏర్పాటు చేసి ఎంతో తీర్చిదిద్దారు. 10 జిల్లాలలో ఉన్న స్టడీ సర్కిళ్ల నుంచి ఇప్పటి వరకు 842 మంది అభ్యర్థులు ఉద్యోగాలు పొందారని చెప్పడానికి సంతోషిస్తున్నాను. దీని కోసం ముప్పై ఆరుకోట్ల యాభై ఎనిమిది లక్షల రూపాయలను బడ్జెట్‌లో పొందుపరచుకోవడం జరిగింది. 268 సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను నిర్వహిస్తున్నాము. ఇది చాలా గొప్ప విషయం ఎందుకంటే దేశంలో ఇటువంటి ఆలోచన ఎవరికి కలుగలేదు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గాలకు మాత్రమే కాకుండా, ఎస్టీ, మైనారిటీ, బీసీ వర్గాల కోసం ఆలోచన చేసినప్పటికీ మొదట ఎస్సీ వర్గాల కోసం ఆలోచన చేసి, 268 సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్నది. గతంలో 134 పాఠశాలలు వసుక్కుబడిగా ఉండేవి. అందులో సదుపాయాలు సరిగా లేకుండా ఉండేవి. అసలు అడ్మిషన్ తీసుకోవడానికి కూడా ఇష్టపడని పరిస్థితులను మనం చూశాము.

5.30 సా. 268 సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్స్ కోసం లక్షల మంది పిల్లలు తీవ్రస్థాయిలో పోటీ పడుతున్నారు. ఇందులో అడ్మిషన్ దొరికి, ఒకసారి 5వ తరగతిలో జాయిన్ అయితే, 12వ తరగతి వరకు బ్రహ్మాండంగా చదువుకోవచ్చు, మా భవిష్యత్తు బాగు పడుతుందనే నమ్మకంతో విద్యార్థులు ప్రవేశాలకోసం ప్రయత్నిస్తున్నారు. వారి తల్లిదండ్రులు కూడా ఇందులో వారి పిల్లలకు సీటు దొరికితే 12వ తరగతి వరకు అన్ని మౌలిక సదుపాయాలు ప్రభుత్వమే కల్పిస్తుందని నమ్మకంతో ఉన్నారు. ఈరోజు ప్రభుత్వం ఒక్కొక్క విద్యార్థిపైన దాదాపు రూ.1.20 లక్షలు ఖర్చు పెడుతోంది. అందువల్ల ఈ గురుకుల పాఠశాలల నిర్వహణ ఏవిధంగా జరుగుతుందని చూడటానికి ప్రపంచ నలుమూలల నుండి అనేక సంస్థలు, ప్రభుత్వానికి సంబంధించిన అధికారులు వస్తున్నారనడంలో అతిశయోక్తి లేదు.

ఈ మధ్యకాలంలో ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు ఇక్కడికి వచ్చి వీటిని పరిశీలించి వెళ్లారనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీల అభ్యున్నతి కోసం, వారి అభివృద్ధి కోసం, వారిని ఆర్థికంగా తీర్చిదిద్దడం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను తీసుకురావడం జరుగుతోంది. అంతేకాకుండా ఎస్సీలకు 95 శాతం సబ్సిడీతో లోన్లు ఇస్తున్న ప్రభుత్వం ఒక్క తెలంగాణ ప్రభుత్వం మాత్రమే అని తెలియజేసుకుంటున్నాను.

ఇంతకుముందు మిత్రులు బాల్కసుమన్ గారు రెండు, మూడు విషయాల గురించి ప్రస్తావించడం జరిగింది. ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధి పథకం క్రింద నిర్మించబడిన కొన్ని భవనాల కొరకు రూ. 5.00 కోట్ల చొప్పున మంజూరు చేయడం జరిగింది. జిల్లాలు, గ్రామాలు మరియు పట్టణాలలో నిర్వహిస్తున్న భవన నిర్మాణాలను పూర్తి చేసినట్లయితే ఎస్సీ పేద విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే అవకాశం కల్పించిన వారమవుతామని చెప్పారు. ఈ విషయాన్ని నేను పాజిటివ్‌గా తీసుకుంటున్నాను. తప్పకుండా గౌరవ ముఖ్యమంత్రి గారితో చర్చించి, తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అలాగే డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు గురించి వారు

ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అంబేద్కర్ గారి గురించి ఒక చర్చ జరిగింది. అది ఏమిటంటే, ఆనాడు అంబేద్కర్ గారు రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 గనుక లేనట్లయితే, ఈరోజు తెలంగాణ రాష్ట్రాన్ని మనం సాధించుకునే వాళ్లం కాదనే ఆలోచనతో, వారికి అరుదైన, అత్యున్నతమైన గౌరవం ఈ రాష్ట్రంలో దక్కాలనే ఉద్దేశంతో, వారి 125వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించడం కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రణాళిక సిద్ధం చేశారు. అలాగే ఇక్కడ లోయర్ ట్యాంక్‌బండ్‌లో ఉన్నటువంటి అంబేద్కర్ భవనానికి కూడా ఇప్పటికే దాదాపు రూ. 50.00 కోట్లు వెచ్చించి, గొప్పగా అభివృద్ధి చేసే ప్రణాళిక సిద్ధం కాబోతుంది. ఈ కార్యక్రమాలన్ని పూర్తి చేసే బాధ్యత మా మీద ఉన్నది. ఎందుకంటే ఇది మా ముఖ్యమంత్రి గారి యొక్క కల. దానిని తప్పకుండా నెరవేర్చి, పూర్తి చేసే బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నదని ఈ సందర్భంగా మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిత్రులు ఇంకా చాలా విషయాలు అడిగారు. 2019-2020 సంవత్సరానికిగాను ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధి పథకానికి బడ్జెట్‌లో ప్రతిపాదించిన రూ. 11872,38,23,000/-ల పద్దును గౌరవ సభ్యులందరూ ఆమోదించాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అదేవిధంగా మైనారిటీకి సంబంధించిన కొన్ని విషయాలు చర్చకు వచ్చినప్పుడు కూడా క్లారిఫికేషన్స్ ఇస్తామని చెబుతూ, ముగిస్తున్నాను.

جناب سید احمد پاشاہ قادری (JANAB SYED AHMED PASHA QUADRI): اسپیکر صاحب! میں نے جتنے مسائل اٹھائے تھے، منسٹر صاحب کو ان میں سے کم از کم آدھے کے تو جوابات دینا چاہئے تھا، لیکن مجھے ایک مسئلہ کا بھی جواب نہیں ملا۔

శ్రీ కొప్పుల ఈశ్వర్:- అధ్యక్షా, మైనారిటీ వెల్ఫేర్ డిమాండ్‌కు సంబంధించి పాషాఖాద్రీ గారు, స్టీఫెన్‌సన్ గార్లు కొన్ని విషయాలను ప్రస్తావించారు. ఈరోజు మైనారిటీలకు అత్యంత గౌరవం, గుర్తింపుతోపాటు, వారిని ఆర్థికంగా అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాతనే ప్రణాళికలు రూపొందించబడ్డాయి. ఆ విషయం గురించి వారి ఉపన్యాసంలో కూడా చెప్పడం జరిగింది. చాలా సంతోషం. ఈరోజు అనేక రకాల కార్యక్రమాలను రూపొందించడం జరిగింది. అందులో ప్రధానంగా మైనారిటీల కోసం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఈ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలనే కనీస ఆలోచన కూడా చేయలేదు.

ముస్లిం పిల్లలు చదువుకోవాలంటే, వారియొక్క మసీదులలో ఉండే చిన్న అకామడేషన్‌లో, మదార్సాలల్లో వారే స్వతహాగ డబ్బులు సేకరించుకుని, టీచర్‌కి జీతం ఇచ్చి, చదువు చెప్పించుకునే పరిస్థితి తెలంగాణ రాష్ట్రం రాకముందు ఉండేది. మొక్కుబడిగా అక్కడక్కడ ముస్లిం పాఠశాలలు ఉన్నా, వాటి నిర్వహణ సరిగా ఉండేది కాదు. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత 204 మైనారిటీ గురుకుల పాఠశాలలను ప్రారంభించిన విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ పాఠశాలల్లో చదివే పిల్లల కోసం ప్రభుత్వం సకల సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరుగుతోంది. దీనికి సంబంధించి 2018-2019 విద్యా సంవత్సరంలో 64,628 మంది విద్యార్థులు అందులో చేరడం జరిగింది. వారి భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది.

ఈ విద్యా సంస్థలకు సంబంధించి కొన్ని పోస్టులను భర్తీ చేయలేదు, వాటిని ఎప్పటిలోగా భర్తీ చేస్తారని గౌరవసభ్యులు అడిగారు. ఇప్పటికే 7,069 పోస్టులకు మంజూరు ఇవ్వడం జరిగింది. అందులో 6,097 రెగ్యులర్ పోస్టులు కాగా, మిగతా 972 పోస్టులు ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో తీసుకోవడం జరిగింది. అదేవిధంగా 241 పిజిటి పోస్టులు, 1,094 టిజిటి పోస్టులు, 180 ఆర్ట్స్ టీచర్స్ పోస్టులు, 192 స్టాఫ్ నర్సులు ఇలా మొత్తం 1715 పోస్టులు టి.ఎస్.పి.ఎస్.సి ద్వారా భర్తీ చేయడం జరిగింది. అలాగే టీచర్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ద్వారా పోస్టులకు సంబంధించి 1,863 పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగింది. తొందరలో వాటిని కూడా పూర్తి చేస్తామని గౌరవ సభ్యులకు సవివరంగా మనవి చేస్తున్నాను.

ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు ఇస్తున్నట్లుగా, మైనారిటీ విద్యార్థులకు కూడా పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలని

ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో 2019-2020 ఆర్థిక సంవత్సరానికి రూ.88.02 కోట్లు బడ్జెట్‌లో ప్రతిపాదించడం జరిగింది. ఇంటర్ నుంచి పిజి చదువుతున్న మైనారిటీ విద్యార్థులకు 2019-2020 ఆర్థిక సంవత్సరంలో రూ.243.45 కోట్లు ఫీజు రీ-యింబర్స్‌మెంట్ క్రింద ఇవ్వాలని ప్రభుత్వం ప్రతిపాదించడం జరిగింది.

5.40 సా. ఇంటర్ నుంచి పీజీ వరకు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు 2019-20వ ఆర్థిక సంవత్సరంలో 243 కోట్ల45 లక్షల రూపాయలను ఫీజు రియంబర్స్‌మెంట్ క్రింద ప్రతిపాదించడం జరిగింది. ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సంఖ్యను పరిమితం చేయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్ షిప్ అందరికీ ఇవ్వాలని నిర్ణయం తీసుకొని ఈ బడ్జెట్‌లో 28కోట్ల రూపాయలను ప్రతిపాధించడం జరిగింది. మైనార్టీ వారికి సంబంధించి ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్‌ను మైనార్టీ సోదరులు చాలా గొప్పగా ఉపయోగించుకోవడం జరుగుతోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఒక విద్యార్థి విదేశాలకు వెళ్లి చదువు కొనసాగించాలంటే ఇరవై లక్షల రూపాయలు ఖర్చవుతుందని వారికి స్కాలర్‌షిప్ ఇవ్వడం జరుగుతోంది. దానికి గత పది సంవత్సరాలలో 1,191 మంది విద్యార్థులు విదేశాల్లో చదువుకోవడానికి వెళ్లారు. దీనికి గాను 2019-20వ ఆర్థిక సంవత్సరంలో 73 కోట్ల 57లక్షల రూపాయలు ప్రతిపాదించడం జరిగింది. మైనార్టీ విద్యార్థులు గతంలోలాగా స్టడీ సర్కిల్ ఉండాలని వారు కోరడం జరిగింది. ఇప్పటికే హైదరాబాద్ నగరంలో మైనార్టీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయడం జరిగింది. చదువు పూర్తయిన వారికి ప్రభుత్వ ఉద్యోగాల కోసం అవసరమైన శిక్షణను ఈ స్టడీ సర్కిల్ ద్వారా అందిస్తున్నామని సభ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. దీని కోసం 2019-20వ సంవత్సరంలో 47 లక్షల రూపాయలు ప్రతిపాదించడం జరిగింది. అదే విధంగా సివిల్ సర్వీస్ ఉద్యోగాలు సంపాదించేందుకు గాను దాదాపు వంద మంది మైనార్టీ విద్యార్థులను ఎంపిక చేసి ప్రముఖ కోచింగ్ సెంటర్లలో శిక్షణ ఇప్పించడం జరుగుతోంది. సబ్సిడీ లోన్స్‌ను యాభై శాతం నుంచి ఎనభై శాతానికి పెంచడం జరిగింది.

అదే విధంగా 2019-20వ సంవత్సరంలో ఇరవైఎనిమిది కోట్ల ముప్పై ఒక్కలక్షలను ప్రతిపాదించడం జరుగుతున్నది. ఈ విధంగా మన ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నది. షాదీముబారక్ తోపాటు, రంజాన్ పండుగను గొప్పగా నిర్వహించడం, రంజాన్ పండుగ సందర్భంగా వారికి బట్టలను గిఫ్ట్ ప్యాక్స్ ఇవ్వడంతోబాటు పండుగ బాధ్యతను ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. మసీదుల్లో పనిచేసే ఇమామ్, మౌజమ్‌లకు మొదటగా వెయ్యి రూపాయలు ఇచ్చేవారు. దానిని 2017వ సంవత్సరంలో మూడు వేల రూపాయలు చేసి తరువాత ఐదువేల రూపాయలకు పెంచడం జరిగింది గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గతంలో వారిని పట్టించుకునే వారే లేరు. దాదాపు ఎనిమిది వేల మసీదుల్లో పదమూడు వేల ఇమామ్, మౌజిన్‌లు ఉన్నారు. వీరి కోసం దాదాపు 67కోట్ల 86 లక్షల రూపాయలు ప్రతి సంవత్సరం ప్రభుత్వం ఖర్చు చేయడం జరుగుతున్నది. ఈ విధంగా మైనార్టీ సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. వక్ఫ్ ల్యాండ్స్‌పై ప్రభుత్వం దృష్టి సారించాలని సభ్యుల కోరారు. కచ్చితంగా నేను మైనార్టీ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత సంబంధిత అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి, వారికి సంబంధించి రాష్ట్రంలో మైనార్టీకి సంబంధించిన వక్ఫ్ భూములు ఎన్ని ఎకరాలు ఉన్నాయి, అవి ఎవరి ఆధీనంలో ఉన్నాయి, వాటి విలువ ఎంత? అనేది చూస్తే చాలా ఆశ్చర్యం కల్గించే విషయాలు తెలిసింది. 70వేల ఎకరాల వక్ఫ్ భూములు ఉన్నాయి. కానీ, అవి ఎక్కడెక్కడో అక్రమణకు గురైన పరిస్థితుల్లో ఉన్నాయి. కొన్ని ఖాళీగా ఉన్నాయి. కాబట్టి వీటి మీద ఒక ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని ఒక ఏజెన్సీ ఏర్పాటు చేసి, దానిలో పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ, స్థానికంగా ఉండే వారిని కలుపుకొని ఒక నివేదిక తయారు చేయాలని చెప్పడం జరిగింది. ఆ నివేదిక తయారు చేస్తున్నట్లుగా అధికారులు చెప్పడం జరిగింది. వక్ఫ్ భూములకు సంబంధించి ప్రక్రియ ప్రారంభం చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇంకా గౌరవ సభ్యులు మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ గురించి అడిగారు. మన రాష్ట్ర ప్రభుత్వం

J-131-19

తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగింది. మైనార్టీ సంక్షేమం కోసం 2019-20వ సంవత్సరం బడ్జెట్‌లో డిమాండ్ నెం. 24 ద్వారా నేను ప్రవేశ పెట్టిన 1369 కోట్ల 95 లక్షల 45 వేల రూపాయల పద్దును అమోదించ వలసిందిగా సభ్యులను మనస్ఫూర్తిగా కోరుకుంటూ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER:- Now, I request the Minister for Tribal Welfare, Women Development and Child Welfare to give reply on Demand No.22 : Tribal Welfare and Demand No.25 : Women, Child and Disabled Welfare.

శ్రీమతి సత్యవతి రాథోడ్:- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర శాసన సభలో గిరిజన సంక్షేమం మరియు మహిళా సంక్షేమ పద్దులను ప్రవేశ పెట్టి వాటిపై మాట్లాడే అవకాశం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రివర్యులు నాకు దైవ సమానులు. వారికి పాదాభివందనాలు సమర్పించుకుంటూ, ఈ రోజు నేను ప్రవేశపెట్టిన పద్దుల మీద గౌరవ సభ్యులు అనసూయ గారు, రవీంద్ర కుమార్ గారు, రేగా కాంతారావుగారు, సునీత గారు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. నేను మొన్ననే మహిళా సంక్షేమ శాఖ బాధ్యతలు తీసుకున్నాను. శాఖాధికారులతో సమావేశమై శాఖా పనితీరును అవగాహన చేసుకుని గౌరవ ముఖ్యమంత్రిగారి సలహా, సూచనలతో శాఖ తీరు ఇంకా మెరుగుపరచుకొని శాఖ ద్వారా ప్రజలకు సేవ చేసే ఆలోచన చేస్తున్నాను. గౌరవ శాసన సభ్యులు గిరిజన సంక్షేమం గురించి పలు సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకొని సమర్థవంతగా పని చేస్తానని ఈ సభా ముఖంగా తెలియజేస్తున్నాను. గిరిజన, ఆదివాసిల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోంది. గిరిజన సంక్షేమంలోని 32 శాఖలకు సంబంధించి గతంలో బడ్జెట్ కేటాయింపులు ఒక విధంగా ఉంటే, గడిచిన ఐదు సంవత్సరాలలో బడ్జెట్ కేటాయింపులు ఏ విధంగా ఉన్నాయో మనం చూడవచ్చు.

5.50 సా. గిరిజన, ఆదివాసీల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం చేస్తున్న కృషిని, చిత్తశుద్ధిని వివరించడానికి ప్రయత్నం చేస్తాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, ఈ రాష్ట్రంలో ఉండే గిరిజన నిష్పత్తి ప్రకారం సరిపడ రిజర్వేషన్ అమలు కాకున్నా నిధులు మాత్రం అదే నిష్పత్తి ప్రకారం మనం ఖర్చు పెడుతున్నాం. గడచిన ఐదు సంవత్సరాలు మరియు ఓటాన్ అకౌంటు బడ్జెటు కలుపుకుంటే గిరిజన ప్రత్యేక అభివృద్ధి నిధుల క్రింద దాదాపు రూ.22,485 కోట్ల 9 లక్షలు 30 నుంచి 35 ప్రధాన శాఖల ద్వారా 140 నుంచి 145 పథకాల అమలు కోసం ప్రభుత్వం ఖర్చు పెడుతోంది. గిరిజన ప్రత్యేక నిధులను వేరే శాఖలకు, వేరే పనులకు మళ్లిస్తున్నారన్నది వాస్తవ దూరం. ఎందుకంటే, మేము సభ్యులం కాకున్నా, సభ్యులతోబాటు మమ్మల్ని పిలిపించుకొని, అట్టడుగున ఉన్న ఈ ప్రజానీకం జనజీవన స్రవంతిలోకి రావాలని, సమాజంలో సగౌరవంగా నిలబడడానికి మనం ఎలాంటి పథకాలు అమలు చేయాలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఎన్నోసార్లు ఆలోచించిన సందర్భం మాకు తెలుసు.

చాలామంది గిరిజన శాసన సభ్యులు మాట్లాడారు. నేనొక గిరిజన బిడ్డను. గిరిజన శాఖకు సంబంధించిన నిధుల మళ్లింపుపై ఇదే శాసన సభలో గత ప్రభుత్వంలో మేమందరమూ కలిసి పోరాటం చేసిన వాళ్లమే. ఆరోజు నాతోబాటు సీతక్క గారు, రవీంద్ర కుమార్ గారు, కాంతారావు గారు శాసనసభ్యులుగా ఉండేవాళ్లు. నేను కూడా ఒక తండాలో పుట్టి, తండాలో పెరిగాను. ఈరోజు కూడా ఒక తండాలోనే నివశిస్తున్నాను. మా ఊరు ఏజన్సీ ఏరియాలో లేదు కానీ అది MADA (Modified Area Development Agency) village. ఆ ఊరికి నేను సర్పంచుగా పని చేశాను. నేను సర్పంచుగా ఉన్నపుడు ఏదైనా పథకం కావాలంటే దానికి టార్గెట్, లిమిట్ ఉండేది. ఐటిడిఏ నుంచి ఒక నలుగురినో, ఐదుగురినో ఎన్నిక చేసుకోవాలంటే మేము అనేక ఇబ్బందులు పడేవాళ్లం. కానీ ఈరోజు అడిగిన ప్రతి ఒక్కరికీ ఐటిడిఏల ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్న పరిస్థితి ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారు నన్ను ఈ శాఖకు మంత్రిగా నియమించడం జరిగింది. నేనూ ఒకప్పుడు బాధితురాలినే. ఈరోజు సభలో ఉండే అనేక మంది గౌరవ సభ్యుల సహకారంతో, అధికారుల సహకారంతో, గౌరవ ముఖ్యమంత్రి గారి ఆశీర్వాదంతో వీలైనంత మేరకు ఈ

శాఖకు న్యాయం చేయడానికి, గిరిజన బిడ్డల జీవితాలలో కొత్త వెలుగు తీసుకురావడానికి నేను ప్రయత్నం చేస్తానని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గిరిజనులకు సంబంధించి ఈ శాఖ ద్వారా మనం ఎక్కువ నిధులు వెచ్చించి, ఎక్కువ కార్యక్రమాలు చేపట్టేది విద్యకే. గౌరవ శాసనసభ్యురాలు మాట్లాడుతూ, ఈ ఐటిడిఏలు శంకరన్ గారి ప్రోత్సాహంతో ఏర్పడ్డాయన్నారు. నాకు తెలిసి, గౌరవనీయులు స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయిన తర్వాత అట్టడుగున ఉన్న ఆదివాసీలు కావచ్చు, లంబాడీలు కావచ్చు, వీళ్లను సమగ్రమైన అభివృద్ధిలోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఐటిడిఏలను ఏర్పాటు చేశారు. గతంలో వీటికి సరైన నిధులు ఇవ్వక, అధికారులను నియమించక పోవడంతో ఇవి కొంత దివాళా తీసిన మాట వాస్తవం. కానీ ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ శాఖను చిన్నచూపు చూడకుండా అన్ని శాఖలతోబాటు గిరిజన సంక్షేమానికి కూడా పెద్ద పీట వేస్తున్నారు. గిరిజన సంక్షేమ శాఖ ద్వారానే కాకుండా వేరే శాఖల నుంచి కూడా గిరిజనుల అభివృద్ధికి పాటుపడుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది. మేము శాసనసభ్యులుగా ఉన్నపుడు, మేము గిరిజన బిడ్డలుగా తండాలకు పోతే, ఆడపిల్లలు వచ్చి బిందెలు అడ్డుపెట్టి నీళ్ల కోసం మమ్మల్ని ఆపేవాళ్లు . మాకు ఒక బోరు వేయించండి, ఒక మోటరు ఇప్పించండని అడిగేవాళ్లు. ఆ పని కూడా మేము చేయలేక పోయేవాళ్లం. కానీ ఈరోజు కేసీఆర్ గారి మానస పుత్రిక అయిన మిషన్ భగరథ ద్వారా మా గిరిజన, ఆదివాసీ గూడేలకు, చెంచు పెంటలకు, ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందుతోంది, ఆ నీటిని తాగుతున్న సందర్భాన్ని చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది.

మా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ముఖ్యమంత్రిగారు ఒకరోజు ఉన్నపుడు, ఒక పేద కుటుంబం ఇల్లు కాలిపోతే వాళ్లు పడిన అవస్థ చూసి చలించిపోయారు. ఆ గిరిజన కుటుంబం పడిన బాధను చూసిన తర్వాత, కేసీఆర్ గారి మనసులోంచి పుట్టిన పథకమే కళ్యాణలక్ష్మి. గిరిజనులకు, ఆదివాసీలకు, వెనుకబడిన కుటుంబాలకు చేయూతనిచ్చే పథకం ఇది. గిరిజనులకు సంబంధించి ఒక సమస్య వస్తే, ఒకరోజు ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ అడిగారు. అమ్మా, మీ ఇళ్లల్లో కట్నాలు ఉంటాయా, ఉంటే ఎంత ఉంటాయని అడిగారు. ఒకప్పుడు ఎదురు కట్నం ఇచ్చి పెళ్లిళ్లు చేసుకున్న సంప్రదాయం మాది. కానీ మారిన పరిస్థితులకు అనుగుణంగా, 25 వేల నుంచి 50 వేలు, కొంత కలిగిన కుటుంబంలోనైతే ఒక లక్ష నుంచి రెండు లక్షల వరకు కట్నం ఇస్తున్నారని చెప్పాము. ముందు రూ.51 వేలతో మొదలుపెట్టి, ఈరోజు కళ్యాణ లక్ష్మి పథకం క్రింద రూ. 1,00,116 లు ఇచ్చి, ఆడపిల్ల పుట్టినా కూడా మాకు ఎలాంటి చింతా లేదు, ఈ ఇంటికి పెద్ద దిక్కుగా దేవుడి రూపంలో కేసీఆర్ గారు ఉన్నారనే నమ్మకం, విశ్వాసం, భరోసా పేదలకు కల్పించిన పథకం కళ్యాణ లక్ష్మి.

ఈరోజు గిరిజనులకు సంబంధించి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తోంది. ప్రత్యేక అభివృద్ధి నిధులను గడచిన ఐదు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం సగటున 1.40 లక్షల మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించి అమలు చేస్తోంది. అలాగే ఎస్టీ వసతి గృహాలలో ఉండి పదో తరగతి చదువుకుంటున్న విద్యార్థుల కోసం, ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యంతో అన్నం పెడుతున్నారు. ఈ సన్నబియ్యంతో అన్నం తినేవాళ్లలో ఎక్కువ మంది మా బిడ్డలే. మొన్ననే మా సెక్రటరీగారు, గురుకుల సంస్థల సెక్రటరీ గారితో రెవ్యూ పెట్టుకున్నపుడు విద్యార్థుల ఉత్తీర్ణత శాతం ఏమిటో తెలిసింది. గిరిజనులకు అవకాశం ఇస్తే, నాణ్యమైన విద్యను అందిస్తే, వాళ్లు ఎవ్వరికీ తీసిపోరని నిరూపించిన సందర్భాలు మనం చూశాం. నేను డీటెయిల్డ్‌గా పోను కానీ అవకాశం ఇస్తే మా మాలోతు పూర్ణ లాంటి వాళ్లు ఎవరెస్టు శిఖరాన్ని ఎక్కిన ఘనత ఉంది. అటువంటి వారికి చేయూతనిచ్చిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానిది, ముఖ్యమంత్రి గారిదని తెలియజేస్తున్నాను.

పి.వి.నర్సింహారావు గారున్నపుడు తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమ. ఈ మూడు ప్రాంతాలకు కలిపి మూడు గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేస్తే, ఆరోజు నుంచి తెలంగాణ రాష్ట్రం రాకముందున్న గురుకులాల సంఖ్యకు, గడచిన ఐదేళ్లుగా టిఆర్ఎస్ ప్రభుత్వం, కే.సి.ఆర్ గారు

ఏర్పాటు చేసిన సంఖ్య డబుల్ అని నేను చాలా గర్వంగా చెబుతున్నాను.ఈ మాట ఎందుకు చెబుతున్నానంటే, గిరిజన బిడ్డలకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి గారు అనేక గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిన విషయాన్ని గమనించాలి. అలాగే గతంలో విదేశాలకు వెళ్లి చదువుకునే ఎస్టీ విద్యార్థులకు రూ. 10 లక్షలు ఇచ్చేవారు.

6.00 సా. అలాగే గతంలో విదేశాలకు వెళ్లి చదువుకునే విద్యార్థులకు రూ10 లక్షల ప్రోత్సాహకం కల్పిస్తే ఇప్పుడు ఈ ప్రభుత్వం రూ.20 లక్షల ప్రోత్సాహకం ఇస్తున్నది. రాష్ట్రంలో మొత్తం 177 గురుకుల పాఠశాలలుంటే అందులో 83 గురుకుల పాఠశాలలు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారి ఆశీస్సులతో నిర్మాణం చేసుకున్నాం. ఇవి దాదాపుగా రెట్టింపు సంఖ్య అని నేను గర్వంగా తెలియజేసుకుంటున్నాను. మనకంటే పెద్ద రాష్ట్రాలు లేదంటే మనకంటే ఆర్థికంగా ముందున్న రాష్ట్రాలు కూడా అమలు చేయని విషయాన్ని గమనించాలని మీద్వారా సభ్యులను కోరుతున్నాను. మహిళలకు వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు కావచ్చు, ఆడపిల్లలకు కళ్యాణలక్ష్మి పథకం అమలు చేస్తున్నది. నిజంగా గిరిజన రైతు వ్యవసాయం చేసుకునేవారికి తొలకరి చినుకులు పడ్డాయంటే పెట్టుబడికి, విత్తనాలకు పైసలు లేక ఏ నగా, నట్రా లేకపోతే అప్పు ఎవరు ఇస్తారని వెతుక్కునే పరిస్థితి నుంచి మన ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు ద్వారా వారికున్న ఎకరం, రెండెకరాలు సాగు చేసుకుంటున్నారు. ఒకప్పుడు మాలాంటి వరంగల్ జిల్లా ప్రాంతాలకు 60 సంవత్సరాల క్రితం మొదలు పెట్టిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తికాక కాలువలు తవ్వుకుని ఎదురు చూస్తున్న క్రమంలో మాకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు మొదటి దశ, రెండవ దశకు ఆఖరి ఆయకట్టు మా డోర్నకల్ నియోజకవర్గమే.

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆఖరి ఆయకట్టు వరకు కూడా కాలువల ద్వారా సాగునీరు రాబోతున్నది. మా గిరిజన రైతులు కూడా మోటార్ల మీద ఆధారపడకుండా కాలువల ద్వారా వచ్చే నీటిని వాడుకొని వ్యవసాయం చేసుకుంటున్నారు. ఈ ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన నిరంతర విద్యుత్తు సరఫరా వల్ల కూడా లబ్ధి పొందేది ఎక్కువగా తెలంగాణ రాష్ట్రంలోని మైదాన ప్రాంతంలో ఉండే గిరిజనులని తెలియజేస్తున్నాను. గిరిజనులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వసతులే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇతర కార్యక్రమాల ద్వారా ఎక్కువగా లబ్ధి పొందేది మా గిరిజన సోదరులని ఈ సభా ముఖంగా తెలియజేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రంలో 9.8 శాతంగా ఉన్న గిరిజనులు అభివృద్ధి చెందిననాడే సమగ్రమైన అభివృద్ధి చెందుతుందని భావించిన మన ముఖ్యమంత్రిగారు ఇప్పటికే అనేక పథకాలను రచించి అమలు చేస్తున్నారు. గిరిజన బిడ్డలు గర్భం దాల్చినరోజు నుంచి మన అంగన్‌వాడీ సెంటర్లలో పెట్టే పౌష్టికాహారం తినే అవకాశం వస్తున్నది. కేసీఆర్ కిట్ పథకాన్ని ప్రవేశపెట్టిన తరువాత ప్రభుత్వాసుపత్రులలో డెలివరీలు చేసుకొని కేసీఆర్ కిట్‌ను పొందేది కూడా మా గిరిజనులే ఎక్కువగా ఉన్నందుకు మా గిరిజన ఆడబిడ్డల తరఫున నేనొక ఆడబిడ్డగా నా తరఫున కేసీఆర్ గారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

అలాగే విద్యా విధానంలో విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలనే ఆలోచనతో 56 కోట్లా 24 లక్షల రూపాయలతో కంప్యూటర్ ల్యాబ్స్, డిజిటల్ ఎడ్యుకేషన్, సమ్మర్ క్యాంపులు వంటి అనేక వినూత్నమైన కార్యక్రమాలను చేపడుతున్న విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. గతంలో గిరిజన శాఖకు సంబంధించిన గురుకులాలలో ఇతర శాఖలకు చెందిన గురుకులాల మెనూ డైట్‌లో తేడా ఉండేది. గతంలో మేం అనేకసార్లు విన్నవించుకున్నా అమలు కానిది గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో జరిగింది. గౌరవ శాసనసభ్యురాలు ఐ.టి.డి.ఏల గురించి చెప్పారు. ఐ.టి.డి.ఏలను బలోపేతం చేయడానికి ఇప్పటికే భద్రాచలంలో ఉండే అతి పెద్ద ఐ.టి.డి.ఏకి అలాగే ఆదిలాబాద్ జిల్లాలోని ఐ.టి.డి.ఏలకు ఐఏఎస్ అధికారులను నియమించడం జరిగింది. మిగతావారు సీనియర్లుగా ఉన్నారు. ఐ.టి.డి.ఏల ద్వారా గిరిజనుల సంక్షేమానికి సంబంధించిన అన్ని పనులను పర్యవేక్షించడం, వాటిని పటిష్టపర్చడం వంటి లక్ష్యాలను పెట్టుకొని

ముందుకు సాగుతున్న విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తూ వాటి ద్వారా వచ్చే అనేక పథకాలకు సబ్సిడీ రూపంలో సహాయాన్ని అందిస్తున్నాము. వీరి సంక్షేమాన్ని ఇంకా ఎక్కువ నిధులు పెంచుకోవాలని ఆలోచించి ఈ బడ్జెట్‌లో ఎక్కువ నిధులు కేటాయించుకున్నాము.

అంతే కాకుండా గిరిజనులను కాంట్రాక్టర్లుగా తీర్చిదిద్దాలనే ఉద్ధేశంతో వారికి అవకాశాలు కల్పించాలన్నారు. మా శాఖలో గత సంవత్సరం చేసిన పనులకు సదరు కాంట్రాక్టర్లకు ఒక్క బిల్లు కూడా పెండింగు పెట్టకుండా వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు. మా శాఖ అధికారులు కూడా ఇప్పటికే ఆ రకంగా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఐటిడిఏ ద్వారా గిరిజన శాఖ నుంచి వచ్చే ప్రతి పైసా గిరిజనుల ద్వారా ఆ పథకాలు అమలయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను. గిరిజనులకు అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను వేరే రాష్ట్రాలలో కూడా మన పథకాలను ఆదర్శంగా తీసుకొని అమలు చేస్తున్నాయంటే అవి ఎంత ఉపయోగకరమైనవనేది ఆలోచించాలి. ఈ ప్రభుత్వం గిరిజనులకు కేటాయిస్తున్న 9.8 శాతం నిధులను వారి సంక్షేమానికి ఖర్చుచేసే విధంగా ప్రణాళికలు రచించుకొని

6.10 సా.

దీనికోసం ప్రత్యేక అభివృద్ధి నిధుల చట్టం తీసుకువచ్చి, గౌరవ ముఖ్యమంత్రి గారే నోడల్ ఏజెన్సీకి ఛైర్మన్‌గా ఉండడం జరిగింది. గిరిజనుల సంక్షేమంలో భాగంగా పథకాల అమలు కొరకు గానీ, విద్యార్థుల విద్య కొరకు అనేక సంవత్సరాలుగా ఖర్చు చేసిన నిధులు ఒక ఎత్తైతే, గడచిన ఐదేళ్లలో ఖర్చు పెట్టిన నిధులు ఒక ఎత్తని భావిస్తున్నాను. గత 30 సంవత్సరాలుగా నేను రాజకీయాల్లో ఉన్నాను. అనేక రాజకీయ పార్టీలు గిరిజనులను ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకున్నాయి. ప్రతి ఎన్నికల ముందు రాజకీయ నాయకులు వచ్చి మీ తండాలో-మీ రాజ్యం, మీ గూడాల్లో-మీకు రాజ్యమిస్తామని మాయ మాటలు చెప్పి ఏ ఒక్కరు కూడా అమలు చేయకపోయినా, గౌరవ ముఖ్యమంత్రి గారు గిరిజన బిడ్డల కష్టాలను చూసి వారి కాళ్లమీద వారు నిలబడి, వారి పరిపాలన వారు పరిపాలించుకునే ఆశయంతో స్వయం ప్రతిపత్తిని కల్పించిన గొప్ప నాయకుడు కెసిఆర్ గారని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రంలోని గిరిజన తండాలు, కోయ గూడాలు, చెంచుపెంటలు సుమారు 2,600 ఏర్పాటు చేసుకున్నాం. మొన్ననే మేము ఎన్నికల్లో గెలిచి మా బిడ్డలు ఈరోజు స్వయం పరిపాలన చేసుకునే స్థాయికి ఎదిగారంటే ఆ అవకాశం ఇచ్చిన మన ముఖ్యమంత్రి గారికి నేను ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేను ఒక గిరిజన బిడ్డను, గతంలో నేను ఒక గ్రామానికి సర్పంచ్‌గా పని చేయడం జరిగింది. ఆ గ్రామంలో ఆరోజు 4,800 ఓట్లు ఉండేటివి. ఈరోజు ఆ గ్రామం ఆరు గ్రామ పంచాయతీలుగా విడిపోవడం జరిగింది. నేను ఆరోజు ఒక్కదానినే అయితే, నా తరువాత వివిధ రిజర్వేషన్లలో ఒక్కొక్కరు పాలించినప్పటికీ, ఈరోజు అక్కడ ఆరుగురు గిరిజన బిడ్డలు పరిపాలన చేస్తున్నారంటే ఇంతటి చక్కటి అవకాశం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి గారికి ఒక గిరిజన బిడ్డగా ఈ సభాముఖంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు గడిచినప్పటికీ ఇంకా మా గిరిజన తండాలు, గూడాలు అభివృద్ధికి చాలా దూరంలో ఉన్నాయని గౌరవ సభ్యురాలు శ్రీమతి డి. అనసూయ మాట్లాడడం జరిగింది. కొంతవరకు నేను వారితో ఏకీభవిస్తున్నాను. కానీ, దానికి కారకులెవరు, ఈ అలసత్వానికి కారణం ఎవరు, ఇలా ఎందుకు జరిగిందని వారు విశ్లేషించుకుంటే బాగుంటుందని కోరుతున్నాను.

గడచిన ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల అభివృద్ధి క్రమంలో వస్తున్న మన జాతిని, మన గూడాల్ని, మన బిడ్డల్ని ముందుకు తీసుకువస్తున్న ప్రభుత్వాన్ని, నాయకున్ని అభినందించాలని వారిని సభాముఖంగా కోరుతున్నాను. ఎందుకంటే వీటన్నింటికీ వారు కూడా బాధితులే, వారి పోరాటం కూడా అక్కడినుండే ప్రారంభించ బడింది కాబట్టి, ఆ పెద్ద మనస్సుతో ఆలోచించాలని కోరుతున్నాను.

నేను తెలుగుదేశం పార్టీలో పని చేసిన సమయంలో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావు గారు ఏర్పాటు చేసిన ఐ.టి.డి.ఏల విషయంలో వారికి అనేకమార్లు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. అదేవిధంగా ఈరోజు కూడా వారిని మనం గుర్తు చేసుకోవడం

J-131-20

జరుగుతుంది. ఆరోజు ఐ.టి.డి.ఏలు వారి కృషితో ఏర్పడితే ఈరోజు ఆ ఐ.టి.డి.ఏలు కేసీఆర్ గారి నాయకత్వంలో ఇంకా సమర్థవంతంగా పనిచేస్తాయని నేను విశ్వసిస్తున్నాను. ఏమైనా లోటుపాట్లు ఉంటే నేను మీ గిరిజన బిడ్డగా, ఆ సమస్యలన్నీ తెలిసిన దానిగా మనందరం కలిసికట్టుగా ముందుకు తీసుకుపోదామని తెలియజేస్తున్నాను.గౌరవ శాసనసభ్యురాలు గిరిజన విశ్వవిద్యాలయాలు రాలేదని అన్నారు. కానీ, గిరిజన విశ్వవిద్యాలయం గిరిజన ప్రాంతంలో రావాలని, అది కూడా ములుగు ప్రాంతంలో ఏర్పాటు చేయాలని, రాష్ట్ర విభజనలో ఇచ్చిన మాటగా చేయలేకపోయిందని ఆరోజున్న గౌరవ మంత్రివర్యులు మరియు గౌరవ ముఖ్యమంత్రి గారు అనేకమార్లు కేంద్రానికి లేఖలు వ్రాయడం జరిగింది. దాని ఫలితంగానే కేంద్రం గిరిజన విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేసినప్పటికీ దాని నిర్మాణానికి జాప్యం చేస్తుంది.

అయినప్పటికీ హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం సమన్వయంతో 2019-20కి ఆరు కోర్సులను ప్రవేశపెట్టాలని అనుకున్నాం. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారిని వైస్ ఛాన్సలర్‌గా పెట్టుకొని ఇదంతా చేయడం జరిగింది. ఆ చర్యలు తీసుకోవడం జరిగింది. కానీ, కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన అనుమతులు ఇప్పటివరకు రాక ఆలస్యమైన విషయాన్ని ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యురాలి దృష్టికి తీసుకువస్తున్నాను. అలాగే పరిశ్రమల ఏర్పాటులో గిరిజనులను ప్రోత్సహించాలని ఒక్కొక్కరికి రూ. 50 లక్షల వరకు సబ్సిడీ ఇచ్చి 22 మందిని ఎన్నుకోవడం జరిగింది. వారందరికీ దాదాపు రూ. 21 కోట్ల సబ్సిడీని విడుదల చేయడం జరిగింది. అలాగే ఈ సంవత్సరానికి కూడా ఆ సబ్సిడీ నిధులను బడ్జెట్‌లో పెట్టుకోవడం జరిగిందని మీద్వారా తెలియజేస్తున్నాను.

అలాగే గౌరవ సభ్యులు మాట్లాడుతూ, జిసిసి ద్వారా అటవీ ఉత్పత్తుల సేకరణ, డిపోల ద్వారా రేషన్ సరఫరా చేయాలని అన్నారు. 2017-18లో ఉన్నటువంటి రూ.170కోట్లను ఇప్పటివరకు రూ.230కోట్లకు పెంచుకోవడం జరిగింది. కానీ ఈ సంవత్సరం పూర్తయ్యేలోగా రూ.400 కోట్లకు పెంచేందుకు టార్గెట్ పెట్టుకోవడం జరిగింది.

అలాగే గిరిజన యువతులకు వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రాలు కావాలన్నారు. 2014 నుండి 2018వ సంవత్సరం వరకు 15,762 మందికి శిక్షణను ఇవ్వగా, అందులో 11,972 మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగింది. ఆర్ఓఎఫ్ఆర్ అటవీ హక్కు చట్టం అమలైన తరువాత 49,774 మంది గిరిజనులకు పట్టాలివ్వగా, 9,171 మంది గిరిజనులకు రైతుబంధు పథకాన్ని అమలు చేయడం జరిగింది.

సిఆర్‌టిలకు సంబంధించిన విద్యకు 2019-20 సంవత్సరానికి గానూ, రూ. 36.39 కోట్లు విడుదల చేశాం. కొంతమంది సిఆర్‌టిలు తిరిగి తీసుకోవాలని అడుగుతున్నారు. భద్రాచలం ముంపు మండలాల నుండి వస్తున్నారు కాబట్టి వారిని మనం తీసివేయడం జరిగింది. దయచేసి ఆ విషయం గమనించాలని ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. ఎందుకంటే, వారిని తిరిగి తీసుకోవాలని బయట కొంత ఆందోళన చేస్తున్నారు.

2001 జనాభా లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో 30,78,000 మంది గిరిజనులున్నారు. దీనిలో సగానికి సగం అంటే మైదాన ప్రాంతంలో ఎంతమంది ఉన్నారో, ఏజెన్సీ ప్రాంతంలో కూడా అంతే మంది ఉన్నారని మీద్వారా తెలియజేస్తున్నాను. ఏజెన్సీ ప్రాంతాల్లోని వారికి అందుతున్న సౌకర్యాలు మైదాన ప్రాంతాల్లోని వారికి అందడం లేదనే ఒక అపోహ ఉంది. కానీ, ఇప్పటికే మైదాన ప్రాంతాల్లో ఐటిడిఎలు ఏర్పాటు చేసుకున్నాం. అవన్నీ కూడా సమర్థవంతంగా పని చేయడానికి గౌరవ సభ్యుల సూచన మేరకు ఏజెన్సీ వారితో పాటు మైదాన ప్రాంతాల గిరిజనులకు లబ్ధి చేకూరేలా కృషి చేస్తామని చెప్పి ఈ సభాముఖంగా నేను తెలియజేస్తున్నాను.

6.20 సా. ఈ రోజు నిజంగా నేను చాలా అదృష్టంగా భావిస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు నాకు ఈ గొప్ప అవకాశం ఇచ్చారు. వారు ఇచ్చే సలహాలు, సూచనలతో, భగవంతుడు ఎంత శక్తి ఇస్తే అంత మేరకు పని చేస్తాను. ఒకప్పుడు నేనూ బాధితురాలినే. తండలో పుట్టినదాన్నే. సమస్యలు తెలిసినదాన్ని. గౌరవ సభ్యులందరి సూచనల మేరకు, గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన

మేరకు, వారి సహకారంతో ఈ శాఖను సమరవంతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని చెబుతూనే, 2019-20 ఆర్థిక సంవత్సరానికిగాను డిమాండ్ నెంబర్ XXII (22) ద్వారా నేను ప్రవేశపెట్టిన రూ.7135,79,92,000/- గ్రాంటును గౌరవ శాసనసభ్యులు ఆమోదించడం కొరకు ఈ సభ ముందు ఉంచుతూ, కట్ మోషన్స్ విత్‌డ్రా చేసుకుని, ఈ పద్దుని ఆమోదించవలసిందిగా సభను కోరుతున్నాను.

శ్రీమతి డి. అనసూయ:- అధ్యక్షా, మొదటగా నాకు ఈ అవకాశం కల్పించిన తమకు నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. నూతనంగా ఎన్నికైన మంత్రిగారికి నా శుభాకాంక్షలు తెలుపుకుంటున్నాను. నాకు తెలిసినంతవరకు ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక రూపకల్పనలోగాని, ఐటిడిఏలు రావడంలోగాని నిజాయితీ కలిగిన అధికారిగా పనిచేసిన శ్రీ ఎస్.ఆర్. శంకరన్‌గారు ఈ రోజు మన మధ్యన లేరు. వారు మారుమూల గిరిజన ఆదివాసీల కొరకు పాటుపడ్డారు. 1971లో మొదటిసారిగా ఐటిడిఏలు వచ్చాయని నేను అనుకుంటున్నాను. తరువాత శ్రీ ఎన్టీ రామారావుగారు ఈ ఐటిడిఏలు ఉండవలసింది పట్టణ ప్రాంతాలలో కాదని భావించి, వాటిని ఏజెన్సీ ప్రాంతాలకు తరలించడం జరిగింది. తరువాత 2006లో అటవీ హక్కుల చట్టం వచ్చింది. 2009లో గిరిజనులకు మొత్తం 49 వేల పట్టాలు ఇవ్వడం జరిగింది. తరువాత 2014 నుండి ఎటువంటి పట్టాలు ఇవ్వలేదు. రేపు కూడా చర్చ ఉంది కాబట్టి, అప్పుడు వివరంగా మాట్లాడుతాను.

అదే విధంగా ఇంతకుముందు మంత్రిగారు మాట్లాడుతూ, సిఆర్‌టిలను ఎక్కడా కూడా తొలగించలేదని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వంద మంది వరకు తొలగించారు. వారంతా గత పదేళ్లుగా కాంట్రాక్ట్ లెక్చరర్స్‌గా పనిచేస్తున్నారు. ఈ విషయం గురించి అనేక సార్లు మా గిరిజన కమీషనర్‌గారు మరియు గిరిజన శాఖ సెక్రటరీగారి దగ్గరకు నేనే స్వయంగా వెళ్లడం జరిగింది. కాబట్టి ఇటువంటి అనేక సమస్యలు ఉన్నాయి. వాటినన్నిటినీ దృష్టిలో పెట్టుకుని, మంచి పథకాలను క్షేత్రస్థాయిలో అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను.

శ్రీమతి సత్యవతి రాథోడ్:- ఈ పద్దుమీద మళ్లీ మాట్లాడే అవకాశం వచ్చింది. ఇంతకుముందు నేను మాట్లాడినప్పుడు సభ్యులు ఎవరూ విమర్శలు చేయలేదు. అందరూ చిన్న, చిన్న సూచనలు చేస్తూ, ఆమోదించారు. అయితే ప్రతిపక్ష శాసన సభ్యురాలు మాట్లాడారు కాబట్టి, నేను మళ్లీ మాట్లాడవలసి వచ్చింది. మేము సమీక్షలు జరుపుతూ, అన్ని విషయాలు అవగాహన చేసుకుంటున్నాము. గతంలో ఈ దేశాన్ని, రాష్ట్రాలను మహిళలు పాలించినా, ఎవరూ ఆలోచించని విధంగా గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్‌గారు ఈ రాష్ట్రంలో ఉండే మహిళల సంక్షేమం కోసం అనేక వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. అవి అన్నీ కూడా సమర్థవంతంగా అమలు జరుగుతున్నాయి. వాటి అమలులో ప్రధాన భూమిక పోషించేది మన అంగన్‌వాడి కేంద్రాలు. దేశంలో ఎక్కడా లేని విధంగా, సోదరి సునీతగారు చెప్పినట్లు ఆశా వర్కర్లకు గతంలో ఐదారు వందల జీతం కూడా వచ్చేది కాదు. కాని ఈ రోజు కేసీఆర్‌గారి ఆశీర్వాదం వల్ల వారికి ఆరువేల రూపాయల జీతం లభిస్తున్నది. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఈ అంగన్‌వాడీలకు ఎక్కువ జీతాలిచ్చే రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం అని తెలియజేసుకుంటున్నాను. అందులో కేంద్రం కేవలం 20 శాతం మాత్రమే ఇస్తుండగా, 75 శాతం మన రాష్ట్ర ప్రభుత్వం వాటా ఉందని మనవి చేసుకుంటున్నాను.

ఈ రోజు అనేక మహిళా సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయి. బిడ్డ గర్భం దాల్చిన రోజు తల్లిదండ్రులు ఎంత సంతోషపడతారో, అంత ఆందోళన కూడా చెందుతారు. కారణం ఎంతో డబ్బు ఖర్చు ఉంటుంది. వారికి మంచి పోషక ఆహారంతో పాటు, వారికి మంచి మందులతో పాటు, పురుడు పోసి, పుట్టిన బిడ్డకు రూ.12వేలు, అదే ఆడపిల్ల పుడితే అదనంగా మరొక వెయ్యి రూపాయలు, అంటే పదమూడు వేల రూపాయలు ఇచ్చి, కేసిఆర్ కిట్ ఇవ్వడమే కాకుండా, చదువులో కూడా వారికి అనేక అవకాశాలు కల్పిస్తూ, వారి కాళ్ల మీద వాళ్లు నిలబడే విధంగా చేస్తున్నారు. ఆడపిల్లలంటే సమాజంలో ఎవరికీ తీసిపోమని నిరూపించుకోవడానికి అవకాశం ఇస్తున్న గొప్ప నాయకుడు మన గౌరవ ముఖ్యమంత్రి కే.సీ.ఆర్‌గారని ఈ సందర్భంగా నేను మనవి చేసుకుంటున్నాను.

ఈ రోజు చట్టసభల్లో రిజర్వేషన్లు కేంద్రం చేయాలి. కాని మన పరిధిలో ఉండే స్థానిక సంస్థలలో 50 శాతం

రిజర్వేషన్ కల్పించి, మహిళలను రాజకీయంగా ముందుకు తీసుకువెళుతున్న గొప్ప నాయకుడు మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు. గౌరవ సభ్యులందరూ అనేక అంశాల గురించి ఈ సందర్భంగా చెప్పడం జరిగింది. ఈ రోజు రాజకీయ రిజర్వేషన్లు అవి మార్కెట్ కమిటీలు కావచ్చు, దేవాలయాల్లో కావచ్చు. అన్నింటిలో మహిళలకు చోటు కల్పించడం జరుగుతున్నది. కొందరు సోదరీమణులు మాట్లాడుతూ, షి టీమ్స్ ఇంకా జిల్లాల్లో రాలేదని చెప్పారు. అక్కడక్కడ చిన్నచిన్న లోటుపాట్లు జరుగుతున్నాయి. మా జిల్లాలో కూడా జరిగిన విషయాన్ని సభ్యులు ప్రస్తావించారు. మహిళల భద్రత అంటే ఒక్క షి టీమ్స్‌గాని, పోలీసులు మాత్రమే కాని చేయవలసిన బాధ్యత కాదు. అది మనందరి బాధ్యత. మనుషుల్లో కొంత మార్పు రావాలి. అప్పుడే అన్యాయాలు అరికట్టబడి, సమాజంలో మంచి మార్పు మనకు కనబడుతుంది. ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్నా, మనమందరం ఆ చట్టాలను సమర్థవంతంగా అన్వయించుకుని, ఆచరణలో సక్రమంగా నడుచుకోవలసిన బాధ్యత మనపైన ఉంది అని గుర్తెరిగి, నడుచుకుంటే సమాజం ఆదర్శవంతగా ఉంటుంది.

అదే విధంగా మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఈ రోజు వి-హబ్ పేరిట ఒక పథకం పెట్టి, కొత్తగా పరిశ్రమలు పెట్టదలచుకున్న మహిళలను పురుషులతో సమానంగా ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం కేసీఆర్‌గారి నాయకత్వంలోని ఈ టిఆర్ఎస్ ప్రభుత్వం అనే విషయాన్ని ఈ సభముందు తెలియజేసుకుంటున్నాను.

6.30 సా. అధ్యక్షా, ఈరోజు మహిళా సంక్షేమం కోసం కేసీఆర్ గారి నాయకత్వంలో పోరాటం చేశాము. వారు చేసిన రాష్ట్ర అభివృద్ధి, వారు చూపిస్తున్న ప్రేమను చూసి నేను ఇక్కడికి వచ్చాను. రాష్ట్రం ఏర్పడిన తరువాత మొట్టమొదటి మహిళా మంత్రిగా నేను పుట్టిన గిరిజన శాఖను నాకు అప్పచెప్పి ఈ సభలో సగౌరవంగా నిలబడి మాట్లాడే అవకాశం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ, నేను ప్రవేశపెట్టిన మహిళలకు సంబంధించిన పద్దులో ఉన్న కట్‌మోషన్లను విరమించుకుని పద్దుని ఆమోదించాల్సిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ గంగుల కమలాకర్:- అధ్యక్షా, వెనుకబడిన కులాలకు సంబంధించిన బిడ్డగా, ఆ శాఖకు సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఇచ్చిన మీకు, ఈ శాఖకు మంత్రిగా చేసిన గౌరవ ముఖ్యమంత్రిగారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. రాజ్యాంగం రచించిన బాబాసాహెబ్ అంబేద్కర్‌గారు ఈ ప్రపంచానికి, ఈ దేశానికి అభిమానం. కానీ, బాబాసాహెబ్ అంబేద్కర్‌గారు ఒక వ్యక్తిని అభిమానించేవారు. వారే జ్యోతిబాపూలేగారు. జ్యోతి బాపూలేగారంటే నాకు అభిమానం. వారు చేపట్టిన సంస్కరణల వలన వెనుకబడిన కులాల్లో చాలా చైతన్యం వచ్చింది. కాబట్టి, వారంటే నాకు అభిమానమని చాలా చోట్ల చెప్పడం జరిగింది. వారు కన్న కలలన్నీ ఈరోజు నిజమవుతున్నాయని భావిస్తున్నాము. ఆ నిజం చేసేవారు కూడా గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారేనని మేమంతా భావిస్తున్నాము.

స్వాతంత్ర్యం వచ్చి సుమారు 72 సంవత్సరాలు గడుస్తుంది. అప్పటి నుండి ఎంతో మంది ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులు మారారు, ఎన్నో ప్రభుత్వాలు కూడా మారాయి. కానీ, ఇన్ని సంవత్సరాల్లో గౌరవ కేసీఆర్ గారు ముఖ్యమంత్రి కాకముందు, మా బిడ్డల పరిస్థితి ఏమిటి, వెనుకబడిన బిడ్డలకు విద్య ఏది అని ఆలోచించారు. ఎక్కువ మంది కులాల ప్రజలు కులవృత్తుల మీద ఆధారపడి జీవిస్తారు. చదువుకుని నువ్వు ఏం చేస్తావురా బిడ్డా, చదువుకుంటే డబ్బు ఖర్చవుతుంది. మనకు డబ్బు లేదు. మనం వెనుకబడిన కులాలకు చెందినవారము కాబట్టి, నాతోబాటు కులవృత్తికి రా, నాలుగు రూపాయలు సంపాదించుకుందామని కులవృత్తికి తీసుకెళ్లేవారు. ఈ బిడ్డకు చదువుకోవాలనే తపన ఉండేది. కానీ, డబ్బులు లేని పరిస్థితి ఉండేది. కులవృత్తి అబ్బక చదువుకోవాలనే కోరికతో అటు చదువు రాక, కులవృత్తికి వెళ్లలేక ఎటు అర్థం కాని పరిస్థితి బి.సి. బిడ్డలకు ఉండేది. కొన్ని కులాలైతే ఆ గ్రామం దాటి డాంబర్ రోడ్డు చూడాలంటే, సంవత్సరాల

కాలం పట్టేది. వెనుకబడిన కులాలన్నీ వెనుకకు నెట్టేయబడ్డాయి.

స్వాతంత్ర్యం వచ్చి 72 సంవత్సరాలు గడిచిపోయి నప్పటికీ, ఎన్ని గురుకులాలు ఉన్నాయి? 72 సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రానికి కేవలం 19 గురుకులాలు మాత్రమే ఉండేవి. 72 సంవత్సరాల్లో 19 గురుకులాల్లో కేవలం 8వేల మంది బిడ్డలు మాత్రమే చదువుకున్నారు. ఇంతకు ముందు ఉన్న ప్రభుత్వాలకు ఎందుకు మనసు రాలేదని అడుగుతున్నాను. కానీ, గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తరువాత వెనుకబడిన కులాల ప్రజలు ఉన్నత వర్గాలకు ధీటుగా చదువుకోవాలనే ఆలోచనతో వెనువెంటనే, 19 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి, మరో 4 గురుకుల పాఠశాలలను అప్‌గ్రేడ్ చేస్తూ, 2017-18 సంవత్సరంలో భారతదేశంలోని ఏ రాష్ట్రం చేపట్టని విధంగా బీసీలకు 119 గురుకుల పాఠశాలలను ప్రవేశపెట్టిన ఘనత గౌరవ ముఖ్యమంత్రిగారికి దక్కుతుంది. బి.సి.బిడ్డల తల్లిదండ్రుల ముఖాల్లో ఆనందం కనబడుతుంది. 72 సంవత్సరాల నుండి 19 గురుకులాలు ఉంటే, మా ముఖ్యమంత్రిగారు అధికారంలోకి వచ్చిన తరువాత 130 గురుకులాలను స్థాపించారు. అయినప్పటికీ ముఖ్యమంత్రిగారు సంతృప్తి చెందకుండా ఇంకా బీసీ బిడ్డలు చదువుకోవాలని చెప్పి ప్రస్తుత సంవత్సరం మరల 119 గురుకులాలను స్థాపించడం జరిగింది.

స్వాతంత్ర్యం వచ్చిన 72 సంవత్సరాల నుండి 19 గురుకులాల్లో 8వేల మంది బీసీ బిడ్డలు చదువుకుంటే, ముఖ్యమంత్రిగారు అధికారం చేపట్టిన 5సంవత్సరాల్లో 261 గురుకులాల్లో 95వేల మంది వెనుకబడిన కులాలకు చెందిన విద్యార్థులు చదువుకుంటున్నారు. వంద శాతం పిల్లలు గురుకులాల్లో చదువుకుంటున్నారు. గతంలో పని చేసిన ముఖ్యమంత్రులకు ఈ ఆలోచన ఎందుకు రాలేదంటే, చట్టాలతో పని జరగదు. మానవత్వంతో పని జరుగుతుంది. మన ముఖ్యమంత్రిగారికి మానవత్వం ఉంది. కాబట్టే, 95వేల మంది విద్యార్థులు 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుకుంటున్నారు. ఈ పిల్లలు 12వ తరగతి వరకు కంటిన్యూ అవుతారు. ప్రస్తుతం ఉన్న 95 వేల మంది విద్యార్థులు రాబోయే 4 సంవత్సరాల్లో 1,70,000 మంది వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులు చదువుకుంటారు.

ప్రతి వెనుకబడిన తరగతులకు చెందిన తండ్రి ముఖంలో, కుటుంబంలో సంతోషం కనిపిస్తుంది. ఈరోజు నేను కులవృత్తికి వెళ్లకపోయినా గౌరవ ముఖ్యమంత్రిగారు నన్ను చదివిస్తున్నారు. కాబట్టి, ఉన్నత వర్గాలకు ధీటుగా చదువుకుంటానని వెనుకబడిన తరగతుల కుటుంబాల్లో ధైర్యాన్ని కల్గించిన మహానుభావుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు. మా కులాల పక్షాన వారికి మనస్పూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. ఇటువంటి మహానుభావుడు ఎప్పుడో ఉండి ఉంటే మా వెనుకబడిన కులాలన్నీ ఆర్థికంగా ముందుకు వస్తుండేవి. కానీ, ఎవరికీ ఈ విధంగా మనసు ఒప్పలేదు చేతులూ రాలేదు. కాబట్టే మా బిడ్డలందరూ వెనుకకు తోయబడ్డారు. కానీ, ఇప్పుడు మా కులాల్లో ఒక ధైర్యం వచ్చింది. మేము కూడా రాబోయే కాలంలో ఈ గురుకులాల నుండి ఐఏఎస్., ఐపిఎస్ చదువుతాము. మాకు అండగా మా తండ్రి లేకున్నా మా ముఖ్యమంత్రిగారు ఒక తండ్రిగా ఉన్నాడని భావించి చదువుకుంటున్నారు. గౌరవనీయులు జ్యోతిబాపూలేగారు మరియు ఆయన భార్య మొదటి ఉపాధ్యాయురాలుగా ఉండి బీసీ బిడ్డలను చదివించిన ఘనత వారికి దక్కింది.

ఈ బిల్లులో చాలా వరకు బడ్జెట్ కేటాయింపులు తగ్గించారని సోదరి సీతక్కగారు మాట్లాడారు. ఆర్థికమాంద్యం ప్రపంచాన్ని, తెలంగాణ రాష్ట్రాన్ని వెంటాడుతోంది. అయినప్పటికీ ముఖ్యమంత్రిగారు బీసీ బిడ్డలకు అన్యాయం చేయవద్దని చెప్పి, మా బీసీ బిడ్డలకు ఎదురుగా ఉన్న పాలడబ్బా కనపడుతుంది కానీ, ముఖానికి రాసుకునే పౌడరు డబ్బా కనబడదని చెప్పి ఏ నగరాన్నీ తక్కువ చేయకుండా గురుకుల పాఠశాలలకు పెంచారు. గతంలో ఉన్న బడ్జెట్ కన్నా ప్రస్తుత సంవత్సరానికి పెంచారు. కానీ, ఎక్కడా తగ్గించలేదు. చదువుకోసం గాని, హాస్టల్ మెయింటెనెన్స్ కోసం గాని, తిండి కోసం గాని ఎక్కడా ఒక్క రూపాయి కూడా ఈ బడ్జెట్‌లో కోత పెట్టలేదు కాబట్టే, మా వెనుకబడిన కులాల

J-131-21

ప్రజలందరం ముఖ్యమంత్రిగారిని గౌరవిస్తున్నాము. మేము ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో స్కాలర్‌షిప్‌కి ఒక్క రూపాయి తగ్గించలేదు. ప్రతి హాస్టల్‌లో సన్నబియ్యంతోబాటు మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నాము.

6.40 సా. స్కాలర్‌షిప్స్ కోసం రూ. 1569.13 కోట్లు కేటాయించడం జరిగింది. రెసిడెన్షియల్ పాఠశాలలకు గతంలో రూ.296కోట్లు కేటాయిస్తే, ప్రస్తుతం రూ.381కోట్లు కేటాయించడం జరిగింది. ఆర్థిక మాంద్యం ఉన్నా రెసిడెన్షియల్ పాఠశాలలకు బడ్జెట్ ఎక్కువగా కేటాయించాము. ఇక్కడ ముఖ్యమంత్రిగారి ఉదార స్వభావం కనపడుతున్నది.

ఆడపిల్ల పెళ్లికి ఎదిగిన తర్వాత తల్లి పత్రిక కొట్టించుకుని మొదలు తండ్రి దగ్గరకు వెళ్లి నాన్నా, నీ మనువరాలి పెళ్లి పెట్టుకున్నాను, మొదటి పత్రిక ఇస్తున్నాను పది వేల రూపాయలు సదరమని చెబితే, తండ్రి అన్నం పెట్టి ఇంటికి పంపుతాడు కానీ పది వేల రూపాయలు ఇవ్వడు. మేనమామను అడిగినా ఇచ్చే పరిస్థితి లేదు. కానీ గౌరవ ముఖ్యమంత్రిగారు రాష్ట్రంలోని ఆడబిడ్డలందరిని తెలంగాణ ఆస్తిగా భావించి మేనమామలా కళ్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారు. అందులో ఎక్కడా ఒక్క రూపాయి తగ్గించకుండా రూ. 700 కోట్లను కళ్యాణలక్ష్మి పథకం కోసం కేటాయించారు. ఇది చాలా సంతోషించవలసిన విషయం.

తెలంగాణ బిడ్డలు గ్రామీణ ప్రాంతాలు దాటి డాంబర్ రోడ్డు ఎక్కలేదని అన్నారు. ముఖ్యమంత్రిగారి దయవలన విమానం ఎక్కి అమెరికా వెళ్లి ఓవర్‌సీస్ విద్యను అభ్యసిస్తున్నారు. అమెరికా వెళ్లి చదువుకుంటున్నందుకు ఆ విద్యార్థుల తల్లిదండ్రులు గర్వపడుతున్నారు. మొదటిసారి టిఆర్ఎస్ పార్టీ 63 సీట్లతో అధికారంలోకి వస్తే, రెండవ సారి 83 సీట్లతో అధికారంలోకి వచ్చింది. ఇటువంటి దీవెనల వల్లే ఇదంతా సాధించగలుగుతాము. వెనుకబడిన కులాలు, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారు అందరూ ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ గారి కోసమే ఓటు వేశారు.

చేనేత కార్మికులకు కూడా బడ్జెట్‌లో కోత పెట్టలేదు. చేనేత కార్మికుల కోసం రూ.330కోట్లు కేటాయించారు. కోత ఎక్కడ పెట్టాము? దుబారా ఖర్చు పెట్టవద్దని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆర్థిక మాంద్యం వచ్చింది కాబట్టి ఈ విషయాన్ని అందరూ ఒప్పుకోవాలి. ఈ కోత పెట్టకపోతే రాబోయే కాలంలో ఇంకా ప్రమాదకర పరిస్థితులు వస్తాయి కాబట్టి ముందుగానే చర్యలు తీసుకోవాలి. రెండు సంవత్సరాల్లో ఆర్థిక మాంద్యం తీరితే ఆ తర్వాత కడుపునిండా భోజనం పెట్టే విధంగా ముఖ్యమంత్రిగారు చర్యలు తీసుకుంటారు. వెనుకబడిన కులాల బిడ్డలందరికి ఒక విషయం చెబుతున్నాను, ఈ ఆర్థిక మాంద్యం ఎక్కువ సంవత్సరాలు ఉండదు, ముఖ్యమంత్రిగారు కడుపు నిండా తిండి పెట్టే మహానుభావుడు. మొట్టమొదట సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకుని తర్వాత స్టడీ సర్కిల్ వంటి వాటిపై దృష్టి సారించడం జరుగుతుంది. కరీంనగర్ జిల్లాల్లో ఒక ఫ్లోర్ మొత్తం ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్ స్టడీసర్కిల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. వెనుకబడిన కులాల వారు ఉన్నత విద్యను చదువుకోవడానికి ఇవన్నీ చేస్తున్న ముఖ్యమంత్రిగారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

బీసీ స్టడీ సర్కిల్‌లో మౌలిక సదుపాయాలను కల్పించమని కట్‌మోషన్లు ఇచ్చారు. సివిల్ సర్వీస్ గ్రూప్ I, II మొదలగు కోచింగ్‌లతోపాటు 11 స్టడీ సర్కిళ్లకు అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తాము. కట్ మోషన్లను విత్‌డ్రా చేసుకోవాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను. ఈ బిల్లును పాస్ చేస్తే తెలంగాణ బిడ్డలంతా ప్రభుత్వం మా వెంట ఉందని సంతోషిస్తారు. సోదరీమణి కూడా బడుగు, బలహీనవర్గాల బిడ్డ కాబట్టి కట్ మోషన్లను విత్ డ్రా చేసుకొని బిల్లు పాస్ చేయాలని కోరుకుంటున్నాను.

ఎంపికచేసిన లబ్ధిదారులందరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయనందుకు నిరసనగా.

MR. SPEAKER: The question is:

DEMANDS FOR GRANTS FOR THE YEAR 2019-2020

DEMAND No. XVIII - HOUSING

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 979,68,66,000/-

for Housing Rs. 100/
-

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 979,68,66,000/- for Housing Rs. 100/
-

P.M.E.Y. పథకం క్రింద రాష్ట్రంలో ఇండ్ల నిర్మాణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం వహిస్తున్నందుకు నిరసనగా .

To reduce the allotment of Rs. 979,68,66,000/- for Housing Rs. 100/
-

రాష్ట్రంలోని మురికి వాడల్లో నివసించే సొంత గృహాలులేని పేదవారికి గృహాలను నిర్మించనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 979,68,66,000/- for Housing Rs. 100/
-

ఇంటి నిర్మాణ వ్యయాలు పెరిగి సామాన్య, మధ్య తరగతికి చెందినవారు ఇబ్బంది పడుతున్నప్పటికి తగిన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 979,68,66,000/- for Housing Rs. 100/
-

రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో నాసిరకంగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాలను చేస్తున్నందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 979,68,66,000/- for Housing Rs. 100/
-

JNNURM, VAMBAY, RAJIV GRUHA KALPA క్రింద ఇప్పటికే నిర్మాణం పూర్తి అయినప్పటికి అనేక గృహాలను అధికారికంగా ఇంకా కేటాయించనందుకు నిరసనగా.

DEMAND No. XXI - SOCIAL WELFARE

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 11872,38,63,000/- for Social Welfare Rs. 100/-

సంక్షేమ ఫింఛన్‌ల కోసం దరఖాస్తు చేసుకున్న అనేక మందికి ఇంకను ఫించన్లను మంజూరు చేయనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 11872,38,63,000/- for Social Welfare
Rs. 100/-

రాష్ట్రంలోని అనేక సాంఘిక సంక్షేమశాఖ హాస్టల్స్‌లో మౌళిక సదుపాయాల కొరత ఉన్నప్పటికి ప్రభుత్వం చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 11872,38,63,000/- for Social Welfare Rs. 100/-

నిరాశ్రయులైన వృద్ధులకు Old Age Homes (వృద్ధాశ్రమాలను, నిర్వహించనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 11872,38,63,000/- for Social Welfare Rs. 100/-

బాలల సంరక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 11872,38,63,000/- for Social Welfare Rs. 100/-

గృహ సేవకుల సంక్షేమంపై ప్రభుత్వం చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 11872,38,63,000/- for Social Welfare Rs. 100/-

సాంఘిక సంక్షేమ శాఖలో ఖాళీగా వున్న పోస్టుల భర్తీకి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

DEMAND No. XXII - TRIBAL WELFARE

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7135,79,92,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన సంక్షేమ శాఖల్లో ఇంతవరకు కారుణ్య నియామకాలను చేపట్టనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7135,79,92,000/- for Tribal Welfare Rs. 100/-

రాష్ట్రంలోని అనేక గిరిజన గురుకులాలలో మౌళిక సదుపాయాల కొరత ఉన్నప్పటికి ప్రభుత్వం సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా .

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7135,79,92,000/- for Tribal Welfare Rs. 100/-

రాష్ట్రంలోని అనేక గిరిజన ప్రాంతాల్లో సురక్షిత త్రాగునీటిని సరఫరా చేయలేకపోతున్నందుకు నిరసనగా .

To reduce the allotment of Rs. 7135,79,92,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజన ప్రాంతాల్లో అంటువ్యాధుల వ్యాప్తిని నియంత్రించలేక పోతున్నందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7135,79,92,000/- for Tribal Welfare Rs. 100/-

రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే గిరిజనుల్లో పోషకాహార లోపాన్ని నివారించలేక పోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 7135,79,92,000/- for Tribal Welfare Rs. 100/-

గిరిజనుల్లో రక్తహీనత లక్షణాలను నియంత్రించ లేకపోతున్నందుకు నిరసనగా.

DEMAND No. XXIII - BACKWARD CLASSES WELFARE

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3267,40,29,000/- for Backward Classes Welfare Rs. 100/-

రాష్ట్రంలో బీ.సీ. స్టడి సెంటర్లలో సరైన మౌళిక సదుపాయాలను కల్పించనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3267,40,29,000/- for Backward Classes Welfare Rs. 100/-

మహత్మా జ్యోతి బాపులే బీ.సీ. ఓవర్‌సీస్ విద్యానిధి పథకం క్రింద సకాలంలో నిధులను మంజూరు చేయనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3267,40,29,000/- for Backward Classes Welfare Rs. 100/-

రాష్ట్రంలోని అనేక బీ.సీ. గురుకులాల్లో మౌళిక సదుపాయాల కొరత ఉన్నప్పటికి ప్రభుత్వం సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3267,40,29,000/- for Backward Classes Welfare Rs. 100/-

బీ.సీ. కులాల కుల సంఘాలకు సకాలంలో ఋణాలను మంజూరు చేయనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3267,40,29,000/- for Backward Classes Welfare Rs. 100/-

బీ.సీ. విద్యార్థులకు సకాలంలో బోధనా ఫీజులను, స్కాలర్ షిప్‌లను మంజూరు చేయనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3267,40,29,000/- for Backward Classes Welfare Rs. 100/-

ప్రయివేట్ ఉపాధి రంగాల్లో రిజర్వేషన్లను కల్పించనందుకు నిరసనగా.

DEMAND No. XXIV - MINORITY WELFARE

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1369,95,45,000/- for Minority Welfare Rs. 100/-

రాష్ట్రంలో మసీదులలో పనిచేసే "హిమామ్" లకు సకాలంలో వేతనాలను చెల్లించనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1369,95,45,000/- for Minority Welfare Rs. 100/-

మైనార్టీ వర్గాలకు చెందిన అనేక పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కొరత ఉన్నప్పటికి తగిన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1369,95,45,000/- for Minority Welfare Rs. 100/-

రాష్ట్రంలోని అనేక చర్చిలు, మసీదులు శిధిలావస్థకు చేరుకుంటున్నప్పటికి వాటి పునర్ నిర్మాణానికి తగిన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1369,95,45,000/- for Minority Welfare Rs. 100/-

మైనార్టీ వర్గాలలో బాల్య వివాహాలను నియంత్రించలేక పోతున్నందుకు నిరసనగా.

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1369,95,45,000/- for Minority Welfare Rs. 100/-

నిరుపేద మైనార్టీ కుటుంబాలకు సొంత గృహాలను సమకూర్చనందుకు నిరసనగా.

DEMAND No. XXV - WOMEN, CHILD AND

DISABLED WELFARE

Smt. Anasuya Dansari:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1462,98,98,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

రాష్ట్రంలో కళ్యాణ లక్ష్మీ పథకానికి సకాలంలో నిధులను విడుదల చేయనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1462,98,98,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

అనేక అంగన్‌వాడీ కేంద్రాలలో సకాలంలో పాలు, గుడ్లు పంపిణీ చేయనందుకు నిరసనగా.

Sri Podem Veeraiah:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1462,98,98,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

రాష్ట్రంలోని అనేక అంగన్ వాడీ కేంద్రాల్లో వసౌలిక సదుపాయాల కల్పనకు చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Duddilla Sridhar Babu:- Speaker Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1462,98,98,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

రాష్ట్రంలో శిశువుల అపహరణ ఘటనలను నియంత్రించలేక పోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1462,98,98,000/- for Women, Child and Disabled Welfare Rs. 100/-

రాష్ట్రంలో వరకట్న వేధింపుల ఘటనలను నియంత్రించలేక పోతున్నందుకు నిరసనగా.

(PAUSE)

The motion was negatived and the cut motions were lost.

MR. SPEAKER: I shall now put the Demands for Grants for voting.

The question is:

"That the Government be granted a sum not exceeding Rs.979,68,66,000/- under Demand No.XVIII (18) – Housing. "

"That the Government be granted a sum not exceeding Rs.11872,38,63,000/- under Demand No.XXI(21) – Social Welfare."

"That the Government be granted a sum not exceeding Rs.7135,79,92,000/- under Demand No.XXII (22) – Tribal Welfare."

"That the Government be granted a sum not exceeding Rs.3267,40,29,000/- under Demand No.XXIII (23) – Backward Classes Welfare."

"That the Government be granted a sum not exceeding Rs.1369,95,45,000/- under Demand No.XXIV (24) – Minority Welfare."

"That the Government be granted a sum not exceeding Rs.1462,98,98,000/- under Demand No.XXV (25) – Women, Child and Disabled Welfare."

(PAUSE)

The Motions were carried and the Demands were granted.

MR.SPEAKER: The House is adjourned to meet again on Tuesday, the 17th day of September, 2019 at 10.00 A.M.

(The House then adjourned at 6.46 P.M. to meet again on Tuesday, the 17th day of September, 2019 at 10.00 A.M.)

*****

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad."